సమావేశము - III
వాల్యూము - IV
నెం. 7

వెల : రూ. 16-00
7 అక్టోబర్, 2015
బుధవారము,
(శక సం. 1937,
భాద్రపద - 10)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>

1.	నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు	...	01
2.	జీరో అవర్	...	22
3.	సంతాప ప్రతిపాదనలు :	...	31
	1. శాసనసభ మాజీ సభ్యులు శ్రీ నర్రా రాఘవరెడ్డి గారి మృతి పట్ల		
	2. శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పర్సా సత్యనారాయణ గారి మృతి పట్ల		
	3. శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి గారి మృతి పట్ల		
	4. శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జువ్వాడి నర్సింగరావు గారి మృతి పట్ల		
4.	లఘుచర్చ :		
	1. "మిషన్ కాకతీయ" కార్యక్రమం గురించి	...	32
	2. బలహీన మరియు అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కొరకు రాష్ట్రంలో తీసుకున్న చర్యల గురించి	...	53
5.	ప్రకటన–1 :	...	69
	జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలకు సమాధానాలు సభలో ఉంచడం గురించి		
6.	ప్రకటన–2 :	...	69
	నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు నిబంధన 74, 344 క్రింద నోటీసులు స్వీకరించబడి జవాబులు రాని వాటి గురించి		
7.	మొదటి శాసనసభ మూడవ సమావేశపు రెండవ విడత సమావేశపు గణాంక వివరముల పట్టిక	...	70

J.No.262

తెలంగాణ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ ఎస్. మధుసూధనాచారి
ఉప సభాపతి	:	శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి
కార్యదర్శి	:	డా. ఎస్. రాజ సదారామ్
ఉప కార్యదర్శులు	:	డా.వి. నరసింహాచార్యులు
		శ్రీమతి టి. సుశీల
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి.బి. జయచందర్
		శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి ఎ. చంద్రభాగ
		శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(మూడవ సమాగమపు రెండవ విడత సమావేశము - ఏడవ రోజు)

బుధవారము, అక్టోబర్ 7, 2015

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్. క్వశ్చన్‌నెం .1(1308) మినిస్టర్ ఫర్ ఫైనాన్స్.

సన్న బియ్యం పథకం

ప్రశ్న నెం .1(1308)

సర్వశ్రీ రసమయి బాలకిషన్ (మానుకొండూరు), గువ్వల బాలరాజు (అచ్చంపేట), పుట్టా మధుకర్ (మంథని), రాథోడ్ బాపూరావు (బోథ్) – గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ సంక్షేమ నైవాసిక వసతి గృహాలు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వినియోగం కోసం అత్యంత మేలురకపు బియ్యాన్ని (సన్న బియ్యం) దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రభుత్వం సమకూరుస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే ఎన్ని టన్నుల సన్న బియ్యాన్ని సరఫరా చేయడమయింది ; ఇప్పటి వరకు ఎన్ని వసతిగృహాలు, పాఠశాలలను వర్తింపు చేయడమయింది ;

ఇ) సదరు కార్యం కోసం ఏదైనా సబ్సిడీని ఇవ్వడమయిందా ;

ఈ) అయితే, ఆ వివరాలేమిటి ;

ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్): అ) అవునండీ.

ఆ) 5.39 లక్షల విద్యార్థులతో 3036 వసతి గృహాలను, 29.86 లక్షల విద్యార్థులతో 34,319 పాఠశాలలకు వర్తింపచేస్తూ 71729 మెట్రిక్ టన్నుల (వసతి గృహాల కోసం 32,299 మెట్రిక్ టన్నులు, పాఠశాలల కోసం 39430 మెట్రిక్‌టన్నుల) అత్యంత మేలురకపు బియ్యం (సన్న బియ్యం) పరిమాణాన్ని సరఫరా చేయడమయింది.

ఇ) వసతి గృహాలు, పాఠశాలలకు అత్యంత మేలురకపు బియ్యం (సన్న బియ్యం)పంపిణీపై సబ్సిడీ నిమిత్తం ఇప్పటి వరకు రూ.104.78 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

ఈ) బియ్యం పథకంపై సబ్సిడీ క్రింద బడ్జెట్‌గా రూ.2200 కోట్ల మొత్తాన్ని సమకూర్చడమయింది. ఈ పథకం వసతిగృహాలు, పాఠశాలలకు కూడా అత్యంత మేలురకపు బియ్యం (సన్న బియ్యం) పంపిణీపై సబ్సిడీని వర్తింపచేస్తుంది.

శ్రీ ఆర్. బాలకిషన్: అధ్యక్షా, ధన్యవాదములు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఎవరి భవిష్యత్తుకు బంగారు బాటలు పడుతాయో, ఎవరి కళ్లల్లో ఆనందం చూడాలని ఒక ఆలోచన చేసి తెలంగాణలో ఆకలితో అలమటిస్తున్న పేద పిల్లలకు మరియు వసతి గృహాల్లో నివాసం ఉంటున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వాళ్లకు సన్న బియ్యం అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మేము కూడా హాస్టల్లలోనే చదువుకున్నాము. ఎప్పుడైనా హాస్టల్‌కు వెళ్లమంటే కడుపునొప్పి, జ్వరం వస్తుందని చెప్పి ఇండ్లల్లోనే ఉండేవాళ్లము. హాస్టల్స్‌లో పెట్టే అన్నాన్ని చూస్తే నిజంగానే మాకు జ్వరం వచ్చేది. పుచ్చిపోయిన బియ్యం, పురుగులతో కూడిన అన్నం తినలేక మా బ్రతుకులు ఇక ఇంతేనా అని చదువులు కూడా మానేసిన మా తోటి సహచర విద్యార్థులను కూడా చూశాము. తెలంగాణ రాష్ట్రం వస్తే ఏమి వస్తుందని అంటే బడి పిల్లల కంచాల్లో పరవాన్నం వస్తుందని చెప్పిన మా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. తన పరిస్థితులు ఇప్పటి విద్యార్థులకు రాకూడదని సన్న బియ్యంతో అన్నాన్ని అందించే ఈ

కార్యక్రమానికి అంకురార్పణ, శ్రీకారం చుట్టిన ఆర్థికమంత్రి గారికి కూడా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. సన్న బియ్యం తో కూడిన అన్నాన్ని ప్రవేశ పెట్టిన తరువాత విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందని విద్యాశాఖ ఇచ్చిన అనేక గణాంకాలు మన దగ్గర ఉన్నాయి. పాఠశాలల్లో విద్యార్థులకు చదువు ఎంత అవసరమో వారి ఎదుగుదల కూడా అంతే అవసరము. అంగన్ వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు మరియు మూడు సంవత్సరాల పిల్లలకు కూడా మనం ఆహారాన్ని అందిస్తున్నాము. కావున, పాఠశాలల్లో సన్న బియ్యంతో కూడిన అన్నాన్ని అందించిన విధంగానే ఈ అంగన్‌వాడిల్లో కూడా సన్న బియ్యంతో కూడిన అన్నాన్ని అందించినట్లైతే గర్భిణీలకు, చిన్న పిల్లలకు చాలా ఉపయోకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను. కావున, ఈ విషయంలో ప్రభుత్వం తరపున మంత్రి గారు ఏమి చర్యలు తీసుకుంటున్నారనే విషయాలను తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. బాలరాజు: అధ్యక్షా, భారతదేశంలోని ఏ రాష్ట్రప్రభుత్వం కూడా ఆలోచించని విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాల్లో మరియు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సన్న బియ్యం అన్నాన్ని అందించడమనేది చాలా హర్షించదగిన విషయం. ఇప్పటివరకు సన్న బియ్యం విషయంలో ఎంత సబ్సిడిని అందించేశారు? ఎన్ని టన్నుల బియ్యాన్ని ఈ పథకం క్రింద సరఫర చేశారు? అనే విషయాలను తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. గతంలో ప్రతి విద్యార్థికి కొలత ప్రకారం గ్రాముల్లో అన్నాన్ని అందించేవారు. ఇప్పుడు ఆ ఆనవాయితికి స్వస్తి చెప్పి విద్యార్థులు ఎంత అన్నం తింటే అంత అన్నం పెట్టాలనే నిర్ణయం తీసుకున్నట్లుగా తెలియడం జరిగింది. కావున, ప్రస్తుతం ఆ విధానం అమలవుతుందా లేదా అనే విషయాన్ని తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. మధుకర్: అధ్యక్షా, ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో అందరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా ఉన్నారని గమనించి ఏదో ఒకటి సృష్టించుకొని కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీల నాయకులు రోడ్ల మీద తిరుగుతున్నారు. ఈ రోజు వారు ఇక్కడ ఉన్నట్లైతే విద్యార్థులకు సన్నబియ్యం ఏవిధంగా సరఫరా అవుతున్నదనే విషయం, విద్యార్థులు ఎంత సంతోషంగా సన్న బియ్యం అన్నాన్ని తింటున్నారనే విషయం వారికి తెలిసేది. వారికి ఈ విషయాలు వినే అదృష్టం లేకపోవడం వారి దురదృష్టం. సన్న బియ్యంతో కూడిన అన్నాన్ని అందించే కార్యక్రమం చరిత్రలో లిఖించదగినది. ఈ కార్యక్రమాన్ని రూపొందించిన ముఖ్యమంత్రి గారికి మరియు ఆర్థిక మంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. నేను మలాల్‌రావు మండలం తాటి చెర్ల గ్రామంలోని పాఠశాలకు వెళ్లినప్పుడు మధ్యాహ్న భోజనానికి క్యూలో నిలబడ్డ విద్యార్థులను భోజనం ఏవిధంగా ఉందని అడిగితే వాళ్లు సంతోషంతో బ్రహ్మాండంగా ఉందని చెప్పడం జరిగింది. ఆ విద్యార్థుల కళ్లల్లో ఆనందం నాకు చాలా తృప్తిని ఇచ్చింది. సన్న బియ్యం కార్యక్రమం చాలా మంచిగా జరగుతున్నట్లుగా కనబడుతోంది. సన్నబియ్యంతో అన్నాన్ని పెట్టడం వల్ల విద్యార్థులు అన్నం ఎక్కువగా తింటున్నారని, అక్కడక్కడ విద్యార్థులకు అన్నం సరిపోవడం లేదనే సమస్యలు మాదృష్టికి రావడం జరిగింది. ఈ విధంగా విద్యార్థులకు అన్నం తక్కువ కాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. మిల్లుల ద్వారా రీస్లైకింగ్ చేసిన బియ్యం పాఠశాలల్లోకి వస్తున్నట్లుగా ఆరోపణలు ఉన్నందున ఆ విషయాన్ని కూడా పరిశీలించాలని మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా ఎస్ఎమ్ఎస్ హాస్టల్లో కూడా అక్కడక్కడ సన్నబియ్యం అందడంలేదనే సమస్యలు ఉన్నాయి. కావున, ఈ విషయంలో కూడా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. అంగన్ వాడి కేంద్రాల్లో ఇప్పటికి కూడా సన్న బియ్యాన్ని అందించడం లేదని తెలియడం జరిగింది. కావున, అంగన్‌వాడి కేంద్రాల్లో సన్న బియ్యాన్ని అందించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

10.10 ఉ. శ్రీ రాథోడ్ బాబూరావు : అధ్యక్షా, నూతన తెలంగాణ రాష్ట్రంలో మా రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, ప్రీ మెట్రిక్ సంక్షేమ హాస్టళ్లతోబాటు పాఠశాలల్లో కూడా మధ్యాహ్న భోజనం కొరకు సన్న బియ్యం కార్యక్రమం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు నిజంగా దళితులు, ఆదివాసులు వారి అదృష్టంగా భావిస్తున్నారు. భారత దేశంలో ఎక్కడా, ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమం చేపట్టినందున పల్లెల్లోని ఈ పథకం తరువాత, పల్లెల్లోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం చూస్తూ ఉంటే చాలా బాగుంది. హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య పెరగడంతోబాటు, మంచి ఆలోచనతో చదువుకుంటున్నారు. ఇంతకు ముందు దొడ్డు బియ్యం వలన జరిగే పరిణామాలు ఇంతా అంతా కాదు. ఆ రోజుల్లో అనేక మంది పాఠశాలలు మానేసి వెళ్లిపోయిన కాలం చూశాము.

ఇప్పటి వరకు ఎన్ని బియ్యం సరఫరా చేశారో, ఎంత సబ్సిడీ ఇచ్చారో స్పష్టత ఇవ్వాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. మనోహర్ రెడ్డి (పెద్దపల్లి): అధ్యక్షా, హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన గొప్ప మానవీయ ఆలోచన. గత

ప్రభుత్వాలు ఆలోచించినా ఆలోచించకపోయినా ఈ ప్రభుత్వం మాత్రం రేపటి సమాజానికి పనికి వచ్చే పౌరులకు మంచి భోజనం పెట్టాలని, ఆరోగ్యాన్ని కలిగించాలని, ముఖ్యంగా చదువుకోడానికి మంచి ఏర్పాటు చేయాలనే ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు. ఇందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, పౌర సరఫరా శాఖా మంత్రి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఇంత గొప్ప పథకం చక్కగా నెరవేరాలంటే గౌరవ సభ్యులు కొంత మంది చెప్పిన విషయాలే కాకుండా, వంట వండి పెడుతున్న ఆడువాళ్లకు సకాలంలో డబ్బులు పంపిస్తాతే ఈ పథకం ఇంకా చక్కగా విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని తమరి ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అక్కడక్కడా ఏజెన్సీలకు సమయానికి డబ్బులు అందక అక్కడ పని చేస్తున్న ఆడవాళ్లు వేర్వేరు చోట్ల నుండి సరుకులు ఉద్దరకు తేలేక, సరుకులు లేనందున వంట చేయలేకపోతే, ఎంత గొప్పగా సన్న బియ్యం ఇచ్చినా, అందుకు సరిపడ్డా కూరలు గాని, సాంబారు గాని చేయలేని పరిస్థితిల్లో అక్కడి పిల్లలు, ఏజెన్సీలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి వారికి నెల నెల డబ్బులు చేరే ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. చిన్నయ్య (బెల్లంపల్లి): అధ్యక్షా, 60 ఏళ్ల పైచిలుకు ఉమ్మడి రాష్ట్రంలో ఏనాడు సంక్షేమ హాస్టళ్ల వంక కన్నెత్తి చూడని సీమాంధ్ర పాలకులకు చెంప పెట్టులా ఈ ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి ఏటా రూ.12వందల కోట్లు ఖర్చు అవుతుందని అంటున్నారు. వాస్తవమేనా?

సహచర శాసన సభ్యులు అడిగినట్లు హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు కడుపు నిండే విధంగా అన్నం పెడుతున్నారా అని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, మానవత్వానికి, మానవీయ కోణకు, ఆవిష్కరణకు కారణమే సన్న బియ్యం కార్యక్రమం. నాకు తెలిసి ఒక సభ్యుడు మినహా ఈ సభలో ఈ అంశాన్ని ప్రస్తావించిన సభ్యులందరూ వెల్ఫేర్ హాస్టళ్లలో చదువుకున్న విద్యార్థులేనని నేను భావిస్తున్నాను. ఆర్థిక శాఖకు సంబంధించిన బడ్జెట్ రూపకల్పన చర్చ జరుగుతున్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు వెల్ఫేర్ మీద సుదీర్ఘమైన చర్చ చేశారు. ఆ చర్చలో అంగన్‌వాడీ కేంద్రాల గురించి, హాస్టళ్ల గురించి, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల గురించి చర్చిస్తూ, తమ్మీ, మన తెలంగాణ ప్రభుత్వ ప్రయారిటీ ఈ వర్గాల వైపు ఉండాలి, ఈ ఆలోచన చేయాలి. డబ్బులు ప్రధానం కాదు. ఆయా వర్గాలకు కడుపు నిండా అన్నం పెట్టే విధంగా ఉండాలని చెప్పినప్పుడు, నేను వెంటనే "అన్నా నేను హాస్టల్‌లో చదువుకుని వచ్చిన వాడిని". చాలీ చాలని బువ్వతో రాళ్లు, పురుగులు ఏరుకుని తింటున్నప్పుడు కళ్లలో నీళ్లు తిరిగేవి. మా హాస్టళ్లకు మా నాన్న గాని, అన్న గాని వచ్చినప్పుడు వాళ్లు ఏడ్చి ఇంత దీనంగా ఉందా బిడ్డా అని బాధ పడేవారు.

నాకు ముఖ్యమంత్రి గారు చెప్పినప్పుడు నిజంగా ఆ బిడ్డల బ్రతుకులు మారాలని తక్షణమే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఈ కార్యక్రమాన్ని కొనసాగించడానికి ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు అయినా ఫర్వాలేదు. ఆ కార్యక్రమాన్ని అమలు చేద్దామని చేపట్టాము. ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకే సన్న బియ్యం కార్యక్రమం అమలు చేస్తున్నాము.

మా శాఖ ఇచ్చిన లెక్కల ప్రకారంగా సంవత్సరానికి ప్రభుత్వ హాస్టళ్లలో గాని, స్కూళ్లలో గాని, ఇతరత్రా సంస్థల్లో ఈ పథకాన్ని అమలు చేయాలంటే రూ.2లక్షల పైచిలుకు మెట్రిక్ టన్నుల బియ్యం అవసరమవుతుంది. ఇందుకు గాను సంవత్సరానికి ప్రభుత్వం మీద పడే భారం రూ.800కోట్ల పైచిలుకు అయ్యే ఆస్కారం ఉంది. 2లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ప్రొక్యూర్ చేస్తే బయట మార్కెట్‌లో రేట్లు పెరిగే ఆస్కారముంటుంది. ఇన్ని బియ్యం దొరికే ఆస్కారం ఉందా అని ఆలోచించినప్పుడు, మనసు ఉంటే మార్గముంటుంది అని అనుకొని దీనిని అమలు చేసి తీరాలనే ఉద్దేశంతో 2లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరమని లెక్కలు తేలినా, రూ.800కోట్ల ఖర్చు అవుతుందని లెక్కలు తేలినప్పటికీ, అవన్నీ పక్కన పెట్టి ఈ సాహసోపేతమైన నిర్ణయాన్ని జనవరి 2015వ సంవత్సరం నుండి అమలు చేయడం జరిగింది. ఆనాడు ఈ కార్యక్రమం అమలు చేసే సందర్భంలో రైస్ మిల్లర్‌లతో మీటింగ్ పెట్టి ఈ రాష్ట్రంలో బియ్యం దొరకకపోతే ఇతర రాష్ట్రాల నుండైనా తేవాలన్నప్పుడు, రైస్ మిల్లర్లు "సర్ మీ ప్రభుత్వం ఇంత గొప్ప మానవీయ కోణాన్ని ఆవిష్కరిస్తున్నప్పుడు ఇది మా బాధ్యత, మా పిల్లలకు ఏ అన్నం పెడుతున్నామో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకు కూడా అదే అన్నం పెట్టడానికి మా సహకారం ఉంటుందని" చెప్పారు. పాత బియ్యాన్ని రూ.36చొప్పున కొని ఆ విద్యా సంవత్సరమంతా పాత బియ్యాన్నే సరఫరా చేసి, తరువాతి విద్యా సంవత్సరానికి మాత్రం కొత్త బియ్యం సరఫరా చేసారు.

బియ్యం సరఫరా విషయంలో ఎంత గొప్పగా సూచించామంటే 125గ్రాములు, 175గ్రాములు లేక 400గ్రాములు అని చాలీ చాలని బువ్వ లాంటి విషయాలు తెలంగాణ రాష్ట్రంలో ఉండకూడదని సంక్షేమ

రంగంలో దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉండాలని, దేశానికే ఆదర్శవంతం కావాలని వారు కోరినప్పుడు రెండు జీఓలు కూడా జారీ చేయడం జరిగింది. 125గ్రాములు, 175గ్రాములు అన్నం సరిపోవడం లేదని చాలా మంది సభ్యులు లేవనెత్తారు. కానీ ప్రభుత్వం 03.07.2015వ తేదీ నాడు ఒక జీఓ జారీ చేశాము. Attention of the Collector and Chief Residing Officer Hyderabad is invited to the reference cited wherein it was instructed to supply preferred variety rice to SC/ST/BC hostels and schools based on the actual requirement of welfare hostels and schools as per the attendance of the students.

అదే విధంగా 15.07.2015వ తేదీ నాడు మరొక జీఓ జారీ చేశాము. మిగతా అన్ని విషయాల్లో కూడా లిమిట్ లేకుండా, కోత లేకుండా ఎన్ని బియ్యం ఆయా పాఠశాలల ఉన్నతాధికారి డిమాండ్ చేస్తే ఆ మేరకు బియ్యాన్ని సరఫరా చేయండి. అంతే తప్ప ఎక్కడా ఆంక్షలు పెట్టకండని చెప్పడం జరిగిందని తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులకు, యావత్ ప్రజానీకానికి, విద్యార్థులకు ఈ సభ ద్వారా నేను కోరేదేమంటే బియ్యం విషయంలోగాని, ఏ విధమైనటు వంటి దొంగ పని చేసే విషయంలోగాని తెలంగాణ ప్రభుత్వం ఉపేక్షించే ఆస్కారం లేదు. ఉక్కు పాదం పెడతామని పదే పదే క్రిందటి సభలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. మీరు కూడా మీ మీ నియోజక వర్గాల్లో తిరుగుతున్నప్పుడు గాని, అప్పుడప్పుడు హాస్టళ్లలో పడుకున్నప్పుడు గాని, హాస్టళ్లను చెక్ చేస్తున్నప్పుడు గాని మీరు కూడా పట్టించుకునే ప్రయత్నం చేయండి. ఈ మధ్య కాలంలో అబ్దుల్ కలాం గారికి నివాళులు అర్పిస్తున్న సందర్భంలో మనం మాట్లాడుకున్నాము.

10.20

అధ్యక్షా, అనేక సందర్భాల్లో ఆనాటి పాలకులు విద్యార్థులే భావి భారత పౌరులని చెప్పారు. కానీ, ఏనాడు ఆ విద్యార్థుల గురించి గొప్పగా పట్టించుకున్న పాపాన పోలేదు. సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ఎజెండా, అల్టిమేట్‌గా మానవ సంపద అయిన పిల్లల్ని బాగు చేయకుండా, క్వాలిటీగా మార్చకుండా రాష్ట్రం, దేశం బాగు పడవని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది. కావున, ఈ విద్యార్థులు గొప్పగా ఎదగాలనే సంకల్పంతో ఈరోజు కార్యక్రమాన్ని చేపడుతున్నాము. కనుక దయచేసి రీస్లైకింగ్ బియ్యము వచ్చినా, దొడ్డు బియ్యన్ని సన్నగా మార్చి పంపించే ప్రయత్నం చేసినా మాకు సమాచారం ఇవ్వండి. వారిపై ఉక్కు పాదం పెట్టే బాధ్యత మాది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఈ అంశానికి కొన్నివేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. మా ఎఫర్ట్స్‌తో, మా టీములు, మా కమిటీలు, హాస్టళ్లు, స్కూళ్లు తిరిగినప్పుడు మా నోటీస్‌కి వచ్చిన అనేక విషయాల పట్ల సీరియస్‌గా స్పందించాము. చౌక ధరల దుకాణాలను కలుపుకొని మొత్తం దాదాపుగా 2,480 కేసులను నమోదు చేయడం జరిగింది. అనేక మందిని జైళ్లపాలు చేయడం జరిగింది. 72,733 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశాము. ప్రభుత్వమనేది వెనకటిలా "రాజుల సొమ్ము రాళ్లపాలు" అనే పద్ధతిలో కాకుండా "ప్రజల సొమ్ము పాలకుల పాలు" అనే పద్ధతి కాకుండా " ప్రజల సొమ్ము ప్రజల కోసం" అనే సంకల్పానికి కట్టుబడి ఉన్నది ఈ ప్రభుత్వం. ఎక్కడా కూడా బ్రోకర్లకు కానీ, ఎటువంటి విషయాలకు తావులేదు. ఎటువంటి సమాచారమైన ఉంటే మాకు అందించే ప్రయత్నం చేయండి, వాటని నివారించే ప్రయత్నం మేము చేస్తామని మనవి చేస్తున్నాను. 25 సంవత్సరాలుగా Students Managed Hostels (SMH) ల్లో స్కాలర్‌షిప్ ఇచ్చాయి తప్పా, ఎక్కడా కూడా వారికి కడుపునిండా అన్నం పెట్టిన పాపాన పోలేదు. వారే స్టౌలపై వంట వండుకునే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి గారికి ఈ ఒక్క స్టూడెంట్స్ మేనేజడ్ హాస్టల్స్ రంగానికి మేలు చేయకుండా వదిలేశామని చెప్పగానే, సంక్షేమ బాధ్యతలను నీవే చూసుకోవాలని చెప్పగా మొట్టమొదటిసారి 25 సంవత్సరాల తరువాత కాచిగూడ ఎస్.సి. హాస్టళ్లు, గోలక్‌పూర్ అమ్మాయిల హాస్టళ్లు , ఎస్.టి., వెల్ఫేర్ హాస్టల్స్ , బి.సి. వెల్ఫేర్ హాస్టళ్ల వారికి స్కాలర్‌షిప్స్ ఇస్తున్నప్పటికి, వాళ్లే బియ్యం కొనుగోలు చేసుకోవాల్సి ఉన్నప్పటికి మానవతా కోణంలో ఆ పిల్లలు మా పిల్లలని, వాళ్లు స్కాలర్ షిప్ డబ్బులను దేనికైనా ఉపయోగించుకుంటారని వాళ్లకి కూడా మొన్నటి నుంచే రూపాయికే సన్న బియ్యాన్ని అందిస్తున్న చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిది. 57 సంవత్సరాల పాలనలో ప్రజలను ఓట్ల రూపములో చూశారే తప్పా, ఓట్ల కోసం ప్రజలను వాడుకునే ప్రయత్నం చేశారే తప్పా, వాళ్ల మూలాలలోకి, వాళ్ల జీవితాల్లోకి పోయి, తొంగిచూసిన చరిత్ర ఏనాడు లేదనేదే చాలా బాధ కలిగిస్తున్నది. మనదేశంలో, ఏ రాష్ట్రంలో, ఏ పార్టీకి ఇలాంటి ఆలోచనలు వచ్చి ఉండవు. తెలంగాణ ప్రభుత్వం 14 సంవత్సరాలుగా ప్రజల జీవితాలతో మమేకమై వందల, వేల సమస్యలను అడ్రెస్ చేసిన పార్టీగా, ఉద్యమానికి నాయకత్వం చేసిన పార్టీగా, ప్రజల గొంతుకై మాట్లాడిన పార్టీగా, వారి సమస్యలు మా గుండెల్లో పదిలంగా ఉన్నాయి. కావున, అధికారంలోకి వచ్చిన సందర్భంలో వాటన్నింటిని పరిష్కరించాలనే తపనతో ఈ కర్తవ్యాన్ని నేరవేరుస్తున్నామని మనవి చేస్తున్నాను. వారిలాగా అధికార మార్పిడిలో భాగంగా వచ్చిన వాళ్లము కాదు. ప్రజల జీవితాలతో పెన వేసుకుని వచ్చిన వాళ్లము. కాబట్టి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఉన్నత వర్గాల్లో ఉన్న పేదలకు ఎక్కడ ఆపద, బాధలు ఉన్న తెలంగాణ ప్రభుత్వం పట్టించుకుని ఆ సమస్యలను పరిష్కరిస్తుందని మనవి చేస్తున్నాను. ఇంత గొప్ప సోషల్

రెసిడెన్షియల్ స్కూళ్లల్లో, హాస్టల్లలో, సోషల్‌వెల్ఫేర్ స్కూళ్లలో ఈనాటికి క్లాస్ రూమ్స్, పడక గదులు అలాగే ఉన్నాయి, ఏమి మారలేదు. తప్పకుండా వాటిని, వీటిని వేరు చేయాలని, ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసైనా ఈ హాస్టళ్లను మెరుగుపరచాలని, అమెరికా లాంటి దేశాల్లో విద్యార్థులకి ఎలా ఉచిత విద్యను అందిస్తున్నారో తెలంగాణ ప్రభుత్వంలో కూడా అదే విధంగా విద్యార్థులకు ఉచితంగా విద్యని అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందనే భావనను కల్పించాలని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. రైతుల ఆత్మహత్యలు చేసుకున్న సందర్భంలో కూడా, తెలంగాణ ప్రాంతంలో కూలి చేసుకునే తల్లి, తండ్రి ఫీజు కట్టలేని దౌర్భాగ్య పరిస్థితి ఉందని, ఫీజు కట్టలేదని క్లాస్ బయట నిలబెడితే ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని మొన్న మనం చూశాము. ఇలాంటి వాటికి స్కోప్ లేకుండా, గరీబు విద్యార్థుల తల్లితండ్రులపై నయా పైసా ఖర్చు లేకుండా, బారం పడకుండా విద్యార్థులను చదివించే సంకల్పానికి తెలంగాణ ప్రభుత్వం కొనసాగుతుందని మనవి చేస్తున్నాను.

నిర్మాణ పనుల కార్మికులకు ఎక్స్‌గ్రేషియా

ప్రశ్న నెం. 2 (1329)

సర్వశ్రీ దాస్యం వినయ్‌భాస్కర్ (వరంగల్–వెస్ట్), ఆరూరి రమేష్ (వర్ధన్నపేట), అంజయ్య ఎల్గనమోని (షాద్‌నగర్) – గౌరవనీయులైన హోం, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందా;

ఆ) అయితే, సదరు కార్మికుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలేమిటి

ఇ) సదరు కార్మికుల సహజ మరణాలకు ప్రభుత్వం నష్ట పరిహారాన్ని పెంచిన విషయం వాస్తవమేనా

ఈ) అయితే, ఆ వివరాలేమిటి

హోం శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహా రెడ్డి): అ) అవునండీ.

ఆ) 1) తెలంగాణ ప్రభుత్వం 11 సంక్షేమ పథకాలను తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ద్వారా అమలు చేస్తున్నది. లబ్ధిదారుల సంఖ్య, పంపిణీ చేసిన మొత్తాన్ని అనుబంధం–ఎ, రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

2) అంతేకాకుండా భవన, ఇతర నిర్మాణ కార్మికుల నమోదు, ఐ.డి. కార్డుల జారీ, భవన, ఇతర నిర్మాణ వ్యవస్థాపనల గుర్తింపు, సెస్ వసూలు, భద్రత, ఆరోగ్య చర్యల కోసం 1-9-2015 నుండి 30-9-2015 వరకు ఒక నెలపాటు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టమయింది.

ఇ) అవునండీ. 31-3-2015 తేదీన జరిగిన తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి యొక్క 2వ మండలి సమావేశంలో సహజ మరణాలకు మాత్రమే కాకుండా ఇతర ఆరు రకాల సంక్షేమం పథకాలకు లబ్ధికారు మొత్తాన్ని పెంచడమయింది.

ఈ) ప్రతీ పథకం క్రింద పెంచిన మొత్తం వివరాలను అనుబంధం–బి రూపంలో సభా సమక్షంలో వుంచడమయింది.

అనుబంధం - ఎ

తెలంగాణ రాష్ట్రంలో 02-06-2014 నుండి జూలై, 2015 వరకు లబ్ధి పొందిన కార్మికుల సంఖ్య, పంపిణి చేసిన మొత్తం వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి :-

వరుస సంఖ్య	పథకం పేరు	పథకం వివరాలు	లబ్ధి పొందిన కార్మికుల సంఖ్య	పంపిణి చేసిన మొత్తం
1.	వివాహ కానుక	మహిళా కార్మికుల నిర్మాణపు కార్మికుల ఇద్దరి కూతుర్లకు వివాహానికి నగదు కానుక	691	34,90,000
2.	ప్రసూతి ప్రయోజనం	మహిళా కార్మికురాలు, నమోదయిన నిర్మాణ కార్మికుల భార్య, ఇద్దరు కూతుర్లకు చేరో రెండు కాన్పుల వరకు ప్రసూతి ప్రయోజనాన్ని పరిమితం చేయడమయింది.	2,207	1,74,05,000
3.	ప్రాణాంతక ప్రమాద సహాయం.	ప్రాణాంతక ప్రమాదాలతో మరణించిన కార్మికునిపై ఆధారపడిన వారికి సహాయం..	184	3,64,10,000
4.	అంగ వైకల్య సహాయం	ప్రమాదంతో అంగవైకల్యం బారిన పడిన కార్మికునికి సహాయం (ఉద్యోగుల నష్ట పరిహార చట్టం క్రింద కార్య విధానం అంగవైకల్య పరిణామాన్ని నిర్ణయించడమవుతుంది.)	52	38,59,000
5.	సహజ మరణ సహాయం	కార్మికుని సహజ మరణం పొందితే వారిపై ఆధారపడిన వారికి సహాయం.	2,172	6,60,54,000
6.	ఆసుపత్రిలో చేరిన వారికి సహాయం.	ప్రమాదం లేదా వ్యాధి కారణంగా ఆసుపత్రిలో చేరిన కార్మికునికి సహాయం.	137	7,25,900
7.	అంత్యక్రియల ఖర్చులు	ఈ క్రింది సందర్భాలలో అంత్యక్రియల ఖర్చులను సమకూర్చడమవుతుంది. 1. నమోదు చేసుకొన్న కార్మికుల ప్రాణాంతక ప్రమాదం/ సహజ మరణం. 2. ఉద్యోగ సమయంలో నమోదుకాని కార్మికుడు ప్రమాదంలో మరణించడం. 3. ఉద్యోగ సమయంలో ప్రమాదంలో మరణించినప్పుడు, మరణించిన కార్మికుని మృత దేహాన్ని అతని స్వస్థలానికి తరలించడానికి అయ్యే రవాణా ఛార్జీలకు కి.మీ. ఒక్కింటికి రూ.20/-లు.	529	53,44,000

-2-

8.	నైపుణ్యం అభివృద్ధి శిక్షణ	భద్రత, పారిశుద్ధ్యంలో శిక్షణ, నైపుణ్యాన్ని పెంపొందించడం (శిక్షణా ఛార్జీలు).	19,363	5,34,65,000
9.	ఆధారపడిన వారికి వృత్తిపరమైన శిక్షణ	నిర్మాణపు కార్మికులుగా నమోదు చేసుకున్న భార్య భర్తలకు, కౌమార పిల్లలకు వివిధ ట్రేడులు, వృత్తులలో శిక్షణ.	-	-
10.	పింఛను పథకం ఎన్‌పిఎస్-లైట్ 2010 (స్వావలంభన)	కార్మికుని విరాళంతోపాటుగా కేంద్ర ప్రభుత్వం, బిఓసిడబ్ల్యుడబ్ల్యు బోర్డు మ్యాచింగ్ విరాళంతో కార్మికులకు పింఛను వర్తింపు.	-	-
11.	నమోదుకాని కార్మికులకు సహాయం.	1. ప్రాణాంతక ప్రమాదాలకు సహాయం పని చేసే చోట మరణం సంభవించినప్పుడు 2. అంగవైకల్య సహాయం i) కార్మికునికి 50 శాతం, ఆ పైబడి పాక్షిక శాశ్వత అంగవైకల్యం. ii) 50 శాతం లోపల పాక్షిక శాశ్వత అంగవైకల్యం.	34	17,40,000
	మొత్తం		25,369	18,84,92,900

అనుబంధం - బి

తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి 01-05-2015 నుండి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు.

వరుస సంఖ్య	పథకం పేరు	పథకం వివరాలు	పూర్వపు ప్రయోజన మొత్తం (రూ.లలో)	ప్రస్తుత ప్రయోజనం మొత్తం (రూ.లలో)
1.	వివాహ కానుక	నమోదు చేసుకున్న భవన, ఇతర ఇతర నిర్మాణానికి సంబంధించి వివాహంకాని మహిళా కార్మికురాలికి, నమోదు చేసుకున్న భవన, ఇతర నిర్మాణ కార్మికుల యొక్క ఇద్దరు కుమార్తెలకు ఆర్థిక సహాయం. 18-05-2015 తేదీగల తెలంగాణ ప్రభుత్వం కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల (కార్మిక) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.9.	5,000/-	10,000/-
2.	ప్రసూతి ప్రయోజనం	రెండు కాన్పుల వరకు పరిమితం చేస్తూ నమోదు చేసుకున్న భవన, ఇతర నిర్మాణానికి సంబంధించిన వివాహం కాని మహిళా కార్మికురాలికి, నమోదు చేసుకున్న భవన, ఇతర నిర్మాణ పురుష కార్మికుని భార్యకు, నమోదు చేసుకున్న భవన, ఇతర నిర్మాణ పురుష లేదా మహిళా కార్మికుని యొక్క ఇద్దరు కుమార్తెలకు ప్రసూతి ప్రయోజనం. 18-05-2015 తేదీగల తెలంగాణ ప్రభుత్వం కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల (కార్మిక) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం. 10.	10,000/-	20,000/-
3.	ప్రాణాంతక ప్రమాద సహాయం	నమోదు చేసుకున్న భవన, ఇతర నిర్మాణ కార్మికుడు, అక్కడిక్కడే చనిపోయిన లేదా పనిచేస్తున్న ప్రదేశంలో లేదా వేరే ఎక్కడైనా జరిగిన ప్రమాదం కారణంగా గాయాల కారణంగా చనిపోయిన వారి నామిని/ ఆధారపడిన వారికి/వారసులకు సహాయం 18-05-2015 తేదీగల తెలంగాణ ప్రభుత్వం కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల (కార్మిక) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.12	2,00,000/-	5,00,000/-
4.	అంగ వైకల్య సహాయం	పని ప్రదేశంలో కానీ, లేదా వేరే ఎక్కడైనా జరిగిన ప్రమాదం కారణంగా గాయాలై తద్వారా పూర్తి శాశ్వత అంగవైకల్యం/పాక్షిక శాశ్వత అంగవైకల్యం పొందిన నమోదు చేసుకున్న భవన, ఇతర నిర్మాణ కార్మికునికి సహాయం (అంగవైకల్య శాతాన్ని ఉద్యోగుల నష్ట పరిహార చట్టంలోని కార్యవిధానం ప్రకారం నిర్ణయించడమవుతుంది.) 18-05-2015 తేదీగల తెలంగాణ ప్రభుత్వం కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల (కార్మిక) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.8	రూ.2,00,000/- వరకు	రూ.3,00,000/- వరకు

-2-

-2-

5.	సహజ మరణ సహాయం	సహజ మరణానికి సంబంధించి నమోదు చేసుకున్న భవన, ఇతర నిర్మాణ కార్మికుని నామినికి/ ఆధారపడిన వారికి/వారసునికి సహాయం 18-05-2015 తేదీగల తెలంగాణ ప్రభుత్వం కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల (కార్మిక) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.11	30,000	60,000
6.	ఆసుపత్రిలో చేరిన వారికి సహాయం	ప్రమాదం లేదా అంతిమ రోగం కారణంగా ఆసుపత్రిలో చేరిన నమోదు చేసుకున్న భవన, నిర్మాణ కార్మికునికి నెలకు రూ.3,000/-లకు మించకుండా రోజుకి రూ.200/-ల చొప్పున ఆర్థిక సహాయం.	3 నెలల వరకు నెల ఒక్కింటికి రూ. 1500/-లు	3 నెలల వరకు నెల ఒక్కింటికి రూ.3000/-లు
7.	అంత్యక్రియల ఖర్చులు	ఈ క్రింది సందర్భాలలో అంత్యక్రియల ఖర్చులను సమకూర్చడమవుతుంది. 1. నమోదు చేసుకొన్న కార్మికుల ప్రాణాంతక ప్రమాదం/ సహజ మరణం. 2. ఉద్యోగ సమయంలో నమోదుకాని కార్మికుడు ప్రమాదంలో మరణించడం. 3. ఉద్యోగ సమయంలో ప్రమాదంలో మరణించినపుడు, మరణించిన కార్మికుని శవాన్ని అతని స్వస్థలానికి పంపడం కోసం కి.మీ. ఒక్కింటికి రూ.20/-ల చొప్పున రవాణా ఛార్జీలు. 18-05-2015 తేదీగల తెలంగాణ ప్రభుత్వం కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల (కార్మిక) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.7	10,000	20,000
8.	నైపుణ్యం అభివృద్ధి	భద్రత, పారిశుద్ధ్యం, నైపుణ్యాన్ని పెంపొందించడంలో శిక్షణ ఎల్ఇటిడిఎఫ్ (కార్మిక.iv) శాఖ, 27-08-2013 తేదీగల జి.ఓ.ఎంఎస్.నెం.43.	శిక్షకుడు ఒక్కింటికి రోజుకి 150/-ల చొప్పున స్టైఫండ్ శిక్షకుడు ఒక్కింటికి రూ.6000/-ల వ్యయం	శిక్షకుడు ఒక్కింటికి రోజుకు రూ.150/-ల చొప్పున స్టైఫండ్ శిక్షకుడు ఒక్కింటికి రూ.6000/-ల వ్యయం
9.	ఆధారపడిన వారికి వృత్తిపరమైన శిక్షణ	నమోదు చేసుకున్న నిర్మాణ కార్మికుల భార్య/భర్త లేదా కౌమార పిల్లలకు వివిధ ట్రేడ్లు, వృత్తులలో శిక్షణ ఎల్ఇటి & ఎఫ్ (కార్మిక.iv) శాఖ యొక్క 08-01-2014 తేదీ గల జి.ఓ.ఎంఎస్.నెం.3.		

-3-

10.	పింఛను పథకం ఎన్‌పిఎస్-లైట్ 2010 (స్వావలంభన)	కార్మికుని విరాళంతో పాటుగా భారత ప్రభుత్వ, టిబిఓసిడబ్ల్యుడబ్ల్యు బోర్డు మ్యాచింగ్ విరాళంతో కార్మికులకు పింఛను వర్తింపు. ఎ) కార్మిక.iv శాఖ యొక్క 27-07-2010 తేదీ జి.ఓ.ఎంఎస్.నెం.58 బి) కార్మిక.iv శాఖ యొక్క 28-10-2011 తేదీగల జి.ఓ.ఎంఎస్.నెం.58	కార్మికుని విరాళం 1000/- భారత ప్రభుత్వం 1000/- టిబిఓసిడబ్ల్యుడబ్ల్యు బోర్డు 1000/- ఏడాదికి మొత్తం రూ.3000/-	కార్మికుని విరాళం 1000/- భారత ప్రభుత్వం 1000/- టిబిఓసిడబ్ల్యుడబ్ల్యు బోర్డు 1000/- ఏడాదికి మొత్తం రూ.3000/-
11.	నమోదు చేసుకోని కార్మికులకు సహాయం.	ఎ) ప్రాణాంతక ప్రమాద సహాయం : పని చేసే చోట మరణం సంభవించిన మరణం బి) అంగవైకల్య సహాయం i) కార్మికునికి 50 శాతం, అంతకుమించి పాక్షిక శాశ్వత అంగవైకల్యం. ii) 50 శాతం కంటే తక్కువ పాక్షిక శాశ్వత అంగవైకల్యం. ఎల్ఇటి & ఎఫ్ (కార్మిక.iv) శాఖ యొక్క 21-11-2011 తేదీ జి.ఓ.ఎంఎస్.నెం.63.	50,000 20,000 10,000	50,000 20,000 10,000

10.30 ఉ. శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : భవన నిర్మాణ కార్మికులకు మరియు ఇతర కార్మికులకు బీమా వర్తింప చేయాలనే ఆలోచన ఉంది. భవన కార్మికులకు ఇఎస్ఐ సదుపాయం కల్పించాలని ఆలోచన చేస్తున్నాము. వారికి పిల్లలకు స్కాలర్‌షిప్ ఇవ్వడానికి కూడా ఆలోచన జరుగుతుంది. అతి త్వరలో మా మండలి సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుంది.

శ్రీ డి.వినయ భాస్కర్ : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు అనేక వర్గాలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా అసంఘటిత కార్యక్రమంలో ఉన్నటువంటి లక్షలాదిమందికి కూడా అనేక వరాలు కురిపించడం, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినందుకు కార్మికవర్గం హర్షం వ్యక్తం చేస్తుంది. అందులో భాగంగా ఎన్నో కార్మిక సమస్యలపైన పోరాటాలు చేసిన పెద్దలు కార్మిక శాఖామాత్యులు నాయిని నర్సింహరెడ్డిగారు ఈ శాఖకు మంత్రిగా బాధ్యతలు చెప్పడం నిజంగా కార్మిక వర్గాలలో సంతోషాన్ని నింపింది. గతంలో సమైక్య రాష్ట్రంలో అసంఘటిత రంగంలో , భవన ఇతర నిర్మాణంలో ఉన్నటువంటి కార్మికులు మరణిస్తే రూ.2లక్షలు ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు. మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రంలో మరణించిన వారికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు. శాశ్వత శారీరక వైకల్యానికి గురైన కార్మికులకు సమైక్య రాష్ట్రంలో రూ. 2లక్షలు ఉంటే దానిని ఈ ప్రభుత్వం రూ.3లక్షలకు పెంచింది. ఈ విధంగా మన ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి కార్మికవర్గాలలో ధైర్యాన్ని నింపినందుకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కార్మికవర్గాల పక్షాన గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ కార్మికశాఖ మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సమైక్య రాష్ట్రంలో ఈ సెస్ రూపంలో కొన్ని వేల కోట్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రాకు మళ్లించడం జరిగింది. అవి మన తెలంగాణ రాష్ట్రానికి వచ్చాయా? లేవా? అని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అయితే ఈ సందర్భంగా వారికి కొన్ని సూచనలు ఇవ్వదలచుకొన్నాను. ఈ అసంఘటిత రంగంలో అందరూ కూడా రోజు వారి కూలీల కోసం నగరంలో వివిధ అడ్డాలపైన ఉండడం జరుగుతుంది. వీళ్లందరూ చలికి వణుకుతూ, ఎండకుఎండుతూ , వర్షాలతో తడుస్తూ ఉన్నారు. ఈ విషయం గురించి గతంలో గౌరవమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాము. వీరికి నగర ప్రాంతాలలో వీరి అడ్డాలపైన షెల్టర్‌లను నిర్మిస్తే వారి శ్రేయస్సుకోసం బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇదే సందర్భంలో మహిళాకార్మికులందరూ కూడా చిన్నచిన్న పిల్లలతో పనులకు రావడం జరుగుతుంది. వాళ్లందరూ కూడా కూలీకి పోయిన సందర్భంలో ఆ పిల్లలను మట్టిలో వదిలివేయడం వలన వారు అనారోగ్యానికి గురవుతున్నారు. కాబట్టి, ఆ పిల్లలకు ఒక అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అదే విధంగా కొన్ని కార్పొరేషన్లలో సిద్ధిపేట్‌మార్కెట్‌యార్డులో కూలీల కోసం షెల్టర్ల దగ్గర నాణ్యమైన ఆహారాన్ని పెడితే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సెస్ విషయం కూడా తెలియజేయవలసినదిగా మరొక్కసారి గుర్తుచేస్తున్నాను.

శ్రీ ఆరూరి రమేష్: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు కార్మికుల కష్టాన్ని వారికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను క్లుప్తంగా తెలియజేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రిగారు కార్మికుల కర్షకుల కోసం మే డే రోజు ప్రకటించిన వరాలు కావచ్చు, అదే విధంగా ఈ తెలంగాణ రాష్ట్రఏర్పాటులో కార్మిక కర్షకులు కూడా వారు చేదోడువాదోడుగా ఉండి తెలంగాణ రాష్ట్రం సాధించే దిశలో వారు ఉన్నారు కాబట్టి ఒక కార్మిక నాయకుడుగా పేరున్న మంత్రివర్యులు ఒక కార్మిక పక్షపాతి ఈ రోజు వారి నిజజీవితంలో కార్మిక కష్టాలపైన యాజమాన్యంతో పులిలా గర్జించిన పెద్దలు మంత్రివర్యుల వారికి మీద్వారా ఒక సూచన చేయదలచుకున్నాను. గతప్రభుత్వం వారు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన ప్రభుత్వం చాలా పెద్దమనసుతో ప్రజలకు నిత్యజీవితంలో కడుపునిండే విధంగా చాలా నిర్ణయాలు తీసుకున్నారు. ఈరోజు కార్మికుల పిల్లలు ప్రభుత్వం చేపట్టే స్కూళ్లల్లో కానీ హాస్టళ్లలో కానీ కొంత మేరకు ఊరట కలిగిన వారికి ఎక్కువశాతం స్కాలర్‌షిప్‌లు ఇచ్చి వారిని చదువు పట్ల ప్రేరేపణ కల్పించి అదే కార్మికులతో పనికి పోకుండా వారికి ఆర్థికంగా సహాయపడేవిధంగా ప్రభుత్వం చేదోడుగా ఉండాలని ఈ విషయాన్ని గౌరవమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా కార్మికుల కోసం ఈ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు తీసుకున్నదో వాటిని ఎప్పటినుంచి అమలు చేస్తున్నారు. ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్మికుల కోసం ఖర్చుచేసిన నిధి ఎంత అని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను.

10.40 ఉ. శ్రీ వై. అంజయ్య: అధ్యక్షా, ఈ మధ్య కాలంలో కుమ్మరి, కమ్మరి మొదలైన చేతి వృత్తులు కనుమరుగు అయ్యాయి. ఆయా కులాల్లోని ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ చదువుకున్న వారికి ఉపాధి దొరకడం లేదు. అందుకని భవన నిర్మాణ పని నేర్చుకొని ఆ పని

మీద బ్రతుకుతున్నారు. ఈ భవన నిర్మాణ కార్మికులకు ఈ విధంగా ప్రభుత్వం కల్పించే సౌకర్యాల గురించి చాలా గ్రామాలలో తెలియదు. మంత్రిగారు మొదటి నుండి కార్మికనాయకుడుగా ఉన్న వ్యక్తి. వారికి చాలా అనుభవం ఉంది. కార్మికులు చనిపోతే, అంగవికులురు అయితే ఇచ్చే పరిహారాల గురించి చాలామందికి తెలియదు. ఆ సౌకర్యాలను కార్మికులకు తెలిపే బాధ్యత మీ మీద ఉంటే బాగుంటుంది. సెంట్రింగ్ చేసే వారికి మీ సంస్థ ద్వారా చెక్కు అందించి సహాయం చేస్తే బాగుంటుంది. ప్రాజెక్టు కట్టడానికి కాంట్రాక్ట్ లేబర్ అవసరం ఉంటుంది. భవన నిర్మాణంలో పని చేసే వారు కొన్ని సంవత్సరాలు కాంట్రాక్టర్స్ చేతి క్రింద పని చేస్తున్నారు. వారికి కూడా ఇఎస్ఐ, పిఎఫ్ కట్ చేసి వారికిచ్చే సౌకర్యం కల్పించాలని, కనీస వేతనాలు ఇచ్చే అవకాశాలున్నాయో లేవో తెలిపాలని కోరుతున్నాను.

కార్మికులకు కల్పించిన వసతి మాదిరిగానే ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు కూడా కల్పిస్తే చాలా సంతోషిస్తారు. వ్యవసాయం చేసే వారికి, వ్యవసాయ కూలీలకు కూడా కార్మికులకు కల్పించిన సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుంది. రోగాల భారీన పడ్డ వారికి చెట్లు కొట్టడానికి వెళ్లి క్రింద పడ్డ వారికి, పిడుగు పడి మరణించిన వారికి, ప్రమాదాలకు గురైన వారికి ఇతరత్రా కారణాల మరణించిన వారికి కార్మికులకు కల్పించిన సౌకర్యం వారికి కూడా వర్తింప చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. రైతులకు మంచి సందేశం పోతుందని, ఆ విధంగా ఆలోచన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: అధ్యక్షా, పట్టణాలలో ఉన్న అడ్డా కూలీలు ఎండకు ఎండి వాన తడుస్తున్నారని వారికి అవుతుందని అంటున్నారు. దాని గురించి కూడా ఆలోచిస్తున్నాము. వారికి షెడ్స్ ఏర్పాటు చేసి, మంచినీటి సౌకర్యం కల్పించాలనే ఆలోచన చేస్తున్నాము. దాదాపు రూ.600కోట్లు మనకు రావలసి ఉంది. దాని గురించి కోర్టులో కేసు వేశాము, సెంట్రల్ గవర్నమెంట్‌కు కంప్లైంట్ చేశాము. ఇప్పటి వరకు రూ.191 కోట్లు వచ్చాయి, ఇంకా రూ.400 కోట్లు మనకు రావలసి ఉంది. అది కూడా పరిష్కారం అవుతుంది. తెలంగాణ భవనాల కార్మికులకు మొత్తం7,96,130 మందిగా గుర్తించడం జరిగింది. వారికి ఇప్పటి వరకు 25 వేల మంది కార్మికులకు రూ.18 కోట్లు అందించడం జరిగింది.

గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా

ప్రశ్న నెం. 5(1324)

సర్వ శ్రీ శ్రీనివాస్ గౌడ్ .వి (మహబూబ్‌నగర్), ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి (జనగాం), మనోహర్ రెడ్డి దాసరి (పెద్దపల్లి), దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి) – గౌరవనీయులైన ఆబ్కారీ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఎక్స్ గ్రేషియాకు సంబంధించి కల్లు గీత కార్మికులకు చెల్లించవలసిన బకాయిలు పెండింగులో వున్న విషయం వాస్తవమేనా;

ఆ) సదరు పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వం నిశ్చయించిందన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి ; రాష్ట్రంలో కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

ఆబ్కారీ శాఖ మంత్రి గారు (శ్రీ టి. పద్మారావు): అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) తెలంగాణ ప్రభుత్వం 5-5-2015 తేదీగల రెవెన్యూ (ఆబ్కారీ. ii) శాఖ జి. ఓ. ఆర్‌టి. నెం.200 ద్వారా 28,25,000/- లను, 22-9-2015 తేదీగల రెవెన్యూ (ఆబ్కారీ. ii) శాఖ జి. ఓ. ఆర్‌టి. నెం. 446 ద్యరా 28,25,000 /- ల మొత్తాన్ని కల్లు గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా చెల్లింసు నిమిత్తం బడ్జెట్‌ను విడుదల చేసింది.తెలంగాణ ప్రభుత్వం 5-11-2014 తేదీగల పంచాయతీరాజ్ శాఖ జి.ఓ.ఎంఎస్.నెం . 17 లో 50 సంవత్సరాల వయస్సును దాటిన కల్లుగీత కార్మికులకు నెలవారీ ఫించనును రూ. 200/- నుండి రూ. 1000/- లకు పెంచింది. మరణం, శాశ్వత అంగ వైకల్య సమయంలో కల్లుగీత కార్మికులకు చెల్లించవలసిన ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ. 2,00,000/- ల నుండి రూ. 5,00,000/- లకు పెంచాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీ వి. శ్రీనివాసగౌడ్: ఈ టాడీ సొసైటీలన్నీ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ నుండి తొలగించి కోపరేటివ్ డిపార్ట్‌మెంట్‌కు మార్చే ప్రతిపాదన గతంలో ఉంది. ఆ ప్రతిపాదన ఏమైనా ఉందా? ఉంటే అది ఎప్పటిలోగా అమలు చేస్తారు? గత ప్రభుత్వం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇస్తామని, చెట్లు పెంచుతామని కాగితాలకే పరిమితమైంది. అది ఇచ్చినట్లుగా ఎక్కడా కనిపించడం లేదు. ఒకవేళ ఇస్తే ఎన్ని ఎకరాల భూమి ఇచ్చారు. ఆ జీఓ ఇప్పుడు అమలవుతుందా? లేదా? అది ఎప్పటి లోగా అభివృద్ధి చేయగలుగుతారు?

మన ప్రభుత్వం హరితహారంలో భాగంగా చాలా వరకు ఈత, తాటి చెట్లను పెంచడానికి శ్రద్ధ చూపించడం జరిగింది. ఇప్పటి వరకు ఎన్ని చెట్లు పెట్టారు? ఇంకా ఎన్ని చెట్లు పెడుతున్నామో చెప్పాలి. మన ముఖ్యమంత్రిగారు ఎలక్షన్సు కంటే ముందు

హైదరాబాదులో అక్రమంగా మూసివేసిన దుకాణాలను తెరిపిస్తానని చెప్పి, హైదరాబాదులో కల్లు దుకాణాలను తెరిపించడం జరిగింది. గీత కార్మికులకు సంబంధించిన పాత బకాయిలు రూ.10 కోట్ల వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించారు. వారికి రూ.1000 పెన్షన్ పెంచారు. ఇటీవల కల్తీ కల్లు వల్ల చాలా మంది మరణిస్తున్నారని కొన్ని పత్రికలు రాయడం చాలా బాధాకరము. ఈ రోజు కల్లు విస్కీ త్రాగడమనేది ఒకవ్యసనం . అంతేకాక గుట్కా, పాన్‌పరాగ్‌లాంటివి మంచి వ్యసనాలు కావు. ఆ వ్యసనాలు 30, 40 సంవత్సరాల పాటు అలవాటున్న వారు ఒకేసారి మానివేస్తే వారు మానసిక ఆందోళనకు గురై చనిపోయే ప్రమాదం ఉంది. కల్లు కూడా ఒక వ్యసనం . అక్కడక్కడ కల్లును కల్తీ చేస్తున్నారు. మా ముఖ్యమంత్రిగారు కల్తీని నివారించాలని , చెట్లు పెంచాలని, చెట్లు పెంచడానికి డ్రిప్ ఇరిగేషన్ ఇస్తానని, బోర్లు వేయిస్తామని చెట్లు పెంచాలని అన్నారు. డీ–ఎడిక్షన్ వల్ల చాలా మంది చనిపోవడం జరిగింది. అది ఇమ్మీడియట్‌గా బంద్ చేయకుండా చిన్నగా తక్కువగా తీసుకుంటూ బంద్ చేస్తే బాగుండేది. అటువంటివాటిని కల్లు వల్ల చనిపోయారని పత్రికలో పని కట్టుకొని వ్రాయడం వల్ల గీత కార్మికులు ఆందోళనకు గురి అవుతున్నారు. ప్రివెన్షన్ ఆఫ్ అడల్ట్రేషన్ అండ్ డిటెక్షన్ యాక్ట్‌ను భారతదేశం గుర్తించిందా లేదా? దీనిని ఆహారంగా గుర్తించారు. కల్తీ అనేది పండ్లను రైపెన్ అవ్వడానికి కార్బైడ్ వాడుతున్నారు. పసుపు, ఉప్పు అన్నింటిలో కల్తీ జరుగుతుంది. ఈ కల్తీ ఆహారం వల్ల క్యాన్సర్ వచ్చి చనిపోతున్నారు. ఈ కల్తీని ఆపవలసిన అవసరం ఉంది. క్యాన్సర్ చాలా ప్రమాదకరమైనది కల్తీని నివారించాలి. కల్లు సొసైటీలకు ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని కోరడం జరిగింది. హైబ్రిడ్ విత్తనాలు ద్వారా చెట్లు పెంచితే కల్తీ కల్లు దూరమవుతుంది. అవవాదుల నుండి దూరం చేయవలసిందిగా ఎడిక్షన్ సెంటర్స్, కౌన్సిలింగ్ సెంటర్సును ఏర్పాటు చేసి, చావుకు బాధ్యులు కాకుండా చూడాలని కోరుతున్నాను.

10.50 ఉ. శ్రీ యం. యాదగిరి రెడ్డి : అధ్యక్షా, ఎక్స్‌గ్రేషియా గురించి మంత్రి గారు చెప్పారు, చాలా సంతోషం. చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు రికార్డ్ చెబుతుంది. ఒకసారి చెట్టు మీద నుండి పడి కాళ్లు, చేతులు విరిగితే, ఆ వ్యక్తి బ్రతికున్నా కూడా చనిపోయినట్టే లెక్క. చెట్టుపై నుండి పడి, అవిటివారైన వాళ్లకు శాశ్వతంగా, బ్రతుకుతెరువు కల్పించడం గురించి ప్రభుత్వం ఆలోచించాలి. కల్లు దుకాణాలకు ప్రభుత్వం అనుమతించింది కాని దానికి తగినట్లుగా చెట్లు లేవు. ప్రభుత్వం హరితహారం కార్యక్రమం తీసుకొచ్చింది. శ్రీనివాస్ గౌడ్ గారు చెప్పినట్లుగా గ్రామాలలో అన్ని ట్యాంక్ బండ్లపై తాడిచెట్లను పెట్టాలని కోరుతున్నాను. వర్షాలు తగ్గినా కట్టకు పదును ఉంటుంది కాబట్టి తాడిచెట్లు, ఈతచెట్లు తప్పనిసరిగా పెట్టాలని కోరుతున్నాను. లోగడ ప్రభుత్వాలలో, ఆబ్కారి విషయంలో ఎం.ఎల్.ఏలందరికీ మామూళ్లు వచ్చేవి. దాంతో, కల్తీ జరిగి, ఆ కల్తీ కల్లు, సారా తాగినవారి లివర్, కిడ్నీలు డ్యామేజ్ అయ్యేవి. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ఆరేళ్లు జనగాం నియోజకవర్గంలో తిరిగినప్పుడు, నేను 95 చావులకు అటెండ్ అయ్యాను. వారు కల్తీ సారా తాగి, లివర్, కిడ్నీస్ డ్యామేజ్ అయి చనిపోయినట్లు నేను లోతుగా అధ్యయనం చేసినప్పుడు తెలిసింది. మన ప్రభుత్వం వచ్చింది కాబట్టి, కొత్త ఒరవడిని మనం సృష్టించాలి కాబట్టి, ప్రజల ప్రాణాలను కాపాడాలి కాబట్టి ఆ విషయమై ఇప్పుడు ఉన్న టాస్క్‌ఫోర్స్‌ను బలోపేతం చేసి, చట్టానికి పదును పెట్టవలసిన అవసరం ఉంది. ఈ మధ్య లిక్కర్, సారా దుకాణాలను ఓపెన్ చెయ్యాలని పెట్టిన ప్రతిపాదనలకు గగ్గోలు పెట్టారు. మా చిన్నతనంలో మొద్దుసారా ఉండేది. ఉడెన్ డ్రమ్స్‌లో వాటిని భద్రపరిచేవారు. వాటికి కొలతలు ఉండేవి. కొలతలు లేని గుడాంబ తాగడం వల్ల ఎంతో మంది ప్రాణాలను పోగొట్టుకున్నారు. గ్రామాలలో అనేక మంది మహిళలు వితంతువులయ్యారు. ఎన్నో కుటుంబాలు దిక్కుమొక్కూ లేకుండా బతుకుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వం పునరాలోచించవలసిన అవసరం ఉంది. ఏది ఏమైనా చనిపోయిన వారికే కాకుండా, చెట్లపై నుండి కింద పడిన వారికి, శాశ్వతంగా జీవనోపాధి కల్పించాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. మనోహర్ రెడ్డి : అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలో అనాది నుండి గౌడ కులస్తులు కల్లు గీచి జీవనోపాధి చేస్తున్నారు. ప్రస్తుతం ఇప్పుడు తాడిచెట్లు ఎండిపోయాయి. దానికి గాను ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుందా? కొన్ని గ్రామాలలో గౌడ సొసైటీలకు అయిదెకరాల భూమిని ఇవ్వడం జరిగింది. ఆ భూమిలో ఏమైనా చెట్లు పెట్టారా? వెనుక, చాలా మంది గౌడ కులస్తులు చదువుకోక వృత్తి మీద ఆధారపడి జీవించేవారు. ఇప్పుడు చాలా మంది చదువుకొని వృత్తిలోకి వస్తున్నారు కాబట్టి వారికి టాడీ ట్యాపింగ్ మెషీన్స్ ఇచ్చే ఆలోచన ఉందా, ఇస్తే ఎప్పటిలోగా ఇస్తారని మంత్రి గారిని అడుగుతున్నాను. హరితహారంలో భాగంగా తాడిచెట్లను నాటాలని చెబుతున్నారు. జీలుగు చెట్లు వల్ల ఎక్కువ కల్లు పారే అవకాశం ఉందని నేను విన్నాను. జీలుగు చెట్ల వల్ల, రోజుకు 60-70 లీటర్ల కల్లు పారుతుందని నేను విన్నాను. అటువంటి చెట్లను వీటికి సప్లిమెంట్‌గా వాడి, చెరువు కట్టలపై పెడితే, ఎక్కువ కల్లు పారి, కల్తీ కల్లును నిరోధించడానికి అవకాశం ఉంటుంది. ఆ విషయమై ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా? కల్తీ కల్లు విషయంలో,

గుడుంబా విషయంలో చర్యలు తీసుకుంటే బాగుంటుందని, గౌడ కులస్తులు వాళ్ల వృత్తి చేసుకునే పరిస్థితి ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ దుర్గం చిన్నయ్య : అధ్యక్షా, చనిపోయిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారు. అంగవైకల్యం ఏర్పడిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తారా? గీత కార్మికులకు చెల్లించవలసిన ఎక్స్‌గ్రేషియా బకాయిలు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తమేనా? మన తెలంగాణలో ఎంత మంది గీత కార్మికులకు ఈ 15 నెలలో, ఎక్స్‌గ్రేషియా చెల్లించారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. అట్టి బకాయిలను వెంటనే విడుదల చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందా? మా అదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో, మిషన్ కాకతీయ క్రింద ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఈతచెట్లను ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుని నాటినట్లుగా మా దృష్టికి వచ్చింది. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్లు కొన్ని చెట్లను పెంచడం జరిగింది. మిషన్ కాకతీయ పథకం క్రింద చెరువు కట్టలపై నాటడానికి , కొన్ని ఈత చెట్లను సప్లై చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఆ రకంగా ఈత చెట్లను పంపిణీ చేశారా అనే విషయాన్ని చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, గీతకార్మికులకు చెట్లను పెంచడానికి గతంలో ల్యాండ్స్ ఇవ్వడం జరిగిందా, ఇస్తే ఎన్ని సొసైటీలకు ఇచ్చారని శ్రీనివాస్ గౌడ్ గారు అడిగారు. జీఓ ఎం.ఎస్. నెం. 560 ద్వారా, 2751 ఎకరాల భూమిని గీత కార్మికులకు కేటాయించడం జరిగింది. అందులో అనేక సొసైటీలకు చెందిన సభ్యులు, వారికి కేటాయించిన స్థలంలో చెట్లు పెట్టడం జరిగింది. కొన్ని చోట్ల మాత్రం స్థలాలు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు ఈ మధ్యనే చెప్పడం జరిగింది. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా ఎక్కడెక్కడ చెరువు కట్టలున్నాయో, అక్కడ తాడి, ఈత, కర్జూరం చెట్లను నాటాలని ఆదేశాలివ్వడం జరిగింది.

11.00 ఉ. మొన్న జరిగిన హరితహారంలో భాగంగా 4,74,320 తాటి, ఈత చెట్లు, 3,14,650 ఖర్జూర చెట్లు నాటడం జరిగింది. గత 15 నెలల కాలంలో ఎక్స్‌గ్రేషియా పూర్తిగా చెల్లించారా, ఇంకా ఏమైనా బకాయిలు ఉన్నాయా అని గౌరవసభ్యులు యాదిగిరి గారు, మనోహర్‌రెడ్డిగారు కూడా అడిగారు. 2011 నుంచి 2014వరకు నాలుగు సంవత్సరాలలో చనిపోయిన 158 కుటుంబాలకు గత పాలకులు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదు, అదే విధంగా టిఏ, డీఏ బకాయిలు పెట్టారు. మా ప్రభుత్వం వచ్చిన తరవాత గత నాలుగు సంవత్సరాలుగా ఉన్న బకాయిలను 158 కుటుంబాలకు రూ.6.74కోట్లు చెల్లించడం జరిగింది. రూ.30కోట్లు ప్రభుత్వం నుంచి ప్రత్యేక గ్రాంటుగా తీసుకొని టీఏ, డీఏలతో సహా ఎక్స్‌గ్రేషియాగా అంగవైకల్యం చెందినవారందరికీ రూ.50వేలు, చనిపోయినవారికి రూ.2లక్షలు పూర్తిగా చెల్లించడం జరిగింది. రవీంద్రభారతిలో కార్యక్రమం నిర్వహించి వారందరికీ ఎక్స్‌గ్రేషియా పూర్తిగా చెల్లించడం జరిగింది.

గడచిన ఐదారు మాసాలలో 32 మంది గీతకార్మికులు చనిపోయారు. వారికి ఇప్పటికే రూ.29లక్షలు విడుదల చేయడం జరిగింది. 68 మంది గీతకార్మికులకు సంబంధించిన విషయం విచారణలో ఉంది. 282 మంది శాశ్వత అంగవైకల్యం చెందినవారున్నారు. చనిపోయిన గీతకార్మికులకు రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడం జరుగుతుంది. శాశ్వత అంగవైకల్యం చెందినవారికి రూ.50వేలు, తాత్కాలికంగా వైకల్యం చెందినవారికి రూ.10వేలు చెల్లిస్తున్నాం. ఇటీవలే ప్రియతమ ముఖ్యమంత్రిగారు నల్గొండ జిల్లాలో గీతకార్మికులు చనిపోతే అందించే పరిహారాన్ని రెండు లక్షల నుంచి అయిదు లక్షలకు పెంచారు. శాశ్వతంగా అంగవైకల్యం చెందినవారికి గతంలో రూ.50వేల ఎక్స్‌గ్రేషియా ఉంటే దానిని కూడా రూ.5లక్షలకు పెంచడం జరిగింది. ఎందుకంటే వారు ఇంకేమీ పనిచేసుకోలేరు కాబట్టి ముఖ్యమంత్రిగారు ఆ మొత్తాన్ని కూడా పెంచారు. ఈ మధ్య చనిపోయిన గీతకార్మికులకు పరిహారం అందించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. త్వరలోనే వారికి కూడా ఎక్స్‌గ్రేషియా పూర్తిగా చెల్లించడం జరుగుతుంది. శాశ్వత అంగవైకల్యం పొందిన 285 మందికి పరిహారం అందించే విషయం కూడా విచారణలో ఉంది కాబట్టి విచారణ పూర్తయిన వెంటనే వారికి కూడా రు.5లక్షల చొప్పున చెల్లించడం జరుగుతుంది.

గౌరవసభ్యులు మనోహర్‌రెడ్డిగారు మాట్లాడుతూ గీతకార్మికులు చెట్టుపైనుంచి కిందపడి చనిపోతున్నారు కాబట్టి ఆ మరణాలను నివారించడానికి చెట్లు ఎక్కడానికి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని చెప్పారు. మొన్నీమధ్యనే కేరళ రాష్ట్రంలో చెట్లను ఎక్కడానికి అధునాతన మెషినరీ వచ్చింది కాబట్టివాటిని మన రాష్ట్రానికి తెప్పించి పరిశీలించడం జరిగింది. ఒక్కొక్క మెషిన్ ధర రూ.10వేలు ఉంది. గీతకార్మికులకు ఎక్కువ మెషీన్లు కావాలి కాబట్టి పెద్దమొత్తంలో తీసుకొంటే ఒక్కొక్కటి నాలుగువేల నుంచి అయిదు వేల రూపాయలవరకు తగ్గవచ్చని చెప్పారు. ముఖ్యమంత్రిగారితో చర్చించి అదనంగా నిధులు కేటాయింపజేసుకొని కొన్ని మెషిన్లను తెప్పించి జిల్లాకు కొన్ని చొప్పున అందించడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారితో చర్చించి నిర్ణయం తీసుకొన్న తరవాత శాసనసభ సమావేశాలు పూర్తయినా సంబంధిత సభ్యులకు లేఖ ద్వారా తెలియజేస్తాం. కల్లు సొసైటీలను

అనుమతిస్తూ ప్రభుత్వ జీవో ఉంది కాబట్టి కల్లు సొసైటీలకు గ్రామాలలో స్థలాభావం ఉంటే దానిని కూడా తప్పకుండా పరిశీలిస్తాం.

గ్రామంలో భూమి అందుబాటులో లేక హరితహారంలో భాగంగా మన రాష్ట్రంలో ఉన్న నర్సరీలలో అందుబాటులో ఉన్న మొక్కలు 50వేలు మాత్రమే. ఎక్సైజ్‌శాఖకు గౌరవ ముఖ్యమంత్రిగారు ఇద్దరు డీఎఫ్ఓలకు కేటాయించారు. వారితోబాటు ఎక్సైజ్ అధికారులకు కూడా కేరళ, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు పంపించి ఎన్ని మొక్కలు అక్కడ అందుబాటులో ఉంటేవాటిని కూడా తెచ్చి జిల్లాలలో హరితహారంలో భాగంగా నెలకొల్పిన నర్సరీలలో పెంచడం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు 5లక్షల తాటి, ఈత మొక్కలను రాష్ట్రంలో నాటాలని ఎక్సైజ్ శాఖను ఆదేశించడం జరిగింది. దానికి కూడా మా అధికారులు సిద్ధమవుతున్నారు. మన రాష్ట్రంలో ఉన్న తాటి, ఈత మొక్కలతోబాటు ఇతర రాష్ట్రాలనుంచి కూడా తెప్పించి 5లక్షల తాటి, ఈత మొక్కలను మన రాష్ట్రంలో నాటడం జరుగుతుంది.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్: అధ్యక్షా, మంత్రిగారు ఒకదానికి నేరుగా సమాధానం చెప్పాలి. ఇటీవల చనిపోయినవారు కల్తీ కల్లును సడెన్‌గా బంద్ చేసినందుకు చనిపోయారా, కల్లు వ్యసనానికి బానిసై చనిపోయారా, ఆందోళనతో చనిపోయారా అనేది మంత్రిగారు చెప్పాలి. కల్తీ కల్లు వల్ల చనిపోయినచో ఆ వృత్తిని నమ్ముకొన్నవారు మానసిక బాధతో కల్తీకల్లుతో చనిపోయారని బాధతో చెప్పుకోలేక మానసికంగా కృంగిపోతున్న సంగతి వాస్తవమా, కాదా? వారి చావుకు కారణమేమిటి? కల్తీ కల్లు వల్ల చనిపోయారా? కల్తీ కల్లును బంద్ చేసినందుకు చనిపోయారా అనేది చెప్పాలి. కల్తీ కల్లును బంద్ చేసినందుకు మానసికవేదనకు గురై చనిపోతే అధికారులమీద ఏమైనా చర్యలను చేపడుతున్నారా? గుట్కాలాంటివి కూడా సడెన్‌గా బంద్ చేస్తే కూడా వెంటనే చనిపోతారు కాబట్టి బంద్ చేసేటప్పుడు కొన్ని చర్యలు చేపట్టాలి. ఆ చర్యలు చేపట్టనందుకే చనిపోయారని చెబుతున్నారు. ఆ విషయం వాస్తవమా, కాదా చెప్పాలి. కల్లుగీతను కల్లు సహకార సొసైటీలకు ఇవ్వాలని స్పష్టంగా ఉంది. అది అమలవుతుందా, లేదా చెప్పాలి. ఈరోజు ప్రభుత్వానికి పన్ను చెల్లించే వృత్తి గీత వృత్తి. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి వృత్తులు బడా కంపెనీల చేతుల్లోకి వెళ్లాయి, ఆ విధంగా వృత్తులు పూర్తిగా దెబ్బతిన్నాయి. కేవలం ఒకటిరెండు వృత్తులు మాత్రమే ఇంకా ఉన్నాయి. కొంతమంది అధికారులు అత్యుత్సాహంతో చర్యలు చేపట్టినందుకు చేతివృత్తులు, కులవృత్తులవారు ఆందోళనతో బాధ పడుతున్నారు. దానికి ఏమి చర్యలు చేపడతారో మంత్రిగారు చెప్పాల్సిన అవసరముంది.

శ్రీ టి.పద్మారావు: అధ్యక్షా, కార్పోరేషన్‌కు కల్లు సొసైటీలను ఇవ్వాలని గౌరవసభ్యులు అడిగారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. శ్రీనివాస్ గౌడ్ గారిలాగేనేనూ ఆ జాతికి చెందినవాడినే. ఆయనొక్కరికే గౌడుల మీద ప్రేమ కాదు. మంత్రిగా నాకు కూడా మావారి మీద ప్రేమ ఉంటుంది. నా పేరు పద్మారావు గౌడ్. గౌరవ ముఖ్యమంత్రిగారు నన్ను కేబినెట్‌లోకి తీసుకొనేటప్పుడు నాపేరు పద్మారావు గౌడ్ అనే చెప్పడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినది వాస్తవం. ఈ మధ్య పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో కల్తీకల్లు వలన చనిపోయారని హెడ్‌లైన్స్ ఇవ్వడం జరుగుతుంది. లోపలి వార్తలో కల్లుకు బానిసై చనిపోయారని రాస్తున్నారు. ఏ సొసైటీలో కల్తీ కల్లు తాగిన వారు చనిపోతే ఆ ఆ సొసైటీవారే అందుకు బాధ్యులు. సంవత్సరాల తరబడి కల్తీ కల్లుకు, గుడుంబాకు బానిసైన వ్యక్తులు చనిపోతున్న విషయాన్ని గమనించిన ముఖ్యమంత్రిగారు కల్తీకల్లును, గుడుంబాను నిషేధించడంవల్ల స్వచ్ఛమైన కల్లు మాత్రమే ప్రస్తుతం లభిస్తున్నందున కల్తీకల్లుకు బానిసైనవారు కొద్దిమంది చనిపోయారని వార్తలు చదవడం జరిగింది. కానీ పోస్టుమార్టం రిపోర్టులు ఏమీ రాలేదు. అటువంటివి వస్తే తప్పకుండా పరిశీలిస్తాం. కల్తీకల్లుపై ఉక్కుపాదం మోపడంవల్లనే జరిగింది కానీ కల్తీ కల్లు తాగి ఏ ఒక్క వ్యక్తి కూడా చనిపోలేదు. కేవలం అభూతకల్పనలు, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో రావడంవల్ల ఒక అభూతకల్పన జరుగుతుంది తప్ప ఇంకొకటి కాదు. ఒక వ్యక్తి కూడా కల్తీ కల్లు తాగి చావలేదు.

11.10 ఉ. ప్రధాన మంత్రి 15 అంశాల కార్యక్రమం

ప్రశ్న నెం.6(1153)

Sarvasri Akbaruddin Owaisi (Chandrayanagutta), Mumtaz Ahmed Khan (Yakuthpura), Mohd. Moazam Khan (Bahadurpura), Jaffar Hussain (Nampally), Syed Ahmed Pasha Quadri (Charminar), Ahmed Bin Abdullah Balala (Malakpet), Kausar Mohiuddin (Karwan) - Will the Chief Minister be pleased to state:

a) Whether the schemes and programmes under Prime Minister's 15 Point Programme for minorities are implemented in the State?

b) If so, the quantum of funds allocated by the Centre and funds utilized under this Scheme in the State?

DY. CHIEF MINISTER FOR REVENUE (SRI MOHD. MAHMOOD ALI) (ON BEHALF OF CHIEF MINISTER): a) Yes, Sir.

b) Statement is placed on the Table of the House.

Schemes of Prime Minister's 15-Point Programme under implementation in Telangana State.

I. Multi Sectoral Development Programme for Minorities :

The MsDP scheme is aimed at improving the infrastructure in Health, Housing and Educational sectors. This scheme is implemented in Minority Concentrated Blocks and Minority concentrated Towns all over the Country. The Govt. of India sanctioned an amount of Rs.33.76 crores under MsDP for MCTs namely Rajendra Nagar, Tandur, Nizamabad, Bodhan, Adilabad and Kagaznagar. Further an amount of Rs.18.95 crores for MCBs namely Kohir, Nyalkal, Zaheerabad, Yedapally and Renjal Blocks is sanctioned. The above amounts includes Central share of 75% and 25 % State contribution. The MsDP is to be implemented over a period of five years. The District Collectors have been asked to take up the implementation of these works.

As per MsDP guidelines the Govt. of Telangana created a State Level Monitoring Committee to review and monitor the implementation of schemes under the Prime Minister's new 15-Point Programme under the chairmanship of the Chief Secretary vide G.O.Ms.No. 8, Minorities Welfare (Estt-II) Department, dated. 27.11.2014.

II. Scholarship schemes for Minorities (Govt. of India):

The Govt. of India is implementing Scholarship scheme under three Heads (a) Pre-matric Scholarship for minorities (b) Post Matric Scholarships for minorities and (c) Merit-cum-means scholarship for minorities as per the Prime Minister's New 15-Point Programme for Minorities. The Number of students applied and the amounts sanctioned for the year 2014-15 are as follows:

2014-2015

Sl. No.	Pre-matric scholarship	Post-matric scholarship	Merit-cum-means	Total No. of applicants	Total amount sanctioned
1	a)1,76,178 applicants. b) **Rs.48.02 crores**	a)12,258 applicants b) **Rs.7.26 crores**	a)1259 applicants b)Rs.3.38 crores	1,89,685	**Rs.58.66 crores**

K.CHANDRASHEKAR RAO,
CHIEF MINISTER

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): محترم اسپیکر صاحب! منسٹر صاحب نے جواب دیا ہے۔ میں صرف دو سے تین باتیں منسٹر صاحب کے علم میں لانا چاہتا ہوں۔ سب سے پہلی بات تو یہ ہے کہ یہ اس پروگرام کے تحت اپنی reply میں منسٹر صاحب نے کہا کہ State level کی کمیٹی constitute کردی گئی ہے۔ تو اس State level کی کمیٹی میں NGOs اور مسلم organizations کے ارکین کو بھی شامل کرنے کا provision ہے، State کے Legislators کو بھی اس کمیٹی میں لینا ہے، اور State کے لوک سبھا ممبرس اور راجیہ سبھا کے ممبرس کو بھی لینا ہے۔ اور جس جی او کی اجرائی کی بات کی گئی ہے، اس جی او میں ان چیزوں کا ذکر نہیں کیا گیا ہے۔ تو میں ڈپٹی چیف منسٹر صاحب سے جواب چاہتا ہوں کہ آپ کب ان ارکین کو بھی اس State Level Committee میں include کریں گے؟ دوسری چیز District Level Committees بھی اس میں constitute کرنا چاہئے تاکہ یہ جو Prime Minister's 15 Point Programme ہے، اس کو موثر اور کامیاب طریقہ سے روبہ عمل لانے میں کیا کیا جاسکتا ہے، اس پر بھی روشنی ڈالی جاسکے۔ تو میں اس کے ساتھ ہی ساتھ یہ بات بھی ضرور منسٹر صاحب کے علم میں لانا چاہوں گا کہ انہوں جو reply کو table کیا، اس میں صرف Scholarships for minorities کا ذکر کیا، جبکہ یہ جو 15 Point Programme ہے، اس میں Integrated Child Development Services کا بھی ذکر ہے، اس میں Supplementary Nutrition Programme کا بھی ذکر ہے، اس میں سرواشکشا ابھیان کے بارے میں بھی ہے، سورنا جینتی گرام روزگار یوجنا بھی ہے، اندرا آواس یوجنا بھی ہے، جواہرلعل نہرو نیشنل اربن رینوول مشن بھی ہے اور Urban Infrastructure in Governance بھی ہے، Urban Infrastructure Development Scheme for Small and Medium Towns بھی ہے، National Rural Drinking Water بھی ہے، Integrated Child Protection Scheme بھی ہے، اور ان سارے اسکیمات میں جو جملہ رقم مرکزی حکومت کی طرف سے ریاستی حکومت کو آئی ہے، اگر ہم دیکھتے ہیں تو وہ lakhs میں 482409.9 رقم آئی ہے ریاست تلنگانہ کو، اور اگر اس کا 15% لیتے ہیں تو وہ پھر lakhs میں 72361.48 ہوتا ہے۔ یہ سال 2014-15 کے لئے ہے۔ اگر سال 2015-16 کو لیتے ہیں تو جملہ رقم مرکزی حکومت سے جو آئی ہے ان سارے اسکیمات میں وہ in lakhs میں 180552.9 ہے۔ اگر اس کا بھی ہم 15% لیتے ہیں تو پھر lakhs میں 27082.93 ہوتا ہے۔ تو محترم اسپیکر صاحب! ہم 2015-16 کا اگر لیتے ہیں، lakhs میں تو 270.82 کروڑ ہوتے ہیں، اور اگر ہم دو سال کا لیتے ہیں تو یہ 994.44 کروڑ ہوتے ہیں۔ تو اس طریقہ سے یہ amount خرچ ہونا ہے ان اسکیمات کے لئے۔ تو میں اور زیادہ تفصیل میں گئے بغیر، کیونکہ یہ بہت سی چیزیں ہیں، اور میں یہ بات بھی ضرور آپ کے ذریعہ ہمارے ڈپٹی چیف منسٹر محمود علی صاحب کے علم میں لانا چاہتا ہوں کہ جب ریاست آندھرا پردیش تھا تو اس وقت بھی State Level Committee بنائی گئی تھی جس میں میں رکن تھا اور ہم وقتاً فوقتاً اس کی میٹنگ کیا کرتے تھے اور کتنے فنڈس utilize ہوئے ہیں، خرچ ہوئے ہیں، اس کے اوپر کافی مشاورت ہوتی تھی۔ میرے پاس وہ ساری تفصیلات ہیں حالیہ دس سال کی کہ کتنے پیسے کیسے خرچ ہوئے تھے،

کیونکہ میں خود بھی اس کارکن تھا۔تو میں آخر میں آپ کے ذریعہ حکومت سے یہ درخواست کروں گا کہ جلد از جلد آپ State Level Committees میں NGOs کو جو Muslim organizations کے اچھے مشہور لوگ ہیں، قابل لوگ ہیں جو کام کرتے ہیں ،ان کو include کیجئے، Legislators کو include کیجئے، Members of Parliament کو include کیجئے اور District Level کے Committees بھی لائیے تا کہ کامیابی کے ساتھ اس پروگرام کو ریاست تلنگانہ میں implement کیا جاسکے۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): ایم آئی ایم کے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب نے جو بات بتائی وہ یقیناً صحیح ہے کہ یہ جو کمیٹی سابق میں تھی، اس کے اندراب تلنگانہ بننے کے بعد کوئی review meeting نہیں ہوئی۔اور اس کمیٹی میں تقریباً پورے آفیسرس ہیں۔ہم ایم ایل ایز اور ایم پیز کے علاوہ ہمارے جو اچھے NGOs اور اچھے intellectuals ہیں، انہیں بھی اس کمیٹی میں ضرور شامل کریں گے اور یہ کمیٹی بہت اہم ہے۔یہ جو حکومت کا پندرہ نکاتی پروگرام ہے، اس پر اچھی طرح عمل آوری ہونا ہے ،کیونکہ مسلمان بہت backward ہیں، سچر صاحب کی رپورٹ بتاتی ہے کہ مسلمان دلتوں سے بھی زیادہ پچھڑے ہوئے ہیں۔ضرور ان کے بارے میں مسلسل میٹنگس ہونی چاہئیں اور جو بھی اسکیمس ہیں ان کو ہم ضرور implement کریں گے، اور District level پر بھی، جس طرح ہمارے فلور لیڈر اکبرالدین اویسی صاحب نے کہا، ضرور وہ بھی form کی جائے گی۔وہاں اضلاع میں بھی جو بھی minority NGOs ہوں گے، لیڈرس ہوں گے، تو ضرور انہیں اس میں لیتے ہوئے پندرہ نکاتی پروگرام پر ضرور عمل آوری کی جائے گی۔ریاستی حکومت کی جانب سے بھی اس پندرہ نکاتی پروگرام میں جو decisions ہیں، ان کے لئے ہم نے اس مرتبہ جامعہ نظامیہ کے لئے ساٹھ لاکھ روپے منظور کئے تا کہ وہاں پر اچھے سے اچھا کام ہو سکے۔آپ نے جو مشورے دئے، اس پر ضرور عمل آوری کی جائے گی۔

కొత్త జిల్లాల ఏర్పాటు

ప్రశ్న నెం.7(1234)

Sarvasri Muthireddy Yadagiri Reddy, Divakar Rao Nadipelli (Manchiryala), B.Sanjeeva Rao, Marri Janardhan Reddy - Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

a) Whether there is any proposal to re-organize the existing 10 districts and carve out additional districts for better governance and easy access of administration to the people;

b) If so, the steps initiated in the matter and the time by which the said process will be completed?

DEPUTY CHIEF MINISTER (REVENUE) (SRI MOHD,MAHMOOD ALI): (a) & (b): Under examination.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం అనే పదాన్నే వాడ కూడదని నిషేధించిన ఈ శాసనసభలో కొత్త రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్త జిల్లాల గురించి మాట్లాడే అవకాశాన్ని నాకు ఇచ్చినందుకు మీకు మరియు మా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను., నేను నా చిన్నతనం 1965వ సంవత్సరంలో హైదరాబాద్‌కు వచ్చాను. అప్పట్లో షాపింగ్ సెంటర్స్ కోఠి, ఆబిడ్స్, కింగ్స్‌వే ఈ మూడు ప్రాంతాల్లోటగి ఉండేవి. ఈ రోజు హైదరాబాద్‌లోని ఏ మూలన చూసిన వాటిని తలదన్నే విధంగా కూకట్‌పల్లి వైపు, దిల్‌సుఖ్‌నగర్ వైపు, సికింద్రాబాద్ వైపు, ఈసిఐల్ వైపు , బాంబే హైవే వైపు ఈ నాలుగు వైపులా సిటి నిండుగా విస్తరించింది. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ చేసినప్పుడు జిల్లాల్లో నియోజకవర్గాలు తగ్గి సిటీలో పెరగడం జరిగింది. వరంగల్ జిల్లాలో ఒక నియోజకవర్గం తగ్గడం మీకు తెలిసిందే.

11.20 ఉ.

పట్టణాల్లో ఒత్తిడి పెరిగిన విధంగా మౌలిక సదుపాయాలు కలిగించ లేకపోయాయి గత ప్రభుత్వాలు. రోడ్లు వెడల్పు చేసే పరిస్థితి ఇప్పుడు లేదు. ఇప్పటికే రోడ్ల మధ్యలో అనేక చారిత్రాత్మక కట్టడాలు వస్తున్నాయి వాటిని నియంత్రించాల్సిన అవసరం ఉంది. వలస రావడం కూడా తగ్గించాల్సిన అవసరం ఉంది. కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలు సువిశాలమైన జిల్లాలు కాబట్టి ఈ జిల్లాలను కూడా విభజించాల్సిన అవసరం ఉంది. ఆదిలాబాద్‌లోని మంచిర్యాలను జిల్లాగా విభజించాల్సిన అవసరం ఉందని ఇప్పటికే ప్రకటించారు. వారికి ధన్యవాదాలు. అన్ని జిల్లాల కేంద్రాల్లో ప్రజలకు పరిపాలన అందుబాటులోకి రావాలన్నా, సులభతరం కావాలన్నా, త్వరితగతిన సమస్యల పరిష్కారం కావాలన్నా ప్రభుత్వ యంత్రాంగం పెరగాల్సిన అవసరం ఉంది. అదే విధంగా మెదక్, కరీంనగర్, నల్గొండ ఈ విధంగా అనేక జిల్లాల్లో పౌర సంబంధాల విషయమై ఆయా జిల్లా ఎమ్ఎల్ఏలు, ప్రజా ప్రతినిధులతో చర్చ జరిపి ఏ విధంగా విభజన చేయాలనే అంశంపై నిర్ణయం తీసుకోవాలి. వరంగల్ జిల్లాలోని జనగామ నియోజకవర్గంలోని ఇంతకు ముందు పొన్నాల లక్ష్మయ్య గారు పిసిసి అధ్యక్షునిగా ఉండి, 30ఏళ్లు అధికారంలో ఉండి ఏమి చేశారో తెలియదు. నిజాం కాలం నాటి రైల్వే స్టేషన్, జిల్లాకు కావాల్సిన మాదిరిగా ఎడ్యుకేషన్ సెంటర్లు ఎదిగి ఉన్నాయి. పెద్ద ఆసుపత్రి కూడా ఉంది. జనగాంకు మెడికల్ కళాశాల తీసుకువచ్చే సౌకర్యాలు ఉన్నాయి, దానిని మెరుగు పరిచే స్థలం కూడా ఉంది. హైదరాబాదు వరంగల్ మధ్య ఇండస్ట్రీస్ కారిడార్ ఉంది. అక్కడి హైవేను 6లేన్ల

క్రింద మారుస్తున్నారు కాబట్టి, ఈ నియోజక వర్గానికి అన్ని విధాలా అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, చత్తీస్‌గడ్ ఐదు రాష్ట్రాలకుడలి జనగాం. ఈ విధంగా చాలా నియోజక వర్గాలు సౌకర్యాలు పెరిగి ఉన్నాయి. ఎక్కడికక్కడ జిల్లాలను పెంచితే హైదరాబాదుకు జనం రాకుండా తగ్గించవచ్చు. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు జిల్లాల వారీగా వస్తున్నాయి. కాబట్టి జిల్లాలు పెరిగితే జిల్లాల వారీగా కేంద్రం నుండి అధిక లబ్ది పొందే అవకాశం ఉంది. ఏ కోణం నుండి చూసినా జిల్లాల విభజన జరగాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి గారు చెప్తూ ఉండేవారు.

మిస్టర్ స్పీకర్ : యాదగిరి రెడ్డి గారూ, ప్రశ్నలు అడగకుండా సభను ఎక్కడికో లాక్కుపోతున్నారు.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి: అధ్యక్షా, ఒక్కటే నిమిషం పోయిన సంవత్సరం గాని, ఈ సంవత్సరం గాని ఉస్మానియా యూనివర్సిటీ నుండి పట్టా పుచ్చుకున్న వారే. దాని మీద చిన్న వివరణ. గతసారి ప్రభుత్వం ముందు ఉంచిన . . . (మైక్ కట్ చేయబడినది)

శ్రీ ఎన్. దివాకర్ రావు : అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు

మిస్టర్ స్పీకర్ : దివాకర్ రావు గారు సూటిగా ప్రశ్న అడగండి. మంత్రి గారు జవాబు ఇస్తారు.

శ్రీ ఎన్. దివాకర్ రావు : అధ్యక్షా, చాలా రోజుల నుండి ఎదురు చూస్తున్నాము. గౌరవ మంత్రి గారు శాసన సభలో చక్కటి సమాధానం ఇచ్చినందుకు మొదటగా వారికి ధన్యవాదాలు.

14సంవత్సరాలు పోరాటం చేసి చిన్న రాష్ట్రాల వల్లనే అభివృద్ధి చెందుతుందని మన నాయకుడు కేసీఆర్ గారు తెలంగాణ తెచ్చిన తరువాత 15 మాసాల లోపలే అభివృద్ధి ఏమిటో చూపించిన మహోన్నత వ్యక్తి ఆయన. అంతటితో ఆగకుండా పరిపాలనకు యోగ్యత ఉండాలి. జిల్లాలను విభజించాలన్న చక్కని ఆలోచనతో తెలంగాణ రాష్ట్రంలో మరికొన్ని జిల్లాలు చేయాలన్న ఆలోచన వారికి కలిగినందున యావత్ తెలంగాణ ప్రజలు వారిని అభినందిస్తున్నారని గుర్తు చేస్తున్నాను. ఈ విషయం ఎందుకు చెప్తున్నానంటే ముఖ్యంగా మా ఆదిలాబాద్ జిల్లా నుండి వేమన పల్లి పోవాలంటే 260కి.మీ. వెళ్లాల్సి ఉంటుంది. 1983సంవత్సరంలో ఎన్‌టిఆర్ గారు మంచిర్యాలకు వచ్చినప్పుడు ఈ జిల్లా ఇంత పెద్దగా ఉంది దీనిని విభజించాలని అంటే, 1999 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు గారు ఇప్పుడు ఎన్నికల కోడ్ అడ్డు ఉంది, తప్పకుండా జిల్లా చేద్దామని అన్నారు. తరువాత ప్రభుత్వం ఏర్పడిన తరువాత నేను కూడా శాసన సభ్యునిగా ఎన్నికయ్యాను. అప్పుడు నేను శాసన సభలో ప్రశ్న వేసినప్పుడు ఆయన ముఖం చాటు వేసుకున్నారు. కానీ, ఈనాటి మన ముఖ్యమంత్రి గారు మంచిర్యాలకు వచ్చినప్పుడు, మంచిర్యాలను జిల్లా చేస్తానని ప్రకటించిన సందర్భంలో మా ప్రాంతం అంతా చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే ఉద్యమం చేసి తెలంగాణను తీసుకొచ్చాడు, జిల్లా ప్రకటించాడని. మన దేశంలో ఉన్న గుజరాత్ లోని పోర్ బందర్‌లో 5,86,000 మంది జనాభా ఉన్న ప్రాంతం ఉంది. ఈ విధంగా చాలా రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో 4,3,2 లక్షల జనం ఉన్న ప్రాంతాలు ఉన్నాయి. కానీ, మా ఆదిలాబాద్ జిల్లాలో మాత్రమే 20,37,730 మంది జనాభా ఉన్నారు. అందులో మంచిర్యాల మండలంలోనే 2,20,000 మంది జనాభా ఉన్నారు. వేరే రాష్ట్రాల్లో 2లక్షల మంది జనాబా ఉంటేనే జిల్లాగా ఏర్పడితే మా మంచిర్యాల మండలాన్నే జిల్లాగా చేయవచ్చు. కానీ, గత పాలకులు ఈ విషయంపై దృష్టి సారించలేదు. ఈనాటి పాలకులు చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతో ముందుకు పోతున్నారు. రెవెన్యూ డివిజన్‌ల విషయంలోను, మండలాల విషయంలోను వారు నిర్ణయం తీసుకున్నందుకు యావత్ తెలంగాణ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నారు. అదే విధంగా మా ప్రాంత ప్రజల నుండి మంత్రి గారికి ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక అభినందనలు.

(కొంత మంది ఎమ్ఐఎమ్ మరియు టిఆర్ఎస్ సభ్యులు వారి వారి జిల్లాలు కూడా విభజన విషయమై మాట్లాడతామని కోరారు)

మిస్టర్ స్పీకర్: గౌరవ సభ్యులు ఒక్కసారి నా అప్పీలును కూడా వినాలి. సభలో ఇంత మందిసభ్యులు మాట్లాడ తామని అనుమతికోసం ఇన్ని చేతులు లేపడం అనేది నేను స్పీకర్‌గా మొదటిసారి ఈరోజు చూస్తున్నాను. అంటే గౌరవ సభ్యులందరూ వారి వారి నియోజక వర్గాలు జిల్లాలు కావాలనే ప్రతిపాదన పెట్టదలుచుకున్నారు. ప్రభుత్వం ఆ విషయమై కమిటీ వేసింది. మంత్రి గారు సమాధానం ఇస్తారు. గౌరవ సభ్యులు ఒకరు మాట్లాడినా, ఇద్దరు మాట్లాడినా సబ్జెక్ట్ అర్థమయ్యింది.

11.30
ఉ.

جناب سید احمد پاشاہ قادری (Janab Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب! ریاست تلنگانہ کے دس اضلاع کو مزید وسعت دینے کے لئے یا اضلاع میں اضافہ کرنے کی جو تجویز ہے، اگر حکومت سمجھتی ہے کہ اس سے تلنگانہ کی ترقی میں سہولت ہوگی اور اس سے بہتر طریقہ پر یہاں کے کام انجام دئے جاسکتے ہیں تو یقیناً اگر اس تعلق سے فیصلہ کرتی ہے تو مجلس اتحاد المسلمین یہ چاہتی ہے کہ ہماری بھی رائے اس میں شامل رہے۔ ہم بھی چاہتے ہیں کہ ہمارا تلنگانہ ترقی کرے، ہماری ریاست اچھی رہے، اور جو نئے اضلاع بنانا چاہ رہے ہیں، اس میں ہم بھی اپنی رائے دینا چاہتے ہیں۔ بعض لوگوں کا کہنا ہے کہ حیدرآباد کو چار حصوں میں تقسیم کیا جارہا ہے ۔آپ اس مسئلہ میں غور کیجئے، پورے تلنگانہ کے اضلاع کے تعلق سے۔ کہیں ایسا نہ ہو کہ بعد میں مستقبل میں کوئی مسائل کھڑے ہوجائیں جن سے دشواریاں ہوں، مشکلات ہوں، بہتر یہ ہے کہ آپ تمام جماعتوں سے بھی رائے لیجئے، مجلس اتحاد المسلمین بھی چاہتی ہے کہ اس میں اپنی رائے دے، اور حکومت کے ساتھ اس فیصلہ میں تلنگانہ کی ترقی کے لئے، اس کے اچھے مستقبل کے لئے ہم چاہتے ہیں کہ ہم اس میں مشورے دیں، اور حکومت سے درخواست ہے کہ وہ ایم آئی ایم پارٹی کو بھی اس میں مشاورت کے لئے طلب کرے، ہم اپنی رائے دینا چاہتے ہیں۔

శ్రీ ఎమ్.జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూల్): అధ్యక్షా, గతంలో సమైక్యాంధ్రప్రదేశ్ చాలా పెద్ద రాష్ట్రంగా ఉండడం వల్ల తెలంగాణకి రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని గౌరవ ముఖ్య మంత్రి గారు గమనించి, చిన్న రాష్ట్రాలతోనే దేశం అభివృద్ధి చెందుతుందని 2001వ సంవత్సరంలో ఉద్యమం ప్రారంభించిన సమయంలోనే చెప్పడం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కొత్త జిల్లాలను ఏర్పరచి ప్రజలకు పరిపాలన సౌలభ్యానికి అనుగుణంగా ఉండే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పది జిల్లాలను పెంచాలనే ప్రతిపాదన ఉందా? ఒకవేళ ఉంటే ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయాన్ని మంత్రి గారు సభ ద్వారా తెలియచేయాలని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలోని పాలమూరు జిల్లాలో 1959వ సంవత్సారానికి ముందు మా నాగర్‌కర్నూలు ప్రాంతం జిల్లాగా ఉండేది. పరిపాలన సౌలభ్యం రీత్యా దానిని పాలమూరుకు మార్చడం జరిగింది. గతంలో ఉన్న నాగర్‌కర్నూలు జిల్లను జిల్లాగా మార్చే ప్రతిపాదన ఉందా, లేదా అనే విషయాన్ని మంత్రిగారు తెలపాలని కోరుకుంటున్నాను.

శ్రీ బి. సంజీవ రావు (వికారాబాద్): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర సమితి ప్రణాళికలో 2014వ సంవత్సరంలో తాము అధికారంలోకి వస్తే, తెలంగాణలో 14 జిల్లాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొంది. రాష్ట్రంలో ఒక్క జిల్లాకు 5 శాసన సభ నియోజక వర్గాలు ఉండేలా మొత్తము 24 జిల్లాలుగా మార్చాలని ప్రకటించింది. కనుక దీనిలో మా జిల్లాలో 14 నియోజక వర్గాలు, 5 రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. మా జిల్లా జనాభా 53లక్షలు. కావున, దయచేసి మా జిల్లాను రంగారెడ్డి జిల్లాలో వికారాబాద్‌ను జిల్లాగా చేయాలని కోరుతున్నాను. ప్రజలకు సుపరిపాలన మెరుగైన పాలన అందించాలనే ఉద్దేశంతో ప్రస్తుతం ఉన్న పది జిల్లాలను పునర్వవస్థీకరించి అదనపు జిల్లాలను ఏర్పరిచే ప్రతిపాదన ఉన్నదా? ఈ విషయంలో చేపట్టిన వివరాలను, ఎప్పటిలోగా సదరు ప్రక్రియను పూర్తి చేస్తారనే విషయాన్ని తెలపాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి: అధ్యక్షా, మా నియోజకవర్గానికి సంబంధించిన ప్రజల ఆకాంక్ష మేరకు ఈ ప్రత్యేకమైన అంశంపై ఉన్న ప్రశ్నను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. మెదక్ పేరుకు మాత్రమే జిల్లాగా ఉంది. మెదక్ జిల్లా హెడ్ క్వార్టర్ సంగారెడ్డిలో ఉంది. అందువల్ల అక్కడ ఉన్న ప్రజలు సరైన పరిపాలన సౌలభ్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. గౌరవ ముఖ్య మంత్రి గారి దృష్టిలో ఈ విషయం ఉంది. ప్రభుత్వం కొత్త జిల్లాల విషయంలో కమిటీని వేసినందున ఆ కమిటీకి మీ ద్వారా అక్కడి ప్రజల ఆకాంక్షను తెలియచేస్తున్నాను. అక్కడ జిల్లాను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా ? ఈ ప్రతిపాదనలను ఎప్పటిలోపు పూర్తి చేస్తారు? ఎప్పటి నుండి అమలులోకి వస్తుంది? అనే విషయాలను తెలపాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తాటి. వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా జిల్లాలు పెంచే ఆలోచన పరిశీలనలో ఉందని గౌరవ డిప్యూటీ సి.ఎమ్. చెప్పడం చాలా సంతోషకరం. తెలంగాణలోనే అధికశాతం ఎస్.సి., ఎస్.టి.,లు ఉన్న జిల్లా మా ఖమ్మం. ఖమ్మం జిల్లాలో ఉన్న పది నియోజక వర్గాల్లో 5 గిరిజన నియోజక వర్గాలు, 2 దళిత నియోజక వర్గాలు ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో, భారతదేశంలోనే పుణ్యక్షేత్రమైన భద్రాచలం ఖమ్మం జిల్లాలోనే ఉన్నది. ఖమ్మం జిల్లాలో ఉన్న 46 మండలాల్లో 22 గిరిజన మండలాలు ఉన్నాయి. శాసన సభ మొదలయ్యే ముందు రోజు నుంచి ఖమ్మంలోని భద్రాచలంను జిల్లాగా ప్రకటించాలని స్వచ్ఛంధ సంస్థలు, రాజకీయ పక్షాలు, జె.ఏ.సి. ద్వారా ప్రభుత్వం దృష్టికి రావాలనే విన్నపంతో, ఆ ప్రాంతాన్ని తప్పనిసరిగా జిల్లాగా ప్రకటించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఆ ప్రాంతాన్ని తప్పకుండా జిల్లాగా ఏర్పాటు చేయాలనే విషయాన్ని తమరి ద్వారా కమిటీకి, ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): صاحب! تلنگانہ کے جو اضلاع ہیں، ان کا population بہت زیادہ ہے۔ ہندوستان میں 681 اضلاع ہیں، average population اس کا 19 لاکھ ہے۔ ہمارے تلنگانہ میں 10 اضلاع ہیں، average population پینتیس لاکھ ہے جس کی وجہ سے ہمارے جو کلکٹرس اور ایس پیز ہیں، ان کو کنٹرول کرنے میں ذرا تکلیف ہورہی ہے۔ اس لئے حکومت چاہتی ہے کہ تلنگانہ کے اضلاع میں اضافہ کیا جائے جیسا کہ ہمارے تمام MLAs متھی ریڈی یا دگری ریڈی صاحب، دواکر راؤ صاحب، جناردھن ریڈی صاحب، سنجیوا راؤ صاحب، ہمارے ڈپٹی اسپیکر پدما دیویندر ریڈی صاحبہ، تاٹی وینکٹیشورلو اور ہمارے سید احمد پاشاہ قادری صاحب نے کہا۔ بہت سے لوگوں نے الگ الگ رائے دی ہے کہ اضلاع میں اضافہ کیا جانا چاہئے۔ تلنگانہ میں 10 اضلاع میں، ان میں نئے اضلاع آرہے ہیں۔ چیف سکریٹری صاحب کی صدارت میں ایک کمیٹی قائم کی گئی ہے، اس کی رپورٹ آنے کے بعد MIM پارٹی کے ساتھ ساتھ تمام MLAs کے ساتھ discussion کیا جائے گا، کیونکہ اس میں ذرا بھی گڑبڑ نہیں ہونا چاہئے، تمام لوگوں سے متفقہ رائے لینے کے بعد ہی اضلاع میں اضافہ کیا جائے گا اور اس کے boundaries کو طے کیا جائے گا۔

మిషన్ కాకతీయ

ప్రశ్న నెం.8 (1060)

సర్వశ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు (పాలకుర్తి), సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి), ఎస్. రాజేందర్ రెడ్డి (నారాయణపేట), ఏనుగు రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి), బానోత్ మదన్‌లాల్ (వైరా), రసమయి

బాలకిషన్, ఆరూరి రమేష్ – గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) మిషన్ కాకతీయ కార్యక్రమానికి కేటాయించిన మొత్తం బడ్జెట్ ఎంత ; ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తం ఎంత ;

ఆ) ప్రస్తుత సంవత్సరానికి పూడిక తీసేందుకోసం ప్రతిపాదించిన చెరువుల సంఖ్య, ఇప్పటి వరకు పూర్తయిన పనుల సంఖ్య ఎంత ; ఎప్పటిలోగా ఈ కార్యక్రమాన్ని సంపూర్ణంగా పూర్తి చేయడమవుతుంది ;

ఇ) మత్స్య పరిశ్రమల శాఖ, అటవీ శాఖ, వ్యవసాయ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, అన్ని ఇతర సంబంధిత శాఖలు నిమగ్నమయ్యాయా; అయితే ఆ వివరాలు ఏమిటి ;

ఈ) ఏవేని అవకతవకలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయా ;

ఉ) అయితే, తీసుకున్న చర్యతోపాటు ఆ వివరాలేమిటి ?

నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ టి.హరీష్‌రావు): అ) 2015-16 ఆర్థిక సంవత్సరానికి మిషన్ కాకతీయ కార్యక్రమం కోసం కేటాయించినమొత్తం బడ్జెట్ రూ. 1307.33 కోట్లు 18-09-2015 నాటికి చేసిన పని విలువ రూ. 614 కోట్లు.

ఆ) మిషన్ కాకతీయ 1వ దశ క్రింద ప్రతిపాదించిన చెరువుల సంఖ్య 8217. చెరువుకు అయ్యే వ్యయం రూ.2610 కోట్లు. 18-09-2015 తేదీ నాటికి భౌతికంగా పూర్తయిన చెరువుల (పనులు) సంఖ్య 1701. మిషన్ కాకతీయ 1వ దశను 31-03-2016 తేదీ నాటికి పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

ఇ) గ్రామ, మండల స్థాయిలో మత్స్యపరిశ్రమల శాఖ, అటవీశాఖ, వ్యవసాయశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు, చిన్నతరహా సాగునీటి శాఖ – క్షేత్ర అధికారుల సమన్వయంతో మిషన్ కాకతీయ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నాయి.

ఈ) లేదండీ.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

11.40 ఉ. జర్నలిస్టులు, హోంగార్డులు మొదలగు వారికి బీమా

ప్రశ్న నెం.9 (1236)

సర్వశ్రీ, సోలిపేట రామలింగారెడ్డి (దుబ్బాక), వేముల వీరేశం (నక్రేకల్) – గౌరవనీయులైన హోం, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో సామాజిక భద్రతా చర్యలుగా ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులు, హోంగార్డులు, డ్రైవర్లకు ప్రమాదబీమా పరిమితిని వర్తింపు చేయటానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉన్నదా?

ఆ) అయితే ఆ వివరాలేమిటి?

హోం కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి) : అ) అవునండి.

ఆ) తెలంగాణ రాష్ట్రంలో రవాణ డ్రైవర్లు (ఆటో, రిక్షా డ్రైవర్లతో పాటు) హోంగార్డులు వర్కింగ్ జర్నలిస్టులను వర్తింపచేస్తూ రూ.5,00,000 ల సామాజిక భద్రతా పథకాన్ని అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయడమయింది.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి :అధ్యక్షా, సామాజిక భద్రత పథకంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రిగారు మే డే సందర్భంగా ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు , హోం గార్డులు, వర్కింగ్ జర్నలిస్టులకు రూ.5,00,000 లు కవర్ అయ్యే విధంగా యాక్సిడెంట్ డెత్ ఇన్సురెన్స్ స్కీమ్‌ను ప్రకటించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రకటనను అనుసరించి కార్మిక శాఖ వారు జి.ఓ.ఎమ్ఎస్ నెం.20ను తేది. 23.6.2015న ఇవ్వడం జరిగింది. తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారి సూచన మేరకు నాన్ ట్రాన్స్‌పోర్ట్, ఆటోడ్రైవర్లకు సైతం ఈ పథకాన్ని అమలు చేస్తూ కార్మిక శాఖ వారు జి.ఓ.ఎమ్ఎస్ నెం.24ను తేది 25.7.2015న ఇవ్వడం జరిగింది. ఈ పథకం కొరకు అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వం భరిస్తుంది. ప్రభుత్వం దీని కొరకు అతి తక్కువ ప్రీమియంతో కొటేషన్‌వేసి నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీతో ఒప్పందం చేసుకొని ఈ పథకం అమలుకు అవసరమైన ప్రీమియం సైతం చెల్లించడం జరిగింది. ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లకు సంబంధించిన, రిజిస్టరింగ్ మరియు క్లైమ్‌కు రిసీవింగ్ అథారిటీగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌ను నియమించడం జరిగింది. హోంగార్డుకు సంబంధించి రిజిస్టరింగ్ మరియు క్లైమ్‌కు రిసీవింగ్ అథారిటీగా జిల్లా ఎస్.పి.,కమీషనర్ ఆఫ్ పోలీస్‌ను నియమించడం జరిగింది. జర్నలిస్టులకు సంబంధించిన రిజిస్టరింగ్ మరియు క్లైమ్‌కు రిసీవింగ్ అథారిటీగా డివిజన్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌ను నియమించడం జరిగింది. లబ్ధిదారుల వివరాలు ట్రాన్స్‌పోర్టు కమీషనరు, Inspector of General Police of Home Guards మరియు కమీషనర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్టు మెంటు నుంచి సేకరించడం జరుగుతుంది. దాదాపు రూ.9,68, 680లలో ట్రాన్స్‌పోర్టు మరియు నాన్ ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లు 2200 మంది, 89 మంది హోంగార్డ్స్, 1030 మంది వర్కింగ్ జర్నలిస్టులు

ఈ పథకం ద్వారా లబ్దిపొందుతారు. మొత్తం లబ్దిదారులకు రూ.5కోట్లు రూపాయలు ప్రీమియం నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారికి చెల్లించడం జరిగింది.

శ్రీ సోలిపేట రామలింగారెడ్డి : అధ్యక్షా, ఈ పథకం లక్ష్యం బాగుంది. మంత్రిగారు పథకానికి సంబంధించిన ప్రీమియంను చెల్లించామని చెప్పారు. చేసింది కొండంత ఉన్నప్పుడు చెప్పింది గోరంత కూడా లేదు. నేను 22 సంవత్సరాలు జర్నలిస్ట్‌గా పని చేశాను. ఏ ఒక్క జర్నలిస్టుకు కూడా ఇప్పటి వరకు ప్రమాద బీమా పథకానికి సంబంధించిన ఇన్సురెన్స్ బాండ్ చేరలేదు. మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఈ బీమా ఇవ్వాలని మంచి నిర్ణయం తీసుకున్నప్పటికి మన అధికారులు ఎందుకు జర్నలిస్టులకు ఇంత వరకు ఆ బాండ్ అందచేయలేదని ప్రశ్నిస్తున్నాను? అదే మాదిరిగా ఆటో డ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్ల విషయానికి వస్తే వారికి కూడా ఈ బీమా బాండ్ అందలేదు. వాస్తవంగా చెప్పాలంటే దీని వెనుక ఏదో మాయాజాలం జరుగుతుంది. ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తం కోటాను కోట్లు వస్తున్నప్పటికి మన అధికారులు వంద శాతం ఏ పథకం ఎవరికి నిర్దేశించబడిందో ఆ లక్ష్యం నెరవేరడం లేదు. మంత్రిగారు మరోసారి దీని మీద వివరణ ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఈరోజు వాస్తవంగా ఎంతమంది జర్నలిస్టులు ఉన్నారు. జర్నలిస్టుగా గుర్తించేందుకు మనకు క్రైటీరియా ఏమిటి? ఈ మధ్యకాలంలోనే మెడికల్‌కార్డులు ఇస్తామని ప్రకటించాము. అవి వాళ్లకు ముట్టినాయా, ఏ ఏ ఆసుపత్రులు ఆ మెడికల్‌కార్డులు అమలు చేస్తున్నాయి, ఇప్పటి వరకు వీటి గురించి ఏ వివరాలు లేవు. మనము ఎన్నో రాయితీలను ప్రకటించి ప్రభుత్వం నిధులు ప్రకటించినప్పటికి ఎందుకు వారికి ఇవి చేరడం లేదనే విషయాన్ని ఒకసారి మంత్రిగారు ప్రభుత్వం తరుపున సమాధానం చెప్పవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. బీమా పథకం ముఖ్యమంత్రిగారు మే డే రోజు ప్రకటించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు చాలా మంది ఆటో డ్రైవర్లు చనిపోయారు. చాలా మంది జర్నలిస్టులు ప్రమాదంలో చనిపోయారు. ఒక వైపు ప్రమాదానికే పరిమితం కాకుండా నాచురల్‌డెత్‌కు కూడా దీనిని వర్తింపచేయాలని డిమాండ్ మేము చేస్తుంటే కనీసం ప్రమాదంలో చనిపోయిన వారికి సంబంధించిన ప్రమాద బీమా చెల్లించలేని స్థితిలో ఉన్నాము. దయచేసి ప్రభుత్వం దీని మీద ఒక స్పెషల్ రివ్యూని నిర్వహించాలి. జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు ఇస్తామన్నారు ఇవ్వలేదు. గతంలో ఎప్పుడో ఒకసారి మేము జర్నలిస్టుగా ఉన్నప్పుడు ఇప్పటి ముఖ్యమంత్రిగారు కెసిఆర్‌గారు అప్పుడు మంత్రిగా ఉన్నప్పుడు సిద్ధిపేటలో ఇండ్లస్థలాలు ఇచ్చారు. అన్ని యూనియన్ నాయకులను, జర్నలిస్టులను ఇక్కడకు పిలిచి మీ కోసం ఈ పథకాన్ని పెట్టాము. ఈ పథకాన్ని మేము అమలు చేస్తున్నాము. అందులో లుసుగులు ఏమున్నాయి అని మాట్లాడాలి. పథకం మంచిదే దీన్ని అమలు చేయడంలో లోపభూయిష్టంగా ఉంది. చాలా మంది అధికారుల వద్దకు మేము వెళ్లినా కూడా మాకు సమాధానం చెప్పే పరిస్థితులలో వారు లేరు. మాకు దొరికే ఏకైక వేదిక ఇదే కాబట్టి మేము అడుగుతున్నాము. అధికారులు మేము అడిగినా కూడా సమాధానం సరిగా చెప్పడం లేదు. దయచేసి దీని మీద చర్య తీసుకోవలసినదిగా కోరుతున్నాను. ప్రభుత్వం కొన్ని వేల కోట్లు రూపాయలను ప్రజా సంక్షేమ కోసం వెచ్చిస్తున్నప్పుడు వాటిని అమలు చేసి అందులో ఏమన్నా లోపాలు ఉంటే సరిచేసుకోవలసినదిగా కోరుతున్నాను. ఈ విషయమై మంత్రిగారు సవివరంగా వివరణ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ జి. కిషోర్ కుమార్ (తుంగతుర్తి): అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఒక మంచి కార్యక్రమాన్ని ఈరోజు ప్రవేశపెట్టారు. నాన్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లకు వర్తింప చేస్తూ జీ.ఓ. అమెండ్ మెంట్ చేశామన్నారు. కేవలం ఆటోరిక్షావారికేనా లేక అన్ని రకాల డ్రైవర్లకా అనే స్పష్టతను మంత్రిగారు ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా మొత్తం ప్రీమియం ఎంత కడుతున్నారో చెప్పారు. కానీ ఒక వ్యక్తికి ఎంత కడుతున్నారనే విషయంలో స్పష్టత ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. గత ప్రభుత్వాలు ఇలాంటి పాలసీలు ఏమన్నా తీసుకున్నాయా? తీసుకుంటే వాళ్లు ఖర్చు చేసినటువంటి మొత్తం ఎంత? మనం ఖర్చు చేయబోతున్నది ఎంత అనే విషయంలో కూడా స్పష్టత ఇస్తే బాగుంటుంది. హోంగార్డులకు సంబంధించి గతంలో ఏ ప్రభుత్వం తీసుకోని విధంగా ఈ ప్రభుత్వం తీసుకున్నందుకు ముఖ్యమంత్రిగారికి, మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. హోం గార్డుకు సంబంధించి యాక్సిడెంట్ డెత్‌తోపాటు నార్మల్ డెత్‌కు సంబంధించి ఏమైనా బీమా ఇవ్వగల్గుతారా, గతంలో హోంగార్డులు ఆపరేషన్‌లో పాల్గొని చనిపోతే వారికి ఎలాంటి ఎక్స్‌గ్రేషియా లేదు. ఇప్పుడు అలా ఆపరేషన్‌లో పాల్గొని చనిపోయిన వారికి రూ.30లక్షలు ఇస్తున్నారని బయట టాక్ ఉంది. దీని గురించి కూడా మంత్రిగారు స్పష్టత ఇస్తే బాగుంటుందని నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఇది చాలా మంచి పథకం రామలింగారెడ్డిగారు చెప్పిన విధంగా చేసేది గొప్పగా ఉన్నా ప్రచారం చేయడం చాలా తక్కువగా ఉన్నది. అలా కాకుండా ప్రతి ఒక్క గైడ్‌లైన్ మీద స్పష్టత ఇస్తూ ఈ ఇన్సూరెన్స్ విధానం ఏ సంవత్సరాల వరకు వర్తింపచేస్తారు, డ్రైవర్‌గా 65సంవత్సరాలలోపా, 55 సంవత్సరాల లోపా లేకపోతే ఎన్ని

సంవత్సరాల వరకు పని చేసిన వారికి వర్తింపచేస్తున్నదనే విషయాన్ని స్పష్టంగా వివరించవలసినదిగా కోరుతున్నాను.

11.50 ఉ. శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, ఇది గ్రూప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్. దీనికి సంబంధించి ఇండివిడ్యువల్స్‌కు కార్డులు ఇవ్వడం జరగదు. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ వారికి చెబుతాము. ఆ డిపార్ట్‌మెంట్‌లోనే రిజిస్ట్రేషన్స్ ఉంటాయి. ట్రాన్స్‌పోర్ట్ వర్కర్సుకు ట్రాన్స్‌పోర్టు కమీషనర్ బాధ్యులు. వాళ్ల రిజిస్ట్రేషన్ ఉంటుంది. వాళ్ల పేర్లు ఉంటాయి. డ్రైవర్సు ఎవరైనా చనిపోతే అసిస్టెంట్ లేబర్ కమీషనర్‌కు కంప్లైంట్ చేస్తే రూ.5 లక్షలు ఇన్స్యూరెన్స్ ఇవ్వడం జరుగుతుంది. ఈ విషయమై సమాచార కమీషనర్ ద్వారా జాబితా ఇచ్చారు. ఇది 10031 మంది జర్నలిస్టులకు కవర్ అయ్యే స్కీమ్. జర్నలిస్టులకు వారికి సంబంధించిన ఆఫీసర్‌కు ఈ విషయం చెప్పాము. ఇది కేవలం ఇన్స్యూరెన్స్. ప్రమాదవశాత్తు మరణించిన వారికి మాత్రమే వర్తిస్తుంది. ఇది ప్రభుత్వమే చెల్లిస్తుంది. సెంట్రల్ గవర్నమెంట్ ఇన్స్యూరెన్స్ కూడా ఉంది. కేవలం రూ.12లు కడితే రెండు లక్షల రూపాయలు కవర్ అయ్యేది ఉంది. మన ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి, చనిపోయినవారి కుటుంబాలకు రూ.5లక్షలు ఇన్స్యూరెన్స్ చెల్లించే స్కీమ్ ఇది. లారీ డ్రైవర్సు, ఆటో డ్రైవర్సు, నాన్ ట్రాన్స్‌పోర్టు ఆటో డ్రైవర్సు మొత్తం 4 లక్షల మంది ఉన్నారు. వారందరికీ ఈ స్కీమ్ వర్తిస్తుంది. వారందరికి ఐడెంటిటీ కార్డులు ఇవ్వాలని జిల్లాల్లో కలెక్టర్లుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ట్రాన్స్‌పోర్టు డ్రైవర్సు, ఆటో డ్రైవర్సు, జర్నలిస్టులతో సమావేశాలు ఏర్పాటుచేసి ఈ పథకాలను మండల కేంద్రంలో ప్రచారం చేయాలని చెప్పడం జరిగింది. మండల కేంద్రంలో పెద్ద పెద్ద ఫ్లెక్సీలు కట్టి ప్రచారం చేయమని కూడా సమాచారం ఇవ్వడం జరిగింది. హోమ్ గార్డ్స్‌కు సంబంధించి పోలీసు కమీషనర్, జిల్లాలో అయితే ఎస్‌పి దగ్గరకు చనిపోయిన వారి బంధువు వెళితే వారికి రూ.5 లక్షలు ఇవ్వడం జరుగుతుంది. ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్, లేబర్ డిపార్ట్‌మెంట్ ద్వారా అసిస్టెంట్ లేబర్ కమీషనర్ ఇస్తారు. ఇండివిడ్యువల్ మెంబర్స్ పేరు మీద ఇన్స్యూరెన్స్ ఉండదు. ఇది జనరల్ ఇన్స్యూరెన్స్. ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు వస్తాయని తెలియచేస్తున్నాను. తే.22.7.2015 నుండి ఈ పథకం అమలులోకి వస్తుంది. అంటే ముఖ్యమంత్రిగారు మేడే రోజు అనౌన్స్ చేశారు. ప్రీమియం మొత్తం కట్టడం జరిగింది. అప్పటి నుండి అమలు అవుతుంది.

శ్రీ సోలిపేట రామలింగారెడ్డి: ఈ స్కీమ్ అమలైనప్పటి నుండి ఎంత మంది ప్రమాదవశాత్తు చనిపోయారు? ప్రమాద బీమా పథకం క్రింద ఎవరికైనా బీమా సౌకర్యం రూపేణా ఆర్థిక సహాయం కల్పించామా?

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: ఇది గ్రూప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్. ఇందులో ఇండివిడ్యువల్ మెంబర్ షిప్ ఉండదు. ఈ విషయం సమాచార శాఖ ద్వారా సేకరించాము. జర్నలిస్టులు 10031 మంది కవర్ అవుతారు. వారికి సంబంధించిన కార్యాలయంలో సమాచారం ఉంటుంది. అటువంటి సంఘటనలు జరగకుండా ఎలా ఇస్తారు. ఇంతవరకు ఎవరూ మరణించలేదు. దాదాపు పది లక్షల మంది ఇందులో కవర్ అవుతారు. ఆటోడ్రైవర్సు, ట్రాన్స్‌పోర్టు డ్రైవర్సు, టాక్సీ డ్రైవర్సు, జర్నలిస్టులు, హోమ్‌గార్డ్స్ మొత్తం పది లక్షల మంది కవర్ అవుతారు.

డిండి – పాలమూరు ఎత్తిపోతల పథకం

ప్రశ్న నెం.10(1126)

సర్వశ్రీ / శ్రీమతి అరుణ డి.కె.(గద్వాల) తమ్మన్నగారి రామ్మోహన్‌రెడ్డి (పరిగి), కోసుకుంట్ల ప్రభాకర్.రెడ్డి (మునుగోడు), గువ్వల బాలరాజు. – గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కృష్ణానదిలో నమ్మకంగా లభించే నీటి లభ్యత ప్రాతిపదికపై దిండి – పాలమూరు ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని చేపట్టిందన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదురు ప్రాజెక్టును పూర్తి చేసిన మీదట సమకూరబోయే నీటి ఆయకట్టు ఎంత;

ఇ) సదురు పథకాన్ని చేపట్టడాన్ని నివారించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంభ్యంతరాన్ని లేవనెత్తిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఈ) అయితే, ఈ పథకాన్ని పూర్తి చేయడానికి తీసుకోబోయే చర్యలు ఏమిటి;

సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు): అ) లేదండీ.

ఆ) దిండి ఎత్తిపోతల సాగునీటి ప్రజెక్టు క్రింద ఉద్దేశించిన ఆయకట్టు 3,41,500 ఎకరాలు, పాలమూరు రంగారెడ్డి క్రింద ఉద్దేశించిన ఆయకట్టు 10,00,000 ఎకరాలు.

ఇ) అవునండీ.

ఈ) తెలంగాణ నదీ సంబంధ హక్కులను కాపాడటానికి ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకుంటున్నది.

శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు ఒక సాధారణ రైతు బిడ్డగా మాట్లాడుతున్నాను. మా ప్రాంతంలో గత పాలకుల పుణ్యమా అని ఫ్లోరైడ్ నీళ్లతో ఫ్లోరోసిస్ వ్యాధితో సతమతమవుతున్న సందర్భంలో

ముఖ్య మంత్రి కేసిఆర్‌గారు ఉద్యమ సమయంలో పూర్తి స్థాయిలో ప్రతి గ్రామంలో అడుగడుగున తిరిగిన వ్యక్తిగా ఆ ఫ్లోరోసిస్ వ్యాధి నిర్మూలనకు శాశ్వత పరిష్కారం సాగునీరు, త్రాగునీరే అని ఆ రోజే చెప్పారు. ఉద్యమ సమయంలో స్వరాష్ట్రం, స్వపరిపాలన కావాలన్నామో, ఆ సందర్భంలోనే, మన నీళ్లు, నిధులు, నియామకాలతో ముందుకు వెళ్లి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నాము. స్వపరిపాలన చేసుకుంటున్నాము. గతంలో మన ముఖ్యమంత్రిగారు మా ప్రాంతంలో ఉన్న సమస్యలను నేరుగా చూసిన వ్యక్తిగా ఈ ప్రాంతానికి సాగునీరు ఇవ్వాలని గొప్ప తపనతో మా చండూరు మీటింగులో తప్పనిసరిగా ఈ ప్రాంతానికి త్రాగనీరు ఇస్తానని కేసిఆర్‌గారు మాట ఇచ్చారు. మాట ఇస్తే మడమ తిప్పని వ్యక్తిగా మా ప్రాంతానికి ఫ్లోరోసిస్ వ్యాధికి గురవుతున్న సందర్భంగా ఆ ప్రాంత నాయకులు మాట్లాడలేదు. అప్పుడున్న నాయకులకు వారు పదవులపైనే తప్ప వారు, ఆ ప్రాంతాభివృద్ధిని పట్టించుకోలేదు. మా ప్రాంతం అంతా శిథిలావస్థకు చేరిన సందర్భంలో ముఖ్యమంత్రిగారు గొప్ప మనసుతో ఆ ప్రాంతంలో ఏదో ఒకటి చేయాలి, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అనుకున్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న మా ప్రాంత ప్రజలు ఉన్న రెక్కాడితే కాని డొక్క ఆడదు. ఐదు వేళ్లు నోటిలోకి వెళ్లలేని దశలో కేసిఆర్‌గారు సాగునీరు ఇవ్వడానికి తేది13.6.14లో దిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా శివన్నగూడెం, కిష్టాయిపల్లె దగ్గర 15 టిఎంసిల రిజర్వాయర్సుకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసిన రోజు నుండి మొదలు కంటే కపట నాయకులు, ఆంధ్ర నాయకులు కుట్రలతో అనేక ప్రకటనలు చేస్తున్నారు. మీరు శంకుస్థాపనలు చేశారు కాని మీకు నీళ్లు ఎక్కడివని అంటున్నారు. పాలమూరు నక్కల గండిపై ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం, తెలంగాణ నీటిపారుదల శాఖకు లేఖ, డీపీఆర్‌కు కృష్ణా బోర్డు జల సంఘం సూచన, అపెక్స్ కౌన్సిల్ ముందుకు రావాలని సూచన, ఇలా ఆంధ్ర బాబులు ఎన్నో ఉత్తరాలు రాస్తూ పోతున్నారు. ఈ ఆంధ్ర గ్రహణం మనకు వీడదనేది ఒక చర్చనీయాంశం అయింది. ప్రజలలో ఒక ఆందోళన రేకెత్తింది. నీళ్లు ఆపాలని కోరుతున్నారో ఆ సందర్భాన్ని ప్రజలు ఆవేదన పడి నిన్న మొన్న అక్కడ మాట్లాడారు.

12.00 ము. రైతులు చనిపోతున్నారని నిన్న, మొన్న అక్కడ మాట్లాడారు. ఈ ఉత్తరాలు చూసిన తరువాత కొంత మంది రైతులు నిజంగా మా దగ్గర చనిపోయారు. ఎన్నో రోజుల నుండి ఈ నీళ్ల కోసం ప్రజలు ఆశపడుతున్నారు. వాళ్లు, మనకు అనుమతి లేదని అంటున్నారు. చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన పట్టిసీమ ప్రాజెక్టుకు అనుమతి ఉందా అని అడుగుతున్నాను. పోతిరెడ్డిపాడు, హంద్రీనీవా, గాలేరు నగరి, పులిచింతల ప్రాజెక్టులను ఏ అనుమతితో నిర్మించారు? రైతులను ఇబ్బంది పెట్టే కార్యక్రమం పెట్టుకున్న వారికి సరైన సమాధానం చెప్పాలని నేను కోరుతున్నాను. దిండి ఎత్తిపోతల పథకాన్ని ఎప్పటిలోపు పూర్తి చేస్తారని అడుగుతున్నాను. దిండి ఎత్తిపోతల పథకం ద్వారా ఏ నియోజకవర్గాలకు నీళ్లు వస్తాయని మంత్రి గారిని అడుకుతున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపిన అభ్యంతరం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, వస్తే మంత్రి గారు దానిపై ఏ విధమైన చర్య తీసుకున్నారో, సవివరంగా తెలపాలని కోరుతున్నాను.

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం): అధ్యక్షా, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లా ప్రాంతాలకు సంబంధించినటువంటి దిండి, పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి గారికి, ఇరిగేషన్ శాఖామాత్యులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. పాలమూరు, దిండి ఎత్తిపోతల పథకానికి సంబంధించి 3,41,500 ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పడం జరిగింది. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా శామీర్‌పేట, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు నీళ్లు అందించాలని గతంలో డీపీఆర్ ఇచ్చినా, గత ప్రభుత్వం మా జిల్లాను తీసివేసింది. అందువల్ల మా ప్రాంతం ఎడారిగా మారిందని తెలియజేస్తున్నాను. ఇరిగేషన్ మంత్రి గారు ఈ ఆలోచన చేయడం మంచి పరిణామం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఏప్రిల్ 4 వ తేదీన హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి ఇబ్రహీంపట్నం, మేడ్చెల్ ప్రాంతాలలో నీళ్లు రావాలంటే, దిండి, పాలమూరు ఎత్తిపోతల పథకం అవసరమని, అందుకు సంబంధించి రూ. 6000-7000 కోట్లు ప్రతిపాదన పెట్టడం జరిగిందని ముఖ్యమంత్రి గారన్నారు. చింతపల్లి, శివన్నగూడెంలో రిజర్వాయర్లు పెట్టాలని ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని 84 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రపోజల్స్ పెట్టాము. ఇబ్రహీం పట్నం చెరువు గత 15 సంవత్సరాల నుండి ఎండిపోయింది. మా నియోజకవర్గంలో ఉన్న చెరువులు, కాలువలు, కుంటలు ఎండిపోవడం వల్ల మా నియోజకవర్గం ఎడారిగా తయారయ్యింది. 15 సంవత్సరాల నుండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చుక్క నీరు లేదు. నేను మంత్రి గారిని వేడుకుంటున్నాను. దిండి, పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా చింతపల్లి, శివన్నగూడెంలలో రిజర్వాయర్లు ఏర్పాటు చేస్తే 84 వేల ఎకరాలకు నీళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఈ ప్రతిపాదనలు ఏమైనా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఆంధ్రా పాలకులు సిడబ్ల్యుసికి కంప్లెయింట్

చేస్తున్నారు. మనం నికర జలాలను వాడుకుంటున్నాము. ఎక్సెస్ వాటర్‌ను వాడుకోడానికి అవకాశం ఉంది. వారు కంప్లెయింట్ చేసిన విషయం వాస్తవమేనా? ఈ నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి ఎన్ని ఎకరాలకు నీళ్లు వస్తున్నాయి, ఇది ఎప్పుడు కంప్లీట్ అవుతుంది? ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ శాఖామాత్యులు ఇచ్చిన హామీ మేరకు ఇబ్రహీంపట్నం చెరువును నింపాలి. డ్రింకింగ్‌వాటర్‌కు సంబంధించి నీళ్లు నింపాలని ప్రతిపాదన పెట్టడం జరిగింది. సాగర్‌లో నీళ్లు లేకమాకు ఇబ్బంది వచ్చింది. కాబట్టి, సర్వే చేయించి, మా నియోజకవర్గంలో కూడా సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి గారిని, ఇరిగేషన్ శాఖామాత్యులను అడుగుతున్నాను.

శ్రీ మై. అంజయ్య : అధ్యక్షా, కరువు, వలసల జిల్లా అయిన పాలమూరు జిల్లాను కాపాడాలని ఇంజనీర్‌గా, ఆర్కిటెక్ట్‌గా ఆలోచించి ఎక్కడైతే నీళ్లు లభ్యమవుతాయో, అక్కడ నుండి నీళ్లు తీసుకొని, పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక చోట అయిన తరువాత మరొక చోట నుండి ల్యాండ్ అక్విజిషన్‌ను చేయకుండా, ఏకకాలంలో చేయాలని కోరుతున్నాను. మా లక్ష్మీదేవిపల్లిలో అక్వైర్ చేస్తే బాగుంటుంది. అక్కడ చేసిన తరువాత ఇక్కడ చేసినట్లయితే రేట్లు పెరుగుతాయి. కొన్ని ఇబ్బందులు వస్తాయి కాబట్టి ఆ విధంగా ఆలోచించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావ్: అధ్యక్షా, ప్రభాకర్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఆయకట్టు వివరాల గురించి అడిగారు. వారి నియోజకవర్గం మునుగోడుకు డిండి ఎత్తిపోతల పథకం ద్వారా 1,51,196 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుంది. దేవరకొండ నియోజకవర్గానికి 1,29,430 ఎకరాలకు నీళ్లు అందించడం జరుగుతుంది. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 25,467 ఎకరాలకు, నల్గొండ నియోజకవర్గానికి 3,555, మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తికి కూడా డిండి ఎత్తిపోతల పథకం ద్వారా 27,550 ఎకరాలకు, అచ్చంపేటలో నాలుగు వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుంది. మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి డిండి ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు ఇవ్వాలని అడిగారు. ముఖ్యమంత్రి గారు ఈ మధ్యనే దీనిపై దృష్టిపెట్టడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలు చాలా ఎత్తైన నియోజకవర్గాలు. షాద్‌నగర్ తరువాత ఈ రెండూ ఎత్తైన నియోజకవర్గాలు. వాటికి నీళ్లు రావలసిన అవసరం ఉంది. చింతపల్లి, శివన్నగూడెం నుండి నీళ్లు అందించినట్లయితే మాకు 80 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయని చెప్పారు. వారం పదిరోజులలో దీనిపై డీపీఆర్, సర్వే కోసం ఆదేశిస్తాము. దాని రిపోర్ట్ తెప్పించుకుంటాము. వారు కోరిన విధంగా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు డిండి ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు అందించే విషయమై సాధ్యాసాధ్యాలపై రిపోర్ట్ తెప్పించుకుంటాము, తదనుగుణంగా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుంది. పాత రోజులలో ఇబ్రహీంపట్నం చెరువు కళకళలాడడం వల్ల ఆ ప్రాంతం శస్య శ్యామలంగా ఉండేది.

12.10 ม. ఇప్పుడు కరువు ప్రాంతంగా మారింది. మన ముఖ్యమంత్రి గారు ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందించే విధంగా కార్యక్రమం రూపొందించారు. దాంట్లో భాగంగా ఇబ్రహీంపట్నంకు ఏ విధంగా చేస్తే బాగుంటుందని ఆలోచించి డీ.పీ.ఆర్‌ను తెప్పించి ఒక నిర్ణయం తీసుకుంటామని మనవిచేస్తున్నాను. అదే విధంగా గౌరవ సభ్యుడు అంజయ్య గారు మాట్లాడుతూ వారి నియోజకవర్గానికి సంబంధించి భూసేకరణ తొందరగా చేయాలని చెప్పారు. అన్ని ఏకకాలంలోనే చేయడానికి ప్రభుత్వం కూడా ప్రయత్నం చేస్తున్నది. గౌరవ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటిలోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తారని అడిగారు. ముఖ్యమంత్రి గారు యుద్ధప్రాతిపదికన కరవు ప్రాంతాలకు సాగునీరు అందించాలనే ప్రయత్నం చేయడంతోబాటు జీ.ఓ.నెం.123 ద్వారా భూసేకరణ పాలసీని తీసుకొచ్చారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో జీ.ఓ.నెం.123ని తీసుకొచ్చాం. భూసేకరణకు సంబంధించి మహబూబ్‌నగర్ జిల్లాలో పాలమూరు ఎత్తిపోతల పథకానికి గానీ నల్లగొండ జిల్లాలో డిండి ఎత్తిపోతల పథకానికి గానీ గతంలో ఎప్పుడూ జరగని విధంగా పనులు ఎంత వేగంగా జరుగుతున్నాయనేది మీకు తెలుసు. ముఖ్యమంత్రి గారు కూడా ప్రతివారం సంబంధిత జిల్లా కలెక్టర్లతో, జిల్లా మంత్రులతో మాట్లాడి ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి, భూసేకరణ చేయడానికి గానీ డిజైన్‌లపై కూడా ప్రత్యేక దృష్టితో గౌరవ ముఖ్యమంత్రి గారు ముందుకు తీసుకొనిపోతున్నారు.

అదే విధంగా పక్క రాష్ట్రం గురించి గౌరవ సభ్యులు ప్రభాకర్ రెడ్డి గారు అడిగారు. వారు అడిగినట్లుగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తేది.14.06.2015న కేంద్ర జలవనరుల శాఖకు పాలమూరు ఎత్తిపోతల పథకంపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఒకవైపు తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు, రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడుతున్నారు. కరువు ప్రాంతాలకు సాగునీరు అందించడం కోసం

మా ప్రభుత్వం ప్రాజెక్టులకు చేపడుతుంటే వారి పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు గారు పక్క రాష్ట్రం ముఖ్యమంత్రిగా ఉండి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులను అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. నిజంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులకు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ముందు వారి నాయకుడిని ప్రశ్నించమనండి. లేదంటే వారి నాయకుడు కేంద్ర ప్రభుత్వానికి రాసిన లేఖను వెంటనే విత్‌డ్రా చేసుకోమని చెప్పాలి. తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులకు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారు, రైతుల పట్ల కపట ప్రేమ తప్ప నిజమైన ప్రేమ కాదని తెలంగాణ ప్రజలు భావించాల్సి ఉంటుంది. ఎందుకంటే గతంలో చంద్రబాబునాయుడు గారు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాను దత్తత తీసుకొని ప్రాజెక్టుల గురించి ఆలోచించలేదు. ఒక్క ఎకరానికి కూడా వారు సాగునీరు అందించలేకపోయారు. కానీ మా ప్రభుత్వం పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయడంతోబాటు కరవు ప్రాంతాలైన మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలకు సాగునీరు అందించేందుకు పనులు చేపట్టింది. అయినా ఈ ప్రాజెక్టులు కొత్తవి కావు. 2013 సంవత్సరంలోనే పాలమూరు ఎత్తిపోతల పథకానికి జీ.ఓ.నెం.72ని విడుదల చేయడం జరిగింది. అదే విధంగా డిండి ఎత్తిపోతల పథకానికి 2007 సంవత్సరంలో జీ.ఓ.నెం.159ని విడుదల చేయడం జరిగింది. అంటే తెలంగాణకు సంబంధించి జీ.ఓలు మాత్రమే ఇస్తాము, ప్రాజెక్టులు మాత్రం కట్టమనేది వారి ధోరణా? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జీ.ఓలు ఇచ్చారు కానీ సర్వేలు, డీ.పీ.ఆర్‌లు కూడా తయారు చేయలేదు. తెలంగాణ ప్రభుత్వం ఆ జీ.ఓలను అమలు చేస్తుంటే సదరు ప్రాజెక్టులకు అనుమతులు లేవని అంటున్నారు. అంటే గత ప్రభుత్వాలు విడుదల చేసిన జీ.ఓలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుంటే వారు అడ్డుకునే ప్రయత్నం చేస్తుంటే దీనిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు.

అదే విధంగా గౌరవ సభ్యుడు పట్టిసీమకు అనుమతులు ఉన్నాయా అని అడిగారు, ఎలాంటి అనుమతులు లేవు. మనం పూర్తి చేసుకోవాలనుకుంటున్న ప్రాజెక్టులు ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదించి అదే రోజు జీ.ఓలను విడుదల చేయడం జరిగింది. అదే రోజు నీళ్లను కేటాయిస్తూ వరంగల్ జిల్లాలో దీనిని ఉపయోగించుకునే విధంగా జి.ఓలను ఇచ్చారు, వారందరు కూడా ఇదే శాసనసభ ద్వారా తీర్మానం చేసి ఒప్పుకున్నారు. కానీ ఎలాంటి అనుమతి లేకుండా పట్టిసీమ ప్రాజెక్టు పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రారంభించింది. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు చేసిన ప్రాజెక్టులు అక్రమమైనవని కేంద్రానికి ఫిర్యాదు చేయడమంటే వారి ద్వంద్వ వైఖరిని నిరూపించుకోవడమే కాకుండా తెలంగాణ రైతాంగానికి సాగునీరు రాకుండా ఏ రకంగా పక్క రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందనేది తెలంగాణ రైతాంగం గమనించింది. వారు ఏం ఫిర్యాదు చేసినా కూడా మేం కేంద్ర ప్రభుత్వానికి సవివరంగా తెలియజేశాం. ఇవి కొత్త ప్రాజెక్టులు కావు, ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులనే తెలంగాణ ప్రభుత్వం వేగవంతంగా ముందుకు తీసుకపోతున్నదనే విషయాన్ని మనవి చేశాం. అయినా మనకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదు. ఒకవైపు కృష్ణా ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలోనే మన తెలంగాణ రాష్ట్రానికి సుమారు 299 టి.ఎం.సిల నీళ్లకేటాయింపులు ఉన్నప్పటికీ మనం వాడుకుంటున్నది సుమారు 90 టి.ఎం.సిలు. మనకు నాగార్జునసాగర్‌లో 100 టి.ఎం.సిలు తప్పితే ఎక్కడా లేదు. జూరాలకు 17 టి.ఎం.సిలు, ఆర్.డి.ఎస్‌కు 16 టి.ఎం.సిలు, బీమా 20 టి.ఎం.సిలు, కోయిల్‌సాగర్ మూడున్నర టి.ఎం.సిలు, ఇంతకు మించి ఎక్కడ కూడా లేవు. కానీ కాగితాల మీద మాత్రం కేటాయింపులు ఉన్నాయి. భవిష్యత్తులో మన నీటి కేటాయింపులు పెరుగుతాయి. ఒకసారి ట్రిబ్యునల్‌లో అవార్డు పాసైన తరువాత నికర జలాలను కూడా కేటాయించుకొని మన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసుకునే అవకాశమున్నది.

అదే విధంగా, వారు నీళ్లను మళ్లించినప్పుడు బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం పట్టిసీమకు ఏ విధంగా గోదావరి నీళ్లను కృష్ణా పరీవాహక ప్రాంతానికి తీసుకెళ్లేటప్పుడు ఎగువ రాష్ట్రాలకు ఆ నీటి మీద హక్కులు వస్తాయని బచావత్ ట్రిబ్యునల్ చాలా స్పష్టంగా చెప్పింది. అవి కాకుండా మనకు ఇంకా 45 టి.ఎం.సిల నీళ్లు వచ్చే అవకాశముంటుంది. 45 + 299 కలిపితే 344 టి.ఎం.సిలు మనకు నికర జలాలు ఉంటాయి. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ నీళ్లు రావడానికి మన తెలంగాణ ప్రభుత్వం అటు సుప్రీం కోర్టులో, ఇటు ట్రిబ్యునల్ దగ్గర కూడా కూడా బలమైన వాదనలు వినిపిస్తున్నది. తద్వారా భవిష్యత్తులో నికర జలాలను కూడా కేటాయించుకొని ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటాం. అందువల్లనే గౌరవ ముఖ్యమంత్రి గారు భూసేకరణ ఆలస్యం కావద్దని పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన భూసేకరణకు రూ.200 కోట్లు, నల్గొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టు భూసేకరణకు కూడా రూ.100 కోట్లు విడుదల చేయడం జరిగింది. అంటే ఎటువంటి ఆలస్యం లేకుండా యుద్ధప్రాతిపదికన పనులు జరగాలనే ఉద్దేశంతో ఒకవైపు భూసేకరణ చేస్తున్నాం, ఇంకొకవైపు సర్వే డిజైన్స్ ప్రక్రియ పూర్తి చేసుకొని అతి త్వరలోనే టెండర్లకు పిలవడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. సదరు

ప్రాజెక్టులను వచ్చే రెండు, మూడు సంవత్సరాలలో పూర్తిచేసి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలో ఉన్న కరువు రైతులకు సాగునీటిని అందిస్తామని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now, Zero Hour.

జీరో అవర్

శ్రీ ఎం.సుధీర్ రెడ్డి (మేడ్చల్): అధ్యక్షా, వాటర్‌గ్రిడ్ కార్యక్రమం ద్వారా హైదరాబాదు చుట్టూ ఉన్న రింగురోడ్డుకు ఆనుకొని ఉన్న అన్ని గ్రామాలను రంగారెడ్డి జిల్లాలో చేపట్టబోయే వాటర్‌గ్రిడ్ పథకం ద్వారా అనుసంధానం చేయబోతున్నారు. కానీ రింగురోడ్డులో ఉన్న గ్రామాలను మెట్రో బోర్డుకు ఇవ్వడం మూలంగా మెట్రోబోర్డు వాళ్లు టేకోవర్ చేయకపోవడం వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నది. జీ.ఓ.నెం.284 ప్రకారం మెట్రోబోర్డుకు హ్యాండోవర్ చేశామని రూరల్ వాటర్‌సప్లై వారు అంటున్నందున అక్కడ బోర్లు వేసుకోవాలన్నా ఏం చేయాలన్నా ఇబ్బంది అవుతున్నది. కాబట్టి గౌరవ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారు కానీ లేదంటే గౌరవ ముఖ్యమంత్రి గారు కానీ తక్షణమే వారికి ఆర్థికంగా డబ్బులు సమకూర్చి మిగతా 95 గ్రామాలకు మెట్రోబోర్డు వారి ద్వారా రింగురోడ్డు లోపల ఉండే అన్ని గ్రామాలకు కూడా మంచినీటి సౌకర్యం అందించే విధంగా పైపులైన్లు, ఇతర కార్యక్రమాలు చేసేందుకు ఏమైనా ఆలోచన ఉన్నదా అని గౌరవ మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్: అధ్యక్షా, హైదరాబాదు ప్లాన్డ్ సిటీ. నిజాం పరిపాలన కాలం నుంచి కూడా రోడ్లు, డ్రైనేజీలు, మార్కెట్లతో బాగా అభివృద్ధి చెందిన నగరం. హైదరాబాదు పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూమి, వక్ఫ్ భూమి, నిజాం నవాబు సైన్యానికిచ్చిన భూములు చాలావరకు అన్యాక్రాంతమయ్యాయి. కొంత మంది నవాబు భూములకు సంబంధించి కోర్టు ఆర్డర్ తెచ్చుకొని కొన్ని వేల ఎకరాలు ఎలాంటి ఫీజులు ప్రభుత్వానికి చెల్లించకుండా ఆక్రమిస్తున్నారు. కేవలం ఒక్క వ్యక్తే 22 వేల ఎకరాల భూమిని కబ్జా చేసుకొని కంపెనీ ఏర్పాటు చేసుకొని ఎవరైనా ప్రశ్నిస్తే వారికి 20 ఎకరాలు, 50 ఎకరాలు అగ్రిమెంట్ చేస్తూ ప్లాన్డ్‌సిటీని చిన్నాభిన్నం చేస్తున్నారు. హైదరాబాదు బ్రాండ్ ఇమేజ్ తగ్గకుండా ఉండాలంటే HMDA లే అవుట్ ప్రకారం 10 శాతం ఓపెన్ స్పేస్ ఉండాలి. కానీ ఎక్కడా అది అమలు చేయడం లేదు. రోడ్లు కూడా సక్రమంగా ఉండటం లేదు. పార్కులు ఏర్పాటు చేయడం లేదు. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడం వలన ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు ఇప్పటికే లాస్ అయింది. కాబట్టి కచ్చితంగా అలాంటి వారి వివరాలు సేకరించి చర్యలు తీసుకోవాలి. అంతే కాకుండా "పైగా" భూమి లక్ష ఎకరాలు ఉన్నది. అన్యాక్రాంతమైన వక్ఫ్ భూమి, "పైగా" భూమి ఇంకా ఇతర రకాల భూములకు సంబంధించిన వివరాలను బయటకు తీసి లే అవుట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని మీద్వారా తెలియజేస్తున్నాను. దీనికి సంబంధించిన వివరాలు తమరికి త్వరలో అందజేస్తాను.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

12.20 మ. శ్రీ ఎమ్.కృష్ణా రావు (కూకట్‌పల్లి): అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ చేసిన పాపానికి నిదర్శనమని తెలియజేస్తున్నానని నేను ప్రస్తావించే విషయం 10 సంవత్సరాల క్రితం అల్పాదాయ, బీదవర్గాల ప్రజలకు కెపిహెచ్‌బి కాలనీలో 6.75లక్షల రూపాయలకే సింగల్ బెడ్ రూమ్ ఇంటిని ఇస్తామని మొత్తం డబ్బులు వసూలు చేయడం జరిగింది. ఆ విధంగా లబ్ధిదారులు డబ్బులు చెల్లించినప్పటికి కూడా ఇండ్లను ఇవ్వకుండా 10.95 లక్షల రూపాయలను చెల్లిస్తేనే ఇండ్లను ఇస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా ఇండ్లను ఇవ్వలేదు. దానిని ఎట్టి పరిస్థితుల్లో అయినా పాత రేట్లకే ఇవ్వాలని, 5.30లక్షల రూపాయలు విలువ చేసే రెండు పడకల గదుల ఇండ్లను ముఖ్యమంత్రిగారు ఉచితంగా ఇచ్చారు. కానీ, వారు సింగల్ బెడ్ రూమ్‌కు 10.95లక్షలు అడుగుతున్నారు. మంత్రి గారు ఈ సమస్యను చూడటం జరిగింది. ఆ లబ్ధిదారులందరూ 50రోజుల నిరాహార దీక్ష చేయగా మంత్రి గారే వారి దీక్షని విరమింప చేయడం జరిగింది. దసర పండగకైనా లబ్ధిదారులు గృహ ప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఏ. ఇంద్రకరణ్ రెడ్డి : గౌరవసభ్యులు కృష్ణారావు హౌసింగ్ విషయం గురించి చెప్పారు. ఈ విషయాన్ని తప్పకుండా ముఖ్యమంత్రిగారితో మాట్లాడి సమస్యని అతి త్వరలో పరిష్కారం చేస్తామని మనవి చేస్తున్నాను.

جناب ممتاز احمد خاں (Janab Mumtaz Ahmed Khan): جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ Municipal Administration منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ شہر حیدرآباد کے اندر خصوصاً South Zone and Central Zone میں sanitation بالکل ختم ہو کر رہ گیا ہے۔ جگہ جگہ garbage پڑے ہوئے ہیں اور سارے شہر میں بدبو آرہی ہے جس کی وجہ سے ڈینگو اور سوائن فلو پھیل رہے ہیں۔ میں آپ سے کہنا چاہتا ہوں کہ sanitation کے کام پر خصوصی توجہ دے کر سارے شہر کے اندر صفائی کروایئے۔ اور sanitation کے جو vehicles ہیں وہ پورے بالکل damaged ہیں۔ نئے vehicles خریدنے کے لئے ہم ہر میٹنگ میں مسلسل بولتے آرہے ہیں لیکن آج تک ایک بھی گاڑی نہیں خریدی گئی۔ اس کے علاوہ سارے شہر میں 10% سے زیادہ بھی street lights نہیں ہیں۔ یہ ہم مسلسل بولتے آرہے ہیں۔ رمضان کے مہینے میں بولنے کے بعد تھوڑا سا کام کروائے لیکن Contractors کو آج تک ان کے پیسے نہیں دئے۔ Material بالکل نہیں ہے۔ سوچھ حیدرآباد پروگرام میں ہم سارے شہر میں گھوم کر sanitation اور street lights کے تمام کام بتانے کے باوجود آج تک ایک کام بھی نہیں ہوا۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ اس پر خصوصی توجہ دے کر یہ sanitation اور street lights کے کام کو مکمل کروائیں۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): جناب ممتاز احمد خاں صاحب نے جو کہا، اس کو میں نے لکھ لیا ہے۔

శ్రీ టి.కృష్ణారెడ్డి (మహేశ్వరం): అధ్యక్షా, నా నియోజకవర్గంలో కూడా దాదాపుగా 4500 ఇండ్లు కట్టి ఉన్నాయి. మంత్రి గారికి అనేక సందర్భాల్లో ఈ విషయాన్ని చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని ఇండ్లు లేనివారికి ఆ ఇండ్లను ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. గత మూడు సంవత్సరాల క్రితం ఆ ఇండ్లను నిర్మించడం జరిగింది. ఆ ఇండ్ల దర్వాజాలు, కిటికీలను దొంగలు దొంగిలించుకుపోతున్నారు. మా నియోజకవర్గంలో చాలా మంది ఇండ్లు లేని నిరుపేదలు, బీదలు ఉన్నారు. కావున, స్థానికంగా అక్కడ ఉన్నవారికి ఆ ఇండ్లలో 60 శాతం ఇండ్లను కేటాయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఏ. ఇంద్రకరణ్ రెడ్డి : గౌరవ సభ్యులు కృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. ఆ విషయాన్ని పరిశీలిస్తాము.

శ్రీ మహమ్మద్ షకీల్ ఆమిర్ (బోధన్): అధ్యక్షా, గత శాసన సభ సమావేశాల్లో కూడా ఈ అంశం గురించి చెప్పడం జరిగింది. నిజామాబాద్ నర్సీపేట 4లైన్ ఇంటర్‌స్టేట్ రోడ్ విషయంలో నిజామాబాద్ నుంచి నర్సీపేట వరకు రూ.30 కోట్లు గతంలో మంజూరు అయ్యాయి. మొన్న ముఖ్యమంత్రి గారు నిజామాబాద్‌కు వచ్చినప్పుడు అదనంగా మరో 6కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. నిజామాబాద్ నుంచి బోధన్‌వెళ్లే రూట్లో ఉన్న 5 బ్రిడ్జిలను ఎక్స్‌పాన్షన్‌చేయకుండానే రోడ్డును వేస్తున్నారు. ఇప్పటివరకు 8 మంది వ్యక్తులు ఆ బ్రిడ్జిలో పడిపోయి చనిపోవడం జరిగిందనే విషయాన్ని గతంలో కూడా చెప్పడం జరిగింది. బ్రిడ్జిల ఎక్స్‌పాన్షన్ కొటేషన్లను కూడా ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కావున, ఆ బ్రిడ్జిలను మంజూరు చేయాలని కోరుతున్నాను. పిడుగుపాటు వల్ల బోధన్ నియోజకవర్గం రంజల్ మండలం ధూపల్లి గ్రామంలో మరియు ఏడుపల్లి మండలంలో కుర్నాపల్లి గ్రామంలో గత నెలలో నలుగురు వ్యక్తులు చనిపోయారు. ప్రభుత్వం వారికి ఆపద్భందు పథకం క్రింద రూ.50వేల పరిహారాన్ని ఇస్తున్నారు. పిడుగుపాటు పడి మరణం చెందినవాళ్లికిచ్చే 50వేల రూపాయల పరిహారాన్ని కనీసం రూ.4లక్షల వరకు పెంచాలని ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ: గౌరవసభ్యులు షకీల్ అహ్మద్ గారు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాము.

శ్రీ డి.చిన్నయ్య: అధ్యక్షా, మా ప్రాంతంలో మామిడి తోటలు ఎక్కువగా ఉన్నాయని, ఆ పంటని అమ్మడానికి ప్రక్క రాష్ట్రానికి తీసుకుపోగగిట్టుబాటు ధర రాక మోసపోతున్నారని గత సమావేశాల్లో మాట్లాడిన సందర్భంలో మా బెల్లంపల్లి పట్నంలో మామిడికాయల మార్కెట్‌ను శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారు మంజూరు చేయడం జరిగింది. ఆదిలాబాద్‌లో తూర్పు ప్రాంతంలోని దాదాపుగా 5 నియోజకవర్గాల్లో చాలా మామిడి తోటలు ఉన్నాయి. మాకు మార్కెట్‌ను మంజూరు చేసినందుకు మాప్రాంత ప్రజల, రైతుల తరఫున మంత్రిగారికి శిరస్సు వంచి వందనాలు తెలియజేస్తున్నాను. ఆదిలాబాద్ జిల్లా అధిక విస్తీర్ణం గల జిల్లా. ఆదిలాబాద్ జిల్లాలో రిమ్స్ ఆసుపత్రి కూడా ఉంది. ఆదిలాబాద్, ఖానాపూర్, నిర్మల్, బోథ్ ఈ ఐదు నియోజకవర్గాలు ఒకవైపు ఉన్నాయి. తూర్పు ప్రాంతంలో ఐదు నియోజకవర్గాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు జోడేఘాట్‌కు వచ్చిన సందర్భంలో ఈ ప్రాంతానికి కూడా ఒక హాస్పటల్‌ని మంజూరు చేస్తామని చెప్పారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి తప్పకుండా మంచి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిని మంజూరు చేయాలని మంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: గౌరవ సభ్యులు చిన్నయ్య గారు అడిగిన మామిడి కాయల మార్కెట్‌ను వారం పదిరోజుల్లో ఆదిలాబాద్ జిల్లాలోని వారి నియోజక వర్గం లో ఏర్పాటు చేస్తాము.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, మన తెలంగాణ రాష్ట్రంలో మూగ, చెవిటి, కళ్లు లేని వారికి సంబంధించిన ప్రత్యేక కళాశాలలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇలాంటి కళాశాలను జిల్లాకు ఒకటి ఇచ్చినట్లైతే వికలాంగులందరికి ఉపయోగపడుతుందని గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో మూడు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్లను నియమించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు తమకు జీతలను ఇవ్వడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వారికి నెలకు 400 రూపాయల గౌరవ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తుంది. మన ప్రభుత్వం వచ్చిన తరువాత 15నెలలు మరియు కాంగ్రెస్ ప్రభుత్వం 25నెలలు పాటు వాళ్లను మోసం చేసింది. వాళ్లందరూ కూడా మన తెలంగాణ ఆడబిడ్డలు, అక్కాచెల్లెల్లు. కావున, వాళ్లందరికి మన ప్రభుత్వం అండగా ఉండి కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన గౌరవవేతనాన్ని తప్పకుండా ఇప్పించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఏ. ఇంద్రకరణ్ రెడ్డి : గౌరవసభ్యులు వెంకటేశ్వర్లు గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము దానిని పరిశీలించడం జరుగుతుంది.

12.30 మ. శ్రీమతి కోవా లక్ష్మి (ఆసిఫాబాద్): అధ్యక్షా, సభకు నమస్కారము, మా ఆదిలాబాద్ జిల్లాలో జైనూర్, సిర్‌పూర్, నార్నూర్ ప్రాంతాల్లోని ఆది వాసి గిరిజన మరణాలు మలేరియా వ్యాధుల వల్ల జరుగుతున్నాయి. ఇంద్ర కరణ్ రెడ్డి గారు, జోగు

రామన్న గారు మరియు జగదీష్‌రెడ్డి గారు ముగ్గురు మంత్రి గార్లు మా జిల్లాకు వచ్చి అధికారులను నియమించడం జరిగింది. అయినప్పటికీ అక్కడ వ్యాధులు తగ్గడం లేదు. ఈ విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకుంటారని మంత్రి గారిని అడుగుతున్నాను.

ప్రస్తుతం జైనూర్‌లో 30 పడకల ఆసుపత్రి ఉంది. ఆ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిని చేసి మలేరియా, డెంగ్యూ వంటి రకరకాల వ్యాదులకు వైద్యం అందే విధంగా మరియు గిరిజనులు కాబట్టి, చాలా పేదవాళ్లు కాబట్టి గిరి మరణాలను అరికట్టడానికి ఈ విధమైన చర్యలు తీసుకుంటున్నారని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్ర కరణ్ రెడ్డి : గౌరవ సభ్యురాలు కోవ లక్ష్మి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. ఈ విషయాన్ని తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ బి. శంకర్ నాయక్ (మహబూబాబాద్): అధ్యక్షా, ప్రస్తుతం ఉన్న జిల్లాలతోబాటు అధనంగా జిల్లాల ప్రతిపాదన చేసినందుకు ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి గారికి, తమరికి ధన్యవాదములు. మహబూబాబాద్‌ను జిల్లాగా చేయడానికి కావాల్సిన వనరులు అన్నీ ఉన్నాయని విన్నవిస్తున్నాను. విద్య, వైద్య, ఖనిజ సంపద, నీరు, ఆర్థిక వనరులు, ప్రభుత్వం స్థలం అన్నీ ఉన్నాయి. మహబూబాబాద్ ప్రజల బాధను, ఇబ్బందులను దయ చేసి అర్థ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. మహబూబాబాద్ జిల్లాలో రెవెన్యూ డివిజన్, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, ఎమ్‌పి హెడ్ క్వార్టర్ మరియు కావాల్సిన వనరులు ఉన్నాయి. కావున దయ చేసి ప్రజలు కోరుతున్న విధంగా . . .

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, శంకర్ నాయక్ గారు చెప్పింది నోట్ చేసుకున్నాము.

جناب کوثر محی الدین (Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ خاص طور پر شہر حیدرآباد کے نامپلی اور کاروان علاقوں میں جو ملٹری کے علاقے ہیں ان علاقوں سے متصل ہماری آبادیاں ہیں۔ وہاں پر ایک چھوٹا سا 100 گز کا بھی مکان تعمیر کرنے نہیں دیا جارہا ہے۔ اب حد تو یہ ہوگئی کہ نالے اور روڈس بھی بند کردئے جارہے ہیں۔ سابقہ میں میں نے متعلقہ ضلع کلکٹر سے بھی نمائندگی کی تھی اور بولارم جاکر آرمی کے سب ایریا کمانڈر سے بھی نمائندگی کی تھی۔ مگر چند روز سے روڈس اور نالے بند کئے جارہے ہیں اور آرمی کے چیک پوسٹس ڈالے جارہے ہیں۔ وہاں پر کوئی پوچھنے والا تک نہیں ہے۔ میں نے کلکٹر حیدرآباد سے بھی ایک سے دو بار فون پر بات کیا مگر وہ مسئلہ حل نہیں ہورہا ہے۔ میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ یہ مسئلہ جلد سے جلد حل کیجئے۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): جناب کوثر محی الدین صاحب نے جو کہا اس کو نوٹ کرلیا گیا ہے۔

శ్రీ ఎ. వెంకటేశ్వర రెడ్డి : అధ్యక్షా, తెలంగాణలో వర్షాలు లేటుగా పడడం వలన మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్ట్ చాలా లేటుగా మొదలు పెట్టడం జరిగింది. కాని అక్కడ నుండి లిఫ్ట్ చేయడానికి మంత్రి గారు పర్మిషన్ ఇచ్చిన తర్వాత కూడా నాలుగు రోజులు ఆలస్యం చేసి జూరాల నుండి నీళ్లు లిఫ్ట్ చేయడం జరిగింది. లిఫ్ట్ నాలుగు రోజుల తర్వాత చేసి ఒక్కటే మోటర్ ప్రారంభించి రెండవ మోటర్ ప్రారంభించకుండా కోయిల్ సాగర్ నీళ్లు నిండాయి. ఇంకా నిండే అవకాశం ఉన్నప్పటికీ ఇంకా మోటర్ ప్రారంభించలేదు. పాలమూరు జిల్లా కూడా లిఫ్ట్ ఇరిగేషన్ మీదనే ఆధార పడి ఉంది. నీళ్లు వచ్చినా వెంటనే లిఫ్ట్ చేసుకుని రిజర్వాయర్లు నింపుకోలేని పరిస్థితి ఉంటే చాలా ఇబ్బంది అయ్యేది. రెండు మోటర్లు ప్రారంభించి ఉంటే కోయిల్ సాగర్ ఇప్పటికే నిండిపోయేది. అక్కడ ఉన్న కాంట్రాక్టర్‌కి, బిహెచ్ఇఎల్‌కి సమన్వయం లేనందున రెండవ మోటర్ ప్రారంభించలేదనేది నగ్న సత్యం. 90శాతం మంది బాగా పని చేసినప్పటికీ ఒకరో, ఇద్దరో అధికారులు పని చేయని కారణంగా మంత్రి గారు పర్మిషన్ ఇచ్చిన తర్వాత కూడా నాలుగు రోజులు ఆలస్యం చేసినందున కోయిల్‌సాగర్‌కు నీళ్లు లేకుండా అయింది. దేవర్‌కుంట, సిసికుంట, దన్నాడ మండలాలకు సంబంధించి 3-4వేల ఎకరాలకు రెండు వైపులా నీళ్లు ఇస్తే పంట వారి చేతికి వచ్చే అవకాశం ఉందని తమరి ద్వారా గౌరవ ఇరిగేషన్ మంత్రి గారికి విన్నవించుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆల్ల వెంకటేశ్వర రెడ్డి గారి ఆవేదనను అర్థం చేసుకున్నాము. వారు చెప్పిన విధంగా అతి త్వరలోనే ఏజెన్సీలతోను, ఇంజనీర్లతోను గౌరవ శాసన సభ్యులను పిలిచి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ సమస్యను వెంటనే పరిష్కరిస్తాము.

శ్రీ ఎన్. ఓదేలు (చెన్నూరు): అధ్యక్షా, సింగరేణి సంస్థ పుట్టి 120సంవత్సరాలు దాటినప్పటికీ సింగరేణిలో నివాసం ఉంటున్న వాళ్లు గత 50సంవత్సరాల క్రితం ఇళ్లు కట్టుకోవడం జరిగింది. సింగరేణి కార్మికులను మరియు సంస్థపై ఆధారపడిన వాళ్లను పిలిపించి ఇళ్లు వేసుకోమన్నారు. 50సంవత్సరాల క్రితం ఇళ్లు కట్టుకున్న ఇళ్లు ఇప్పుడు కూలిపోతుంటే మరమ్మత్తులు చేసుకోడానికి ఇప్పటి సింగరేణి యాజమాన్యం అడ్డు పడుతున్నారు. గతంలో ఉన్న యాజమాన్యాలు పిలిచి ఉద్యోగాలు ఇచ్చారు. ఇప్పుడు ఉన్న యాజమాన్యాలు వాలెంటరీ స్కీమ్‌లు ఇచ్చి, గోల్డెన్ షేక్ హ్యాండ్‌లు ఇచ్చి వెళ్లగొడుతున్నారు. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న ఇళ్లను కట్టుకుంటామని అర్జీలు పెట్టుకుంటుంటే బుల్డోజర్లు తీసుకొచ్చి ఇళ్లను కూలగొట్టి వెళ్లగొడుతున్నారు. గతంలో ఇళ్లు కట్టుకోడానికి

అడ్డుపడని సింగరేణి యాజమాన్యం ఇప్పుడు మరమ్మత్తులు చేసుకోడానికి అడ్డు పడడమే కాకుండా కూలగొడుతున్నారు. దయ చేసి ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు ఇచ్చి ఇళ్లను మరమ్మతు చేసుకోడానికి అవకాశం కల్పించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. ఇంద్ర కరణ్ రెడ్డి : గౌరవ సభ్యులు నల్లాల ఓదేలుగారు, విప్ గారు చెప్పిన సింగరేణి సమస్య నోట్ చేసుకున్నాము. తప్పకుండా ఈ విషయంపై పరిశీలించడం జరుగుతుంది. ఓదేలు గారు చెప్పిన విషయంలో సింగరేణి యాజమాన్యంతో జాయింట్‌గా ఒక మీటింగ్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం కొరకు తప్పకుండా ప్రయత్నిస్తాము.

శ్రీ జి. విఠల్ రెడ్డి : అధ్యక్షా, నేను రైతుల సమస్య మరియు ల్యాండ్ అక్విజిషన్ సమస్య మీద మాట్లాబోతున్నాను. సుమారు 15 సంవత్సరాల క్రితం మా నియోజక వర్గంలో సిల్ట్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. ఆ ట్యాంకుల కొరకు ఒక్కొక్క గ్రామంలో 30-40 ఎకరాలు అక్వైర్ చేయబడ్డాయి. ఎస్ఆర్ఎస్‌పి లో కొన్ని ముంపు గ్రామాలు ఉన్నాయి. ముందుగా ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్ పేమెంట్ చేశారు. వారు 10-20వేలు మాత్రమే చెల్లించారని కోర్టుకు పోవడం జరిగింది. కోర్టులో 40-50వేల వరకు నష్ట పరిహారం చెల్లించాలని చెప్పారు. తర్వాత ప్రభుత్వం హైకోర్టు మరియు సుప్రీం కోర్టులో కూడా అపీల్ చేస్తే ఆ అపీల్ డిస్‌మిస్ అయ్యింది. ఈ విషయాలన్నీ జరిగి సుమారు 10సంవత్సరాలు అయ్యింది. విలువైన భూములు కోల్పోయిన రైతులకు ఇంత వరకు నష్టపరిహారం చెల్లించలేదు. ఇచ్చే మార్కెట్ వాల్యూ 20వేలు ఉన్నప్పటికీ దాని మీద వడ్డీ లక్ష రూపాయల వరకు అయిపోయింది. ఎప్పటికైనా వారికి నష్ట పరిహారం చెల్లించాల్సిందే. కాబట్టి ఇరిగేషన్ శాఖా మంత్రిగారు దయ చేసి కలెక్టర్లను గాని, డిప్యూటి కలెక్టర్లను గాని పిలిపించి, నిర్మల్ నియోజక వర్గంలోని ఎంత మందికి ఈ నష్ట పరిహారం చెల్లించాలో మొత్తం రిపోర్ట్ తయారు చేయించి వారికి నష్ట పరిహారం చెల్లించాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు విఠల్‌రెడ్డి గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. ఈ మధ్యనే జీ.ఓ.నెం.123 క్రింద అదిలాబాద్ జిల్లా కలెక్టర్ గారికి ల్యాండ్ ప్రొక్యూర్‌మెంట్ కోసం రూ.100కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ అంశాన్ని కలెక్టర్ గారికి చెప్పి, ఇంకా ఏమైనా సమస్య ఉంటే ఇరిగేషన్ అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసి తప్పకుండా పరిష్కారం చేస్తాము.

12.40 మ. శ్రీ జి.కమలాకర్: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం పట్టణాభివృద్ధిలో భాగంగా "స్మార్ట్ సిటీస్", "అమృత్" వంటి కొత్తపథకాలను ప్రవేశ పెట్టారు. న్యాయ పరంగా మన తెలంగాణ రాష్ట్రానికి మూడు స్మార్ట్ సిటీలు రావాలి , కానీ రెండు స్మార్ట్ సిటీలు ఇచ్చి కేంద్ర ప్రభుత్వం మనకు అన్యాయం చేసింది. తెలంగాణ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసేందుకు ఏమైనా సన్నాహాలు చేస్తుందా? "అమృత్" పథకంలో రాష్ట్రం యొక్క అజమాయిషీ, అధికారాలు ఉన్నాయా, లేక మొత్తం కేంద్ర ప్రభుత్వం ద్వారానే నడుస్తాయా తెలపాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ : అధ్యక్షా, గౌరవసభ్యులు కమలాకర్ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ చెన్నమనేని రమేష్: అధ్యక్షా, ఈ రోజు ఉప ముఖ్య మంత్రి గారు జిల్లాల వికేంద్రీకరణ గురించి చెప్పడం జరిగింది. జిల్లాల వికేంద్రీకరణ తప్పకుండా జరగాలి. జిల్లాల వికేంద్రీకరణ సుపరిపాలనకు దారి తీస్తుంది. కానీ కమిటీ గైడ్‌లైన్స్ ఇచ్చేటప్పుడు చరిత్రాత్మక సంబంధాలు, వాణిజ్య సంబంధాలు, వ్యాపార సంబంధాలు, విద్య సంబంధాలు, కుటుంబ సంబంధాలు ఇలాంటి వాటిని చూసి చేసినట్లయితే ప్రాంతాల్లో అభద్రత భావం లేకుండా ఉంటుందని వేములవాడ శాసన సభ్యునిగా మాకున్న సమస్యలను తెలిపేందుకు సమయం కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలి (ఉప ముఖ్యమంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు రమేష్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ బాజి రెడ్డి గోవర్ధన్ (నిజామాబాద్ - రూరల్): అధ్యక్షా, మా నియోజక వర్గంలో ఉన్నటువంటి డెక్రాన్ పల్లి అదనపు లిఫ్ట్ సమస్య చాలా సంవత్సరాలుగా ఉన్నది. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో సమైక్యాంధ్రప్రదేశ్‌లో మా జిల్లా మంత్రి గారే నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. ఆ ప్రాంత రైతులు మంత్రిగారి కాళ్లు మొక్కినా కూడా నిధులను స్యాంక్షన్ చేయలేదు. ఇవాళ రైతాంగం యొక్క కోరికను మన్నించి గౌరవ ముఖ్య మంత్రి గారు, నీటి పారుదల శాఖామాత్యులు గౌరవ హరీష్‌రావు గారు రూ.23,80,00,000లు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మాది అప్‌లాండ్ కాబట్టి, మీరు ఆవిధంగా జీ.ఓ. ఇచ్చినందుకు ఆ ప్రాంత ప్రజలు టపాకాయలు కాల్చి పండుగ చేసుకున్నారు. నా నియోజక వర్గంలో ఇంకా ఐదు గ్రామాలున్నాయి. ఐదు గ్రామాలకు అదే పరిస్థితి ఉంది. ఆ విషయం గురించి రిప్రజెంటేషన్‌ను కూడా ఇచ్చాను. మరో 15కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్లైతే రామడుగులో అదనపు లిఫ్ట్‌ను ఏర్పాటుచేసి దాని ద్వారా దర్పల్లి, దుబ్బాక, గోవింద్‌పేట్, దామన్‌పేట్ మరియు చల్లగరిగే గ్రామాలకు నీరు ఇస్తే ఆ ప్రాంత ప్రజలు మిమ్మల్ని ఎప్పటికీ మర్చిపోలేరు. ఈ

విషయాన్ని నోట్ చేసుకున్నామని చెప్పకుండా దయచేసి ఈ అంశంపై స్పందించాలని నేను మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, మా బాజిరెడ్డి గోవర్ధన్ గారు చాలా అనుభవజ్ఞులు. సర్పంచ్ పదవి నుంచి శాసనసభ సభ్యుని దాకా ఎదిగిన చాలా సీనియర్ సభ్యులు అందువల్లనే వారు మమ్మల్ని ఫిక్స్ చేసేస్తున్నారు. దమన్నపేట మరియు దర్పల్లి లిఫ్ట్ ఇరిగేషన్స్ స్కీమ్ గురించి వారు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. కావున, దీన్ని వెంటనే సర్వే చేయించి, డీపిఆర్ తెప్పించుకొని, ఫీజిబిలిటీ రిపోర్ట్ ఆధారంగా తగిన నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్: అధ్యక్షా, ఈవిషయాన్ని మీ ద్వారా రెవెన్యూ మంత్రి గారికి మనవి చేస్తున్నాను. మహబూబాబాద్ పట్టణం చాలా పురాతనమైనది. నిజాం కాలంనుంచి రెవెన్యూ డివిజన్‌గా ఉంది. చుట్టూ వంద కిలోమీటర్లు గిరిజన జనాభా అత్యధికంగా ఉన్న ప్రాంతం. మహబూబాబాద్‌ను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే గిరిజనులను సంతోష పెట్టిన మరియు వాళ్ల కోరికను తీర్చిన వారవుతారు. ప్రక్కనే ఉక్కు కర్మాగారం, ఇనుప ఖనిజం పుష్కలంగా ఈ జిల్లాలో ఉన్నది. చుట్టూ నాలుగు గిరిజన నియోజక వర్గాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో రోజూ ఉద్యమాలు, ధర్నాలు జరుగుతున్నాయి. అక్కడి ప్రజానీకం తప్పనిసరిగా మహబూబాబాద్‌ను జిల్లాకేంద్రంగా ఇవ్వాలని ప్రజలు ఎంతో కోరికతో ఉన్నారు. ఒక గిరిజనుడుగా, ఒక గిరిజన సీనియర్ ఎమ్.ఎల్.ఏ.గా మీ ద్వారా ప్రభుత్వానికి మరియు ముఖ్య మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలి: అధ్యక్షా, గౌరవ సభ్యులు రెడ్యానాయక్ తెలిపిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

جناب محمد معظم خاں (Janab Mohd.Moazam Khan): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہ رہا ہوں کہ میری بہادر پورہ constituency میں 70% سے زیادہ slum areas ہیں، اور ہمارے صدر بیرسٹر اسد الدین اویسی حیدرآباد ایم پی نے اس سے پہلے مولانا آزاد یونیورسٹی سے ربط پیدا کیا تھا اور نمائندگی کی تھی۔ مولانا آزاد یونیورسٹی کی طرف سے فاطمہ نگر علاقہ میں ایک اسکول قائم کیا گیا ہے اور وہ اسکول بہت بڑے پیمانہ پر چل رہا ہے۔ میری constituency کے ہزاروں بچوں کو اس اسکول سے فائدہ ہو رہا ہے۔ بیرسٹر اسد الدین اویسی صاحب اور میں نے کلکٹر حیدرآباد سے representation کیا ہے کہ فلک نما پولیس کے پیچھے ایک سرکاری زمین بھی موجود ہے اور ایک پولیس لینڈ بھی موجود ہے۔ مولانا آزاد یونیورسٹی سے جب ہم نے representation کیا مولانا آزاد یونیورسٹی والے ایک ڈگری کالج قائم کرنے کے لئے تیار ہیں اور ہمیں ایک جگہ دینے کے لئے کہا۔ ہم نے کلکٹر حیدرآباد سے نمائندگی کی ہے کہ آپ ہمیں سرکاری زمین دیجئے یا جو پولیس لینڈ جو کافی بڑی ہے، اس میں سے جگہ دیجئے تا کہ یہاں پر ڈگری کالج قائم کیا جاسکے۔ اس ڈگری کالج کے قائم ہونے کی وجہ سے کافی غریب بچے جو ہمارے حلقہ اسمبلی میں رہتے ہیں جو 70% سے زیادہ slum areas ہیں، وہاں کے بچوں کو فائدہ ہوگا۔ اسپیکر صاحب! آپ سے گزارش ہے کہ آپ منسٹر صاحب اور حکومت سے کہہ کر وہاں پر ہمیں ایک زمین دلائے۔ شکریہ۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): عالی جناب محمد معظم خاں صاحب نے جو کہا، اس کو نوٹ کرلیا گیا ہے۔

శ్రీ కె. విద్యాసాగర్ రావు: అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలో మూడు నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీస్ ఉన్నాయి. మొన్న జరిగిన సభలో వ్యవసాయ శాఖా మంత్రి గారు దాదాపు రూ.27కోట్లు రైతులకు బకాయిలున్నట్లు తెలిపారు. చెరకు సీజన్ క్రషింగ్ అయిపోయి తొమ్మిది నెలలు గడిచింది కనుక తొందరగా పేమెంట్ చేయలి, ఎక్కడా వర్షం చుక్క కూడా లేనందున కరవు ప్రాంతంగా ఏర్పడ్డది. రైతులు అల్లాడిపోతున్నారు. మెదక్, బోధన్, మెట్‌పల్లి మూడు నియోజక వర్గాల్లోని రైతులకు తొందరగా ఆ 27కోట్ల రూపాయల షుగర్ బిల్స్ ఇవ్వాలని,ఆ రైతులకు బకాయిలు చెల్లించని పక్షంలో మాకు నియోజకవర్గాలో తిరిగలేని పరిస్థితి ఏర్పడుతుంది. కావున, తొందరగా ఆబిల్స్ ఇచ్చే ప్రయత్నం చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు విద్యాసాగర్ రావు గారు తెలిపిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ రాథోడ్ బాపు రావు: అధ్యక్షా, అదిలాబాద్ జిల్లా మా బోథ్ నియోజక వర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కుంటాల జలపాతము ఉంది. ఆ జలపాతానికి ప్రతిరోజు వందల సంఖ్యలో యాత్రికులు వస్తున్నారు. కానీ, అక్కడ సంవత్సరానికి పదుల సంఖ్యలో యువకులు చనిపోతున్నారు. అదేవిధంగా అక్కడ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కూడా లేవు. కావున, తప్పకుండా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, అక్కడ ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, బాపు రావు గారు చెప్పిన విషయాన్ని జిల్లా కలెక్టరు వారి దృష్టికి తీసుకువచ్చి చర్యలు తీసుకోవడం జరిగింది. భవిష్యత్తులో కూడా సభ్యులు తెలిపిన సలహాలను తిరిగి తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. శోభ: అధ్యక్షా, గతంలో మా నియోజక వర్గంలోని పోతారం, మోతే ప్రాజెక్టుల గురించి మాట్లాడటం జరిగింది. కొన్ని ఇళ్లు, భూములు పోతారం ప్రాజెక్టు క్రిందకు పోతున్న వాటిని తీసుకోలేదు. కావున వాటిని తీసుకుని ఆ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత మన మీద ఉన్నది. ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తాము? మోతే ప్రాజెక్టు ఇంకా మొదలు కాలేదు. ఆ ప్రాజెక్టును ఎప్పుడు మొదలు పెడతారో వివరంగా తెలపాలని మంత్రి వర్యులను కోరుతున్నాను. ప్రాజెక్టును మొదలు పెట్టడం వల్ల చొప్పదండి మండలం, రామడుగు, కరీంనగర్‌కు త్రాగు నీరు, సాగు నీరు లభించే అవకాశం ఉంటుంది. కనుక దయచేసి ఈ అంశాలను నోట్

చేసుకున్నామని చెప్పకుండా వివరణ ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను.

12.50 మ. శ్రీ టి.హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు శ్రీమతి బొడిగ శోభ గారు చెప్పినది నోట్ చేసుకున్నాము. సభ్యురాలు ఈ శాసనసభకు కొత్త. జీరో అవర్‌లో అప్పటికప్పుడు మంత్రులు సమాధానం చెప్పే అవకాశం ఉండదు. కరెక్టు సమాచారం మా దగ్గర ఉంటే చెప్పగలము కానీ, నోట్ చేసుకొని వారికి వ్రాతపూర్వకమైనటువంటి సమాధానాన్ని తర్వాత పంపించడం జరుగుతుంది.

శ్రీ డి.మనోహర్ రెడ్డి : అధ్యక్షా, పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేకంగా మైనారిటీ విద్యార్థుల కొరకు మూడు సంవత్సరాల క్రితం సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు ప్రారంభించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు టీచర్లకు జీతభత్యాలు లేవు. దయచేసి ప్రభుత్వం వారు కాంట్రాక్టు లెక్చరర్‌గా వారికి అనుమతించి దాని ద్వారా మనం వారికి జీతభత్యాలను ఏర్పాటు చేసినట్లయితే ఆ మైనారిటీ విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది. వారి ఫీజు చెల్లించక పోవడంవల్ల చాలా మంది డ్రాప్‌అవుట్ అవుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వం సానుకూలంగా చర్య తీసుకోవాలని చెప్పి గౌరవ మంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ: గౌరవ సభ్యులు డి.మనోహర్ రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాను.

శ్రీ ఆరూరి రమేష్: అధ్యక్షా, నా నియోజక వర్గం వర్ధన్నపేట నియోజక వర్గం. అసంపర్తి హస్నకొండ రెండు మండలాలలో 42 గ్రామాలు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిసాయి. ఆ గ్రామాలకు పట్టణ సౌకర్యం కల్పించలేకపోతున్నాము. తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేసేదేమనగా ఒక ప్రత్యేక ప్యాకేజీని 42 గ్రామాలకి ఇవ్వాలని కోరుకుంటూ అదే విధంగా గౌరవ ఇరిగేషన్ శాఖామాత్యుల వారు సభలో ఉన్నారు. వర్ధన్నపేట పర్వత గిరి మండలానికి ప్రత్యేక చెక్ డ్యాంలు అడిగాము. వాటి గురించి కూడా మంత్రిగారు చెప్పవలసినదిగా కోరుతున్నాము.

శ్రీ టి.హరీష్ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము.

శ్రీ కె.ప్రభాకర్ రెడ్డి: అధ్యక్షా, మా నియోజకవర్గంలోని చౌటుప్పల్లి మండలంలో మా పరిస్థితి మూలిగే నక్క మీద తాటికాయపడినట్లు ఉంది. ఫ్లోరైడ్‌తో మేము బాధపడుతూ ఉంటే మా చౌటుప్పల్లి మండలంలో అనేకమైన ఫార్మాఇండస్ట్రీస్ ఉన్నాయి. ఆ ఇండస్ట్రీస్ ఇటిపి ప్లాంట్స్ లేకుండా నడుస్తున్నాయి. వీటి నుంచి వచ్చే రసాయనాలు, వ్యర్థపదార్థాలను ట్యాంకర్లద్వారా తీసుకువెళ్లి మూసీలో కానీ, రోడ్లవెంబడి పోస్తున్నారు. అదికాకుండా ఆ కంపెనీలలోనే బోర్లు వేసి బోర్లలో పోస్తున్నారు. దీని వల్ల అడుగు జలాలన్నీ కలుషితమైపోతున్నాయి. అదే విధంగా ప్రజలకు కూడా ఇబ్బంది అవుతోంది. పంటలు పండకుండా పంటపొలాలన్నీ దెబ్బతింటున్నాయి. అక్కడ కాలుష్యం ఎక్కువగా ఉన్నదని ప్రజలు బాధపడుతున్నారు. ఈనాడు వార్తా పత్రికలో కూడా మరో పటాన్‌చెరువు అని పెద్ద హెడ్‌లైన్స్‌లో రాశారు. ఎన్నిసార్లు పిసిబి వాళ్లకు చెప్పినా కూడా ఏమి చర్యలు తీసుకోలేదు. మంత్రిగారు నివారణ చర్యలు తీసుకొని మా ప్రాంత ప్రజలను రక్షిస్తారని కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి: గౌరవ శాసన సభ్యులు ప్రభాకర్ రెడ్డిగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ డి. వినయ్ భాస్కర్ : అధ్యక్షా, వరంగల్ నగరమంటే మీకు తెలియనిది కాదు. ఖాజీపేట్, హన్మకొండ, వరంగల్‌ను ట్రై సిటీస్ అని అంటారు. అందులో కాజీపేట్ అన్ని రకాలుగా వెనుకబడినటువంటి టౌన్. ఇక్కడ 2005-2006లో ఖాజీపేట్ మినీ మున్సిపల్ కార్పొరేషన్‌లో రిఫరల్ ఆసుపత్రిని ప్రారంభించడం జరిగింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రింద రూ.40లక్షలు రావడం జరిగింది. అది ఇంతవరకు అతిగతి లేదు. దయచేసి ఖాజీపేట్ ప్రాంతంలోనే ఒక రిఫరల్ ఆసుపత్రితోపాటు ఒక జూనియర్ కాలేజీ వచ్చే విధంగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి : గౌరవ శాసన సభ్యులు డి. వినయ్ భాస్కర్ గారు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాము.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): اسپیکر صاحب! آج شہر حیدرآباد میں اور خاص طور پر حلقہ نامپلی اور حلقہ کاروان میں پانی کا بہت بڑا مسئلہ ہے۔ میری constituency میں صابر نگر، مراد نگر، سید علی گوڑہ، زیبا باغ، اویسی پورہ، سید نگر وغیرہ، ان سب محلوں میں پانی کا مسئلہ ہے۔ شہر حیدرآباد میں every alternate day کم سے کم دو گھنٹے پانی دینا چاہئے صاحب۔ مگر ہمارے علاقوں میں every alternate day صرف آدھا گھنٹہ یا 45 منٹ دے رہے ہیں، جبکہ کئی علاقوں میں 4-5 دن تک بھی نہیں دیا جا رہا ہے۔ تو میں آپ کے ذریعہ سے یہ کہنا چاہتا ہوں کہ شیخ پیٹ reservoir اور احمد نگر reservoir کو چارج کرنے کی ضرورت ہے۔ اس کے ساتھ ساتھ کرشنا فیز۔III کا immediate connection کر کے یہاں پر پانی کی سپلائی فراہم کرنا چاہئے اور بہادر پورہ میں بھی پانی کی بڑی تکلیف ہے صاحب۔ شکریہ۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): عالی جناب جعفر حسین صاحب نے جو کہا، وہ نوٹ کرلیا گیا ہے صاحب۔

శ్రీమతి రేఖా నాయక్ : సార్, సదర్‌మట్ మినీ బ్యారేజ్‌ను నిర్మాణం చేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పటికి వరకు ఆ బ్యారేజ్ పని మొదలు కాలేదు. మీ ద్వారా నేను మంత్రిగారిని కోరేదేమనగా ఆ బ్యారేజ్ నిర్మాణం త్వరలో మొదలు పెట్టాలి. ఎందుకంటే రైతులంతా మొదలు పెడతాము అని అంటునే రోజులు గడిచిపోతున్నాయని అంటున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వారు మేము సదర్‌మట్ ఇచ్చామని చెప్పి వాళ్లు వెళ్లిపోయారు. కానీ, మన ప్రభుత్వంలో ఖచ్చితంగా సదర్‌మట్ మినీ బ్యారేజ్ కడితే రైతులకు న్యాయం చేసినట్లు ఉంటుంది కాబట్టి దయచేసి త్వరలో మొదలు పెట్టవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు : అధ్యక్షా, శ్రీమతి రేఖా శ్యాం నాయక్ గారు చెప్పింది నోట్ చేసుకున్నాము.

శ్రీ వి. ప్రశాంత్‌రెడ్డి (బాల్కొండ): అధ్యక్షా, ఇది గౌరవ మంత్రివర్యులు హరీష్‌రావు గారికి సంబంధించిన విషయము. నా నియోజకవర్గంలో కప్పలవాగు పెద్దవాగు అని రెండు వాగులు గోదావరి నదిలో కలుస్తాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ వాగులపైన కానీ, నదులపైన కానీ చెక్ డ్యామ్‌లు నిర్మించి వాటర్ సేవ్ చేసేకునే దిశలో ఆలోచిస్తుందని అర్థమవుతున్నది. మాదగ్గర మొత్తం రైతులు బోరు నీటిపైన ఆధారపడి ఉన్నారు. కాబట్టి భూగర్భజలాలు కూడా అడుగంటుకుపోయాయి. ఈ రెండు వాగులపైన గోంగోపుల, భీమగల్లు , వేల్పూరు, దుంకలు, ఈ నాలుగు ప్రదేశాలలో హైడ్రాలజీ క్లియరెన్స్‌లు ఉన్నాయి. అక్కడ చెక్‌డ్యాంలు నిర్మించి భూగర్భజలాలు పెరిగేటట్లు మా రైతులను ఆదుకొనేటట్లు చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని గౌరవమంత్రివర్యులు హరీష్‌రావుగారిని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్ రావు : అధ్యక్షా, బాల్కొండ శాసనసభ్యులు శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాను.

శ్రీ హన్మంత్ షిండే : అధ్యక్షా, జుక్కల్ నియోజక వర్గంలో ఉన్నటువంటి 5 మండలాల్లో కూడా ఈ సంవత్సరం వర్షాలు లేక తీవ్రమైనటువంటి కరువు ఉంది. ప్రభుత్వం ముందుకు వచ్చి కరువు ప్రాంతాలు ప్రకటించడానికి చర్యలు తీసుకుంటున్నారు కానీ, ఈ ప్రక్రియను వేగవంతం చేసి వెంటనే ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి : గౌరవ శాసన సభ్యులు హన్మంత్ షిండే గారు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాము.

శ్రీ ఎస్. సత్యనారాయణ (రామగుండం): అధ్యక్షా, కరెంటు ఉత్పత్తి అంటేనే రామగుండం జ్ఞాపకం వస్తుంది. అక్కడ నిజాం కాలం నాడు (ఎ) పవర్ స్టేషన్ తర్వాత (బి)పవర్ స్టేషన్ కూడా పెట్టారు. (ఎ) పవర్ స్టేషన్‌ను మొత్తం డిస్మ్యాంటిల్‌చేసి బిపిఎల్‌కు ఇస్తే బిపిఎల్ కూడా ఇంత వరకు రాలేదు. అక్కడ టిఎస్‌జెన్‌కో ద్వారా తప్పకుండా 2800మెగా వాట్లు పవర్ స్టేషన్ పెట్టాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి : గౌరవ శాసనసభ్యులు ఎస్. సత్యనారాయణ గారు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాము.

శ్రీ ఎన్.దివాకర్ రావు : నేను అడిగే ప్రశ్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారికి సంబంధించినది. చాలా మంది పేద వారికి ఆరోగ్య శ్రీ ఉన్నప్పటికి, కొన్ని ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ వర్తించకపోవడం వల్ల కూడా పేదలుగా ఉన్నా వైద్యం తీసుకుంటున్నారు. అందులో ముఖ్యంగా రామగిరి పీరయ్య ఒక ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం రూ.9లక్షలు ఖర్చు చేయడం జరిగింది. అదే విధంగా సాతిని శేఖర్ రూ.15లక్షలు ఖర్చు చేయడం జరిగింది. కోదాటి శ్రీధర్ రూ.4లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఈ రకంగా వారు ఆస్తులను అమ్ముకొని కూడా ట్రీట్‌మెంట్ తీసుకుంటూ చాలా ఇబ్బందిపడుతున్నారు. మేము కూడా ఇవన్నీ స్వయంగా చూశాము. యశోద ఆసుపత్రిలో హరీష్‌రావు గారు కూడా సాతిని శేఖర్‌ను దర్శించారు.

1.00 మ. ప్రభుత్వ ఆసుపత్రులకు నిధులు కేటాయించి స్ట్రెంగ్తెన్ చేస్తే ఇబ్బంది ఉండదు. నిమ్స్, గాంధీ, ఎమ్‌జిఎమ్ ఆసుపత్రులకు ఐదు నియోజక వర్గాల నుండి పెద్దయెత్తున పేషెంట్లు వస్తున్నారు. పేషెంట్లు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. కొంతమంది ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లిన వారు డబ్బులకు ఇబ్బంది పడుతున్నారు. కొంతమందికి ముఖ్యమంత్రిగారి వద్దకు వెళితే, వారికి ముఖ్యమంత్రి గారు స్వయంగా కొంత డబ్బు ఇస్తున్నారు. అందరికీ ఆరోగ్యశ్రీ వర్తించే విధంగా ఆలోచించాలి. గవర్నమెంట్ ఆసుపత్రులకు పెద్ద యెత్తున నిధులు ఇస్తే బాగుంటుంది. మంచిర్యాల ఆసుపత్రిని ఏరియా ఆసుపత్రిగా ఎప్పుడు చేస్తారని అడుగుతున్నాను.

డా. కె. లక్ష్మారెడ్డి: దివాకర్‌రావుగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ప్రభుత్వం ప్రయివేటు ఆసుపత్రులతో ధీటుగా గవర్నమెంట్ ఆసుపత్రులు అభివృద్ధి చేయడానికి అన్ని రకాల ప్రయత్నం చేయడం జరుగుతుంది.

శ్రీ ఎమ్. కిషన్ రెడ్డి: అధ్యక్షా, నా నియోజక వర్గంలో ఉన్నటువంటి మంచాల మండలంలో ఉన్న రోడ్లు ఎక్కడా లేవు.

200 ఎకరాలు యూనివర్సిటీకి ల్యాండ్ ఉంది. ఈ ల్యాండ్ విషయంలో గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేరే వాళ్లకు ఎలాట్ చేస్తే, దీక్షల ద్వారా, ధర్నాల ద్వారా దానిని యూనివర్సిటీకి ఉండేలా చేయడం జరిగింది. గతంలో ముఖ్యమంత్రిగారిని కూడా దీని గురించి కోరడం జరిగింది. ఈ రోజు మరల అడుగుతున్నాను. దయచేసి ఆ 200 ఎకరాల భూమి ఏదైతే అబ్జర్వేటరీ క్రింద ఉన్నదో, అది ఆసియాలో అబ్జర్వేటరీ టెలిస్కోప్‌కు సంబంధించి రెండవదిగా ఉంది. ఇప్పుడు నిరుపయోగంగా ఉంది. అందులో పిజి కాలేజీ పెట్టాలని, గతంలో ప్రపోజల్సు పెట్టడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కార్యక్రమంలో కొన్ని సబ్జక్టు తీసుకొని 200 ఎకరాలు ఉపయోగ పడే విధంగా రూసా క్రింద డబ్బులు కేటాయిస్తామన్నారు. అది ఇంత వరకు చేయలేదు. ఎట్టి పరిస్థితులలో యుజిసి క్రింద సెంట్రల్ గవర్నమెంట్ ఎయిడ్‌తో మన యూనివర్సిటీ డబ్బులతో అక్కడ ఒక పిజి కాలేజ్ ఏర్పాటు చేసుకొని రీసెర్చ్ సెంటర్‌గా పెట్టాలని కోరుతున్నాను. అది ఎప్పటి వరకు చేస్తారు?

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీః మంచిరెడ్డి కిషన్‌రెడ్డిగారు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీమతి కొండా సురేఖ (వరంగల్–ఈస్ట్)ః ఇది ఉద్యోగస్తులకు సంబంధించిన ప్రశ్న. పిఆర్‌సి ఏరియర్స్ , తెలంగాణ ఎంప్లాయిస్, జూన్ 2, 2014 నుండి మార్చి 2015 వరకు ఇవ్వవలసి ఉంటుంది. దీనితోపాటు హెల్త్‌కార్డ్స్ ఇవ్వాలని కోరడం జరిగింది. ఏపి వైద్య విధాన పరిషత్ వారిని హెల్త్ కార్డ్స్ కావాలని కోరడం జరిగింది. స్టేట్ గవర్నమెంట్‌కు సంబంధించిన అన్ని అలవెన్సులను పెంచాలని కోరడం జరిగింది. తెలంగాణలో చదువుతున్న ..... స్టైఫండ్ ఫర్ నర్సింగ్ స్టూడెంట్సు, Teaching hospitals, minimum wages implementation for all sanitation workers under all Departments. వారి ద్వారా వచ్చిన రిప్రజంటేషన్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతున్నాను.

డా. కె. లక్ష్మారెడ్డిః కొండా సురేఖగారు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ వి. సతీష్‌కుమార్ః మా నియోజకవర్గంలో ఎస్‌టి పాపులేషన్ ఎక్కువగా ఉంది. 56 తాండాలున్నాయి. అక్కడ వైరల్ ఫీవర్స్ రెగ్యులర్‌గా వస్తున్నాయి. డిఎమ్అండ్‌హెచ్‌కు చెబితే క్యాంప్ పెట్టడం జరుగుతున్నది. ప్రతి నియోజక వర్గంలో ప్లేట్లెట్స్ పెంచే మిషన్ పెడితే పెద్ద పెద్ద ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రజలంతా ప్రభుత్వ ఆసుపత్రికే వెళతారు. ఉన్న చోటనే ప్లేట్‌లెట్స్ పెంచే మిషన్ పెడితే బాగుంటుంది. కరీంనగర్ జిల్లాలోనే కాక ప్రతి నియోజకవర్గం హెడ్ క్వార్టర్సులో ప్లేట్‌లెట్స్ పెంచే మిషన్ పెట్టాలని కోరుతున్నాను. మన దగ్గర ప్రయివేటు మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు చాలా ఉన్నాయి. వాటిలో శాంపుల్ కలెక్షన్సు తీసుకొని టెస్ట్ చేస్తే బాగుంటుంది. ఈ వైరస్‌కు కారణమేమిటి? ఈ వైరస్ బారిన పడ్డ వారికి దాదాపు రెండు మూడు నెలల వరకు పని చేసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. చిన్న కుటుంబాల నుండి వచ్చిన వారికి పని చేసుకుంటేనే తప్ప పూట గడవని పరిస్థితి ఉంది. అటువంటి వారికి ఇబ్బంది అవుతుంది. ఈ వైరస్‌కు కారణమేమిటో కనుక్కోవాలని కోరుతున్నాను.

డా. కె.లక్ష్మారెడ్డిః సతీష్ కుమార్‌గారు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను. ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ ఎమ్. యాదగిరి రెడ్డిః అధ్యక్షా, ఈ మధ్య మన రాష్ట్ర ప్రభుత్వం దేవస్థానానికి చెందిన అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకోవాలనే ఆలోచన ఉన్న మాట వాస్తవము. అది అన్ని చోట్ల జరుగుతుంది. అదే విధంగా కొమురవెల్లి దేవస్థానంలో దాదాపు రూ.20 కోట్ల ఆస్థిలో, ఐదు పీస్‌లకు కాంపౌండ్ వాల్ కట్టి దేవస్థానానికి స్వాధీనం చేయడం జరిగింది. దానిలో అక్కడున్న ఇఒ సరిగా పని చేయకపోతే ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని అక్కడున్న ఇఓను ట్రాన్స్‌ఫర్ చేసి, అసిస్టెంట్ ఇఓకు ఇన్‌ఛార్జ్ ఇఒగా బాధ్యతలు కట్టపెట్టి ఆ పని పూర్తి చేశాము. ఎండోమెంట్ కమీషనర్ ఆఫీసులో పని చేస్తున్న జాయింట్ కమీషనర్ కృష్ణవేణిగారు అవతల వైపు సహాయం చేస్తున్నారు. ఇఓకు ఛార్జ్‌మెమో ఇప్పించింది. అక్కడ జూనియర్ అసిస్టెంట్స్ పని చేస్తున్న నర్సింహులును ట్రాన్స్‌ఫర్ చేయించి, పని చేయని వేరే వారిని అక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయించారు. నేను స్వయంగా రిప్రజెంట్ చేసినా, డిస్కస్ చేయకుండా హైడ్ చేసి రిలీవ్ చేయడం లేదని ఉల్టా ఛార్జ్‌మెమో ఇప్పించింది.

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డిః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. మా డిపార్ట్‌మెంట్‌లో పర్సనల్‌గా ఎంక్వైరీ చేయించి దాని మీద తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ గువ్వల బాలరాజుః అధ్యక్షా, మా దగ్గర అమరాబాద్ మండలం ఉంది. అది చాలా ఎతైన ప్రాంతం . అది అప్పర్ ప్లాట్యూగా పిలుస్తారు. ఆ ప్రాంతానికి నీరు అందించాలన్నా, నా నియోజ కవర్గంలో సాగునీరు అందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా యాపట్ల గ్రామంలో ఒక సెపరేట్ లిఫ్ట్ పెట్టి, రెండు టిఎంసి కెపాసిటి ఉండే విధంగా రిజర్వాయర్ నిర్మాణం చేపడితేనే నా నియోజక వర్గానికి

సాగునీరు అందే అవకాశం ఉంది. ఆ దిశగా మంత్రిగారు ఆలోచన చేసి ఖచ్చితంగా నా నియోజక వర్గానికి సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలి.

శ్రీ టి. హరీష్‌రావు: గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను.

శ్రీ సి. ధర్మారెడ్డి: అధ్యక్షా, 2014 మార్చి 2వ తేది నాడు వరంగల్ జిల్లాలో అకాల వర్షాలు పడ్డాయి. ముఖ్యంగా మా సంగ్యం మండలంలో కంచర్ల, రామచంద్రాపురం, లోహిత, తీగరాజు పల్లి, గీసుకొండ మండలంలో కొన్ని గ్రామాలలో అకాల వర్షాలు పడడం జరిగింది. ఉరుములతో మెరుపులతో పెద్ద పెద్ద రాళ్ల వర్షం పడింది. రైతుల మీద బయట ఉన్నప్పుడు ఆ రాళ్లు పడితే బొబ్బలు వచ్చాయి. ఇండ్లలో ఉన్న వారికి కూడా దెబ్బలు తగలడం జరిగింది. వారికి ఇప్పటి వరకు నష్టపరిహారం అందలేదు. సంబంధిత మంత్రిగారు సభలో లేరు. ఈ అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు తక్షణమే ఆ పరిహారం చెల్లించాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: ఇప్పటికే ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. వరంగల్ జిల్లాలో అకాల వర్షాల వల్ల రైతాంగం ఇబ్బంది పడ్డారని చెప్పారు.

1.10 ము. బహుశ రెండు, మూడు రోజులలోనే జిల్లా కలెక్టర్ ద్వారా రైతాంగానికి డబ్బు అందించే ప్రక్రియ ప్రారంభిస్తాము. జీఓ ఉత్తర్వుల కాపీలను వారికి ఈరోజే అందించడం జరుగుతుంది.

శ్రీ వై. అంజయ్య : అధ్యక్షా, మా షాద్‌నగర్ నియోజకవర్గంలో చాలా పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. పరిశ్రమలు పెట్టినప్పుడు, ఎస్.సి, ఎస్.టిలను ప్రలోబపెట్టి మీ పిల్లలకు ఉద్యోగాలిస్తామని భూములు తీసుకొని మోసం చేశారు. స్థానిక అన్‌స్కిల్డ్ లేబర్‌కు ఉద్యోగాలిచ్చే ఏర్పాటు చేస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మహ్మద్ మహమూద్ ఆలీ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అంజయ్య గారు చెప్పింది నోట్‌చేసుకున్నాను.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کی توجہ ایک اہم مسئلہ پر لانا چاہتا ہوں، اور یہ اہم مسئلہ ہے حیدرآباد میں، towns وغیرہ میں شراب خانے جو نئے کھل رہے ہیں۔

There is a very clear cut regulation which says that no liquor shop can be opened near a school or a religious place. But, this regulation is getting violated. In my Constituency it happened.

ایک نیا شراب خانہ کھولنے کی اجازت دی گئی ہے صاحب۔ یہ بنڈلہ گوڑہ روڈ پر جہاں پر مسجد بھی ہے، اسکول بھی ہے، درگاہ بھی ہے، اور اس کے پیچھے۔۔۔

New RTO is coming up. Regional Transport Office for vehicle registrations is coming up. Permission has been given there. In spite MRO giving permission and saying that these rules are being violated these wine shops are not getting closed. There is one more wine shop by name Mahalakshmi Wine Shop at Aliabad. Unfortunately, it is just beside a mosque.

تو اس طریقہ سے کئی جگہوں پر ایسا ہے صاحب۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ گزارش اور مطالبہ کرنا چاہتا ہوں کہ۔۔۔

Before allotting any liquor shop public notification has to be made as to where you have received application and that the Government is proposing to grant permission for a wine shop. After that notification if any objections are received you can give instructions to the Revenue Department to give the details of a particular wine shop.

100 میٹر کے فاصلہ پر اگر وہاں کوئی درگاہ وغیرہ واقع ہو۔۔۔

Near a liquor shop if there is any dargah of if there is any temple or if there is any mosque or if any school is there permission should not be given. It is very important. It is the same situation. I am just giving two examples.

آغاپورہ میں بھی درگاہ حضرت آغا حسن صاحب قبلہ، اس کے سامنے بھی ویسا ہی ہے۔ تو کئی جگہوں پر شہروں میں، اضلاع میں، towns میں وغیرہ، تو میں حکومت سے درخواست کروں گا کہ نئی پالیسی کے تحت جو نئی دکانوں کے لئے اجازت دی جارہی ہے، ان کو review کریں، اور نئی دکانوں کو educational institutions, religious places جیسے درگاہ، مندر، چرچ، مسجد ہے، ان کے قریب میں نہ آئے ویسا اس کو روکئے صاحب۔ شکریہ۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): جناب اکبرالدین اویسی صاحب نے جو بتایا، اس پر ضرور عمل کیا جائے گا۔ جہاں بھی اگر درگاہ، مسجد وغیرہ کے پاس شراب خانہ کھل بھی گیا ہے تو اس کے لئے ایکشن لیا جائے گا۔

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! میں ایوان کے سامنے یہ چیز لانا چاہوں گا کہ جیسا کہ تمام لوگ جانتے ہیں کہ گزشتہ دنوں میں حج کے دوران مکہ مکرمہ میں اور منٰی میں دو بڑے واقعات پیش آئے جس کی وجہ سے نہ صرف تلنگانہ کے، بلکہ پورے ہندوستان کے کئی حجاج کرام شہید ہو چکے ہیں، کئی حجاج کرام کسمپرسی کی حالت میں ہیں، کئی حجاج کرام لاپتہ ہیں، کئی زخمی ہیں جو زیر علاج ہیں۔ میں مجلس اتحادالمسلمین کی جانب سے آپ سے یہ گزارش کروں گا کہ ایک تعزیتی پیغام، ایک condolence message ان کے افراد خاندان کے لئے دیں تا کہ ایک اچھا message جا سکے اور ایک کمیٹی تشکیل دیں جو یہاں کے ہمارے تلنگانہ کے لوگ جو حج کے لئے گئے ہوئے ہیں، کئی لوگ تو مر چکے ہیں، اور کئی لوگ لاپتہ ہیں، نہ لاش کا پتہ ہے، نہ hospitals میں ہیں، کچھ بھی نہیں ہے، تا کہ یہاں ان کے افراد خاندان جو پریشان ہیں، ان کی کسی قدر مدد کی جا سکے، اور Saudi Consulate سے ربط پیدا کر کے یہاں کے لوگ جو درخواست دے رہے ہیں، جو لوگ پریشان حال ہیں، ان کو ایک موثر طریقہ سے مدد پہنچائی جا سکے۔ میں آپ کی جانب سے ایک بار پھر کہوں گا کہ ہم ایک تعزیتی پیغام، ایک condolence پیش کریں تا کہ نہ صرف تلنگانہ بلکہ پورے ہندوستان سے جو لوگ حج کو گئے ہوئے تھے، کئی لوگ ہزاروں کی تعداد میں وہاں پر ختم ہو چکے ہیں اور کئی خاندان یہاں پر پریشان ہیں۔ ایک اچھا message جائے گا اور یہ کرنا بہت ضروری ہے صاحب۔ شکریہ۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): صاحب! عالی جناب احمد بن عبداللہ بلعلہ صاحب نے جو بتایا ہے، اس کو نوٹ کرلیا گیا ہے۔

శ్రీ పుట్టా మధుకర్ : అధ్యక్షా, తెలంగాణ బిడ్డలు లక్షలాది మంది గల్ఫ్ దేశాలలో ఉన్నారు. వాళ్లు అక్కడ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ కరీంనగర్ జిల్లా బిడ్డలు దుర్భరమైన పరిస్థితులలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చింది కనుక, ఆ బిడ్డలను, అక్కడ నుండి తీసుకొచ్చి, వాళ్ల బిడ్డలతో సంతోషంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వారికి ప్రత్యేక ప్యాకేజ్‌నిచ్చి, వారిని ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఏ. ఇంద్రకరణ్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు పుట్టా మధుకర్ గారు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ ఏ. జీవన్‌రెడ్డి : అధ్యక్షా, ఇది నీటిపారుదల శాఖామాత్యులకు సంబంధించిన అంశం. గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిన వాగ్దానం మేరకు, గుత్పా ఎత్తిపోతల పథకం ద్వారా మా నియోజకవర్గంలో, 18 గ్రామాలకు సాగునీరు కావాలన్నాము. వారు మొన్ననే, ఒక జీఓ ద్వారా 8 గ్రామాలకిచ్చారు, మిగతా గ్రామాలకు సాగునీరు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, మా బాధ, బాధ కాదు మహా బాధ. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును 1960 సంవత్సరంలో నిర్మించడం జరిగింది. మా నియోజకవర్గంలో 18 గ్రామాలు మునిగిపోయాయి. దానికి జవహర్‌లాల్ నెహ్రూ గారు శంఖుస్థాపన చేశారు. రాజీవ్ గాంధీ గారు, సోనియా గాంధీ గారు, రాహుల్ గాంధీ గారు .....

మిస్టర్ స్పీకర్ : జీవన్ రెడ్డి గారూ, క్వశ్చన్ అడగండి.

శ్రీ ఏ. జీవన్ రెడ్డి : గౌరవ మంత్రివర్యులు స్పందించి, మా రైతులకు నష్టపరిహారం అందించి వారికి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావ్ : అధ్యక్షా, ఆర్మూర్ యువ శాసనసభ్యుడు జీవన్‌రెడ్డి గారు చెప్పింది నోట్ చేసుకున్నాను.

సంతాప ప్రతిపాదనలు

1. శాసనసభ మాజీ సభ్యులు శ్రీ నర్రా రాఘవరెడ్డి గారి మృతి పట్ల

మిస్టర్ స్పీకర్ : " నల్గొండ జిల్లా, నకిరేకల్ శాసన సభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ నర్రా రాఘవరెడ్డి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది ".

కాకలు తీరిన కమ్యూనిస్ట్ ధీరుడు, శ్రీ నర్రా రాఘవరెడ్డి గారు 1967 లో మొదటి సారిగా నల్గొండ జిల్లా నకిరేకల్ శాసన సభ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించారు. తరువాత 1978 నుండి వరుసగా ఐదు సార్లు అదే నియోజకవర్గం నుండి గెలుపొందారు. శ్రీ నర్రా రాఘవరెడ్డి గారు శాసనసభలో జరిగే చర్చలలో చురుకుగా పాల్గొని, నిర్మాణాత్మక సూచనలు సలహాలు ఇచ్చేవారు. వీరు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. కమ్యూనిస్ట్ ఉద్యమ ప్రస్థానంలో 50 ఏళ్ల పాటు జనం కోసం అలుపెరగని రీతిలో పోరాడారు. సామాజిక విప్లవ ఉద్యమాల్లో కీలక భూమిక పోషించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2015, ఏప్రిల్ 9 వ తేదీన మరణించారు.

1.20 మ.

2. శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పర్సా సత్యనారాయణ గారి మృతి పట్ల

ఖమ్మం జిల్లాలోని పాల్వంచ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ పర్సా సత్యనారాయణ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుతిని తెలియజేస్తున్నది.

కార్మికోద్యమ యోధుడు శ్రీ పర్సా సత్యనారాయణ గారు 1962-1967 కాలంలో ఖమ్మం జిల్లా పాల్వంచ శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" ఉద్యమ సమయంలో ఎమ్మెల్యే పదవిని త్యజించారు. కొత్తగూడెం సింగరేణి కార్మిక నాయకుడిగా వారు తన రాజకీయ

జీవితాన్ని ప్రారంభించారు. వామపక్ష కార్మికోద్యమ చరిత్రలో అనేక కీలక ఘట్టాల్లో వారి పాత్ర చిరస్మరణీయం. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు.

వీరు 2015, మే 22వ తేదీన మరణించారు.

3. శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి గారి మృతి పట్ల

హైదరాబాదులోని యాకుత్‌పురా శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి గారు 1985-1989 మరియు 1989-1994లో హైదరాబాదు జిల్లా యాకుత్‌పురా శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు 2004 నుండి 2005 వరకు ఉర్దూ అకాడమి ఛైర్మన్‌గా సేవలందించారు. 2007-2013 కాలంలో వీరు శాసన మండలి సభ్యునిగా ఉన్నారు. వీరు ప్రభుత్వము నుండి మైనారిటీలకు రావలసిన సంక్షేమ ఫలాల కొరకు అంతులేని పోరాటం చేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు.

వీరు 2015, ఆగస్టు 24వ తేదీన మరణించారు.

4. శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జువ్వాడి నర్సింగరావు గారి మృతి పట్ల

కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ జువ్వాడి నర్సింగరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ జువ్వాడి నర్సింగరావు గారు 1962-1967 మరియు 1972-1978 కాలంలో కరీంనగర్ జిల్లా సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు ఆలిండియా రూరల్ ఎలక్ట్రికల్ ఫెడరేషన్ అధ్యక్షులుగా రెండు పర్యాయాలు ఎన్నికయ్యారు. అనంతరం వీరు 1962లో యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్న సమయంలో మొట్టమొదటి సారిగా కమ్యూనిస్టులకు కంచుకోట అయిన సిరిసిల్ల శాసనసభకు పోటీచేసి గెలుపొందారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు.

వీరు 2015, సెప్టెంబర్ 24వ తేదీన మరణించారు.

వీరితోబాటు this House also condoles the death of pilgrims of Haj, who lost their lives at Mecca during the stampede. వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(ఈ దశలో సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

MR.SPEAKER: The House adjourned for Lunch Break up to 2.00 P.M.

(Then the House adjourned at 1.24 P.M for Lunch Break)

2.00 మ. (సభ మధ్యాహ్నం 2.08 గంటలకు పున: ప్రారంభం అయింది. గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మేడమ్ డిప్యూటి స్పీకర్: ప్లీజ్‌రెజ్యూమ్ యువర్ సీట్స్. మిషన్ కాకతీయ కార్యక్రమం పై లఘు చర్చ.

లఘుచర్చ

1. "మిషన్ కాకతీయ" కార్యక్రమం గురించి

శ్రీ ఏ. వెంకటేశ్వర్ రెడ్డి (దేవరకద్ర): అధ్యక్షా, మిషన్ కాకతీయ కార్యక్రమం గురించి మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు, ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి, గౌరవ సభకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మిషన్ కాకతీయ, మన ఊరు –మన చెరువు కార్యక్రమం ముఖ్యమంత్రి గారి చేతులు మీదుగా 12,మార్చి2015న ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆనాటి నుండి నేటి వరకు కూడా ప్రజల భాగస్వామ్యంతో, కొనసాగుతోంది. సభలో ఉన్న ఎమ్మెల్యేలందరూ కూడా కార్యక్రమంలో విజయవంతంగా ఏవిధంగా పాల్గొంటున్నారనే విషయాన్ని కూడా చూస్తున్నాము. మన ఊరు– మన చెరువు అనే పదం ప్రజలకు ఉత్ప్రేరకంగా మారి మన ఊరి చెరువు మనమే ముందు ఉండి బాగు చేసుకోవాలనే ఉత్సవ వాతావరణంతో గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతోంది. చెరువుల పునరుద్ధరణే తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష. కావున, అదే ఉద్యమ స్ఫూర్తితో గ్రామాల్లో మిషన్ కాకతీయ పనులు జరుగుతున్నాయి. ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమం ద్వార పూడుకుపోయిన, ఎండిన గొంతుకలు, ఎండిన చెరువులు మళ్లీ కళకళలాడుతున్నాయి, పడావ పడ్డ పొలాలన్నీ కూడా మురిసిపోతున్నాయి. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చిన్న నీటి పారుదల శాఖకు 23 జిల్లాలకు 5 సంవత్సరాలకు కలిపి 1400 కోట్ల

రూపాయలు కేటాయించి, సగటున 1750 పనులకు రూ.300కోట్ల రూపాయల పరిపాలన అనుమతులు ఇచ్చారు.

2.10 ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంలో 5సంవత్సరాలకు
ప. 23జిల్లాలకు సంబంధించి చిన్న నీటి పారుదల శాఖకు రూ.14వందల కోట్లు బడ్జెట్ కేటాయించి, సగటున 1750 పనులకు రూ.350 కోట్లు కేటాయించారు. అదే మన రాష్ట్రంలో మొట్టమొదటి సంవత్సరమే రూ.2016కోట్ల బడ్జెట్ కేటాయించి, 6265 పనులకు రూ.2237కోట్లు కేటాయించారు. తెలంగాణలో, మన చెరువులు అన్యాయం అయిపోయాయి. కాబట్టి, ఎంత వీలైతే అంత తొందరగా చెరువులను బాగు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉంది.

కాకతీయుల కాలం నాటి చెరువులు కాబట్టి, వాళ్లను జ్ఞాపకం చేసుకోవాలన్న ఉద్దేశంతో మిషన్ కాకతీయ అనే పేరు పెట్టడం చాలా సంతోషంగా ఉంది. రామప్ప, పాకాల, లక్నవరం వంటి కాకతీయుల కాలం నాటి చెరువులు ఈనాటికీ ఏ రకంగా బ్రహ్మాండంగా వాటి సేవలను అందిస్తున్నాయో చూస్తూనే ఉన్నాము. కాకతీయుల తరువాత వచ్చిన కులీ కుతుబ్‌షాహి, అజబ్‌జాహి సంస్థానాధీశులు అందరూ చెరువుల ఔన్నత్యాన్ని గుర్తించి వ్యవసాయ విస్తరణకు తోడ్పడ్డారు. కానీ, మన దురదృష్టమేమంటే 1956సంవత్సరం నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి తెలంగాణలో ఉన్న చెరువులన్నీ నిర్లక్ష్యం చేయబడ్డాయి. మాకు తెలిసినంత వరకు సీమాంధ్ర పాలకుల చేతిలో ఒక విధ్వంసమే జరిగిందనేది స్పష్టంగా కనిపిస్తోంది. ఆనాటికే తెలంగాణలో దాదాపు 30వేల చెరువుల ద్వారా 12లక్షల ఎకరాల ఆయకట్టు పారేది అనే విషయాన్ని రెవెన్యూ రికార్డులు తెలియజేస్తున్నాయి. అటువంటి చెరువులను సీమాంధ్ర పాలకులు కావాలనే కుట్రలో బాగంగానే విధ్వంసం చేశారనే భావన మాలో కలుగుతోంది. తెలంగాణలో పడిన ప్రతి చినుకు ఆంధ్రా ప్రాంతానికి, ఆంధ్రా పొలాలకు పోవాలన్న ఆలోచనతోనే సీమాంధ్రులు ఈ విధంగా చేశారు. అందుకే 60ఏళ్ల కాలంలో చెరువుల గురించిగాని, చెరువుల పూడికల గురించి గాని, కట్టల గురించి, మరమ్మత్తుల గురించి ఏరోజు పట్టించుకోలేదన్నది చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఉదాహరణకు నా నియోజక వర్గంలోని ఏ గ్రామంలో చినుకు పడినా చెరువులు బాగలేని కారణంగా వాగులు, వంకల గుండా బీచ్‌పల్లి వద్ద కృష్ణా నదిలో కలవడం, అక్కడి నుండి శ్రీశైలం డ్యామ్ నిండడం, నాగార్జున సాగర్ డ్యామ్ నిండిన తరువాత నేరుగా ఆంధ్ర పొలాలకే నీరు పోయే అవకాశం ఉంది. ఇన్ని సంవత్సరాల కాలంలో వారు చేసిన కుట్ర బయట పడింది. చిన్న నీటి వనరులకు సంబంధించి కృష్ణ, గోదావరి నుండి 256టిఎమ్‌సిల నీళ్లు వాడుకునే అవకాశం ఉన్నప్పటికీ గత పాలకులు పట్టించుకోని కారణంగా 60-70టిఎమ్‌సిల నీళ్లు కూడా నిల్వ చేసుకునే అవకాశం లేకుండా పోయింది. 256టిఎమ్‌సిల నీళ్లు అంటే ఒక నాగార్జున సాగర్ డ్యామ్ అంత. మా జూరాలతో పోల్చుకుంటే 20రెట్ల నీళ్లు నింపుకుని ఆపుకునే అవకాశం ఉండి కూడా ఆపుకోలేని విధంగా తెలంగాణకు అన్యాయం జరిగింది. కాబట్టే, తెలంగాణ పల్లెల్లో ఆత్మహత్యలు, ఫ్లోరైడ్ బాధితులు ఎక్కువ కావడం జరుగుతున్నాయి.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యమ కాలం నుండే ఒక మాట చెప్పేవారు. నీరు కోస్తాడు ఎరుగు, నిజం దేవుడెరుగు తెలుగు తల్లి కలశాన్ని తెలంగాణలో ఏరోజు ఒంపనేలేదు. అందుకే ఓ నీటి పారుదలా నీ రస్తా కోస్తాకే అని నినదించినందుకే, గొంతెత్తి మాట్లాడినందుకే ఎత్తిపోతల పథకాన్ని తీసుకురావడం జరిగింది. కానీ, 2004-2014వరకు ఉన్న ప్రభుత్వాలు 86 మధ్య మరియు బారీ తరహా ప్రాజెక్టులను ప్రతిపాదించినాయి. కానీ, జల యజ్ఞం పేరిట కమీషన్ తీసుకున్న కర్తలు మాత్రం ఏరోజూ చెరువుల గురించి పట్టించుకోలేదు. చెరువులను పట్టించుకోనందుకే కరువుల నేలగా, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతంగా మారింది. పాలమూరు, మెదక్ జిల్లాల్లో ఎక్కువగా చెరువులు ఉన్నాయి. కానీ, ఆ రెండు జిల్లాలే ఎక్కువగా కరువున పడ్డాయి. చెరువుల ప్రాముఖ్యత ఏమిటో దీనిని బట్టి అర్ధమవుతోంది. తెలంగాణకు మైనర్ ఇరిగేషన్ ప్రాముఖ్యత ఎక్కువగా ఉంది. కానీ, గత సీమాంధ్ర పాలకులు ఎన్నడూ మైనర్ ఇరిగేషన్‌ను పట్టించుకోలేదు. తెలంగాణలో మైనర్ ఇరిగేషనే మేజర్ ఇరిగేషన్ అన్న ఉద్దేశం వాళ్లకు లేదు. గంగాళంలా ఉన్న చెరువులను తాంబాలంగా సీమాంధ్రులు మార్చారని ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ చెబుతూ ఉండేవారు. ఆనాటి ఉద్యమ కారులే మన ముఖ్యమంత్రిగా మరియు మంత్రి వర్గ సహచరులుగా ముఖ్యమంత్రి గారికి తోడుగా ఉన్నారు. కాబట్టే, తాంబాళ్లా మారిన చెరువులను మరల గంగాళాల్లా మార్చాలన్న ఉద్దేశంతో చెరువులను పునరిద్ధరించాలనే స్ఫూర్తితో గ్రామ గ్రామాల్లో మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజల భాగస్వామ్యం ఏ విధంగా ఉంది అనే విషయం చెప్పాలంటే, చెరువు పనులు చేస్తున్నప్పుడు ఒండ్రు మట్టిని రైతులే తీసుకునిపోవాలనే ఒక నిబంధన టెండర్లలో పెట్టడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాల్లో ఒండ్రు మట్టిని దాదాపు 2,52,00,000 ట్రాక్టర్లద్వారా 6,53,00,000 క్యూబిక్ మీటర్లమట్టిని రైతులే స్వచ్ఛందంగా తీసుకుపోవడం జరిగింది. అంటే రూ.300

కోట్లు రైతులే ఖర్చు పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారంటే రైతుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం ఎంతో గొప్పగా జరుగుతుందనడానికి ఈ ఒక్క విషయం సరిపోతుంది. ఇంతకు ముందు చెరువుకు గుత్తేదారుకు అవినాభావ సంబంధం ఉండేది. కానీ, మిషన్ కాకతీయ ద్వారా చెరువుకు, గ్రామస్తులకు అవినాభావ సంబంధం ఏర్పడి టెండర్లో ఏ ఏ పనులు ఉన్నాయో, ఆయా పనులు కాంట్రాక్టర్లు చేపడుతున్నారా లేదా అని గ్రామస్తులే దగ్గర ఉండి మా గ్రామంలో ఉన్న చెరువును మేమే బాగు చేసుకోవాలనే ఉద్దేశంతో పనులు చేయించుకుంటున్నారు. మా చెరువుకు నీళ్లు వస్తే మా గ్రామం బాగుపడుతుంది, మా రైతులు బాగుపడతారు, ఊళ్లో ఉన్న అన్ని కులాల వారు సంతోషంగా ఉంటారని గ్రామస్తులే పనులన్నీ పర్యవేక్షిస్తున్నారు.

నా నియోజక వర్గంలో కొంత మంది యువకులు పని జరుగుతున్న సమయంలో ఎక్కడైనా క్వాలిటీ లేకుండా ఇబ్బంది జరిగితే వెనువెంటనే ఫోటోలు తీసి వాట్సప్‌లో పంపిన సందర్భాలు చాలా ఉన్నాయి. వాటిని చూసి వెంటనే మేము అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాము. మిషన్ కాకతీయ కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం అని తెలుసుకుని "వాటర్ మెన్ ఇండియా" గా పేరు గాంచిన రామన్ మేగ్‌సేసే అవార్డు గ్రహీత రాజేందర్ సింగ్ గారు వరంగల్ జిల్లాకు వచ్చి తన పుట్టిన రోజును ఒక చెరువులో జరుపుకోవడం చాలా గొప్ప విషయం. కొత్తగా ఏర్పడ్డ ఈ తెలంగాణ రాష్ట్రం చెరువుల గురించి ఎంతగా పట్టించుకుంటుంది అనే విషయం స్నేహితుల ద్వారా ఢిల్లీలో ఉన్న నాకు తెలిసి ఈ కార్యక్రమాన్ని చూడడానికి వచ్చాను. భావి తరాలకు చెరువుల యొక్క ప్రాముఖ్యత తెలియాలంటే ఇలాంటి పుట్టిన రోజులు లేక శుభకార్యాలు కూడా చెరువు క్షేత్రాల్లో జరుపుకుంటే ఆయొక్క స్ఫూర్తితో అందరూ చెరువు యొక్క పరిరక్షణకు ముందుకు వస్తారని తెలియజేస్తున్నాను.

ఈ విధంగా ఒక్క రాజేంద్ర సింగ్ గారే కాకుండా యూనివర్సిటీ ఆఫ్ విజువల్‌కు సంబంధించిన స్కాలర్స్, జేఎన్‌టీయు విద్యార్థులు, ప్రొఫెసర్ జైశంకర్ నారాయణ్ యూనివర్సిటీకి సంబంధించిన విద్యార్థులు అందరూ చెరువుల విషయమై అధ్యయనం చేస్తున్నారు.

మీ ఊళ్లో ఉన్న చెరువును మీరే బాగు చేసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారు, హరీష్ రావు గారు పిలుపునిచ్చారో, ఆ విషయానికి స్పందించి వేరే ప్రాంతాల్లో, ప్రపంచ దేశాల్లో ఉన్న వేలాది ప్రజలు మరియు ప్రతి ఒక్క ఎన్ఆర్ఐ కూడా మా ఊళ్లో ఉన్న చెరువు మేమే బాగు చేసుకోవాలని లక్షలాది రూపాయలు విరాళాలుగా ఇచ్చిన సందర్భాలు కూడా మనము చూస్తున్నాము. ఈ మంచి కార్యక్రమానికి మంచి కామెంట్‌గా హైకోర్టు కూడా మిషన్ కాకతీయను ప్రశంశించిన విషయం కూడా గుర్తు చేస్తున్నాను.

2.20 మ. అధ్యక్షా, ఈ సందర్భంగా ఒక విషయాన్ని చెప్పదలుచుకున్నాను. ప్రతిపక్ష పార్టీలు ఈరోజు విమర్శలనే వాళ్ల ఆయుధంగా చేసుకొని, విమర్శలు చేయకపోతే వారికి పుట్టగతులుండవని, విమర్శించక పోతే మనగడ ఉండదనే ఉద్దేశంతో, మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని మొదలు పెట్టక ముందు నుంచే ఈ పథకాన్ని కమీషన్ కాకతీయ అని మాట్లాడిన రోజులున్నాయి. జలయజ్ఞంలో కమీషన్లు తిన్న అలవాటుతో అందరూ అదే విధంగా ఉంటారనే సామెతతో, పచ్చకామెర్లు వచ్చినవాళ్లకి లోకం అంతా పచ్చగా కనిపిస్తుందనే విధంగా వాళ్లు మాట్లాడిన తీరును మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. మిషన్ కాకతీయ కార్యక్రమంలో క్లారిటీగా ఆన్‌లైన్‌లో టెండర్లు పిలిస్తున్నారు. ఈ విధానం ద్వారవేరే ప్రాంతానికి సంబంధించిన వారు కూడా మా ప్రాంతంలో పనులు చేస్తున్నారు. ఆన్‌లైన్ టెండరు విధానం ద్వారా ఇంత మంచి పని చేస్తున్నా కూడా ప్రతి పక్షాలు విమర్శించడం చాలా నీతి మాలిన చర్య. గొలుసుకట్టు చెరువుల ద్వారా మేమే అధికంగా లాభపడటం జరిగింది. నా నియోజక వర్గానికి సంబంధించిన చిన్నకుంత మండలంలో నిజాం కాలం నాటి కంటే ముందు కట్టిన ముచ్చింతల ఆనకట్ట ఉండేది. దానిని ఎవరూ పట్టించుకోక నిరుపయోగంగా పడి ఉంటే చుట్టుప్రక్కల 7 గ్రామాలకు సంబంధించిన రైతులందరూ కలిసి 10,000-15,000 రూపాయలు చందాగా వేసుకుని ఆనకట్టను రిపేర్లు చేసుకుంటున్నారనే విషయం మా నోటీస్‌కు రావడం జరిగింది. ఈ విషయమై అప్పుడు ఎమ్.పి.గా ఉన్న గౌరవ ముఖ్య మంత్రి గారిని అడిగితేనే వెంటనే రూ.10-15లక్షలు మాకు కేటాయించి ఆ ఆనకట్టను రిపేరు చేయించడం జరిగింది. ముఖ్యమంత్రి గారు అప్పుడు తీసుకున్న చొరవ వల్ల గత రెండు సంవత్సరాలుగా 7 గ్రామాల్లోని చెరువులు నీళ్లతో కళకళాడుతున్నాయి. ముచ్చింతల, పులిచింతల, అప్పంపల్లి, తిరుమలాపూర్, కురుమూర్తి,గోడూరు, గ్రామాల్లోని చెరువులే కాకుండా చుట్టుప్రక్కల ఉన్న నాలుగు గ్రామాల్లోని బోర్లు రిచార్జ్ అయి బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయి. ఈ గొలుసు కట్టు చెరువుల ద్వారా మేము చాలా లబ్ధి పొందడం జరిగింది. కావున, ఈ కార్యక్రమం విజయవంతం అవ్వాలని నేను కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమం కేవలం ఈ ఒక్క సంవత్సరానికి లేదా నాలుగు సంవత్సరాలకే పరిమితం కాకుండా తెలంగాణలో దీనిని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని గౌరవ

మంత్రి గారిని నేను కోరుకుంటున్నాను. నా నియోజక వర్గానికి సంబంధించి నాలుగు మండలాల్లో పూగచెట్టు వాగు, కందూర్‌వాగు లాంటి పెద్దవాగులు ఉన్నాయి. రెండవ ఫేజ్‌లో ఈ స్ట్రీమ్స్ ఉన్న దగ్గర చెక్‌డ్యామ్‌లను తీసుకోగలిగితే రాబోయే కాలంలో ఇంకా ఎక్కువ నీళ్లు వచ్చి బోర్లు బాగాపని చేసి రైతులకు ఉపయోగపడే అవకాశం ఉందని, ఈ కార్యక్రమంలో చెక్‌డ్యామ్‌లను ఎక్కువగా తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. బూత్‌మూర్ మీటింగ్, పాలమూరు ఎత్తిపోతల మీటింగ్ సందర్భంగా నియోజక వర్గంలో రూ.20కోట్లు ఖర్చు పెడితే 11 గ్రామాల్లోని గొలుసుకట్టు చెరువులకు నీళ్లు ఇవ్వవచ్చనే ప్రపోజల్‌ను జూన్ 11వ తేదీనాడు ముఖ్య మంత్రి గారికి, మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే దానికి వారు సూత్రప్రాయంగా అంగీకరించి నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కల్వకుర్తి థర్డ్ లిఫ్ట్ ఘన్‌పూర్ కాలువ నుంచి 25వేల ఎకరాలకు దాదాపు రూ.109కోట్లకు పరిపాలన అనుమతులను స్యాంక్షన్ చేయడం జరిగింది. 10వేల ఎకరాలు మా నియోజక వర్గ పరిధిలోని అడ్డాకుల, భూత్‌పూర్ మండలాలు, 15వేల ఎకరాలు వన పర్తి నియోజక వర్గంలోని ఘన్‌పూర్ పెద్దమందడి మండలాలకు వస్తున్నాయి. పెద్ద మనసుతో రూ.109కోట్లు అడ్మినిస్ట్రేషన్ కోసం శ్యాంక్షన్ చేసిన గౌరవ ముఖ్య మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. రైతులకు మంచి జరుగుంతుందని కోరిన వెంటనే ఈ ప్రభుత్వం ఇన్ని కోట్ల రూపాయలు విడుదల చేస్తారని మా కలలో కూడా అనుకోలేదు. ఉద్యమ స్పూర్తితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఆ ఉధ్యమ స్పూర్తితోనే ముఖ్య మంత్రి, మంత్రులు ఉన్నందున తెలంగాణ ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారు. రాష్ట్రం తెచ్చుకున్నది మరియు ముఖ్య మంత్రి గారు పని చేస్తున్నది కూడా రైతుల కోసమే కావున ఏ రైతు అధైర్య పడవద్దని, ఆత్మహత్య చేసుకోవద్దని ఈ సభ ద్వారా చేతులు ఎత్తి తెలంగాణ ప్రజానీకాన్ని కోరుతున్నాను. ఇన్ని మంచి కార్యక్రమాలు ఉధ్యమ స్పూర్తితో తీసుకుంటున్న ముఖ్య మంత్రి గారికి మంత్రి వర్గానికి భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని, ఉంటాయని కోరుకుంటూ మంచి కార్యక్రమంపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీ అందరికీ ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నాను. జై తెలంగాణ.

శ్రీ వి. శ్రీనివాస గౌడ్ (మహబూబ్‌నగర్): అధ్యక్షా, చెరువుల పునరుద్ధరణ కార్యక్రమానికి మిషన్ కాకతయ అనే పేరు పెట్టడంలోనే ప్రభుత్వానికి ఈ పథకంపై ఉన్న శ్రద్ధ మాకు అర్థం అవుతోంది. కాకతీయుల కాలం నుంచి నిజాం నవాబుల వరకు ప్రత్యేక శ్రద్ధ వహించి కాలువలను నిర్మించడం జరిగింది. కాకతీయుల కాలంలోనే ఎక్కువ చెరువులు త్రవ్వినందుకు కాకతీయుల గుర్తుగా ఈ పేరు పెట్టుకోవడం చాలా సంతోషం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడక ముందు దాదాపు 70,000 చెరువులు ఉండేవి. ప్రస్తుతం కేవలం 46,531 చెరువులు ఉన్నాయి. ఆ చెరువులు, కుంటలు ఏమైపోయాయనే విషయాన్ని తలుచుకుంటేనే బాధ వేస్తుంది. చెరువులను కట్టేందుకు ఆనాడు జె.సి.బి.లు, ప్రొక్లైన్లు, రకరకాల యంత్రాలు ఏమి లేవు. చెమట, మరియు రక్తాన్ని కలిపి ముద్దచేసి కట్టినవే ఈ చెరువులు. ఉదయం నుంచి రాత్రి వరకు శ్రమకోర్చి నిర్మించినవి ఈ చెరువులు. పెద్ద పెద్ద రాళ్లు మోసి కట్టిన ఇన్ని వేల చెరువులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటిని కనీసం సంరక్షించలేకపోయింది. గండిపేట, హిమాయత్ సాగర్ లాంటి పెద్ద చెరువులను కట్టేందుకు చాలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడారు. త్రాగునీటికే కాకుండా వ్యవసాయానికి కూడా ఆ నీళ్లు పనికి వచ్చేవి. గండిపేట, హిమాయత్ చెరువుల్లో వర్షాలు పడితే ఒక తూము తెరిస్తే ఎలాంటి మోటరు వాడకుండానే ప్రతి ఇంటికి నీరు వచ్చే విధంగా నల్లాలను ఆనాడే వేయడం జరిగింది. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలను, త్రాగటానికి మరియు వ్యవసాయం చేసుకోడానికి ఉపయోగపడే విధంగా ఆనాడే అన్ని నిర్మాణాలను రూపొందించడం జరిగింది. అవన్నీ ఈ రోజు ఏమయ్యాయి? హిమాయత్ సాగర్‌చెరువు, ట్యాంక్‌బండ్‌పై ఉన్న చెరువు నీరు కూడా త్రాగడానికి వినియోగించేవారు. బల్కంపుర నాలా, పికెట్‌నాలా, కూకట్‌పల్లినాలా, పంజాగుట్ట నాలా ఇలా ఇన్ని నాలాల నుంచి నీళ్లు వెళ్లి కలవడం వల్ల హిమాయత్‌సాగర్ చెరువు నిండేది. ప్రస్తుతం పంజాగుట్ట మిగిలింది కానీ ఆ నాలా లేదు. ఫిరంగులు మిగిలాయి, నాలాలు పోయాయి. బ్రతుకమ్మ కుంట చాలా ప్రసిద్ధి గాంచినది. ప్రస్తుతం బతుకమ్మ మిగిలింది కుంట వాయమైంది. ప్రస్తుతం ఆ చెరువుల్లో కాళ్లు కూడా పెట్టలేనటువంటి పరిస్థితి ఉంది. గత ప్రభుత్వాలు నీటి కోసం ఖర్చు చేయలేదా అంటే ఖర్చు చేశాయి. కానీ, నీరు-మీరు అన్నారు, టెండర్లు పిలిచారు, దోచుకు పోయారు. కేవలం కాంట్రాక్టర్లకు లాభ సాటిగా చేయడానికి, నాయకుల జేబులు నింపడానికి, మొబిలైజేషన్ అడ్వాన్సుల పేర్ల మీద డబ్బులు దండుకుపోయారు. కానీ, ఆ చెరువులను నింపాలనేటటువంటి ఇంగిత జ్ఞానం లేకపోయింది. ప్రతి ఊరిలో చెరువంటే కల్పతల్లి. చెరువు నిండితే ఊరు మొత్తం చెరువుపై ఆధారపడి బ్రతికేవారు. కానీ, ఆనాటి ప్రభుత్వాలు ఉన్న చెరువులకు తూములు కూడా మరమ్మత్తు చేయని సందర్భాలున్నాయి. చెరువులు నిండాలంటే చెరువులకు వరద

కాలువులు ఉంటాయి. వరద కాలువల ద్వారా నీళ్లు వచ్చి కుంటలు, కాలువలు నిండితే చెరువులు నిండుతాయి. ఆ చెరువు నిండి అలుగుపోస్తే ఆ వచ్చే నీళ్లతో దాని క్రింద ఉన్న మరొక చెరువు కూడా నిండేది. గతంలో ఎంతో సాంకేతిక పరిజ్ఞానంతో, దూరదృష్టితో ఆలోచించి ఈ చెరువులను నిర్మించడం జరిగింది. చెరువులు నిండడానికి పైన పైన పూడిక తీశారు. కానీ, కాలువల గురించి ఎవరూ ఆలోచన చేయలేదు. నా చిన్న వయసులో మా గ్రామంలోని ఎర్ర కాలువ ఉండేది. వర్షం పడితే ఊరంతా వెళ్లి కాలువకు మరమ్మత్తులు చేసేవాళ్లం. ఈ రోజు ఎర్ర కాలువ లేదు. తెల్ల కాలువ లేదు, ఏ కాలువలు లేవు. ప్రతి చెరువులో తుమ్మచెట్లు ఉండేవి. చెరువులో నుంచి నీళ్లు పోయినప్పుడు ఈ తుమ్మచెట్లు పైకితేలివి. గొర్రెలు, బర్రెలు ఈ చెట్ల గడ్డిని తిని పుష్టిగా తయారయ్యేవి, ఈ పశువులను పెంచుకున్న వారు లాభాపడేవారు. ఎప్పుడైతే చెరువులు చిన్నాభిన్నాం అయ్యాయో, చెరువులు మాయమయ్యాయో, కుంటలు మాయమయ్యాయో, అప్పుడు తెలంగాణ జాతి మొత్తం కూడా ఆ వృత్తులను వదిలిపెట్టి పొట్ట చేత పట్టుకుని బాంబే, దుబాయ్, పూనె ప్రాంతాలకు వలస వెళ్లి బ్రతుకుతున్నారు. ఆ చెరువులే బాగుపడుంటే ఇంతమంది వలస వెళ్లవలసి వచ్చేది కాదు. ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 14లక్షల మంది మరియు అదిలాబాద్, నల్గొండ జిల్లాలోని అనేక మంది కూడా వలసలు వెళ్లారు. ఈ చెరువులు సరిగా లేనందునే ఈ కరువు వచ్చేసింది. ప్రపంచంలో ఎక్కడ కరువు వచ్చినా కూడా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కరువు వచ్చేది కాదు. ఈ తెలంగాణ ప్రాంతం సముద్రాని కన్నా ఎత్తైన ప్రాంతం మరియు దక్కన్ పీఠభూమి. ఈ ప్రాంతంలో ఖచ్చితంగా చెరువులను కట్టుకుంటేనే ఇక్కడ ఉన్న ప్రజలు బ్రతుకుతారని ఆనాడు ఆలోచన చేసి చెరువులను నిర్మించుకుంటే ఈ రోజు ఆ చెరువులన్నీ చిన్నాభిన్నాం అయిన పరిస్థితి ఉంది. ఎక్కడ చూసిన రియల్ ఎస్టేట్‌వ్యాపారాలు, చెరువులు, కుంటలు, నాలాలు, రాత్రికి రాత్రే మాయమైపోతాయి, 200 ఫీట్లు ఉన్న నాలా 5 ఫీట్లకు వస్తాయి.

2.30 ప. C ఈ రోజు చిన్న వర్షం పడితే హైదరాబాద్ నీళ్లతో మునిగిపోతుంది. కొత్తచెరువులు ఎక్కడున్నా కట్టారా? 60సంవత్సరాల పరిపాలనలో ఏ చెరువు కట్టలేదు. కనీసం ఆనాటి పభుత్వం వారు కొత్త చెరువులు ఎందుకు కట్టడం లేదని అడిగారా? వాళ్లు చాలా రకరకాల కుట్రలకు పాల్పడ్డారు. గత ప్రభుత్వం వారు "మనం ఎప్పుడు కరువుతోనే ఉండాలి ఈ నీళ్లు ఆంధ్రాలోకి పోవాలనే" ఆలోచన చేశారే కానీ, మనకు రావాలనీ ఎప్పుడు ఆలోచన చేయలేదు. 1959ఉద్యమంలో చెరువుల గురించి మాట్లాడలేదు. 2000 సంవత్సరంలో చెరువుల మీద ఆధారపడిన వారి కుటుంబాలు పూర్తిగా నాశనము అయిన తర్వాత 2002 సంవత్సరంలో ఎప్పుడైతే కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రం కావాలి, తెలంగాణ రాష్ట్రం వస్తేనే ఈ చెరువులు బాగుపడతాయి, చెరువులు బాగుపడినప్పుడే తెలంగాణ బాగుపడుతుందని చెప్పి ఆ రోజు నడుము బిగించి ఉద్యమం చేశారు. పూర్వీకుల నుంచి ఉన్న చెరువులను బాగు చేయాలి ఈ బాధ్యతలను హరీష్‌రావు గారికి అప్పజెపితే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఆయన ఆధ్వర్యంలో ఈ రోజు మిషన్ కాకతీయ కార్యక్రమం చాలా అద్భుతంగా నడుస్తుంది. ఆనాడు కట్టినటువంటి పెద్ద పెద్ద చెరువులు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కావచ్చు, ఇంకా రకరకాల ప్రాజెక్టులను చూస్తే అసలు వాటిని ఎట్లా కట్టారు వారికి ఆ పరిజ్ఞానం ఎలా వచ్చిందని అని ఆశ్చర్యపడే చెరువులు ఉన్నాయి. రాష్ట్రం మొత్తంలో చూసినట్లయితే చెరువు లేని ఊరు లేనే లేదు. అందువలన ముఖ్యమంత్రి గారు ఒకే సంవత్సరంలో దాదాపు 7226 చెరువులను బాగు చేయడం జరిగింది. ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా ఎక్కడ నుంచి అయినా టెండర్ వేసుకొని పని చేసుకోవడానికి వీలు కల్పించి ప్రతి ఎమ్ఎల్ఏ పరిశీలనకు వెళ్లవలసినదిగా చెప్పారు. మీరు ఎన్ని గంటలు చెరువుల దగ్గర ఉన్నారు ఏమీ చేస్తున్నారు, పనులు జరుగుతున్నాయా, లేదా అని ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో మమ్మల్ని అడగడం జరిగింది. ఇంత వేగంగా చెరువులను బాగుచేస్తున్నప్పుడు మనం కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ఎక్కడ చెరువులు కనిపిస్తే అక్కడ డంపింగ్ చేస్తుంటారు. ఇలాంటి సంస్కృతి ఇంకా చాలా మందిలో ఉంది. వాటినన్నింటిని తొలగించి ఉన్న చెరువులను కాపాడుకోవాలి. కుదించుపోయిన చెరువులన్నింటిని ఖచ్చితంగా పునరుద్ధరించవలసినటువంటి అవసరం ఉంది. కనుక ప్రతి చెరువును సర్వే చేసి తెలంగాణ రాష్ట్రం రాకముందు ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఎన్ని చెరువులున్నాయో, ఆ చెరువుల యొక్క భాగోతం మొత్తం బయటకు తీసి, మిగిలిపోయిన చెరువులు కూడా ఎంత విస్తీర్ణంలో ఉన్నాయి వంటి సమాచారాన్ని సేకరించి అందుకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ప్రతి చెరువుకు కూడా కమిటీ వేసి చెరువులను బాగు చేయవలసిన అవసరం మనకుంది. ఇలా చేయడం ద్వారా ప్రతి చెరువులో చేపలు పెంచడానికి అవకాశం ఉంటుంది. దీని వలన భూగర్భజలాలలో నీటి శాతం కూడా పెరుగుతుంది. హైదరాబాద్‌లో ఏ చెరువు చూసినా చాలా ఘోరంగా

ఉన్నది. అన్ని అక్రమ కట్టడాలే, ఏ చెరువులో అయినా నాలాలు చూస్తే దుఃఖం వస్తుంది. మొత్తం కూడా వ్యర్థ జలాలతో నిండి కలుషితమై ఉంటాయి. ఇటువంటి ప్రాంతాలలో బోర్ వేస్తే ఎర్రగా నీళ్లువస్తున్నాయి. ఈ కలుషితాలను పోగొట్టడానికి మనం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. చాలా చెరువులు ఈ రోజు అన్యాక్రాంతమైపోతున్నాయి. ఇంకా మనకు అనేక టిఎమ్‌సిల నీళ్లు రావలసి ఉన్నది. గోదావరి బేసిన్‌లో 165 టిఎమ్‌సిలు, కృష్ణా బేసిన్ 90 టిఎమ్‌సిల నీళ్లు మనం వాడుకోవడానికి అవకాశం ఉన్నది. మనం వాడుకున్నది కేవలం 90టిఎమ్‌సిలు. అంటే ఇంకా కొత్త చెరువులు కట్టుకోవడానికి, కొత్త కుంటలు కట్టుకోవడానికి హక్కు మనకుంది కనుక ఆ చెరువుల నిర్మాణంలో కూడా చర్యలు చేపట్టవలసినదిగా కోరుతున్నాను. గత ప్రభుత్వంలో మైనర్ ఇరిగేషన్ అని, మేజర్ ఇరిగేషన్ అని, మీడియం ఇరిగేషన్ అని రకరకాల పేర్లు పెట్టుకున్నారు. పేర్లుపెట్టుకున్నారు కానీ, ఎక్కడా ఏ డివిజన్‌లో కూడా డిప్యూటి ఇంజనీర్‌కి కానీ, ఈ.ఇ.కి కానీ నిధులను కేటాయించడానికి అనుమతులు ఇవ్వలేదు. ఈ రోజు స్ట్రెంథెన్ చేసుకోవడానికి చీఫ్ ఇంజనీర్లను పెట్టుకోవడం, జిల్లా స్థాయిలో ఎస్‌సి కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడం అన్నింటి కన్నా ముఖ్యంగా తెలంగాణ పబ్లిక్ కమీషన్ ద్వారా ఇంజనీర్లను అపాయింట్ చేసుకోవడానికి నోటిఫికేషన్ ఇచ్చి ఏం జరుగుతుంది, ఎప్పుడు అపాయింట్ అవుతారనే దూరదృష్టితో ప్రభుత్వం ఆలోచిస్తుంది. ప్రతి పట్టణాల్లో ఈరోజు అగ్రికల్చర్ ల్యాండ్ అంతా కూడా ఇప్పుడు ప్లాట్స్ అయిపోయాయి. అక్కడ చెరువులను పట్టించుకునే నాథుడే లేడు. మహబూబ్ నగర్ జిల్లా హెడ్ క్వాటర్‌లో ముఖ్యమంత్రిగారు మరియు హరీష్ రావు గారు వచ్చినప్పుడు అక్కడ మొత్తం ముండ్లపొదలతో ఉన్నది. కొన్ని జిల్లాల్లో అగ్రికల్చర్ చేయకపోయినా కూడా ఆ చుట్టూ ప్రక్కల గ్రౌండ్ వాటర్ పెరుగుతుంది. అంతేకాకుండా టూరిజంను కూడా అభివృద్ధి చేయవచ్చు. ఈ రోజు అన్ని చెరువులు కూడా కాపాడుకోవాలని దీనిని రూపకల్పన చేసినటువంటి ముఖ్యమంత్రిగారికి తెలంగాణ గ్రామీణ ప్రజలు శాశ్వతంగా రుణపడి ఉంటారని మీద్వారా తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎ.జీవన్ రెడ్డి (ఆర్మూర్): అధ్యక్షా, ముందుగా అవకాశం ఇచ్చినటువంటి సభాధ్యక్షులకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు హరీష్‌రావుగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. మా చిన్నతనంలో కాకతీయుల కాలంనాటి చెరువుల గురించి పుస్తకాలలో చదువుకున్నాము. కానీ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవనీయ రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆధ్వర్యంలో భారీ నీటిపారుదల మంత్రి వర్యులు హరీష్‌రావుగారి ఆధ్వర్యంలో చాలా పెద్దఎత్తున ఈ మిషన్ కాకతీయ ద్వారా చెరువుల త్రవ్వకాన్ని గొప్ప కార్యక్రమంగా భావిస్తున్నాను. చెరువుల పునర్నిర్మాణం అనేది చాలా శ్రేష్ఠమైనదిగా నేను భావిస్తున్నాను. గతపాలకులు ప్రతిపక్షంలో ఉన్నటువంటి టిడిపి కాంగ్రెస్ వాళ్లు చెరువుల త్రవ్వకాల గురించి ఆలోచించిన దాఖలాలు లేవు. వారు రెండు కళ్ల సిద్ధాంతమని చెప్పారు. కానీ, మన కెసిఆర్ గారు రెండు నీళ్ల సిద్ధాంతంగా భావించారు. ఒకటి త్రాగు నీరు, రెండవది సాగునీరు ఈ ప్రాంతపు ప్రజలకు కల్పించాలన్న ఉద్యేశంతోనే ఈ మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని నేను భావిస్తున్నాను.

2.40 మ. ఈ చెరువుల గురించి చిన్న కవిత రూపంలో చెబుతాను.

"చెరువుల జీర్ణోద్ధరణ, ఎండిపోతున్న చెరువులను నిండుకుండలుగా చూడాలి,

గుండె పగిలి రోధించే రైతుకు ఈ చెరువు ఉండాలి

జల జల పారే కాలువ నీళ్లతో మిల మిల పొలాలు మెరవాలె.

వెల వెల పోయిన పల్లెలు ఇకపై కళకళలాడుతూ మెరవాలి

చెరువు పనుల్లో చేతులు కలిపి కరువు బూతాన్ని తరమాలి

అదే విధంగా అరువుల చావులు వలసలు ఆగి పరువుగా బ్రతుకులు బ్రతకాలని

ఈ నినాదంతో మన రాష్ట్రప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత సకల జనులకు, ఒక గ్రామంలోని ప్రతి ఒక్కరికి లాభం చేకూరాలంటే ఈ చెరువుల పూడిక తీయాలని మన రాష్ట్రప్రభుత్వం మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దాదాపుగా మన సమైక్య రాష్ట్రంలో 16 వేల పెద్ద చెరువులు, 50 వేల చిన్న చెరువులున్నాయి. మన సమైక్య రాష్ట్రంలో 58 సంవత్సరాల పరిపాలనలో ఒక్క రోజు కూడా చెరువుల పైన గత పాలకులు దృష్టిపెట్టలేదు. చెరువుల పునరుద్ధరణకు పాల్పడకుండా, 11వేల చెరువులను రియల్ ఎస్టేట్ కబ్జాలకు గురి చేసి దానిలో ఇంకుడు గుంతలను త్రవ్విన ఘనత గత ప్రభుత్వానిది. రాష్ట్ర మంత్రిగారు 46,531 చెరువులను మిషన్ కాకతీయ ద్వారా ఖచ్చితంగా పూడికలు తీసి చెరువులు చాలా గొప్పగా అభివృద్ధి చేసుకొని తద్వారా గ్రామంలోని సకల చెరువులకు లబ్ది చేకూరే విధంగా ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. మొదటి సంవత్సరంలోనే దాదాపు 20 శాతం చెరువులు అనగా, 9వేల చిల్లర చెరువులను ఈ

స్కీమ్‌లో తీసుకున్నారు. వాటిలో 7226 చెరువులను పూడిక తీసిన ఘనత మన మంత్రిగారు హరీష్‌రావుగారికి దక్కిందని తెలియ చేస్తున్నాను. మా చిన్నప్పుడు మా తాత ఏమి చెప్పే వాడంటే ఊరి చెరువులో నీరుంటేనే ఆ ఊరికి పిల్లనిచ్చేవారని చెప్పే వాడు. ప్రతిపక్షాలు చాలా పెద్ద కుట్ర చేస్తున్నాయి. ఏ ప్రభుత్వం కూడా గతంలోని, పాలకులు చెరువులలో పూడిక తీయకుండా సమైక్య రాష్ట్రంలో, ముఖ్యమంత్రులు కాలం వెళ్లబుచ్చారు. చెరువులలో నీరు నిండకుండా ఉంటే ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఎక్కువ వస్తాయని ఆంధ్ర పాలకులు కుట్ర పన్నారు. ఈ సంవత్సరం 20 శాతం చెరువులు 7226 చెరువులు మనం కంప్లీట్ చేయడం ద్వారా దాదాపుగా మూడు టిఎమ్‌సిల నీటి లభ్యత లభించింది. ఆ మూడు టీఎమ్‌సిల నీరు ద్వారా ఈ సంవత్సరం దాదాపుగా 50వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను.

ఈ చెరువులు నిండడంతోనే గత సమైక్య రాష్ట్రంలో గ్రామంలోని సకల జనులకు నష్టం జరిగే విధంగా ఈ చెరువుల పూడిక తీయకుండా కుట్ర పూరితమైన పని చేశారు. చెరువులు పూడిక తీత కార్యక్రమంలో భాగంగా చెరువులన్నిటిని పూడిక తీసినట్లయితే, మరల మన కాకతీయుల యుగంలో స్వర్ణయుగం అని ఏ విధంగా పిలువబడిందో అదే విధంగా మరొక్కసారి తెలంగాణ రాష్ట్రం స్వర్ణ యుగంగా మారబోతుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఒకవేళ ఆ చెరువులు నిండితే, ఆ చెరువులోని మట్టి తీసుకెళ్లే రైతన్న బాగుపడతాడు. ఆ చెరువులలో నీరుంటే చేపలు పట్టే వారు బాగుపడతారు. ఆ చెరువులో నీరుంటే కట్ట మీద గౌడన్న కల్లు గీసుకొని బాగుపడతాడు. అలాగే చాకలి వారు బట్టలుతుక్కొని బాగుపడతారు. ఆ చెరువు క్రింద త్రాగునీరు, సాగునీరు వస్తుంది. ఈ రోజు ఊళ్లలో త్రాగునీరు, సాగునీరు లేదు, దీనికి కారణం గత పాలకులే. 58 సంవత్సరాల చరిత్రలో ప్రతిపక్షాలు ఏ ఒక్క రోజు కూడా చెరువుల పూడిక గురించి ఆలోచించ లేదు, ఆ దిశగా పనులు చేయలేదు. మిషన్ కాకతీయ వల్ల గ్రామంలో ఇన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుంది. దీనిని కూడా ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అసలు పథకం ప్రారంభం కాకముందే అవినీతి గురించి ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయి. పక్క రాష్ట్రంలో ఉండి ఈ రాష్ట్రంలో ఆ పార్టీ యొక్క వకాల్తా పుచ్చుకున్న టిడిపి నాయకులది రెండు కళ్లసిద్ధాంతం అయితే మా రాష్ట్రముఖ్యమంత్రిగారు కెసిఆర్‌గారిది, మంత్రి వర్యులు హరీష్‌రావుగారిది రెండు నీళ్లసిద్ధాంతమని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. మా రెండు నీళ్ల సిద్ధాంతం విజయ వంతం అయిన రోజులు అసెంబ్లీలోనే కాక, అసెంబ్లీ బయట కూడా ప్రతిపక్షాలు మాట్లాడడానికి మాటలే ఉండవు. రానున్న నాలుగు సంవత్సరాలలో మా అధ్యక్షులు మైకు ఇచ్చినా వారికి మాటలే ఉండవు. చెరువుల పూడిక నిండి ఉండడం వల్ల పశువులు మేయడానికి మేత లేదు, త్రాగడానికి నీరు లేదు. గత పాలకులు చెరువుల పూడిక తీయడం ఒక కుట్రగా భావించారు. బోర్లు వేసిన రైతులు బోర్లు వేసి వేసి, వెల వెల పోతున్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో మనందరం కలిసి, రాష్ట్ర ముఖ్యమంత్రిగారు పర్యవేక్షించిన విధంగా ఎమ్‌ఎల్‌ఎలందరం ఐదు సంవత్సరాలలో వంద శాతం చెరువులను కంప్లీట్ చేసుకుంటే ఖచ్చితంగా ఈ తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా అవతరించబోతుంది. ఇంకుడు గుంతలు మొదలు పెట్టిన పాలకులు టిడిపి వారు. వాటిని ప్రాజెక్టులగా చేశారు. మేము చెరువులు త్రవ్వుతుంటే మా మీద విమర్శలు చేస్తున్నారు. మేము ప్రాజెక్టుల డిజైన్స్ మార్చి, కట్టడానికి ప్రయత్నం చేస్తే దాని మీద విమర్శలు చేస్తున్నారు. మీరు ఇంకుడు గుంతలు త్రవ్విన రోజు పెద్ద యెత్తున్న ప్రచారం చేసుకున్న మీరు ఆ చెరువుల పూడిక తీతపై మీకు సోయుంటే ఈ రాష్ట్రం ఖచ్చితంగా బంగారు తెలంగాణగా ఎప్పుడో అవతరించేది ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. మంత్రిగారు ఈ సంవత్సరం ప్రత్యేక దృష్టిసారించి, ఈ ప్రోగ్రామ్ జరిగినన్ని రోజులు ఎన్ని చెరువులు ఇనాగరేషన్ చేశారు, ఎన్ని గంటలు పనిచేశామని పర్యవేక్షించారో, అదే విధంగా రానున్న రోజులలో మిగతా 80 శాతం చెరువులు రాష్ట్రముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పెద్దయెత్తున సక్సెస్ చేసి ఖచ్చితంగా ప్రతి గ్రామానికి, గ్రామంలోని ప్రతి ఒక్కరికి త్రాగునీరు, సాగునీరుతోపాటు సకల జనులకు, సకల కులాలకు లబ్ధి చేకూరే విధంగా మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవలసిందిగా మా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన మంత్రిగారికి ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్: అధ్యక్షా, చెరువుల గురించి చర్చ వింటుంటే నిజంగా మా ఊరి చెరువులో చిన్నప్పుడు ఈత కొడుతున్నట్టుగా ఉంది. అంత గొప్ప చర్చకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని తొలి ప్రధాని పండిట్ నెహ్రూగారు అన్నారు. చెరువులే పంచ ప్రాణాలని మన తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు అన్నారు. ఉన్న ఊరు కన్నతల్లిలాంటిదన్నారు. ఆ కన్నతల్లికే కన్నతల్లి చెరువు తల్లి. చెరువు తల్లికి సేవ చేసుకోవడమంటే కన్నతల్లికి సేవ చేసుకున్నట్టుగానే భావించుకుంటున్నాము తెలంగాణ ప్రజలము. చెరువు మన గుండెకాయ. మీకు తెలియంది కాదు. చెరువు మన కల్పతరువు. నిండైన చెరువు నిండైన బ్రతుకు. చెరువుల పునర్నిర్మాణమే బంగారు

తెలంగాణగా భావించి కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నీళ్లు ఇచ్చి గెలవాలన్న, ఆకుపచ్చ తెలంగాణలో రైతుల బ్రతుకులు పండాలని ఆకాంక్షిస్తూ రెడ్డి రాజులకు దండం పెట్టి చెరువుల పునరుద్ధరణకు సదాశివనగర్ , నిజామాబాద్ జిల్లా నుండి మిషన్ కాకతీయకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రిగారికి ఒక తొలి శాసనసభ్యునిగా నేను ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

2.50 మ. ఈనాటిది కాదిది. సబ్బండ సకల కులాలకు జీవనాధారమైనటువంటి చెరువులనే పునాది రాళ్లుగా భావించి, నాటి శాతవాహనుల నుండి, కాకతీయ రాజుల నుండి నిజాం నవాబుల కాలం వరకు చెరువుల పునర్నిర్మాణాన్నే నవ నిర్మాణంగా భావించినటువంటి సందర్భాన్ని మనం కాదనలేము. వారిని ఎందుకు గుర్తు చేసుకుంటున్నామంటే, ఈనాడు మిషన్ కాకతీయ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. మిషన్ కాకతీయ పథకంలో, కాకతీయ రాజుల ప్రస్థానాన్ని ప్రధానంగా తీసుకోవడానికి ప్రధానమైన రెండు కారణాలు మన కళ్ల ముందు కనబడుతున్నాయి. వారు నిర్మించిన లక్నవరం, రామప్ప, గణపురం, పాకాల చెరువులు వందల సంవత్సరాలైనా ఈనాటికీ చెక్కు చెదరలేదు. మనకు జీవనాధారమైన ఆ చెరువుల ప్రాధాన్యతను ప్రామాణికంగా తీసుకొని ముఖ్యమంత్రి గారు ఆ పథకానికి మిషన్ కాకతీయ అని పేరు పెట్టడం జరిగింది. నిజంగా చెరువుల గురించి మాట్లాడుతున్న ప్రతి సందర్భంలో, నాకు నా చిన్నతనం గుర్తుకొస్తుంది. నేను మొదటే గుర్తుచేశాను. మా ఊరు రావురూట్ల. మా ఊళ్లో నాలుగు చినుకులు పడితే చాలు, బిడ్డా చెరువు దగ్గరకి వెళ్లి చూసిరా, చెరువులో ఎన్ని నీళ్లు వచ్చాయో చూసిరా అని మా అవ్వ ఎప్పుడూ అంటుండేది. అట్లా వాన వచ్చిన ప్రతిసారి చెరువు దగ్గరకి వెళ్లి, మళ్లీ ఇంటి వచ్చి మా అవ్వకు చెప్పేవాడిని. అలా చాలా సార్లు జరిగిన తరువాత, ఒకరోజు మా అవ్వను అడిగాను. అవ్వా, రోజు చెరువు దగ్గరకు పంపిస్తున్నావు, ఈ చెరువు దగ్గర మనకు ఎంత భూమి ఉంది, ఎంత పొలం ఉంది అని అడిగాను. మనకు పొలం లేదు అని మా అవ్వ చెప్పింది. మరి, పొలం లేనప్పుడు, ఊరికే చెరువు దగ్గరకి వెళ్లి ఎందుకు చూసి రమ్మంటున్నావు అని అడిగాను. అప్పుడు మా అవ్వ, బిడ్డా, ఈ చెరువు నిండితే, మనకు పని దొరుకుతుంది, బతకడానికి బొంబాయి వెళ్లిన మీ పెద్దన్న తిరిగి వస్తాడు బిడ్డా అని చెప్పింది. చెరువుల యజమానులకు, చెరువు నిండితే ఎట్లాండి ఉపయోగం ఉంటుందో, ఆ యజమానుల భూముల్లో పనిచేసుకుంటున్న అనేక మంది కూలి వాళ్లకు కూడా అంతే పని దొరికిన సందర్భాన్ని నేను కళ్లారా చూశాను. యజమాని ఇంట్లో కళ్లెంలో ఎన్ని వడ్ల రాశులుండేవో, కూలి చేసుకునే వారి ఇళ్లల్లో అన్ని వడ్ల రాశులుండే సందర్భాన్ని నేను కళ్లారా చూశాను. చెరువు సబ్బండ సకల కులాలకు ఆధారం. తెలంగాణ ఉద్యమ కాలంలో, అనేక సందర్భాలలో మనం గుర్తు చేసుకున్నాము. తెలంగాణ రాష్ట్రం గురించి, మనం ఎంత ప్రధానంగా భావించుకున్నామో, చెరువులను కూడా అంతే ప్రధానంగా భావించుకున్న సందర్భాన్ని మనం ప్రతి సభలో ప్రస్తావించుకున్నాము. తరిగిపోయిన తెలంగాణ సంపదను చూస్తే గుండె చెరువు అవుతుందని, చెరువు మీద పాటలు పాడుకున్న సందర్భాన్ని మనం అనేక వేదికల మీద విన్నాము. చెరువంటే, ఒక ఊరికే పరిమితమైనది కాదు. ఈ విషయం మనందరికీ తెలుసు. గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రారంభోత్సవ సభలో చెప్పారు. ఒక చెరువు ఇంకొక చెరువు మీద ఆధారపడ్డట్లుగా, ఒక ఊరు ఇంకొక ఊరిపై ఆధారపడిన బతుకులను మనం కళ్లారా చూశాము. చింతమడక గౌరవ ముఖ్యమంత్రి గారి సొంత ఊరు. మాది రావురూట్ల. మా రెండు ఊళ్ల మధ్య నాలుగు చెరువులుండేవి. చింతమడక చెరువు నిండితే అప్పనపల్లి చెరువుకు నీళ్లు వచ్చేవి, అప్పన పల్లి చెరువు నిండితే , తోర్నాల చెరువుకు నీళ్లు వచ్చేవి, తోర్నాల చెరువు నిండితే మా రావురూట్ల చెరువుకు నీళ్లు వచ్చేవి, రావురూట్ల చెరువు నిండిన తరువాత రామాపురానికి నీళ్లు వచ్చేవి. గొలుసుకట్టు చెరువులతో ఇంత మతలబు ఉంది అధ్యక్షా. చెరువు, ఒక ఊరికి మరొక ఊరికి సంబంధాలు కలిపేవి. ఒక ఊరికి మరొక ఊరికి ప్రేమలు, ఆప్యాయతలు కలపడం కోసం చెరువులు అండేవి. చెరువు గురించి తలుచుకుంటుంటే నేను పాడిన పాట గుర్తొస్తుంది. ఒక సభలో నేను పాట పాడాను. మీ అందరికీ తెలుసు. ఆ సభలో మీరు కూడా పాల్గొన్నారు. మేము చిన్నప్పుడు వేములవాడ వెళ్తున్నప్పుడు మధ్యలో మానాల చెరువు కనపడేది. అది కేటీఆర్ గారి నియోజకవర్గంలో ఉంది. వేములవాడకు వెళ్లాలంటే మాచిరెడ్డిలో బస్సు ఎక్కేవాళ్లాం. మానాలచెరువు రాగానే, చెరువు చూసి రండి అని బస్సు ఆపేవారు. నాకు మా అవ్వ మాట ఎప్పుడూ గుర్తు వస్తుంటుంది. చెరువు దగ్గరకి వెళ్లగానే మా అవ్వ నా చెయ్యి గట్టిగా పట్టుకుని, భయపడతావు బిడ్డా అనేది. చెరువులో నీళ్లు చూస్తే కళ్లు తిరిగేవి, భయపడేవాడిని. చెరువులలో నీళ్లను చూసిన నేను, ఈ చెరువులు బాగుపడాలని, గొప్ప సభలు పెట్టిన సందర్భాన్ని మరచిపోలేను. ముఖ్యమంత్రి గారు మానాల చెరువు దగ్గర సభ పెట్టిన సందర్భాన్ని మనం చూశాము. చేతికాడి ముద్ద, నోటి కాడి ముద్ద చెయ్యి జారినట్లుగా, మన కళ్ల ముందే విధ్వంసం జరిగిన సందర్భాన్ని మనం మరచిపోలేము. చెరువు గురించి ఎంత చెప్పినా కూడా తనివి తీరదు. చెరువుకున్న ప్రాధాన్యం మీకు తెలుసు. నేను

ఊరికే అనడం లేదు. చెరువు గుండెకాయ అని సాక్షాత్తు మన మంత్రి హరీష్‌రావు గారు చెప్పారు. గుండెకాయ మనిషికి ఏ విధంగా రక్త ప్రసరణను అందించి జీవం పోస్తుందో, చెరువు కూడా అన్నింటికీ నీళ్లు పంచి పునర్జీవం పోస్తుంది. నాకు ఒక పాట గుర్తొస్తుంది.

"చెరువుకుంటల్లోన చేపలేమైపాయె, జాలుచూద్దామంటే జాడలే కరువాయె, నాచుపట్టే బాయిలో ఓరన్నా నాపరాళ్లు తేలెరా"

ఈ పాటకు సంబంధించి స్వయంగా ముఖ్యమంత్రి గారు "జలసదన్" క్యాసెట్ చేయించారు. ఆ చర్చలో పెద్దలు విద్యాసాగర్ గారున్నారు. ఈ నాచుపట్టే బావిలో నాపరాళ్లు ఎట్లా తేలాయని, ఆ నాచులో దాకున్న చేపలకు గేలం వేసి తీసుకొచ్చిన అనుభవ జీవితం మాకుంది. చెరువు నిండితే వాగులపంట, జాలువచ్చేది. ఇందాక జీవన్‌రెడ్డి గారు చెప్పారు. చెలకలకు పెళ్లినప్పుడు కిందకి దిగి చెయ్యిపెడితే, జల జల గంగమ్మ వచ్చేది. సద్దులు తీసుకెళ్లే వాళ్లు ఈరోజు వాటర్ బాటిల్స్ తీసుకెళ్తున్నారు.

"పెనకట, మా సాయిలు సైదులు, బీదప్ప, మల్లప్ప, గొడ్లుగొల్లాపె మేపబుట్టపోయేది మడుగులు గుప్పేది , కంసుల గొట్టేది ఎండ్రికాయలు పట్టి కొల్లిరిచి తెచ్చేది. నల్లరేగడి భూములలో, తడచిన పొలాలలో ఎండ్రకాయలు దాక్కునేవి. అవి పచ్చిగా ఉండి, ఇవతలకి వచ్చేవి. ఎండ్రకాయలు పట్టి కొల్లిరిచి తెచ్చేది, వేరుశెనక్కాయ, చింతపలక్కాయ, మక్కకంకులు నిప్పులల్ల కాల్చుకొని, ఉడుకు ఉడుకు నీడ ఊదుకుంటు తిని, సెలిమెల ఇల్లు కాయ మంచిగా దిన, గోవులె రాబోయినయో, అలనాటి బోయిలె రాబోయినాయో రామ "

అధ్యక్షా, గోవులను మేపడానికి అడవులకు పోయేది. చెరువు ఎండిపోవడంతో అనేక కుల వృత్తులవారు చెల్లాచెదురయ్యారు. పశువులే, జీవనాధారం అని భావించినవాళ్లు, మేకలను కబేలాలకు తరలించిన దుస్థితిని మనం చూశాము. నేను ఎందుకు చెబుతున్నానంటే, సబ్బండ సకల జీవరాశులు చెరువలతో ముడిపడి ఉన్నాయి. ఇలాంటి గొప్ప సంపద ప్రపంచంలో ఎక్కడా లేదు. తెలంగాణ ప్రాంతాంలో మాత్రమే చెరువుల సంస్కతి వర్ధిల్లిన పరిస్థితిని మనం చూశాము. ఎక్కడైతే సంపద ఉంటుందో, అక్కడే దెబ్బ కొట్టాలన్న సీమాంధ్ర కుట్రలో భాగంగా, మొట్టమొదటి సారి దెబ్బపడింది మన చెరువుల మీదే అధ్యక్షా. తెలంగాణకు ఆయువుపట్టు చెరువు కాబట్టి, ఆ చెరువుల మీద కొడితే తెలంగాణ సర్వసంపద మీద కొట్టొచ్చని ఒక కుట్రలో భాగంగా, వేలాది చెరువులు, గొలుసుకట్టు చెరువులు దెబ్బతిన్న సందర్భాన్ని మనం చూశాము. బోర్ల గురించి మాట్లాడుకున్నాము. చెరువుల కింద బోర్లు ఎలా వచ్చాయి? చెరువులు నిండినప్పుడు నీళ్ల పారి అందరి పొలాలకు నీళ్లు ఇచ్చేవాళ్లము. ఇంతకన్నా ఇంకేమిటి? తలచుకున్న కొద్దీ దు:ఖం ఎక్కెక్కి వస్తుంది. చెరువులను దెబ్బకొడితే, తెలంగాణ జీవకట్టు నాశనమవుతుందని భావించి కుట్ర పన్నారు. తెలంగాణ సంస్కృతి మీద దెబ్బ పడింది. చెరువు ఒక సంస్కృతి, చెరువు ఒక పండగ. చెరువులో నీళ్లు వచ్చినప్పుడు గంగమ్మ జాతర జరిగేది.

3.00 మ. చెరువులలో చాకలివాళ్లు బట్టలుతుకుతున్నప్పుడు ఆమడ దూరంలో ఆ చప్పట్లు ఎంత లయబద్ధకంగా వినబడేది. ఎవరైనా చనిపోతే చెరువులో మునిగేది. చెరువుకు కులాలు, మతాలు లేవు. వారం రోజులు బతుకమ్మలాడిన తరువాత ఆ బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేసినట్లుగానే వారం రోజులు అసయిదులా ఆడి పీర్లను కూడా ఆ చెరువులలో పెట్టే గొప్ప సంస్కృతి మన తెలంగాణది. సంపన్న సకల కులాలు సర్వస్వం చెరువుల మీద ఆధారపడి ఉంటారు. గత సంవత్సరం బతుకమ్మలాడినప్పుడు తమరు (ఉప సభాపతి) కూడా ఉన్నారు, గట్టుమీద బతుకమ్మలు పెట్టి కళ్లల్లో నీళ్లు తీసినవారు ఉన్నారు. నిజంగా బతుకమ్మను నీళ్లల్లో సాగనంపుతూ "పోయిరా రావమ్మా బతుకమ్మా మళ్లీ రావమ్మా" అని పాట పాడతారు.

ఒక తల్లి కళ్లల్లో నీళ్లు పెట్టుకొని అన్న మాట ఏమిటంటే వచ్చే సంవత్సరానికైనా నిండిన ఈ చెరువును, పండిన మా బతుకును కళ్ల చూస్తానో లేదో బిడ్డా అని అన్నది. ఇవ్వాళ అది చూసే గొప్ప అవకాశాన్ని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మనకు కల్పించింది. కొన్నిచోట్ల చెరువులు నిండిపోయాయి. కానీ కొన్నిచోట్ల దురదృష్టవశాత్తూ వర్షాలు సహకరించలేదు. వర్షాల మీద ఎప్పుడు కూడా తెలంగాణ రైతు ఆధారపడి జీవించలేదు. కానీ చెరువు మీద ఆధారపడి జీవించిన రైతు ఇప్పుడు మొగులు కోసం ఎదురుచూస్తున్న సందర్భాన్ని మనం చూస్తున్నాం. ఇంత గొప్ప ఆశయంతో చేపట్టిన చెరువుల పునరుద్ధరణ కార్యక్రమానికి సంబంధించి కూడా కోడిగుడ్డు మీద ఈకలు పెదుకుదామనే వారు చాలామంది ఉంటారు. నేను వారి గురించి చర్చించదల్చుకోలేదు.

ఈ మధ్య కాలంలో నేనొక చెరువు దగ్గరికి వెళ్లినప్పుడు నేను గమనించిందేమిటంటే చెరువులలో పూడిక తీయించినందుకు ప్రజలు చాలా సంతోషపడుతున్న సందర్భంలో ప్రజలు ఇంత సంతోషంగా ఎలా ఉంటారని ప్రజల ఎదుగుదల, అభివృద్ధిని చూసి కూడా ఓర్వలేని వారు వెళ్లి ఒక చెరువు దగ్గర నిలబడి చెరువులను ఇంత మంచిగా అభివృద్ధి చేస్తున్నారు కాబట్టివెంటనే ఈ చెరువుకు ఏదో ఒకటి తప్పు తీయాలని ఆ చుట్టుపక్కల తిరుగుతుంటే, అక్కడి చెరువు మడుగులో ఉన్న పిల్ల చేప తల్లి చేపను అడిగిందట, అమ్మా,

అమ్మా బయట ఎవరో చాలా మంది చూస్తున్నారు, అసలు ఇంతకు మనమెవరం అని అడిగితే అప్పుడు తల్లి చేప చెప్పిందట లేదమ్మా మనం ఫిష్‌లం అన్నదట. మరి ఆ మీద దొంగ దొంగ చూపులు చూస్తున్నవారు ఎవరమ్మా అని అడిగితే తల్లి చేప వారంతా సెల్ఫిష్‌లు అని చెప్పిందట. చాలామంది కేవలం తమ వ్యక్తిగతం కోసం ఆలోచించి బదనాం చేస్తున్నారు కానీ ప్రభుత్వం యొక్క సత్‌సంకల్పం గురించి ప్రజలు ఆలోచన చేస్తున్నారు. నిజంగా తెలంగాణ అభివృద్ధి అంటే ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా ఎక్కడినుంచైతే మొదలైందో అక్కడి నుంచే తెలంగాణ పునర్నిర్మాణం మొదలైంది. ఇప్పుడు కాకపోయినా వచ్చే సంవత్సరమైనా నిండైన చెరువులను మనం చూస్తాం. ఇప్పటికి కూడా ఆధునిక టెక్నాలజీ వస్తున్న సమయంలో కూడా బొంబాయి, గల్ఫ్ దేశాలకు వెళ్లిన యువకులకు తమ తల్లులకు మెసేజ్‌లు పంపుతున్నదేమిటంటే అమ్మా బాగున్నావా అని అడుగుతలేరు, అమ్మా మన ఊరు చెరువు నిండిందా అని అడుగుతున్నారు. ఎందుకంటే ఊరు చెరువు నిండితే బ్రతుకుదెరువు దొరకడమే కాకుండా నేను మీ దగ్గరనే ఉండొచ్చు కదా అని అంటున్నారు. ఇలాంటి ఒక గొప్ప సంకల్పానికి మన తెలంగాణ ప్రభుత్వం అంకురార్పణ చేసింది.

ఇవ్వాళ మంత్రిగారిని రెండు ప్రశ్నలు అడగదల్చుకున్నాను. ఇవి నా అనుమానాలు కావు. చాలా మంది మనసులో ఉండే అనుమానాలను నివృత్తి చేయడం కోసం నేను అడుగుతున్నాను. గౌరవ మంత్రి హరీష్‌రావు గారు చెరువుల గురించి మూడు, నాలుగు మాటలు చెప్పారు. చెరువులో మట్టి తీస్తే చెరువుకు ఆరోగ్యం, ఆ మట్టిని రైతు పొలాలలో వేసుకుంటే రైతుకు సౌభాగ్యమని సాక్షాత్తూ మంత్రిగారే చెప్పారు. కాబట్టి ఇప్పటివరకు చెరువులలో ఎంతవరకు మట్టి తీయించగలిగారు, ఆ రకంగా తీసిన మట్టి రైతుకు ఏ విధంగా ప్రయోజనం కలిగిందో వివరిస్తే బాగుంటుంది, నాకు కూడా తెలుసుకోవాలనే ఆలోచన ఉన్నది.

ఒక సంకల్పంతో, ఒక ఆశయంతో టెండర్ల ప్రక్రియ అనేది మొట్టమొదటిసారిగా "మిషన్ కాకతీయ" ద్వారా ఒక కొత్త ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇ-ప్రెస్‌మీట్ ద్వారా టెండర్లు పిలవడం జరిగింది. ప్రభుత్వానికి సదరు టెండరు ప్రక్రియ ద్వారా ఎలాంటి లాభం చేకూరింది, రైతులకు ఎలాంటి లాభం చేకూరిందో మంత్రిగారిని తెలియజేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర మంత్రివర్యులు హరీష్ రావు గారు మాకు మొదట్లోనే శాసనసభ్యులందరికీ చెరువుల ద్వారా లబ్ధి చేకూర్చడంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక మిని ట్యాంక్‌బండ్‌ను మంజూరు చేస్తామని చెప్పారు. కాబట్టి ఇప్పటివరకు ఎన్ని మిని ట్యాంక్‌బండ్‌లను పూర్తి చేయగలిగారు? అలాగే ఫేజ్-I ద్వారా కొన్ని చెరువులకు మొదట టెండర్లను పిలవడం జరిగింది, కొన్ని పూర్తయ్యాయి. ఫేజ్ -I ఉండగానే ఫేజ్-II ను కూడా ప్రారంభిస్తారా? ఒకవేళ ఫేజ్-II ను ప్రారంభిస్తే, ఫేజ్-I లో పూర్తిగాని చెరువులను ఫేజ్-II లో కూడా కొనసాగిస్తారా అనే విషయంలో వివరణ ఇస్తే బాగుంటుంది.

3.10 మ. మిషన్ కాకతీయను మిస్టైల్ కాకతీయగా మార్చిన హరీష్ రావు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చేయాలనే తపన ఉంటే ఏ విధంగా ఉంటుందో తెలియజేయడానికి ప్రపంచమంతా తెలంగాణ చెరువుల పునర్నిర్మాణం చూసి ఆశ్చర్యపోతున్నది. పాలకపక్షముంటే వివుర్శలతో పాటలు పాడిన గద్దర్ కూడా ఇవ్వాళ తెలంగాణ చెరువుల మీద పాట పాడి ప్రభుత్వం మీద మొట్టమొదటిసారిగా పాట రాసిన సందర్భాన్ని మనం మర్చిపోలేము. అమెరికాలో ఉన్న మన యూనివర్సిటీ విద్యార్థులు కూడా స్వయంగా మంత్రిగారిని కలవడం జరిగింది. చేయాలనే సంకల్పం ఉంటే అది ఏ విధంగా నెరవేరుతుందనే విషయం రుజువైంది. సమైక్య రాష్ట్రంలో అరవై సంవత్సరాలుగా చేయలేని పనిని ఒక సంవత్సరం కాలంలోనే చేసి చూపించి తెలంగాణ ప్రజలకు భరోసానిచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరొక్కసారి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నాకు ఈ అవకాశమిచ్చిన మీకు కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Deputy Speaker Madam,

This Short Discussion on Mission Kakatiya and the Programme taken up by the Government of Telangana is very good. It is also the need of the moment. If we have to go back right from the time of Kakatiyas, Qutub Shahis and Asaf Jahies, the entire *saari ziraat* and the Farming Sector was dependent on these Tanks and Wells.

اور یہ تالابوں اور باؤلیوں کے ذریعہ ہی وہ ساری زراعت کیا کرتے تھے، اور مجھے یہ بھی کہتے ہوئے بڑا فخر ہوتا ہے کہ کاکتیہ دور کے وقت میں---

In big Lakes like Ramappa, Fakkal, Lakanawaram - the major Irrigation works done by Kakatiya Dynasty are remembered today also. The Miralam Tank is the finest example of arch Dams. Hussain Sagar and Ghanapur across Manjeera and the Canals called

Fatehnagar and Mahaboobnagar Projects, Pocharam Lake, Osman Sagar, Himayat Sagar, Nizam Sagar Project, Maneru Project, Dindi Project, Paleru Project, Wyra Project and Sarisella Project are some of the magnificent contributions made by the eminent Engineers of Hyderabad State of Nizam. The then Nizam, Nawab Ali Nawaz Jung Bahadur was the person and Engineer responsible for all these Projects.

Madam, we welcome this initiative taken up by the Government. I have seen the details in the Note given by the Hon'ble Minister. In that he had mentioned about restoration of Tanks involving the following components - Silt removal, silt application and registration of Feeder Channels to the Tank, repairs to Bund, Wire Insulation and also Irrigation Channels, repair to CM&CD, raising FTL wherever possible necessary. These are all very good. This is what is needed. When I was going through the Documents and the Budget Allocation also, I found that crores of rupees have been allocated for the success of this programme and in due course of time, the second phase of sanction of Budget will also be done. The question which arises here is - when we are spending so much money for restoration of these lakes in Mission Kakatiya, we should bring in some Legislation and frame some Rules and Regulations to protect these Lakes.

آج ہم silt نکالیں گے، FTL labels بنائیں گے، ساری چیزیں کریں گے، لیکن اس کے بعد اگر موثر قانون نہیں ہوگا جس کے ذریعہ ہم نے جتنا پیسہ خرچ کیا ہے، جو کام کیا ہے اس کی حفاظت کے لئے ہو تو پھر سال دو سال میں پھر سے یہ lakes یا تو encroach ہو جائیں گے، یا پھر خراب ہو جائیں گے، یا پھر اس میں وہ ساری چیزیں ہوں گی۔

And also Madam, when I was going through all the Districts of the State of Telangana, I found that Hyderabad was left over and the responsibility of the Lakes of Hyderabad was given, I believe, to GHMC to look into them.

میڈم ڈپٹی اسپیکر! جی ایچ ایم سی کو جب ذمہ داری دی گئی ہے ان تالابوں کو restore کرنے کے لئے یا ان تالابوں کی صفائی کے لئے یا پھر FTL boundaries فکس کرنے کے لئے ہو تو یہ اب سے نہیں بلکہ جی ایچ ایم سی کے پاس ایک Irrigation Department بھی بنایا گیا، لیکن اس کے باوجود بھی جی ایچ ایم سی نے شہر حیدرآباد کی طرف کوئی توجہ نہیں دی، اور آج شہر حیدرآباد

I would like to come on record and say that the Bangalore City is famous to be the City of Gardens. Hyderabad City was famous and called as 'City of Lakes'. But the Lakes have now disappeared. An exercise was being done a few years back. 2857 Lakes were existing in the entire area of HMDA and out of these, 455 Lakes are falling inside the Outer Ring Road and 2402 Lakes are falling outside ORR area. Out of the Lakes falling under HMDA jurisdiction, 168 Lakes fall in GHMC Limits. You can imagine. It is not just said. A few years back in the Survey it was found that these Lakes existed in surroundings of Hyderabad City. But as per my Study, more than 4,000 Lakes were there in and around Hyderabad, but 2,000 Lakes have now disappeared. We have lost them. Now, whatever is remaining we need to protect them. When I say about 168 Lakes which fall in GHMC Limits, these Lakes are no longer good now as they have become polluted now. I don't want to comment on this aspect. Everybody knows as to what is the state of Hussain Sagar. Same is the state in respect of rest of the Lakes in Hyderabad City.

کہ پورا sewerage کا پانی جاتا ہے، پورے industries کا pollution جاتا ہے۔

So, we need to stop this pollution. We need to protect these Lakes. This is very important Madam.

I do not know when and how the GHMC is going to take up Demarcation of Full Tank Level and Preparation of Lake Maps and also Notification of Lakes. HMDA and GHMC had engaged Consultants to take up Demarcation and Fixing of FTL Boundaries and Preparation of Lake Maps in the erstwhile HUDA area. I want to know when they have engaged Consultants, what are the Reports of the Consultants, how far we had gone and were able to achieve. The Demarcation of FTL Boundary is completed for nearly 340 Lakes by these two Authorities. That was told and I believe this. But what are the details – they have not been brought to the notice of the City Legislators. The FTL Demarcation work for the balance Lakes is under progress at present.

Madam, I would like to bring to the kind notice of the Hon'ble Minister and the responsible Ministers through you that in my Constituency - I think my Constituency is unique, I would say that I am able to protect the Lakes.

کہ میڈم، ہمارے پاس جب یہ گرمی آتی ہے اور مانسون برابر نہیں ہوتا ہے تو پانی کم آنے کے بعد یہ سارے تالاب سکڑ جاتے ہیں۔ جتنا یہ تالاب سکڑتا ہے۔۔۔

Every Summer what we see is that the illegal encroachers or the Land Mafia have encroached upon these Lake Lands and they do the plots. I am sorry to say that. The Revenue Department acts hand in glove with these Land Grabbers. They close their eyes till the time the Structures came up and when they take action against illegal Structures, the Mafia go to the Court and get Stay. So, what is the Revenue Department doing? Whenever I approach the Revenue Department, the Revenue Department says, "Sir, it is not our responsibility, it is the responsibility of GHMC." When we go to GHMC, GHMC says, "Sir, we don't have the proper Maps of these Tanks, nor have we the Boundaries of these Tanks." In my Constituency, a Lake by name "Pallam Cheruvu" starts –

ایک تالاب ہے میرے علاقہ میں جو میری constituency میں شروع ہوتا ہے، اور جا کر وہ شاہین نگر، پہیشورم میں تیگل کرشنا ریڈی صاحب کے علاقہ میں ختم ہوتا ہے۔

In my area I am protecting. But what I see is every night, lorries of debris have been brought and put in this Lake and they are putting and putting and encroaching that. I was surprised and shocked. A few days back, I think, 20 days back, I went to visit my Constituency. I was afraid that thousands of fishes died. What was told to me is that the entire sewerage line has been brought and dumped in that Lake. This is very sad. This is the situation over there. I have one more Tank in my Area by name "Gurram Cheruvu" In Gurram Cheruvu and also in Balapur Cheruvu Ganesh immersion takes place. After Ganesh Immersion,

وہ بند جو ہوتا ہے میڈم، وہ بند ٹوٹ گیا وسرجن کے بعد، اور وہ بند ٹوٹنے کے بعد سارے کا سارا پانی localities میں چلا گیا۔

Now they are saying this. So, at least now whatever is remaining we need to protect. I have one more Tank by name "Muniwani Kunta" earlier. That Tank has now totally disappeared. It is not in existence now. This is a beautiful Tank. In my Colleague's Constituency in Bahadurpura 'Milaram Talab' is there. That also needs to be protected. Sewerage is flowing in it. Again in Karwan Constituency also we have 'Shah Hatim Talab' which is shrinking day by day.

یہ پانی اوپر سے آتا ہے۔ تو ایسی کئی چیزیں ہیں۔ لنگر ہاؤز کا تالاب ہے۔ یہ بھی ایسا ہی ہے۔ میں آپ کے ذریعہ۔۔۔

We welcome this Mission Kakatiya. Through you, I would like the Government and the Hon'ble Minister In charge to please call for a Meeting of City Legislators so that we can give our proposals and list of the Lakes which need to be protected. For that Meeting I request the Hon'ble Minister to please call GHMC Commissioner also so that the GHMC Commissioner can give us Presentation as to how many Lakes are identified and what is the work that is going on now and what will be the program with which we have to protect these Lakes. At the same time, when we are protecting and spending so much of money, the question which arises is –

یہ جو catchment area ہے، اس کو بھی protect کرنا بہت ضروری ہے۔

Madam I just want to give an example of Osman Sagar and Himayat Sagar. The Catchment Area starts - Musi River starts from Vikarabad – Nandagiri Hills.

وہاں ہلز سے موسیٰ ندی شروع ہوتی ہے، اور آج وہ catchment area پر قبضہ ہو رہا ہے۔

3.20 మ. There the catchment area is getting encroached. The water is being blocked. Check dams have been created in between and that is the reason why the Osman Sagar and Himayath Sagar are not getting filled up.

اسی وجہ سے عثمان ساگر اور حمایت ساگر بھر نہیں رہے ہیں۔ حمایت ساگر کا catchment area...

The catchment area of Himayath Sagar starts from Kalwakurthy. The catchment area from Kalwakurthy starts and it comes to the International Air-Port. The entire International Air-Port is on the catchment area of Himayath Sagar. It is there and we do not want to disturb it. At least, we can create some nalas through which water can come to these lakes and to these tanks. I would also like to come on record and say that we had a very big strong water drain.

جہاں بارش کا پورا پانی ان تالابوں میں آتا تھا جن میں سے ایک تالاب ہے فرنگی نالہ۔ جس طریقہ سے گنڈی پیٹ کے لئے وقار آباد سے موسیٰ ندی شروع ہوتی ہے، اسی طریقہ سے حمایت ساگر کے لئے فرنگی نالہ ہے۔ آج وہ فرنگی نالہ پورا بند ہوگیا، ختم ہوگیا۔

Why are we not protecting that? Firanginala comes in my Constituency. I am trying to protect it. We need to protect them.

اگر آج ہم nature کے ساتھ کھلواڑ کریں گے تو آج بارش نہیں ہے۔ اگر بارش ہوگی تو پھر۔۔۔

We would be responsible for that. It would be a creation of human being if anything happens. It is very important.

I once again welcome this Mission Kakatiya programme taken up by the Government. At the same time, I request and hope that this Government would take up proper measures not only to take out the silt and protect the lakes but also see that in future these lakes are protected without giving scope for any encroachment.

حیدرآباد کے بھی تالاب ہیں۔ ہم ہمارے بچپن میں دیکھتے تھے کہ جب۔۔۔

I used to go to Hyderabad Public School, Begumpet.

ٹینک بنڈ اتنا بڑا تھا۔۔۔

During those days the tank bund was so big.

کہ آج جو سندھی کالونی ہے، یہ پوری ٹینک بنڈ میں تھی میڈم۔

Now, in that area Continental Hospital is there. It was part of it. Today, what we are seeing? All these lakes are disappearing.

شاہ میر میٹ کا تالاب تھا۔ حفیظ پیٹ تالاب۔ یہ سارے تالاب جا رہے ہیں۔ میں امید کرتا ہوں کہ منسٹر صاحب یہ میرے points جو میں نے اٹھائے ہیں، ان پر غور کریں گے اور شہر کے ایم ایل ایز کی ایک میٹنگ بلائیں گے تا کہ شہر کے تالابوں کا تحفظ ہو سکے۔ یہ ایک اچھا پروگرام ہے۔ ہم ہماری پارٹی کی جانب سے اس پروگرام کو نہ صرف support کرتے ہیں بلکہ اس پروگرام کو لینے کے لئے حکومت کو مبارکباد دیتے ہیں۔ شکریہ۔

•శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, మిషన్ కాకతీయ అంశం మీద గౌరవ సభ్యులు ఆల్ల వెంకటేశ్వర రెడ్డి గారు, శ్రీనివాస్ గౌడ్ గారు, జీవన్‌రెడ్డి గారు, రసమయి బాలకిషన్ గారు, అక్బరుద్దీన్ ఒవైసీ గారూ చాలా మంచి సూచనలు, సలహాలు ఇవ్వడమే కాకుండా ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమాలను అన్ని విధాలా ప్రశంశించడం, ఈ కార్యక్రమం మరింత బాగా జరగడానికి చక్కటి సూచనలు ఇవ్వడం జరిగింది. వారు ఇచ్చిన సూచనలు, లేవనెత్తిన క్లారిఫికేషన్లు, అడిగిన అనుమానాలకు సమాధానం చెప్పే ముందు చెరువుల గురించి, మిషన్ కాకతీయ గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది. "అపాహం పునంతు పృత్వీం, పృత్వీం సశ్య శాలిని" ఇది ఋగ్వేదంలో చెప్పిన స్వస్తి వాక్కు.

'నీరు భూమిని శుద్ధి చేయు గాక', 'భూమి నీటితో పవిత్రమౌ గాక'. ఈ విషయం ఋగ్వేదంలోనే గాక, వేదాలు, ఉపనిషత్తులు మరియు మనమెరిగిన చరిత్ర కూడా అదే చెప్తోంది. జల సంపద ఎక్కడ ఉంటుందో, అభివృద్ధి కూడా అక్కడే ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా చూసినా కూడా నీళ్లు ఉన్న చోటే మానవ నాగరికత అభివృద్ధి జరిగింది. చిన్నప్పుడు సింధూ నాగరికతలో చదువుకునే విధంగా ఎక్కడ నీరు ఉంటే అక్కడ నాగరికత, అభివృద్ధి ఉన్నాయి. మనం ప్రపంచంలోని పాలకులను చూస్తే, విజ్ఞత ఉన్న వారు, ప్రజల పట్ల ధ్యాస ఉన్న వారు జల వనరుల గురించి కృషిచేయడం జరిగింది. అందువల్లనే వ్యవసాయం జీవనాధారంగా ఉన్న తెలంగాణ ప్రాంతంలో కూడా ఆనాటి పాలకులు జల వనరులను పెంపొందించడానికి దృష్టి పెట్టారు. తెలంగాణకు సముద్రాలు లేవు. కానీ, ఆనాటి కాకతీయ రాజులు సముద్రాలను తలపించే రామప్ప, పాకాల, లక్నవరం, గణపురం, బయ్యారం వంటి ఎన్నో చెరువులను త్రవ్వించి తెలంగాణను సస్యశ్యామలం చేశారు.

కాకతీయుల తర్వాత కుతుబ్ షాహిలు, అసబ్‌జాహిలు త్రవ్వించిన చెరువులతో తెలంగాణలో బంగారం లాంటి పంటలు కూడా పండాయి. తెలంగాణ ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు

* An Asterisk before the name indicates confirmation by the Minister.

పొట్ట చేత పట్టుకుని బ్రతకడానికి బొంబాయికో, దుబాయికో పోవాల్సిన పరిస్థితి వచ్చింది. తెలంగాణలో కాకతీయుల కాలంలో అద్భుతమైన పంటలు పండితే, సముద్రాలను తలపించే చెరువులు ఉంటే ఆంధ్ర ప్రాంతంలో తుఫానులు, అధిక వర్షపాతం, కరువు కాటకాలు ఉన్న ఆ రోజుల్లో 100-150 సంవత్సరాల క్రితం ఆంధ్ర ప్రాంతం నుండి బ్రతకడానికి తెలంగాణ ప్రాంతానికి వచ్చేవారు. ఈ కారణంగానే తెలంగాణలో అక్కడక్కడ గుంటూరు పల్లెలు, ఆంధ్ర గూడాలు చూస్తూ ఉంటాము. ఇవన్నీ ఈరోజు వచ్చినవి కావు. ముఖ్యంగా శ్రీకాకుళం, గుంటూరు, ఉభయ గోదావరి, ప్రకాశం వంటి జిల్లాల నుండి వచ్చి స్థిర పడ్డారు. దురదృష్టమేమంటే సమైఖ్య పీడ మన మీద పడిన దగ్గర నుండి, తెలంగాణను ఆంధ్రలో కలిపిన దగ్గర నుండి చెరువులకు శని పట్టుకున్నట్లు అయిపోయింది. బంగారం లాంటి పంటలు పండించాల్సిన చెరువులు ఉమ్మడి రాష్ట్రం వచ్చిన తరువాత కనీస మరమ్మత్తులకు కూడా నోచుకోకుండా కబ్జాలకు గురై చెరువుల్లో నీళ్లు లేక తూములు తెగిపోయి, కట్టలు పోయి పిచ్చి చెట్లతోను, తుమ్మ చెట్లతోను చెరువులు నిండిపోయిన పరిస్థితి మనందరికి తెలుసును.

మన చెరువులు బాగు పడాలంటే తెలంగాణ రావాలని తెలంగాణ ఉద్యమంలో మన ఉద్యమ నాయకులు కేసీఆర్ గారు చెప్పేవారు. తెలంగాణ ఉద్యమంలో ఒక ఉద్యమ ఆకాంక్షగా చెరువు నిలిచింది. అనేక సందర్భాల్లో గోదావరి, కృష్ణా నదీ జలాలు తెలంగాణకు రావాలన్నా, తెలంగాణలోని చెరువులకు పూర్వ వైభవం రావాలన్నా తెలంగాణ రావాలన్నది ఒక ఉద్యమ ఆకాంక్షగా, ఒక నినాదంగా 14సంవత్సరాల పాటు అనేక ఉద్యమాల్లో అనేక సందర్భాల్లో ఎన్నో వేదికల మీద మాట్లాడుకోవడం జరిగింది. ఈరోజు మన పోరాటం ఫలించింది, తెలంగాణ వచ్చింది, తెలంగాణ ఉద్యమ నాయకుడే మన ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన స్వయంగా చెరువుల పునరుద్ధరణ కొరకు ఈ కార్యక్రమానికి మిషన్ కాకతీయగా నామకరణం చేయడం జరిగింది. ఈ పేరు ఉత్తిత్తిగా పెట్టింది కాదు. కాకతీయుల తోరణం పెట్టుకున్నామంటే బొమ్మ బాగుందని పెట్టుకున్నది కాదు. మన రాష్ట్ర గుర్తులో మిషన్ కాకతీయ తోరణం పెట్టుకున్నాము. ఇంత గొప్ప కార్యక్రమానికి మిషన్ కాకతీయ పేరు పెట్టుకున్నామంటే ఆనాటి కాకతీయుల స్ఫూర్తిని కొనసాగించాలని, కాకతీయులు త్రవ్వించిన చెరువుల్లో పూర్వ వైభవం తీసుకొచ్చి తెలంగాణలో పచ్చటి పొలాలు పసిడి పంటలు పండాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి మిషన్ కాకతీయగా మన ప్రభుత్వం నామకరణం చేసుకుంది. మనకు ఇది గొప్ప వారసత్వ సంపద. మనం చిన్నప్పుడు పాఠ్య పుస్తకాల్లో చదువుకునే వాళ్లం. మన దేశ వారసత్వ సంపద నాకు గర్వ కారణమని ప్రతిజ్ఞ చేసే వాళ్లం. మన తెలంగాణకు కాకతీయుల రెడ్డి రాజుల నుండి వచ్చిన సంపదను మళ్లీ కాపాడుకోవడం మన బాధ్యత అని ఈ కార్యక్రమాన్ని చేపట్టాము. చాలా మంది సభ్యులు మాట్లాడుతూ చెరువుల గురించి, చెరువుల ప్రయోజనాల గురించి చెప్పారు. నేను చెప్పాలంటే ఎంత సేపు అయినా చెప్పొచ్చు. కానీ, రెండు నిమిషాలు చెరువు గొప్పతనం చెరువుతో తెలంగాణ జీవనానికి ముడి పడిన విషయాన్ని చెప్పే ప్రయత్నం చేస్తాను.

"చెరువు అదెరువు
చెరువు మన బతుకుదెరువు
మానవాళి మనుగడకు మూలధారం చెరువు
పసిడి పంటలు పండించే తడి రేణువు చెరువు
పైర గాలులు పంచే పచ్చటి ఒడి చెరువు
మూగ జీవుల సేద దీర్చే వెచ్చని ఒడి చెరువు
కుమ్మరి కుండకు ముడి సరుకు చెరువు
మత్స్యకారుల వలలకు ఒడి పర్చేది చెరువు
మృగసిరి కార్తె ముల్ల చేపల రుచినిచ్చేది చెరువు
తేనెతనపు ఈత కల్లును దార పోసేది చెరువు
జనపనారకు బిగువును అద్దేది చెరువు
ఊరంతటికి సౌభాగ్యం దిద్దేది చెరువు
బతుకమ్మ పూలకు గమ్యం చెరువు
గణేశుని పూజకు శుభం చెరువు
ఊరు ఉమ్మడి ఆస్తి చెరువు
నీరడోళ్ల ధర్మనీతి చెరువు
కట్ట మైసమ్మ దీవనార్తి చెరువు
కాకతీయుల వారసత్వ స్ఫూర్తి చెరువు
బంగారు తెలంగాణకు పునాది చెరువు
కేసీఆర్ గారి ధార్మికతకు నిదర్శనం మన చెరువు".

3.30 మ. అధ్యక్షా, ఇలాంటి గొప్ప సంపద అయిన చెరువులు ఉమ్మడి రాష్ట్రంలో పూర్తిగా విధ్వంసానికి గురి అయ్యాయి. 60 సంవత్సరాల సమైక్యపాలనలో తెలంగాణలోని చెరువులన్నీ మరుగన పడిపోయాయి. ఎవరు పాలనలోకి వచ్చినా కూడా ఈ చెరువులను పట్టించుకొన్న పరిస్థితి లేదు. అందుకే చెరువులన్నీ పూడికతో నిండి పోయాయి. కునుకనే గంగాళంలా వుండవలసిన చెరువులు, తాంబళ్లల్లా మారిపోయిన పరిస్థితి ఉంది. ఈ రోజు తెగిపోయిన చెరువులను పునరుద్ధరించ లేదు. మేము కూడా గతంలో ఎమ్.ఎల్.ఏలుగా

పనిచేసాం. ఎప్పుడైనా చెరువులు తెగిపోతే ఆ చెరువుల మరమ్మతుకు ధరఖాస్తు పట్టుకొని అప్పటి ప్రభుత్వం చుట్టూ తిరిగితే ఏ రెండు, మూడు సంవత్సరాలకు అనుమతి ఇచ్చేవారు. ఆ ఇచ్చేది కూడా ఏదో నామమాత్రంగా, చెరువు పని అంటే గత పాలకుల హయాంలో కాంట్రాక్టుల కడుపునింపే పనిగా చేశారు. కాని, ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం చెరువు పని అంటే రైతన్నల కడుపు నింపే పనిగా మార్చింది. చెరువు అంటే ఏదో కట్ట మరమ్మత్తు చేయటమో, తూము మరమ్మత్తు చేయటమో, లేదా చెరువు మీద నాలుగు తట్టల మట్టి పోసి బిల్లు తీసుకొనే కార్యక్రమముగా గతపాలకులు చేశారు. కానీ, తెలంగాణ రాష్ట్రంలోని గౌరవ ముఖ్యమంత్రిగారు చెరువు పని అంటే ఆ చెరువులో ఉన్న అన్ని పనులు, ఆ చెరువుకు సంపూర్ణంగా పూర్వ వైభవాన్ని తీసుకొచ్చే విధంగా ఆ చెరువు కట్టను బలోపేతం చేయటం, చెరువులో ఉన్న పూడికను తీసే కార్యక్రమం చేయటం, చెరువు యొక్క అలుగులు, తూములను మరమ్మత్తు చేసే కార్యక్రమం, గొలుసు కట్టు చెరువులను పుర్తిస్థాయిలో పునరుద్ధరణ చేసే ప్రయత్నం చెరువులో తీసిన పూడిక మట్టిని రైతన్నల పొలాల్లో వేసేటటువంటి కార్యక్రమం, ఇప్పటికే కబ్జా అయిన చెరువులను పూర్తి స్థాయిలో పునరుద్ధరణ చేసి, ఆ చెరువు FTLను నిర్ధారించే కార్యక్రమం, ఇలా చెరువును సంపూర్ణంగా అభివృద్ధి చేసే కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మనకు బచావత్ ట్రిబ్యునల్‌లో కూడా చాల స్పష్టంగా 1950వ దశకములో ఆ రోజుల్లో కృష్ణా, గోదావరి నదీ జలాల పంపకం జరిగిన సందర్భంలో బచావత్ ట్రిబ్యునల్‌ల్లో చాలా స్పష్టంగా తెలంగాణలో ఉన్న పటిష్టమైన చిన్న నీటి పారుదల వ్యవస్థను గుర్తించి గతంలోనే తెలంగాణకు గోదావరి బేసిన్‌లో 175 టి.ఎమ్.సీ.లు, కృష్ణా బేసిన్‌లో 90 టి.ఎమ్.సీ.లు, మొత్తం 265 టి.ఎమ్.సీలను, తెలంగాణలో ఉన్న చిన్న నీటి వనరులకోసం కేటాయించటం జరిగింది. 265 టి.ఎమ్.సీలు, తెలంగాణ ప్రాంత చెరువులకు కేటాయిస్తే, ప్రస్తుతం కనీసం 70-80 టి.ఎమ్.సీల నీళ్లు తెలంగాణ ప్రాంత చెరువుల్లో పట్టడం లేదంటే, ఈ చెరువులలో నీరు ఉండటం లేదంటే ఎంత ధారుణంగా తెలంగాణ ప్రాంత చెరువులు నిర్లక్ష్యానికి గురైనాయో, ఈ రోజు మనం ఒక్కసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. రైతుల ఆత్మహత్యల గురించి కొంత మంది మాట్లాడుతున్నారు. నిజంగా ఈ చెరువులు బాగుండుంటే, చెరువులు నీళ్లతో నిండి వుండి వుంటే, 265 టీ.ఎమ్.సీలు నీరు చెరువుల్లో ఉండి వుంటే ఇవాళ ఈ బోరు బావులు ఎండిపోయి ఉండేవా? బావుల్లో నీరు లేకుండా వుండేవా? ఈ రోజు రైతులకు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి వచ్చేదా? దీనికి కారణం ఎవరంటే ఈ 50 నుంచి 60 సంవత్సరాల పాటు ఉమ్మడి రాష్ట్రంలో మనలను పరిపాలించిన తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు కాదా అని నేను అడుగుతున్నాను. వీటికి కారణం మీరు, నిర్లక్ష్యం చేసింది మీరు. కాని ఇవాళ ఒక మంచి పనిచేస్తుంటే దాన్ని ఓర్వ లేకపోతున్నారు. అందుకే ముఖ్యమంత్రిగారు తెలంగాణ ప్రాంతంలో చెరువులను పునరుద్ధరించాలని, మొట్ట మొదటి సమావేశము బహుశా రాష్ట్రంలో ఎప్పుడు జరగదు, ప్రిన్సిపల్ సెక్రెట్రీ, ఇ.ఎన్.సి, ఛీఫ్ ఇంజనీర్ నుంచి జేఈ అధికారుల వరకు ప్రతి ఒక్కరిని పిలిచి కూకట్‌పల్లి జె.ఎన్.టి.యు. సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ చెరువులకు ఉండే ప్రాముఖ్యత, ప్రాశస్త్యత గురించి, వీటి పునరుద్ధరణ గురించి ముఖ్యమంత్రిగారే స్వయంగా జేఈ స్థాయి ఇంజనీర్స్‌లతో కూడా మాట్లాడి ఎలా చెరువులను బాగుచేద్దాం, వాటి ఇంపార్టెన్స్‌ను కొన్ని గంటలపాటు వివరించడం జరిగింది. ఇంజనీర్లు చెప్పిన సలహాలను, సూచనలను వినటం జరిగింది. ఆ రోజు చూస్తే కనీసం తెలంగాణలో ఎన్ని కుంటలు , చెరువులు ఉన్నయో లెక్కలు సరిగా లేనటువంటి పరిస్థితి. ఆ రోజు ముఖ్యమంత్రిగారు ఆదేశించి నిజంగా ఎన్ని చెరువులు ఉన్నాయో ఒక వారం రోజుల్లో సర్వే చేయండి అని చెప్పినపుడు 46,531 చెరువులు, కుంటలు నీటి వనరులు తెలంగాణ ప్రాంతంలో ఉన్నట్లు మేము గుర్తించడం జరిగింది. ఈ వివరాలు జిల్లాల వారీగా ఉన్నాయి. ప్రస్తుతం సమయం లేనందున నేను ఆ వివరాల్లోకి వెళ్లడం లేదు. ఈ చెరువులను గుర్తించిన తరువాత తెలంగాణలో ఉన్న అన్ని చెరువులను పునరుద్ధరించమని ముఖ్యమంత్రిగారు అన్నారు. గతంలో చెరువులను పునరుద్ధరించాలనే ఆలోచన మాకు ఉండేది. గతంలో అధికార పార్టీ ఎమ్.ఎల్.ఏ.లు ఉంటే చెరువులు ఎక్కువగా పెట్టుకునేవారు, మంత్రులు ఉంటే ఇంకా చాలా ఎక్కువ చెరువులు శ్యాంక్షన్ చేసుకునేవారు. ప్రతిపక్ష ఎమ్.ఎల్.ఏ.లు, మేము ధరఖాస్తులు పెడితే ఎప్పుడో ఒక్కటో రెండో ఇచ్చే వారు లేక పోతే అసలు ఇచ్చేవారు కాదు. చెరువులను ఎలా మంజూరు చేయాలి, మన ఎమ్.ఎల్.ఏ.ల దగ్గర చెరువుల వివరాలతో కూడిన పెద్ద పెద్ద లిస్టులున్నాయని, చెరువులను ఏ విధంగా కేటాయించాలని ఆ వివరాలను ముఖ్యమంత్రిగారి దగ్గరకు తీసుకువెళ్లిన సందర్భంలో, మా మెదక్ జిల్లా గురించి మాట్లాడిన సందర్భంలో వారు ఒక మాట అన్నారు. నారాయణ ఖేడ్, జహీరాబాద్‌ల్లో మన పార్టీ ఎమ్.ఎల్.ఏ.లు లేకపోవచ్చు, కాని నారాయణ ఖేడ్, జహీరాబాద్‌లో ఉన్నది తెలంగాణ బిడ్డలే అనే విషయాన్ని మరచిపోవద్దని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మనం తెలంగాణను బంగారు తెలంగాణలా చేసుకోవాలంటే అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అని కాకుండా ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి గ్రామంలో ఉన్న చెరువులు బాగుపడాలని, ఈ రాష్ట్రంలో ఉన్న

46,531 చెరువులు బాగుపడ్డప్పుడే ఈ రాష్ట్రం బాగుపడుతుందని, ముఖ్యమంత్రిగారు మాకు మార్గదర్శకం చేయడం జరిగింది. రాష్ట్రంలో ప్రతి మండలంలో ఉన్న చెరువుల్లో, 20 శాతం చెరువుల చొప్పున ప్రతి సంవత్సరం చేపట్టండి. ఆ చెరువులను చేపట్టే క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గౌరవ శాసనసభ్యులు, అందరి సూచనలతో వచ్చే 5 సంవత్సరాలలో తెలంగాణలో ఉన్న అన్ని చెరువులను బాగుచేయాలనే నిర్ణయం తీసుకొని ప్రభుత్వం ముందుకు పోతుంది. అందులో బాగంగా మెదటి దశలో 8,217 చెరువులను 2611 కోట్ల రూపాయలతో ప్రభుత్వం మంజూరు చేయటం జరిగింది. గతంలో చెరువులు ఎలా నిర్లక్ష్యానికి గురయ్యాయనే విషయాన్ని గమనించాలి. మిషన్ కాకతీయ ఫేజ్ 1 క్రింద మొదటి సంవత్సరమే రూ.2,611 కోట్లతో 8,217 చెరువులను తెలంగాణ ప్రభుత్వం చేపడితే, ఉమ్మడి రాష్ట్రంలో 2010 –2011 సంవత్సరంలో చెరువులకు రూ.331 కోట్లు, 2011- 2012 సంవత్సరానికి రూ.312 కోట్లు, 2012 -2013 సంవత్సరానికి రూ.352 కోట్లు, 2013-2014 సంవత్సరానికి రూ.133 కోట్లు శాంక్షన్ మాత్రమే చేశారు, కానీ ఖర్చు చేసింది కాదు. నాలుగు సంవత్సరాలకు కలిపి ఎంత మంజూరు చేశారంటే కేవలం రూ.1000 కోట్లు. ఒక్క సంవత్సరమే రూ.2,611 కోట్లు కేటాయించింది తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ రైతాంగం కోసం, తెలంగాణ రైతుల భాగు కోసమే, రైతు బిడ్డగా స్వయంగా వ్యవసాయం చేసే వ్యక్తి ఈ రోజు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. చెరువుల ప్రాముఖ్యత గురించి తెలిసిన వ్యక్తి కనుక ఈ రోజు ఇంత పెద్ద ఎత్తున చెరువుల కోసం నిధులు కేటాయించడం జరిగింది. ఈ చెరువు పూడిక మట్టిని రైతులు స్వచ్ఛంధంగా పోలాల్లోకి తీసుకు వెళ్లమన్నప్పుడు చాలామంది చాలా రకాలుగా మాట్లాడినారు. రైతులు స్వచ్ఛంధంగా పూడిక మట్టిని తీసుకు పోతారా అని ఎంతో మంది అనుమానాలు వ్యక్తం చేశారు. పాత రోజుల్లో రసాయనిక ఎరువులు రాక ముందు వేసవికాలం వచ్చిందంటే రైతులు తమ పశువులను ఉపయోగించి ఎడ్లబండ్ల ద్వారా పూడిక మట్టిని పొలాల్లో వేసుకునేవారు. బాగా జరుగుతుంది, మీరు ముందుకు వెళ్లండని ముఖ్యమంత్రిగారు మమ్మలను పంపించే క్రమంలో, ఏ దేశంలోగాని, ఏ రాష్ట్రంలో జరగని విధంగా ప్రజల భాగస్వామ్యంతో 2,50,00,000 ట్రిప్పుల పూడిక మట్టిని రైతులు స్వఛందంగా చెరువులనుండి తమతమ పొలాల్లో వేసుకోవడం జరిగింది. దాదాపు ఈ మట్టి 6,26,00,000 క్యూబిక్ మీటర్లతో సమానం. రైతులకు ఇంకా పూడిక మట్టి సరిపోవటం లేదు. పెట్టిన బడ్జెట్ అయిపోయింది. రైతులు ఇంకా మట్టి కావాలని అడిగారనే విషయాన్ని గౌరవ ఎమ్.ఎల్.ఏ.లు నా దృష్టికి తీసుకువచ్చిన సందర్భంలో, మంజూరు అయిన డబ్బులో ఐదు శాతం వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు, **అంటే మంజూరు అయిన డబ్బులో** ఐదు శాతం అదనంగా ఈఈగాని, పది శాతం ఎస్.ఈ, పదిహేను శాతం సీ.ఈలకు అదనపు శాంక్షన్ ఇవ్వటానికి, చెరువులోని పూడిక మట్టిని పొలాల్లో వేయటానికి ఉపయోగించుకోమని మేము అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగింది. పూడిక మట్టి గురించి మట్టి మేలు తలపెట్టిందనే విషయాన్ని ఈ మధ్యనే కొన్ని పత్రికల్లో వార్తలు చూశాము. (వార్తా పత్రికలోని విషయాలను మంత్రి గారు ప్రస్తావిస్తూ) ఈ మధ్య కాలంలో మహబూబాబాద్ నియోజకవర్గం అయోధ్య గ్రామంలో నివసిస్తున్న గుగులోతు. శ్రీను అనే రైతు మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా మూడు ఎకరాలు చేనును కౌలుకు తీసుకొని పత్తి సాగు చేస్తున్నాను. ఈ ఏడాది మిషన్ కాకతీయ ద్వారా చెరువు మట్టిని పొలానికి తరలించుకున్నందున, మంచి ఫలితాలు కనిపస్తున్నాయి. పత్తి ఆరు అడుగులు ఏపుగా పెరిగింది మరియు పెట్టుబడి తగ్గింది. ఈ ఏడాది దిగుబడి మంచిగా వచ్చే అవకాశముంది. చెరువు మట్టి మంచి ఫలితాలనిచ్చింది. ఆ తరువాత అదే గ్రామంలో నివసిస్తున్న గుగులోత్. వీరన్న మాట్లాడుతూ, మూడు ఎకరాల చేనులో పత్తి పంట వేశాను, పొలంలో చెరువు మట్టి పోయలేదు, ఇప్పటికే పదిహేను వేలు పెట్టుబడి పెట్టాను, మొక్క నాలుగు అడుగులు మాత్రమే పెరిగింది, మొక్కకు 25 కాయల వరకు మాత్రమే ఉన్నాయి, పెట్టుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు, పక్క పొలంలో నా తమ్ముడు చెరువు మట్టిని చల్లినందున, అతని పంట ఏపుగా ఆరు అడుగులు పెరిగింది. దాదాపు 50 కాయలు కాయడం జరిగింది.

3.40 మ. గుప్పులోతు వీరన్నది ఆయోధ్య గ్రామము. ఈయన ఏమన్నారంటే మూడు ఎకరాల భూమిలో పత్తి పంట వేశాను. పొలంలో చెరువు మట్టి పోయలేదు. ఇప్పటికి నేను రూ.15వేలకు పైగా పెట్టుబడి పెట్టాను. మొక్క నాలుగు అడుగులు మాత్రమే పెరిగింది. 25లోపు మాత్రమే కాయలున్నాయి. పెట్టుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ప్రక్క పొలంలో నా తమ్ముడు చెరువు మట్టిని చల్లినాడు అతని పంట ఏపుగా ఆరు అడుగులు పెరిగింది. దాదాపు 50కాయలు కాయడం జరిగింది. ఈ విధంగా రైతు యొక్క ఇంటర్వ్యూ పత్రికలలో వచ్చాయి. ఇలా అనేకమైనవి పచ్చధనం పరుచుకుంది, వంటివి ఈ చెరువుల గురించి వచ్చిన వార్తలు. పూడికమట్టితో ప్రయోజనం. రాజయ్య అనేటువంటి రైతు వంగపల్లి గ్రామంలో చెరువు పూడిక మట్టిని పొలంలో వేశాను. దీనితో మొక్కజొన్న పంట ఏపుగా పెరిగింది. రసాయనిక ఎరువుల వాడకం

తగ్గింది, పెట్టుబడి ఖర్చుకూడా తగ్గింది. ఇలా మిషన్ కాకతీయ వలన చాలా మంది రైతులు లబ్ది పొందారు. ఇంకొక రైతు ఏమన్నారంటే ఎలకపల్లి రాములు మొగిలిపాలెం, భూములు సారమంతమైనాయి, గుండ్లకుంట చెరువులో తీసిన మట్టిని నా రెండు ఎకరాల భూమిలో 100 ట్రిప్పులు పోసి ఆ చేనులో పత్తి పంట వేశాను. గతంలో ఎకరానికి రెండు బస్తాల ఎరువులు వాడేవాడిని పూడికమట్టి వేసిన తర్వాత ఒక బస్తా ఎరువు మాత్రమే వేశాను. పూడిక మట్టితో భూములు సారవంతమై వర్షాభావ పరిస్థితులను కూడా తట్టుకొని పంట నిలిచింది. పత్తి పచ్చగా ఏపుగా పెరిగింది. ఇలా ఎన్నో ఉదాహరణలు నా దగ్గర ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు నల్గొండ జిల్లా నకలేకల్లు మండలం చెందుపట్ల రాసముద్రం పెద్దచెరువుకు శంకుస్థాపన చేయడానికి వెళ్లారు. దాదాపు 40 ఏళ్లక్రితం ఆ చెరువులో నీళ్లు చూశారంట , ఈసారి ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేసిన తర్వాత దాని కట్టు కాలువను పూర్తి స్థాయిలో పునరుద్దరిస్తే పడిన కొద్ది వర్షానికే నల్గొండ జిల్లా నకలేకల్లులో బ్రహ్మాండంగా చెరువులో నీళ్లు వచ్చినటువంటి ఫోటోను నేను మీకు చూపిస్తున్నాను. ఇలాంటి ఎన్నో విజయాలు ఉన్నాయి వాస్తవానికి కార్యక్రమం కొంత ఆలస్యంగా మొదలయింది. మనకు ఒకవైపు ఎన్నికల కోడ్ వచ్చింది. మధ్యలో అకాల వర్షాలుపడ్డాయి. మొదటి సంవత్సరం కార్యక్రమం ఇంత పెద్దఎత్తున్న చేపట్టాము. ఇంజనీర్ల కొరత ఉన్నా కూడా రిటైర్డ్ ఇంజనీర్లను తీసుకొని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయింది. అయితే ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఫేజ్-2 కల్లా ఇంజనీర్ల కొరత ఉండవద్దని 450 మంది కొత్త ఏఇలను కూడా నియామకానికి ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇవ్వడం జరిగింది. ఆ నియామక ప్రక్రియ కూడా ప్రారంభమైనది. ప్రభుత్వం ఎంత పారదర్శకంగా పని చేసిందంటే గతంలో చెరువు పనులంటే ఇక్కడ సీనియర్ శాసనసభ్యులున్నారు వారిని అడగండి కాంట్రాక్టులు నామినేషన్ ద్వారా ఇచ్చే వాళ్లు. చెరువు పని అంటే బాక్స్ టెండర్లు ఉండేవి. కానీ, ముఖ్యమంత్రి గారు ఒక్కటే చెప్పారు. ఇది రైతుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాజెక్టు కనుక ప్రతి రూపాయి కూడా ఈ ప్రొక్యూర్ మెంట్ టెండర్‌లోనే ఖర్చుపెట్టడం జరిగింది. ఒక్క రూపాయి ఖర్చు పెట్టినా కూడా నామినేషన్ విధానం లేకుండా టెండర్ల ప్రక్రియను నిర్వహించాలని చెప్పారు. దాని వలన ఈ నామినేషన్ విధానం ద్వారా చూసినట్లయితే 22శాతం డబ్బు ఆదా అయింది. 2010-2011లో చెరువులు చూసినట్లయితే మైనస్3, అంటే కొన్ని ఎక్సస్ పోయినాయి, కొన్ని లెస్ కావచ్చు. 2011-2012 సంవత్సరంలో మైనస్ 4, 2012-2013లో మైనస్5, 2014-2015లో మిషన్ కాకతీయలో మనం చెపట్టినటువంటి చెరువులు మైనస్ 22.4గా ఉన్నది. ఇంత పారదర్శకంగా ప్రభుత్వం పని చేస్తుంటే కొంత మంది నాయకులు దీనిని కమీషన్ కాకతీయ అని, చెరువులలో అవినీతి జరిగిందని, చెరువు పనులలో నాణ్యత లోపించిందని అంటే ఇవాళ 22శాతం లెస్ పోవడం ద్వారా రూ.575కోట్లు ప్రజాధనం ఆదా చేయగలుము. గతంలో ఎప్పుడైన ఇటువంటి పని చేశారా అని నేను ప్రతిపక్షం వారిని అడుగుతున్నాను. గతంలో మీరు ఎంతసేపు చెరువులు అంటేనే కాంట్రాక్టర్ల జేబులు నింపే పని, మీ కార్యకర్తల జేబులు నింపేపని, ఇంకా మీరు మీ పర్‌సెన్‌టేజ్ మీద ఆలోచన చేశారు. ఇవాళ ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ మరియు తెలుగుదేశం పార్టీ గురించి కూడా తప్పక మాట్లాడవలసినటువంటి అవసరం ఉన్నది. వీరి ప్రవర్తన తెలంగాణ ఉద్యమం జరిగేటప్పుడు ఇదే విధంగా ఉంది. ఆరోజు తెలంగాణ కోసం ఉద్యమం చెద్దామంటే కొంత మంది కిరణ్‌కుమార్ రెడ్డి పక్షాన,మరికొంతమంది చంద్రబాబునాయుడు పక్షాన చేరి ఆరోజు అసెంబ్లీకి వచ్చారు. ఆరోజు మేము అనేక సందర్భాలలో పోడియం దగ్గరకు వచ్చి పోరాడినప్పుడు మమల్ని సస్పెండ్ చేసి బయటకు పంపారు. అప్పుడు తెలంగాణ ప్రజల కోసం పోరాడాము. ఈ రోజు శాసనసభలో అందరం కలసి మాట్లాడుకుందాము. ఈ తెలంగాణను అభివృద్ధి చేసుకుందాము. రండి అంటే ఈరోజు వాళ్లు బయటకు పోతున్నారు. ఇవాళ మేము శాసనసభలో ఉన్నామంటే తెలంగాణ అభివృద్ధి కోసం, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ఉన్నాము. వాళ్లు ఆ రోజు శాసనసభలో ఉన్నది తెలంగాణకు ద్రోహం చేయడం కోసం, తెలంగాణ రాష్ట్రం రాకుండా చంద్రబాబునాయుడు, కిరణ్‌కుమార్ రెడ్డి పక్షాన ఆ రోజు సభలో ఉన్నారు. ఈ రోజు ఈ తెలంగాణను అభివృద్ధి చేసుకుందాం, బంగారు తెలంగాణనిర్మాణంలో అందరం కలసి పని చేద్దామంటే ఈ యెక్క తెలంగాణ రాష్ట్రానికి వచ్చే మంచిపేరును రాకుండా ఉండే విధంగా ఈ తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే విధంగా ఈ రోజు బయటకు వెళ్లి వాళ్లు రాజకీయాలు చేస్తున్నారు. తెలంగాణ శాసనసభ చాలా బాగా జరుగుతుందని దేశవ్యాప్తంగా మనకు పేరు వచ్చింది. గతంలో మీరే చూసారు నేను ఈ సభలో 12 సంవత్సరాల నుంచి ఉన్నాను. 30 ఏళ్ల కాలం నుంచి ఈ శాసనసభలో బడ్జెట్ సమావేశాలలో ప్రతి పద్దు మీద చర్చ జరిగి ఆమోదం జరిగిందంటే తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలోనే జరిగిందని మనవి చేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు సభలో హర్షధ్వానాలు చేశారు)

ఇంత మంచి పేరు వస్తుంటే చూసి ఓర్వలేక ఈ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ఇవాళ వారు బయటకు పోతున్నారు. మిషన్

కాకతీయ గురించి ఎంత మంది మెచ్చుకున్నారు. రాష్ట్రగవర్నర్ గారు మెచ్చుకున్నారు. మెగెస్సెసె అవార్డు, ది వాటర్ మ్యాన్ ఆఫ్ ది ఇండియా, రాజేందర్‌సింగ్ గారు మెచ్చుకున్నారు. స్వయంగా హైకోర్టు మెచ్చుకుంది. నీతీ ఆయోగ్ ప్రతినిధులు మెచ్చుకున్నారు. మెచ్చిగాన్ యూనివర్సిటి ప్రశంసలు ఇచ్చింది. చివరకు ఉద్యమ కళాకారుడు గద్దర్ గారు కూడా దీనిని ప్రశంసిస్తూ చెరువు నుంచి చెరువు కని పాట పాడుతూ ఈ యొక్క ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన ఏనాడు పాల్గొనలేదు కానీ, ఇంతమంచి కార్యక్రమంలో పాల్గొని ప్రశంసలు ఇచ్చారు. కానీ, ప్రతిపక్షాల ధోరణి ఎలా ఉందంటే వాళ్లకు ఏ మంచి పని చేయడం ఇష్టం లేదు. హుస్సేన్ సాగర్‌ను ప్రక్షాళన చేస్తామంటే వద్దన్నారు. నీటిపారుదల ప్రాజెక్టు పెడదామంటే మోకాలు అడ్డుపెడతారు. సభ జరుపుకుందామంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తారు. వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికి మంచి నీళ్లు ఇస్తామంటే కమీషన్ల పేరు మీద దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తారు. గ్రామజ్యోతితో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామంటే అక్కర్లేదంటారు. యాదగిరి గుట్టలను అభివృద్ధి చేసుకుందామంటే దేవుడికి వంకలు పెడుతారు. కళాభారతి కడుతామంటే హైకోర్టుకు వెళతారు. సెక్రటేరియట్ కడతామంటే లేనిపోని గొడవలు చేస్తారు. రైతుల రుణమాఫీల మీద అనవసర గంధరగోళం చేస్తారు. ఉస్మానియా ఆసుపత్రులలో పేదలకు ఆధునిక సౌకర్యాలతో చక్కటి కార్పొరేట్ ఆసుపత్రి కడుతామంటే దానిని అడ్డుకునే ప్రయత్నం చేస్తారు. భోగస్ కార్డులు ఏరివేస్తామంటే వాళ్లకు కోపం వస్తుంది. మిషన్ కాకతీయ మీద చెరువులు బాగు చేస్తా మంటే కూడా నీళ్లకు నచ్చదు. అయితే మీకు ఏమి నచ్చుతుంది. రూ.200లు ఫించన్‌ను రూ.1000ఇస్తామంటే దాన్ని రాజకీయం చేశారు. సన్నబియ్యం పాతబియ్యంతో పేదపిల్లలకు కడుపునిండా అన్నం పెడితే దాన్ని కూడా ప్రశంసించే శోయలేదు. ప్రభుత్వం చేస్తున్న ఏ మంచి కార్యక్రమైన ఏరోజన్న మంచి కార్యక్రమం అని అన్నారా? అంటే ప్రతిదానికి మీరు అడ్డుకోవడం. ఇలాంటి ప్రతిపక్షం తెలంగాణ తొలిశాసనసభలో ఉండడం చాలా బాధాకరం, దురదృష్టకరం. వీళ్ల ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు వీళ్లను నమ్మరు. ఒక చిన్న ఉదాహరణను ఈ సందర్భంలో చెబుతాను. ఎన్నికల ముందు గౌరవముఖ్యమంత్రిగారు లక్షరూపాయల రుణాన్ని మాఫీ చేస్తామని మాట ఇచ్చారు. ఇది గమనించిన వీళ్ల రాహుల్ గాంధీని తీసుకొచ్చి రూ.2లక్షల రుణాన్ని మాఫీ చేస్తామని చెప్పారు. కానీ, ప్రజలు మిమ్మల్ని నమ్మలేదు. ఇచ్చిన మాటకు కట్టుబడే నాయకుడు తన ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ కోసం పోరాడి వెంటాడి తెలంగాణను తెచ్చిన నాయకుడు కెసిఆర్ అని ప్రజలు నమ్మారు కాబట్టే మిమ్మల్ని అధికారంలో కూర్చోపెట్టారు. మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోపెట్టారు. మీరు ఎన్ని అరచినా, గీ పెట్టినా ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రతి ప్రయత్నం కూడా ఈ రోజు రైతుల కోసం చేస్తుంది. తప్పకుండా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతిమాట కూడా ఈ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ మిషన్‌కాకతీయ కార్యక్రమం ఇంత బాగా జరిగిందంటే గౌరవ శాసనసభ్యులు ప్రతిఒక్కరూ మన శాసనసభాపతి గౌరవనీయులు శ్రీ మధుసూదనాచారి గారు కూడా ప్రతి చెరువు దగ్గరకు వెళ్లి కొబ్బరి కాయలు కొట్టారు. గౌరవ మంత్రులందరూ కూడా వెళ్లారు. ఎక్కడికి పోయినా కూడా ప్రతి ఊరులో ఒక పండగ వాతావరణం, బతుకమ్మలతో, బోనాలతో, మంగళవాయిద్యాలతో పిల్లలు పెద్దలు ముసలివారు అన్ని సబ్బండ వర్ణాలు ఈ చెరువు దగ్గర ఒక పండగ వాతావరణంలా ఉండడం మనము చూసాము.

3.50 మ. ప్రభుత్వం తరపున ఒక వెబ్‌సైట్‌ను కూడా ఇచ్చాం. మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా జరుగుతున్న ప్రతీపని పారదర్శకంగా ఉండాలని www.MissionKakatiya.CGG.GOV.in ద్వారా ఎన్ని చెరువులు మంజూరు చేశాం, ఎంత పని జరుగుతున్నది, ఏయే మరమ్మత్తులు చేపట్టబోతున్నాం, ఎంత బిల్లు చెల్లించాం, ఒక్క రూపాయి బిల్లు చెల్లించినా దానిని పబ్లిక్ డొమైన్‌లో పెట్టాం కాబట్టి ప్రతి ఒక్కరు మిషన్ కాకతీయ పనులకు సంబంధించి చూసుకునే అవకాశాన్ని మా ప్రభుత్వం తొలి ప్రభుత్వమని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా సదరు కార్యక్రమానికి సంబంధించి ఎవరైనా మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలనుకునే వారి కోసం కాల్ సెంటరు కూడా ఏర్పాటుచేశాము. 020-23472233 నెంబరుకు ఎవరు ఫోన్‌చేసి ఎలాంటి సూచనలు, సలహాలిచ్చినా, ప్రతీ సందర్భంలో వాటిని అటెండ్ చేయడం జరిగింది. ఎక్కడ అవకతవకలు జరిగినా వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకున్నది. ఇ.పి.సి విధానం వచ్చిన తరువాత ఇంజనీర్లకు పని లేకుండా పోయింది. ఇప్పుడు ఇంజనీర్లు పూర్తి స్థాయిలో రాత్రింబవళ్లు కష్టపడి, ఒక్కొక్క ఇంజనీరు ఒక్కొక్క మండలంలో 27, 25 చెరువులు ఒక్క జె.ఇ చేశారంటే వారు రాత్రింబవళ్లు కష్టపడితేనే చేయగలిగారు.

గౌరవ ప్రతిపక్ష నాయకులు ఈరోజు సభలో లేరు, వారుంటే బాగుండేది. వారు చాలా సీనియర్ మంత్రి. కానీ నల్గొండ జిల్లాకు ఒకే ఒక్క ఈ.ఈ. ఉన్నారు. ఆ జిల్లాలో మొత్తం 4,762 చెరువులున్నాయి. అంటే ఒక్క ఈ.ఈ. గారు మొత్తం 4,762 చెరువులను చూడగల్గుతారా? మా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి

జిల్లాకు ఒక ఎస్.సి ఆఫీసునిచ్చాం. రెండు, మూడు నియోజకవర్గాలకు కలిపి ఒక ఈ.ఈ. ఆఫీసునిచ్చాం, ప్రతి నియోజకవర్గానికి ఒక డెప్యూటీ ఈ.ఈ. ఆఫీసునిచ్చాం. కొన్ని చోట్ల పెద్ద నియోజకవర్గాలైతే ఇద్దరు డెప్యూటీ ఇ.ఇలను ఇచ్చాం. ప్రతి మండలానికి ఒక జె.ఇనిచ్చాం. ఇంజనీర్ల కొరత ఉన్నందున రిటైర్డ్ ఇంజనీర్లను తీసుకొని మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పెట్టాం. అవసరమైనచోట వర్క్ ఇన్స్పెక్టర్లను కూడా తీసుకొని పని చేయించాం. అయితే ఒక్క ఇరిగేషన్ శాఖ మాత్రమే కాకుండా రెవెన్యూ, ఫారెస్ట్, అగ్రికల్చర్, గ్రౌండ్ వాటర్ శాఖలన్ని సహకారం అందించారు. FTL ఫిక్స్ చేయడంలో గానీ చెరువు శిఖాన్ని నిర్ధారించడంలో గానీ రెవెన్యూ శాఖ సహకారం, అటవీ ప్రాంతాలలో చెరువులను బాగుచేయడానికి అటవీ శాఖ సహకారం, అదే విధంగా చెరువు గట్ల మీద ఈత చెట్లు, పండ్ల చెట్లు పెట్టడానికి అటవీ శాఖ అధికారులు ఎంతో సహకరించారు. వ్యవసాయ శాఖ చెరువులలో ఉండే పూడిక మట్టిని ఉపయోగపడుతుందా లేదా అనేది పరిశీలించారు. అక్కడక్కడ ఇండస్ట్రియల్ పొల్యూషన్‌తో కొన్ని చెరువుల, పూడిక మట్టి పనికిరాలేదు. అందువల్ల వ్యవసాయ శాఖ సాయిల్ టెస్ట్ చేసిన తరువాతనే పూడిక మట్టిని రైతుల పొలాలలో వేసుకోవడం జరిగింది. చెరువుల పూడికతీత వలన ఎంతమేర గ్రౌండ్ వాటర్ పెరిగిందనేది సంబంధిత శాఖ అంచనాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. సంబంధిత ప్రోగ్రాంకు గతంలో ఏ ప్రోగ్రాంకు లభించనంత దాతల సహకారం లభించింది. దాతల సహకారం కోసం మిషన్ కాకతీయ ట్రస్టును ఏర్పాటుచేసి వారి సహకారాన్ని తీసుకోవడం జరిగింది. దీనికి 80- జి సెక్షన్ కింద ఆదాయపు పన్ను రాయితీ గురించి కూడా కేంద్ర ప్రభుత్వానికి మేం లేఖ రాశాం. కొన్ని చెరువులను కొంత మంది వారే దత్తత తీసుకొని పూర్తి స్థాయిలో చేయడం జరిగింది. మరి కొంత మంది డబ్బు రూపంలో ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వోద్యోగులందరూ వారి ఒక్కరోజు వేతనాన్ని ఇచ్చారు. గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వారు కూడా ఒక్కరోజు వేతనాన్ని ఇచ్చారు. ఇవే కాకుండా 48 మంది వ్యక్తులు, సంస్థలు కూడా 30 చెరువులను దత్తత తీసుకొని 8.31 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా హెటరో డ్రగ్స్ సంస్థ ఖమ్మం జిల్లాలో వారి గ్రామంలో ఉండే చెరువుకు రూ.3 కోట్ల 4 లక్షలకు దత్తత ఇవ్వడం జరిగింది. సైమెడ్ ల్యాబ్స్‌కు సంబంధించి ఈటెల రాజేందర్ గారి నియోజకవర్గంలోని ఒక చెరువుతో బాటు, సొంత గ్రామం వరంగల్ జిల్లాలోని లింగేరులోని మూడు చెరువులకు రూ.1 కోటి 50 లక్షలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వోద్యోగులు రూ.8 కోట్ల 78 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ రకంగా అనేక మంది వారి సహకారంగా విరాళాలు అందించారు.

అదే విధంగా మిషన్ కాకతీయ కార్యక్రమానికి నాబార్డ్ ద్వారా గత సంవత్సరం రూ.379 కోట్లు, ఈ సంవత్సరం మరో రూ.379 కోట్లు ఇవ్వడం జరిగింది. మొన్న ఈ మధ్యనే ట్రిబుల్ ఆర్ కింద కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అనేక రాష్ట్రాలు ప్రతిపాదనలు తీసుకెళ్లినప్పుడు తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ కింద చాలా మంచి కార్యక్రమం చేస్తున్నారని మొదటి దశ కింద ట్రిబుల్ ఆర్‌లో కేంద్రం నుంచి కూడా రూ. 125 కోట్లు మంజూరు చేశారు.

అదే విధంగా టి.ఎస్.పి కింద కూడా రూ.210 కోట్లు సమీకరించుకోవడం జరిగింది. మొత్తంగా ఈ సంవత్సరం మిషన్ కాకతీయ గురించి రూ.2082 కోట్ల బడ్జెట్‌ను కేటాయించుకోవడం జరిగింది. సదరు కార్యక్రమాన్ని చాలా క్రమశిక్షణతో చేయడం జరిగింది. ప్రతి వారం వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటుచేసి 20 వీడియో కాన్ఫరెన్స్‌లు మిషన్ కాకతీయ ఫేజ్ — I పనులు జరిగేటప్పుడు ఇంజనీర్లు, జిల్లా కలెక్టర్లతో, రెవెన్యూ, ఫారెస్టు అధికారులు మరియు ప్రజాప్రతినిధులతో నిర్వహించడం జరిగింది. వాట్సప్ ద్వారా ఎప్పటికప్పుడు ఎక్కడెక్కడ ఏమేం జరుగుతున్నదని ఒక జె.ఇ నుంచి మంత్రులు, ముఖ్య కార్యదర్శుల వరకు ప్రతి ఒక్కరూ మోనిటరింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. వాట్సప్ ద్వారా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న మోనిటరింగ్ సిస్టంను గమనించిన కేంద్రప్రభుత్వ జల వనరుల కార్యదర్శి గారు అన్ని రాష్ట్రాలకు చెప్పడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం చెరువులను బాగు చేయడంలో గానీ, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను రివిల్ చేయడంలో మంచి విధానాన్ని అవలంభిస్తున్నది కాబట్టి ఇతర రాష్ట్రాలలో కూడా ఇలాంటి విధానాన్ని అవలంభించాలని వరల్డ్ బ్యాంకు వారు కేంద్రప్రభుత్వానికి, కేంద్ర జలవనరుల కార్యదర్శి గారు అన్ని రాష్ట్రాలకు సూచించే విధంగా మన ప్రభుత్వం పనిచేసిందని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను.

ముఖ్యంగా రాజేందర్‌సింగ్ గారు వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా స్వీడన్‌లో జరుగుతున్న ఒక కార్యక్రమానికి వెళ్లినప్పుడు చిన్ననీటి వనరుల పరిరక్షణ, ఎక్కడికక్కడ నీటిని నిలుపుదల చేసే కార్యక్రమాల గురించి ప్రపంచస్థాయి సదస్సు స్వీడన్‌లో జరుగుతున్నది, తెలంగాణ రాష్ట్రం తరుపున మమ్మల్ని కూడా రమ్మని ఆ ప్రపంచస్థాయి సదస్సుకు ఆహ్వానించిందంటే మన మిషన్ కాకతీయ కార్యక్రమం ఎంత బాగా చేశామనేది మనం గమనించుకోవచ్చు. ముఖ్యంగా తెలంగాణ కవులు, కళాకారులు ఈ మధ్య కాలంలో చెరువుల దగ్గరికి వెళ్లి చూడటం జరిగింది. వాళ్లందరు కూడా చూసి చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం, ఇంత మంచి కార్యక్రమం మేం ప్రత్యక్షంగా చూస్తే గానీ మాకు అర్థం కాలేదని వారు

రైతన్నలను కలిసి మాట్లాడిన తరువాత వారి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఒక ప్రశంసతో కూడిన లేఖను మా ప్రభుత్వానికి ఇచ్చారు. మిషన్ కాకతీయ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులకు కూడా అవార్డులు కూడా ఇచ్చాం. ఈ మధ్య కాలంలో వారు కూడా ప్రత్యక్షంగా చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని చూసి ఆ ఫలితాలను అద్భుతంగా విశ్లేషిస్తూ అందరికీ చూపించారు. ఈ సంవత్సరం మిషన్ కాకతీయ కింద మూడు జిల్లాలలో అద్భుతమైన వర్షాలు పడి చాలా చక్కటి ఫలితాలను మనం చూడగలిగాం.

4.00 సా. దురదృష్టవశాత్తు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే వర్షాలు పడ్డాయి. కొంత కరువు వచ్చింది. వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ జిల్లాలలో చక్కటి వర్షాలు పడి, పంటలు బ్రహ్మాండంగా పండాయి. గతంలో ఎప్పుడూ రానంత పత్తి దిగుబడి, ఈ సంవత్సరం, ఈ మూడు జిల్లాలలో కనపడింది. నర్సన్నపేటలో, స్థానిక ప్రజాప్రతినిధులు ఒకే రోజు లక్ష ఈతచెట్లు పెట్టాలని అనుకున్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా పద్మారావు గారు, ఉపముఖ్యమంత్రి గారు, నేను అక్కడికి వెళ్లడం జరిగింది. చెరువు కట్టల దగ్గర మహిళలు మమ్మల్ని కలిసారు. వాళ్ల కళ్లల్లో చెప్పలేనంత ఆనందం కనపడింది. ప్రతి చెరువు దగ్గర బతుకమ్మ కోసం మెట్లు ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో బతుకమ్మలను చెరువులలో కలపడానికి అవకాశం లేకపోయేది. తెలంగాణ సంస్కృతి బతుకమ్మ. చెరువునేది సాంస్కృతికకేంద్రం. వినాయక విగ్రహాలను, బతుకమ్మలను కలుపుకోడానికి, ఎల్లమ్మ, కట్ట మైసమ్మ పండుగలకు చెరువులు చాలా ముఖ్యం. గ్రామీణ జీవన వ్యవస్థతో చెరువులు ముడిపడి ఉన్నాయి. చెరువులను పునరుద్ధరించి, బతుకమ్మల కోసం మెట్లు నిర్మించిన తరువాత మహిళలు మాకు మంగళ హారతులతో స్వాగతం చెప్పారు. మా చెరువులు ఇంత బాగుపుతాయని మేము కలలో కూడా ఊహించలేదు, చిన్ననాటి జ్ఞాపకాలు మాకు గుర్తుకొస్తున్నాయని చెప్పారు. మత్స్యకారులు కూడా మమ్మల్ని కలిశారు. లక్షలాది చేప పిల్లలను చెరువుల్లో పోశాము, ఈసారి మాకు బ్రహ్మాండమైన దిగుబడి వస్తుంది, మొన్నటి దాకా సర్కారు తుమ్మలతో మా వలలు కరాబయ్యేవి, మేము చెరువుల్లో దిగడానికి ఇబ్బందిగా ఉండేదని చెప్పారు. మా చెరువు ఈసారి తొందరగా నిండింది, ఈసారి దాదాపు అయిదు లక్షల చేప పిల్లలను పోశామని చెప్పారు. ఒక చెరువు దగ్గర ఆ విధంగా చెప్పినప్పుడు నిజంగా సంతోషం అనిపించింది. ఆ నిండైన చెరువు, ఆ చెరువు క్రింద పచ్చని పొలాలు చూస్తే నిజంగా ఎంత గొప్ప అనుభూతి కలిగిందో అధ్యక్షా. ఈ చెరువుల వల్ల ఎంత ఉపయోగముందో ప్రత్యక్షంగా చూడగలిగాము.

అధ్యక్షా, ఈ సంవత్సరం ఆరు వేల చెరువులు పూర్తి స్థాయిలో నిండడం జరిగింది. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌లోని మంథని ప్రాంతాలలో చెరువులు నిండాయి. చెరువుల్లో బాగా నీళ్లు వచ్చిన చోట మనం పని చేసుకోడానికి అవకాశం తక్కువగా ఉంటుంది. దురదృష్టాన్ని కూడా అదృష్టంగా మార్చుకుందామని ముఖ్యమంత్రి గారు అన్నారు. నల్గొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాలలో వర్షాలు తక్కువగా పడినందువల్ల నీళ్లు లేని పరిస్థితి ఏర్పడింది. అటువంటి చోట ఈ సంవత్సరం అవసరమైతే ఎక్కువ చెరువులను శాంక్షన్ చేసుకుందాము. ప్రతి ఏటా 20 శాతం చెరువులను పునరుద్ధరించాలని అనుకున్నాము. ఖమ్మం, వరంగల్, అదిలాబాద్ జిల్లాలలో పని జరిగే అవకాశం లేదు. వర్షాలు తక్కువగా ఉండి నీళ్లు తక్కువగా ఉన్నటువంటి చోట మరిన్ని ఎక్కువ చెరువులు శాంక్షన్ చేసుకొని, వెంటనే పనులు చేపట్టేలా ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. అందులో భాగంగా ఈ సంవత్సరం మిషన్ కాకతీయ ఫేజ్ II క్రింద డిసెంబర్ నెల నాటికి ఈ చెరువుల ఎంపిక ప్రక్రియ, ఎస్టిమేట్లు చేసుకోవడం, టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి, అగ్రిమెంట్లు చేసుకోవడం జరుగుతుంది. డిసెంబర్ 31కి అన్నీ రెడీ చేసి, జనవరి 1 నుండి జూన్ వరకూ ఆరు నెలల పాటూ మిషన్ కాకతీయ ఫేజ్ II కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, పకడ్బందీగా చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మీ అందరి సహకారం ఉండాలని నేను గౌరవ శాసనసభ్యులకు మనవి చేస్తున్నాను. మీ అందరి సహకారంతో మిషన్ కాకతీయ ఫేజ్ I శాంక్షన్ అయ్యింది. అంతెందుకు, ప్రతిపక్ష పార్టీకి చెందిన శాసన సభ్యులు జీవన్‌రెడ్డి గారి ఫోటోను నేను అప్పుడప్పుడు పేపర్‌లో చూసేవాడిని. ప్రతి చెరువు దగ్గర జీవన్‌రెడ్డి గారు కొబ్బరికాయ కొట్టేవారు. అక్కడమో, ఇది చాలా మంచి కార్యక్రమమని మట్టి త్రవ్వారు, మట్టి తీసి, ట్రాక్టర్లలో పోశారు. హైదరాబాదుకొచ్చి మాత్రం కమీషన్ కాకతీయ అని అంటున్నారు. పల్లెటూళ్లలో రైతులు, ప్రజలు ఉన్నారు కాబట్టి ఇది మంచి కార్యక్రమమన్నారు. హైదరాబాదుకు వచ్చి ఈ కార్యక్రమంలో అవినీతి జరిగిందని మాట్లాడారు. ఆ విషయం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. మేము వారిని కోరేది ఒక్కటే. మన ముఖ్యమంత్రి గారు, ప్రతి పక్ష సభ్యులు, అధికార పక్ష సభ్యులు అని తేడా లేకుండా అన్ని నియోజకవర్గాలలో చెరువుల పూడికతీత పనులిప్పమన్నారు. మిషన్ కాకతీయ ఫేజ్ II కార్యక్రమంలో కూడా మీ అందరి సహకారం ఉండాలని, ఈ సంవత్సరం కూడా చెరువుల ఎంపిక ప్రక్రియ వేగవంతంగా జరిగే విధంగా అందరూ ముందుకు రావాలని కోరుతున్నాను. వరంగల్, అదిలాబాద్, ఖమ్మం జిల్లాల రైతులు

చెబుతున్నారు. పూడిక మట్టి పోసుకోవడం వల్ల పత్తి చెట్లు ఆరడుగుల ఎత్తు పెరిగాయి, ఒకొక్క చెట్టుకు యాభై కాయలు కాస్తున్నాయని రైతులు చెప్పినప్పుడు చాలా ఆనందం అనిపించింది. దాన్ని మనం స్ఫూర్తిగా తీసుకోవలసిన అవసరం ఉంది. పూడిక మట్టి వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రత్యక్షంగా, పత్రికలలో, టీవీలలో చూశాము. ప్రజలను కలసినప్పుడు వారి మాటల్లో విన్నాము. మిషన్ కాకతీయ ఫేజ్ .II లో రైతులను కదలించి, రైతుల భాగస్వామ్యంతో, ప్రజల భాగస్వామ్యంతో, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఫేజ్.II కార్యక్రమాన్ని కూడా మరింత బాగా చేసుకుందాము. తెలంగాణ రాష్ట్రానికి చిన్న నీటి వనరులే పెద్ద నీటి వనరులు. మైనర్ ఇరిగేషనే మేజర్ ఇరిగేషన్. చెరువులు బాగుంటే బోరు బావులు ఎండిపోయే పరిస్థితి ఉండదు కాబట్టి దీనికి మీ అందరి సహకారం ఉండాలని కోరుతున్నాను. ఫేజ్. I లో పనులు పూర్తి కాలేదు, వాటిని కొనసాగిస్తారా అని గౌరవ సభ్యులు రసమయి బాలకిషన్ గారు అడిగారు. ఫేజ్. I కార్యక్రమంలో భాగంగా, అకాల వర్షాలు పడి సమయం సరిపోక, పూర్తి స్థాయిలో పనులు చేయలేకపోయాము. ఫేజ్. 1 లో 1700 చెరువుల పనులు పూర్తయ్యాయి. పూర్తి కాని చెరువులేవైతే ఉన్నాయో, వాటిని, మార్చి, 31, 2016 నాటికి పూర్తి చెయ్యాలని అనుకున్నాము. ఫేజ్. II కార్యక్రమాన్ని జనవరి, 1 నుండి ప్రారంభిస్తాము. ఫేజ్. I, ఫేజ్. II కార్యక్రమాలను రెండూ కలగలిపి చేస్తాము. ఫేజ్. I పనులను పూర్తి చేసుకుంటూనే ఫేజ్. II పనులను ప్రారంభించుకుని ముందుకు వెళ్తామని తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, అదే విధంగా మినీ ట్యాంక్ బండ్ల గురించి అడిగారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక మినీ ట్యాంక్ బండ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పట్టణ ప్రాంతాలలోని నియోజకవర్గ కేంద్రాలలో ఉదయం పూట వాకింగ్‌కి, సాయంత్రం పూట పిల్లలు ఆడుకోడానికి, బతుకమ్మ లాంటి పండుగలకు వేదికగా ఉండవలసిన అవసరం ఉంది కనుక మినీ ట్యాంకు బండ్‌లను ఏర్పాటు చేయాలని అనుకున్నాము. ఇప్పటికే 16 మినీట్యాంక్ బండ్లు వివిధ నియోజకవర్గాలలో శాంక్షన్ చేయడం జరిగింది. రాబోయే కొద్ది రోజులలో, అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఈ మినీ ట్యాంక్ బండ్లను శాంక్షన్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. టెండర్ ప్రక్రియ గురించి రసమయి బాలకిషన్‌గారు అడిగారు. పారదర్శకంగా టెండర్ ప్రక్రియను నిర్వహించడం వల్ల దాదాపు అయిదు వందల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదా అయ్యింది. రైతులు స్వచ్ఛందంగా పూడిక మట్టి తీసుకెళ్లడం వల్ల నాలుగు వందల కోట్ల రూపాయలు ఆదా అయ్యింది. ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వం పారదర్శకంగా ఈ టెండరు ప్రక్రియను నిర్వహించడం వల్ల తొమ్మిది వందల కోట్ల రూపాయలు ఆదా చేయగలిగాము. ఈ విధంగా గతంలో ఎప్పుడు జరగలేదు. మట్టి ఎంత మేరకు తీసారు, దాని వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలిగాయని రసమయి బాలకిషన్ గారు అడిగారు. దానిగురించి ఇప్పుడే చెప్పాను. కొంతమంది రైతుల అనుభవం గురించి చెప్పాను. మొక్కజొన్న ఎలా పెరిగింది, పత్తి ఎలా పెరిగింది, దిగుబడి ఎలా వచ్చిందని రైతులు స్వయంగా చెప్పిన విషయాన్ని అందరూ గమనించాలి. అదే విధంగా వెంకటేశ్వర రెడ్డి గారు గొలుసుకట్టు చెరువుల గురించి అడిగారు. ప్రభుత్వ ఉద్దేశ్యం ఒక్కటే అధ్యక్షా. చెయిన్ ఆఫ్ ట్యాంక్స్ విషయంలో, ఒక చెరువు నుండి ఇంకొక చెరువుకు కలవాల్సిన కట్టు కాలువలకు సంబంధించిన టెండర్లన్నీ కలిపి పిలుస్తున్నాము. చెయిన్ ఆఫ్ ట్యాంక్స్‌కి ఎక్కువ ప్రయారిటీ ఇచ్చి, ఈ చెరువుల పనులన్నీ ప్రభుత్వం చేపడుతుందని తెలియజేస్తున్నాను. అక్బరుద్దీన్ గారు హైదరాబాద్ చెరువుల గురించి పట్టించుకోవాలని అడిగారు. ఒకప్పుడు హైదరాబాద్ నగరానికి సిటీ ఆఫ్ లేక్స్‌గా పేరు ఉండేదన్నారు. దురదృష్టవశాత్తు, గత పాలకుల పుణ్యమా అని హైదరాబాద్ చెరువులన్నీ కబ్జాలయ్యాయి, మురికి నీటి కూపాలుగా మారాయి. వాటిని ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు. హైదరాబాదులో 169 చెరువులున్నాయి. వాటిని కాపాడాలని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. జీహెచ్ఎంసి, హెచ్ఎండీఏ, ఇరిగేషన్ శాఖల అధికారులు కలిసి పనిచేస్తున్నారు. పోయిన చెరువులు ఎలాగూ పోయాయి. కనీసం ఉన్న చెరువులను కాపాడవలసిన అవసరం ఉంది. ఇనుప కంచెలు పెట్టినా చెరువులు కబ్జా అవుతున్నాయి. ఐరన్ ఫెన్సింగ్ కంటే సోషల్ ఫెన్సింగ్ ఈజ్ ది బెస్ట్ ఫెన్సింగ్ అని ప్రభుత్వం అనుకుంది కనుక ఈ 169 చెరువులను మినీ ట్యాంక్ బండ్లుగా, వాకింగ్ ట్రాకులుగా మార్చగలిగితే ఈ చెరువులు కాపాడబడతాయి. చెరువుల దగ్గర మనం ఏ ఫెన్సింగ్ పెట్టినా, రాత్రికి రాత్రి డెబ్రిస్ పోస్తున్నారు, కబ్జా చేస్తున్నారు.

4.10 సా. అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పింది చాలా వాస్తవం. ఇప్పటికే హైదరాబాదులోని 34 చెరువులకు రూ.65 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా మరొక 29 చెరువులకు సంబంధించి రూ.30 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు వచ్చాయి. వాటిని కూడా తొందరలోనే మంజూరు చేయడం జరుగుతుంది.

అక్బరుద్దీన్ ఓవైసీ గారు పల్లం చెరువు, బాలాపూర్ చెరువు, మీరాలం ట్యాంక్, మరికొన్ని చెరువుల గురించి అడిగారు. వాటిని కూడా సెకండ్ ఫేజ్‌లో ఇంక్లూడ్ చేసి నిధులు మంజూరు

చేయడంతోబాటు అక్కడ సీవరేజ్ ప్లాంటును ఏర్పాటుచేసి ఆ చెరువులలో మురికినీరు లేకుండా అవసరమైతే మురికినీటిని డైవర్ట్ చేయడానికి డైవర్షన్ కెనాల్ గానీ ఎస్.టి.పి గానీ పెట్టి అక్కడ స్వచ్ఛమైన నీరు ఉండే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తూ, వారు చెప్పినట్లుగా నిజాం నవాబ్ కట్టిన అలీనవాబ్‌జంగ్ గారి జన్మదినాన్ని "ఇంజనీర్స్ డే"గా నిర్ణయించి ఉత్సవం జరపడంతోబాటు వారి విగ్రహాన్ని కూడా జలసౌధ దగ్గర ఏర్పాటు చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిషన్ కాకతీయ ప్రోగ్రాంను చాలా పెద్దఎత్తున ముందుకు తీసుకెళుతున్నాం. కాబట్టి రాబోయే రోజులలో మీరందరు సహకరించి మిషన్ కాకతీయ-IIలో కూడా రైతులు, ప్రజాప్రతినిధులందరూ పాల్గొని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి అందరి సహకారం ఉండాలని కోరుతున్నాను. ఎందుకంటే తెలంగాణను సాధించడం ముఖ్యం కాదు. సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుకోవడంలో మిషన్ కాకతీయ కూడా ఒక పాత్ర వహిస్తుంది. మనందరం కలసికట్టుగా రాజకీయాలకు అతీతంగా అమలు చేయాల్సిన కార్యక్రమం కాబట్టి విజయవంతం చేయాలని, ఇప్పటివరకు ఈ మిషన్ కాకతీయ అమలుకు సహకరించిన ప్రతి ఒక్కరికి, యావత్ తెలంగాణ రైతాంగం పక్షాన, ప్రభుత్వ పక్షాన, ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

MADAM DEPUTY SPEAKER: Now, short discussion on welfare.

2. బలహీన మరియు అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కొరకు రాష్ట్రంలో తీసుకున్న చర్యల గురించి

శ్రీ గువ్వల బాలరాజు: అధ్యక్షా, ఈరోజు సంక్షేమ పథకాల గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, సభకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో ఎన్నడూ లేని విధంగా భారతదేశ చరిత్రలోనే రూ.34,000 కోట్లు సంక్షేమం కోసం ఖర్చు పెడుతున్న ఈ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వంగా ముందుకుపోవడమనేది మా అటు వంటి దళితులకు, వెనుకబడిన కులాలకు ఆత్మస్థైర్యాన్ని కల్పిస్తున్నట్లుగా నేను భావిస్తున్నాను.

ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ నిధుల విషయంలో 2013-14 ఆర్థిక సంవత్సరానికి గాను గత ప్రభుత్వాలు ఎస్.సిలకు ఖర్చు పెట్టింది రూ.3,605 కోట్లు. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ప్రస్తుత ప్రభుత్వం ఖర్చు పెడుతున్నది రూ. 8089 కోట్లు. అదే విధంగా ఎస్.టిల కోసం 2013-14 ఆర్థిక సంవత్సరానికి గాను గత ప్రభుత్వం ఖర్చు పెట్టింది రూ.1,939 కోట్లు. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ప్రస్తుత ప్రభుత్వం ఖర్చు పెట్టింది రూ.5,035 కోట్లు. ఇప్పుడు నిజంగా ఎస్.సి, ఎస్.టిలకు ఆత్మస్థైర్యం పెరిగింది. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వంపైన విశ్వాసాన్ని వెల్లబుచ్చుతున్నారు. ఇదే రకంగా ప్రస్తుత ప్రభుత్వం గానీ భవిష్యత్తులో రాష్ట్రాన్ని పాలించే ఏ ప్రభుత్వమైనా ఈ దిశగా గనుక ఆలోచన చేసినట్లైతే కచ్చితంగా రాబోయే రోజులలో ఎస్.సి, ఎస్.టి, బి.సి, ఓ.సిలనే తారతమ్యాలు ఉండవు. అందరు కూడా చదువుపరంగా గానీ సామాజికపరంగా గానీ ఆర్థికంగా గానీ పరిపుష్టిచెంది సమానత్వం ఏర్పడటానికి అవకాశమున్నది. అన్ని ప్రభుత్వాలు ఈ రకంగా ఆలోచించాలని కోరుతున్నాను.

గతంలో ఏ ప్రభుత్వమైనా వారి మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలను మర్చిపోయి మళ్లీ కేవలం ఎన్నికల సందర్భంలో మాత్రమే వాటిని గుర్తుచేసుకునేవారు. ఒక ప్రజాప్రతినిధిగా నా నియోజకవర్గంలో నేను పర్యటిస్తున్న సందర్భంలో ప్రజలు మాట్లాడుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల అమలుకు సంబంధించి ఇప్పటివరకు 63 వేల కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొంది పెళ్లీడుకొచ్చిన అమ్మాయిలు గౌరవంగా పెళ్లి చేసుకొని అత్తారింటికి వెళుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారు వారి పిల్లల పెళ్లిళ్లు చేస్తూ ఈ ప్రభుత్వాన్ని చల్లగా దీవిస్తున్నారు. అమ్మాయికి పెళ్లి వయసు వచ్చిందంటే వారి తల్లిదండ్రులు పెళ్లి చేయడానికి ఎక్కడ అప్పు పుడుతుంది, ఏం చేయాలి లేదంటే ఆత్మహత్యలు చేసుకోవాలా అని ఆలోచన చేస్తున్న పరిస్థితులలో ఈ ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషిస్తూ మరీ ముఖ్యంగా ఎస్.సి, ఎస్.టి, మైనారిటీల గురించి ఆలోచించి మేనిఫెస్టోలో లేని ఈ బృహత్తరమైన పథకాన్ని అమలులోకి తీసుకరావడాన్ని మా అదృష్టంగా మేం భావిస్తున్నాము.

సంక్షేమం గురించి ఈ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతున్న సందర్భంలో సభలో పేదప్రజల సమస్యల గురించి చర్చించాలనుకొని మేమంతా గ్రామాలలో వివిధ సమస్యలున్నప్పటికీ మా నియోజకవార్గాలలో పర్యటించాల్సి ఉన్నప్పటికీ జరిగేటటువంటి శాసనసభలో వివిధ అంశాల గురించి చర్చించాలి, ప్రజా సమస్యల కోసం మనమంతా ఏకం కావాలని, కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో మేమంతా ఇక్కడ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సభకు ఇచ్చిన సందేశం, సూచన ఏమిటంటే కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి మన రాష్ట్ర ప్రజలు వివిధ రకాల ఇబ్బందులతో ఉన్నారు.

ఎన్నో ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. సాధించుకున్న కొత్త రాష్ట్రంలో ఎలాంటి ఆత్మహత్యలు ఉండొద్దు, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకోవాలని కోరిన సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు జానారెడ్డి గారు ఈరోజు సభలో లేరు.......

సమావేశాలు మొదలైనప్పటి నుంచి మేం గమనిస్తున్నాం. మేం కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులం కాబట్టి ఎవరేం మాట్లాడుకుంటున్నారు, ఏ రకంగా సభలో వ్యవహరించాలి, ప్రజల సమస్యలు ఏ రకంగా పరిష్కారం కావాలని ఆలోచిస్తున్న సందర్భంలో మీడియా సోదరులు బయట చెబుతున్న విషయమేమిటంటే ప్రతిపక్షాలు ఒకటే పనిగా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అన్ని పక్షాలు ఏకమై ప్రభుత్వంపైన దాడి చేసినట్లైతే సభలో ప్రజా సమస్యలు చర్చకు రావనే ఆలోచనతో వారు కుట్రపూరితంగా గత బుధవారం నుంచి వారు వ్యవహరించిన తీరు అర్థమవుతున్నది. 13వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారు రైతు ఆత్మహత్యల విషయంలో, రైతాంగాన్ని ఆదుకునే విషయంలో ప్రతిపక్షాలిచ్చే సూచనలు, సలహాలు విన్న తరువాత కచ్చితంగా రైతులను ఆదుకునే విధంగా, రైతులలో ఆత్మస్థైర్యం నింపే విధంగా ఏదో ఒక నిర్ణయం తీసుకుంటుందని మేం అనుకున్నాము. ఇప్పటికి కూడా మాకు అదే విశ్వాసమున్నది. కానీ ఈరోజు రాజకీయాల కోసమే రాజకీయాలు చేసేటటువంటి ప్రతిపక్షాలు తెలంగాణ ప్రజల సమస్యలు చర్చకు రాకుండా వారి రాజకీయ ఉనికి కోసం వారి పార్టీల మనుగడ కోసం వారు వ్యవహరించిన తీరు నిజంగా బాధాకరం.

ఈరోజు ఈ శాసనసభలో జరుపుకుంటున్న చర్చలను వీక్షిస్తున్న వారు రైతాంగానికి భరోసా నింపేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని చెప్పాల్సిన అవసరం ప్రతిపక్షసభ్యులకు ఉండేది. రైతుల సమస్యల గురించి చర్చించడం కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా బి.ఏ.సిలో మొదటి రోజు ప్రశ్నోత్తరాల సమయాన్ని సస్పెండ్ చేసి చర్చించాలని నిర్ణయం తీసుకుంటే ఒకపక్క అక్బరుద్దీన్ ఓవైసీ గారు సభ జరుగుతున్న సమయంలో వారిచ్చిన వాయిదా తీర్మానం గురించి పట్టుబట్టిన సందర్భంలో ప్రభుత్వం తప్పనిసరిగా వాయిదా తీర్మానాలను పరిగణలోనికి తీసుకుంటుందని సభాపతి గారు చెప్పారు. అంతే కాకుండా వారిచ్చిన వాయిదా తీర్మానంపైన మాట్లాడటానికి ఇంకొక రూపంలో అవకాశమిస్తాం కానీ శాసనసభ మొదటి రోజు మాత్రం వర్షాభావ పరిస్థితులు, కరవు గురించి చర్చించుకోవాల్సి ఉన్నదని చెబితే వారందరు కూడబలుక్కొని చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అన్ని ప్రతిపక్ష పార్టీలు ఏకమై సభను అపహాస్యం చేస్తూ ప్రజలను ఆందోళనకు గురిచేసే విధంగా వ్యవహరించిన తీరు నిజంగా బాధాకరం.

సంక్షేమం గురించి గతంలో మాజిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన వారు ఇప్పుడు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేలుగా ఉన్నారు. గతంలో వారు మంత్రులుగా పనిచేసిన సందర్భంలో వారికి ప్రాజెక్టుల గురించి గానీ పాలమూరు వలసల గురించి గానీ తెలంగాణ వెనుకబాటుతనం గురించి గానీ ఏ ఒక్కరోజు కూడా ఆలోచించని వారు సభలో గనుక చర్చ జరిగినట్లైతే టి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే అవకాశముంటుంది కాబట్టి ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని అడ్డుకోవాలంటే ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లోకి వెళ్లకుండా ఉండాలంటే సభకు అంతరాయం సృష్టించాలనే ఉద్దేశంతో గందరగోళం సృష్టించారు. మరీ ముఖ్యంగా గత పాలకులు ప్రాజెక్టుల నిర్మాణమంటే ఇరవై, ముప్పై సంవత్సరాలు పడుతుందనే భావనను కల్పించారు.

4.20 సా.

దానిని తొలిగించే విధంగా, ప్రాజెక్టుల నిర్మాణం యుద్ధప్రాతిపదికన జరగాలని, పారదర్శకంగా ఉండాలనే లక్ష్యంతో, ప్రజలకు అవసరమైనట్లుగా, ప్రజలకు నీరందించే సంకల్పంతో ప్రాజెక్టులను రీడిజైన్ చేస్తే బాగుంటుందనే సూచనతో చర్చను పెట్టిన సందర్భంలో ప్రపంచంలోనే గొప్ప ఆర్కిటెక్ట్‌గా పేరుగాంచిన మన ముఖ్యమంత్రి గారు చెప్పే మాటలను వినాలని ప్రజలందరూ కోరుకోవడం జరిగింది, గతంలో జరిగిన కుట్రలను తెలుసుకోవాలని, ఆ కుట్రలను చేధించాలని తెలంగాణ సమాజం ఏకం కావాలని ఆలోచించినప్పుడు, ఒక వేళ అదే కానీ జరిగినట్లైతే మా పార్టీల మనగడకే ప్రమాదం ఏర్పడుతుందని వాళ్లు భావించారు. ప్రాజెక్టుల రీడిజైనింగ్ గురించి చర్చను చేపడితే గతంలో జల యజ్ఞం ఏ విధంగా ధన యజ్ఞం లాగా మారిందని, కాంట్రాక్టర్ల జేబులు నింపడానికి గత పాలకులు చేసిన ప్రయత్నాలు, ఇప్పుడు ఈ ప్రభుత్వం పారదర్శకతతో ముందుకు పోతే ఖచ్చితంగా మేమంతా జైలు పాలయ్యే అవకాశం ఉందనే ఆలోచనతో ఈ రోజు సభను ఆటంకపరుస్తూ, ముఖ్యమంత్రి గారు మరియు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను చర్చకు రాకుండా చేస్తున్నారు. మేము కొత్తగా ఎన్నికైనప్పటికి, పేదరికం నుంచి ఉద్యమ సందర్భ నేపథ్యంలోకి వచ్చిన వాళ్లము. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యమ నాయకుడిగా ఉన్న సందర్భంలో రాష్ట్రం మొత్తాన్ని పర్యటించి రాష్ట్రంలో ఉన్న వివిధ సమస్యలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు ఒక రాష్ట్రం, ఒక దేశం బాగుపడాలంటే సంక్షేమ పథకాలు అమలు జరగాల్సి ఉందనే విషయం తెలియడం జరిగింది. సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలకు

అందినప్పుడే రాష్ట్రాలు బాగుపడుతాయి. ఆ తరువాత అభివృద్ధిపై దృష్టిని కేంద్రీకరించాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. సామాన్య ప్రజానీకం, మేము కూడా సంతోషపడుతున్న ఈ సందర్భంలో రాజకీయాలే లక్ష్యంగా ముందుకు పోతున్న **వాళ్లు** మిషన్ కాకతీయ, తెలంగాణ వాటర్ గ్రిడ్ వంటి పథకాల విషయాల్లో ప్రభుత్వం ఎడ్డెం అంటే వాళ్లు తెడ్డెం అనే విధంగా ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటమే ప్రతి పక్షాల పని అన్నట్లుగా వాళ్లు అధర్మంగా వ్యవహరిస్తున్నారు. గతంలో డి.కె. అరుణ గారు మంత్రిగా పనిచేసినప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాను వలసలు లేని జిల్లాగా మార్చాలని కోరుకుంటే, వారు కేవలం మంత్రి పదవుల కోసం ఏ ముఖ్యమంత్రి గారుంటే ఆ ముఖ్యమంత్రి గారికి దగ్గరగా ఉండటం, పదవులు పొందడం, డబ్బులు సంపాదించడం తప్పితే ప్రజల వలసలను నివారించే విషయంలో, ఆత్మహత్యలను అరికట్టే విషయంలో, పాలమూరు ప్రజల చిరకాల ఆకాంక్షైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల కోసం ఆరేడు కోట్ల రూపాయలను కూడా కేటాయించని వారు ఈ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు పోతుంటే ఆ ప్రాజెక్టుకు కాళ్లు అడ్డం పెడుతున్నారు. రాష్ట్రం విడిపోయి మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ సందర్భంలో చంద్రబాబు గారు విశ్వ ప్రయత్నాలు చేసి తెలంగాణను అడ్డుకునే ప్రయత్నాన్ని చేయడం జరిగింది. రాష్ట్రం కలిసి ఉంటే వాళ్లకి సుఖంగా ఉంటుందని, అదే దోపిడి పరంపరనూ కొనసాగించవచ్చని, ఆస్తులను కూడగట్టుకోవచ్చని, ఆర్థికంగా, రాజకీయంగా పరిపుష్టి కావడమే లక్ష్యంగా వాళ్లు పనిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ రోజున ఆత్మహత్యలు, పేదరికం లేని రాష్ట్రంగా ముందుకు పోవాలని ముఖ్యమంత్రి సంకల్పిస్తే, కేంద్ర ప్రభుత్వం అలయెన్స్‌గా ఉన్న చంద్రబాబు గారు పాలమూరు ఎత్తిపోతల పథకానికి అనుమతులు లేవనీ, అక్రమంగా ఆ ప్రాజెక్టుని కట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పడం జరిగింది. కానీ, దానిని తిప్పికొట్టే విధంగా మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ మొత్తం జెడ్పిటీసీలు, ఎమ్‌పిపిలు, ఎమ్మెల్యేలు, ఎంపిలంతా కూడా తెలుగుదేశం పార్టీకి మా జిల్లా సమస్యల గురించి, మా రైతాంగం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తీర్మానం చేసి తెలుగు దేశం పార్టీ ఈ ప్రాంతంలో ఇంకా బ్రతికున్నట్లైతే ప్రమాదం ఏర్పడుతుందనే ఆలోచనతో చర్చ పెట్టి తెలుగుదేశం పార్టీని సమావేశంలో మాట్లాడనీయకూడదని నిర్ణయించిన పక్షంలో కాంగ్రెస్ పార్టీకి తెలుగు దేశం నాయకులకు పదేపదే సపోర్టివ్‌గా నిలవడం జరిగింది. అదే విధానం ఇక్కడ కూడా పునరావృత్తం కావడం జరిగింది. చరిత్రలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ పార్టీ మరియు బీజేపి పార్టీలు ఏకం అయ్యాయి. పేదరికాన్ని నిర్మూలించాలని, పేద విద్యార్థులకు విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది. మహిళ,శిశు సంక్షేమ శాఖకు ప్రతి ఆర్థిక సంవత్సరం కేంద్రం నుంచి 16-17వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉండగా, ఈ ఆర్థిక సంవత్సరం తెలంగాణ ఐసిడిఎస్ శాఖకు కేంద్రం 8వేల కోట్ల రూపాయల కోతను విధించడం జరిగింది. అలాంటి కేంద్ర ప్రభుత్వం ఈ రోజు రైతు ఆత్మహత్యల గురించి మాట్లాడటం దొంగే దొంగ దొంగ అన్నట్లుగా స్పష్టంగా కనిపిస్తుంది. బిజెపి పార్టీ ఒకవైపున రైతు ఆత్మహత్యల గురించి మాట్లాడుతూ, మరోవైపు మున్సిపల్ కార్మికులను ఆదుకోవాలని వేషాలు వేసుకొని నిరసనలు తెలియజేస్తూ సభలోకి వచ్చి సభను గందరగోళానికి గురి చేస్తున్నారు. సభను పదేపదే గందరగోళానికి గురిచేస్తు సభను అడ్డుకున్న విధానాన్ని గమనించిన సభాపతి వారిని సస్పెండ్ చేయగా తెలుగుదేశం పార్టీ గజ్వేల్‌కు, కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్లి అక్కడ కపట ప్రేమను ఒలకబోస్తుంది. ఈ రకమైన ఆలోచన విధానంతో ఆ పార్టీలు పనిచేస్తే ప్రజలకు ఎటువంటి లాభం జరగదు. ఖచ్చితంగా ఈ ప్రభుత్వంపై, మా ముఖ్యమంత్రి గారిపై మాకు విశ్వాసం ఉన్నది. సంక్షేమ పథకాలతోబాటుగా ముఖ్యమంత్రి గారు కలలు కంటున్న పథకాలను ఖచ్చితంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మేము, ఈ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకు తింటున్నట్లుగా, గత పాలకులేమో బంగారు వాసాలతో ఇండ్లను కట్టించినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ రోజు ప్రభుత్వ పక్షాన మాట్లాడాలనేదే నా ఉద్దేశం కాదు. కానీ, ఈ రోజు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రజలకు ఆత్మ విశ్వాసం పెరిగింది. ఈ విధానాల వల్ల మాకు కొద్దో గొప్పో మేలు జరుగుతుందనే ధోరణితో పేదప్రజలు ముందుకు పోతున్నారు. దానికి సహకరించవలసిన ప్రతిపక్షాలు, ముఖ్యంగా డి.కె.అరుణ గారు గతంలో మంత్రిగా, సినిమాటోగ్రఫీ మంత్రిగా కూడా చేశారు. కనుక ఆమెకు సినిమాలు గుర్తు వస్తున్నాయి. ముఖ్య మంత్రి గారు ఆలోచిస్తున్నటువంటి రీ డిజైనింగ్ విషయంలో అందరికి స్పష్టత ఉండాలని, అందరి సలహాలు, సూచనలు సేకరించాలనే ఆలోచనతో గూగుల్ సర్చ్ ద్వారా సమాజంలోఏ రకమైన దోపిడీ జరిగింది, తెలంగాణ అణచివేతకు కారణం ఎవరు ? వారి డిజైన్‌లో కాంట్రాక్టర్లను పెంచిపోషించే లక్ష్యం ఉన్నదా ? లేదా ఈ ప్రాంతానికి సాగునీరు అందించే లక్ష్యం ఉన్నదా ? అనే విషయాలను తెలియపరచాలనే ఆలోచన తో ఉన్నాము. పెద్దలు జానా రెడ్డిగారు

మాట్లాడుతున్న సందర్భంలో రైతు రుణమాఫీ విషయంలో మీరు ఇచ్చే నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు సేకరిస్తామని, కానీ మీరు మాకు సహకరించాలని కోరినప్పుడు ఆ చర్చను పక్కదోవ పట్టించే విధంగా, చర్చ ముగిసిన తరువాత మొదలు పెట్టిన డ్రామ సినిమాల వైపు మళ్లిస్తున్నారు. ఈరోజు తెలంగాణ సమాజం సినిమాల గురించి ఆలోచనను చేయడం లేదు. తెలంగాణ ప్రాంతం వలసలు లేని, ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా భారతదేశంలో,

4.30 సా. హైదరాబాదును ప్రపంచంలోనే విశ్వ నగరంగా, తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామి రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న విషయం అందరికీ అర్థమవుతోంది. ప్రభుత్వం చేపట్టిన అన్ని విషయాలను ప్రజలు గమనిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికల మ్యానిఫెస్టోలో లేనటువంటి కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారఖ్ వంటి కార్యక్రమాలు చేపట్టి దళిత యువత ఆత్మహత్యలను ఆపడం జరిగింది. దళిత పక్షపాత ప్రభుత్వంగా, దళిత పక్షపాత ముఖ్యమంత్రిగా వారికి పేరు వచ్చింది.

మరొక భారమైన బాధ్యతను ముఖ్యమంత్రి గారి మీద పెట్టదలుచుకున్నాను. పేదల పక్షపాత ప్రభుత్వంగా వచ్చిన పేరును కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారఖ్ వంటి కార్యక్రమాలకు మేము వెళ్లినప్పుడు మిగతా వర్గాలకు చెందిన వారు కూడా అక్కడికి రావడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఎస్.సి., ఎస్.టి లకే కాకుండా కుల మతాలకు అతీతంగా మిగిలిన వర్గాలకు చెందిన పేదలను కూడా దృష్టిలో పెట్టుకుని వారికి కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరింప చేసే విధంగా చొరవ తీసుకున్నట్లైతే నూటికి నూరు శాతం ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి పేద ప్రజల దీవెనలు దక్కే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఆ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందని విశ్వసిస్తున్నాను.

గౌడ సంఘాన్ని ఈ ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుందో ఆ దిశలో గొల్ల కురుమల విషయంలో కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది. నా నియోజక వర్గంలో చాలా మంది యాదవులు, కురుమ గొల్లలు వారి జీవాలను అడవుల్లోకి తీసుకుని పోయిన సందర్భాల్లో పాము కాటు, తేలు కాటు లేక ఇతర జంతువుల దాడిలో మరణిస్తున్న కుటుంబాలను ఆదుకునే విధంగా వారికి కూడా రూ.5లక్షల పరిహారం అందే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని కోరుతున్నాను.

చివరగా సాంఘీక సంక్షేమ హాస్టల్‌నుండి చదివి వచ్చిన వాడిగా ముఖ్యంగా నా అచ్చంపేట నియోజక వర్గ ప్రజల దీవెనలతో నేను శాసన సభలో అడుగు పెట్టడం జరిగింది. ఏ పేదరిక నిర్మూలన కొరకైతే నేను ఆలోచించడం జరిగిందో, ముఖ్యమంత్రి గారు ఏ విధంగా కలలు కంటున్నారో ఆ కలలు సాకారం అవ్వడానికి ఇది ఒక నిదర్శనంగా చెప్పడానికి నా అదృష్టంగా నేను భావిస్తున్నాను. సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో గాని, మిడ్ డే మీల్స్‌లో గాని ఎంత బరువైనా గౌరవ ఆర్థిక శాఖా మంత్రి గారు, పౌర సరఫరాల శాఖా మంత్రి గారు ముఖ్యమంత్రి గారిని కలిసి మాట్లాడగానే వారు ఒప్పుకుని విద్యార్థుల కడుపులు గోకుతుంటే చదవడం కష్టమవుతుంది, కడుపు నిండా తిండి ఉంటేనే పిల్లలు చదువుకోడానికి అవకాశం ఉంటుందని ఎంతో ఉదారంగా సన్న బియ్యం పథకాన్ని అమలులోకి తీసుకొచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిది. అటువంటి నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వమంటే భారత దేశానికి ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి మార్పు సమాజంలో వచ్చినప్పుడే పేదరికం నిర్మూలించబడుతుంది. పేదరికంలో ఉన్న విద్యార్థులు, సమాజం అన్ని విధాలుగా బాగు పడడానికి అవకాశం ఉంటుంది.

ప్రభుత్వం సన్న బియ్యం విషయంలో ఏ విధంగా అమలు చేస్తుందో అదే విధంగా బీసిలలోను, అగ్ర కులాలుగా చెప్పబడుతున్న వారిలో కూడా పేద వారు ఉన్నారు. కాబట్టి, కళ్యాణ లక్ష్మి పథకాన్ని వారికి వర్తింపచేయాలని కోరుకుంటున్నాను. అదే విధంగా గొల్ల కురుమల విషయంలో కూడా ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లైతే నూటికి నూరు శాతం ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాశాన్ని కొనసాగిస్తారని కోరుకుంటూ దళిత శాసన సభ్యునిగా సంక్షేమ పథకాల మీద శాసన సభలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కొప్పుల ఈశ్వర్ (ధర్మపురి): అధ్యక్షా, ఎంతో కష్టపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. అంతే ఇష్టంతో ప్రజలు ఉద్యమాన్ని నడిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకులు కేసీఆర్ గారు ఉన్న పార్టీకి ప్రజలు ప్రభుత్వాన్ని పట్టం కట్టడం జరిగింది. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి పరుచుకుని 'రీబిల్ట్ తెలంగాణ ఎచీవ్ బంగారు తెలంగాణ' అనే గొప్ప లక్ష్యంతో ఆధునిక అభివృద్ధి నమూనాలతో అనేక సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను రూపకల్పన చేసుకుంటూ అన్ని రంగాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతోంది. సంక్షేమం అంటే కేవలం కొన్ని పెన్షన్‌లు ఇచ్చుకోవడమో లేదా ఒక కార్యక్రమాన్ని అమలు చేయడమో కాదు. ఒక రాష్ట్రంలో ఉన్న ప్రతి రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసినప్పుడే, సమగ్రంగా అభివృద్ధి జరిగినప్పుడే సంక్షేమంగా భావిస్తాము. సంక్షేమం అంటే పారిశ్రామిక విధానాన్ని, పరిశ్రమలను, ఉద్యోగ వ్యవస్థను అన్నింటినీ సంపూర్ణంగా అభివృద్ధి

పరుచుకుని ప్రజలందరికీ సమాన పద్ధతిలో జీవించే పరిస్థితి కల్పించిన నాడే సంక్షేమ రంగం అభివృద్ధి చెందినట్లుగా మనం భావిస్తాము.

గత ప్రభుత్వాలు అవలంభించినటువంటి, అనుసరించినటువంటి విధానాలను చూస్తే ఎవరి కోసం, ఎందు కోసం పని చేశాయో స్పష్టంగా కనపడుతోంది. నిన్న కాకమొన్న ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి, వారి జీత బత్యాలకు సంబంధించి ప్రభుత్వాల చుట్టూ, నాయకుల చుట్టూ అనేక సార్లు విన్నవించుకున్నప్పటికీ, పోరాటాలు, ధర్నాలు, రాస్తారోకోలు చేసినప్పటికీ పట్టించుకునే పాపాన పోలేదు.

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత అన్ని రంగాల్లో ఉన్న ఉద్యోగులను, కార్మికులను కాపాడుకునే బాధ్యత ఈ ప్రభుత్వం చేపట్టింది. ప్రభుత్వ ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రసాధనలో వారి పాత్ర ఉంది కాబట్టి తప్పకుండా వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో వారు కోరిన విధంగా 36శాతం ఉన్న పిట్‌మెంట్‌ను గౌరవ ముఖ్యమంత్రి గారు 43శాతానికి పెంచి ఉద్యోగులకు సంతృపికరమైనటువంటి జీతభత్యాలను అందించారు. ప్రభుత్వ ఉద్యోగులు క్షేమంగా ఉంటే ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు తప్పకుండా అమలు చేస్తారని, ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందిస్తారని తద్వారా ప్రజా సంక్షేమం గొప్పగా విలసిల్లుతుందనే ఉద్దేశంతో ఇటువంటి చక్కటి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. దానికి సంబంధించి ప్రభుత్వం మీద పడుతున్న భారం కూడా లెక్క చేయకుండా 9నెలల అరియర్స్ కూడా చెల్లించింది.

ప్రభుత్వ ఉద్యోగుల గురించి గతంలో ఉన్న ఏ ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసిన మరు క్షణం నుండి ఈ రాష్ట్రసంక్షేమాన్ని భుజాన ఎత్తుకుని అన్ని కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులకు, జర్నలిస్ట్‌లకు సంబందించి వారు ఆరోగ్యంగా ఉండాలని హెల్త్ కార్డులు కూడా మంజూరు చేసింది. ఈ 15నెలల కాలంలోనే అనేక నిర్ణయాలు తీసుకునే సందర్భాలు ఉన్నాయి.

4.40 సా. శ్రీ కొప్పుల ఈశ్వర్ ః-కంః అధ్యక్షా, గతంలో ఆర్.టి.సి. 56వేల మంది కార్మికులను కలిగి ఉన్న పెద్దసంస్థ. లక్షలాది మంది ప్రజలను సౌకర్యవంతంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్న సంస్థకు ఆర్థిక పరిపుష్టి కలిగించి సంస్థను కాపాడుకుందామనే ఆలోచనను గత ప్రభుత్వాలు ఎన్నడూ కూడా చేయలేదు. అందులో పనిచేస్తున్న కార్మికుల కష్టసుఖాలను పట్టించుకొని కార్మిక వర్గాన్ని, ఈ సంస్థను కాపాడాలనే మంచి ఆలోచనను గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయలేదు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్.టి.సి. కార్మికులకు 44శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి, వారి వేతనాలను పెంచి కార్మికులకు ప్రోత్సాహాన్నిచ్చి ప్రభుత్వ రంగసంస్థ అయిన ఆర్.టి.సి.ని కాపాడుకోవడం కోసం ఆరోజు ఉన్న రూ.253 కోట్లు బకాయిలు చెల్లించి, కొత్త బస్సుల కొనుగోలు చేయడం కోసం రూ. 150 కోట్లు ఏర్పాటు చేశారు.

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సింగరేణి కార్మికులకు తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వడం జరిగింది. సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్న సంస్థలను, ఆ సంస్థల కార్మికులను కూడా కాపాడుకునే ఒక గొప్ప ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోవడం జరుగుతోంది. సింగరేణి సంస్థలో సమ్మెలు లేకుండా, గొడవ జరుగకుండా గతంలో ఏ సమస్య పరిష్కారం అయ్యేది కాదు. సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతానికే తలమానికంగా ఉన్న సంస్థ. ప్రభుత్వం వచ్చిన వెంటనే వీరిని కాపాడుకోవాలనే ఉద్దేశంతో అత్యంత శ్రద్ధ వహించి 3100 డిపెండెంట్ ఉద్యోగాలను వెంటనే క్లియర్ చేయడం జరిగింది. 2000 పర్మినెంట్ ఉద్యోగాలను భర్తీ చేయడం కోసం పూర్తి ఏర్పాటు చేయడం జరిగింది. వాళ్లకి లాభాల్లో వాటా ఇవ్వాలనే ఉద్దేశంతో 2014 సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం వచ్చిన వెంటనే 20శాతం వాటా ప్రకటించి 83.65 కోట్ల రూపాయలను కార్మిక వర్గానికి పంచి ఇచ్చే గొప్ప నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. అదే విధంగా 2015 సంవత్సరంలో కూడా 21శాతం లాభాల వాటా రూ.103.11కోట్లు కార్మికులకు అందచేసి వారికి పూర్తి సంతృప్తిని ఇచ్చే విధంగా ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. సింగరేణి సంస్థలో అనేకసార్లు వృత్తి పన్ను రద్దు చేయాలని అనేక పోరాటాలు జరిగినప్పటికీ ఆనాడు వాళ్లని పట్టించుకున్న పాపాన పోలేదు. ముఖ్య మంత్రి గారు రూ. 175కోట్లు బకాయిలు రద్దు చేసి ఈ సంస్థకు సంబంధించిన అనేక మేలు చేసే కార్యక్రమాలను నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ఒక పూర్వ సింగరేణి ఉద్యోగిగా ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల పట్ల నేను గర్వపడుతున్నాను. సింగరేణి సంస్థ కార్మికులు తెలంగాణ ప్రభుత్వాన్ని మరియు గౌరవ ముఖ్య మంత్రి గారిని ఎంతో ఆధరంగా చూస్తున్న టువంటి సందర్భం ఈ రోజు సింగరేణి సంస్థలో ఉంది.

విద్యుత్ ఉద్యోగుల యొక్క జీతభత్యాలను పెంచాలని ఆరోజు కేవలం 27.5శాతంగా ఉన్న ఫిట్‌మెంట్‌ను ఈ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే నిర్ణయం తీసుకుని 30శాతంకు పెంచారు. అంతకు మునుపు ఆంధ్ర ప్రదేశ్‌లో 27.5శాతం ఉన్న పెంచిన ఫిట్‌మెంట్‌ను అక్కడ ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి గారు

30శాతం ఇచ్చారని ఆంధ్రా ఉద్యోగులు ఆ ప్రభుత్వానికి గుర్తు చేస్తే అక్కడ కూడా 30 శాతం ఫిట్‌మెంట్‌ని ఇచ్చారు. ఆంధ్రలోని విద్యుత్ ఉద్యోగులందరూ తెలంగాణ ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలిపిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. ఇటువంటి చక్కటి నిర్ణయాలతో, మంచి కార్యక్రమాలతో సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ముందుకు తీసుకు పోతున్న సందర్భం.

తెలంగాణ రాష్ట్రంలో మహిళ, శిశు సంక్షేమానికి సంబంధించి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ఈ ప్రభుత్వం ముందుకు పోవడం జరుగుతోంది. లక్షలాది మంది తల్లులకు, పిల్లలకు సేవ చేస్తున్న వారికి తప్పనిసరిగా మేలు చేయాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆనాడు రూ.4,200గా ఉన్న జీతాన్ని, రూ.7,000లకు, అదే విధంగా వర్కర్లకు రూ.2,450లు ఉన్న జీతాన్ని రూ.4,500లకు పెంచి వాళ్లకు ప్రోత్సాహం కలిగించడం జరిగింది. ఈ విధంగా ప్రభుత్వం చక్కటి కార్యక్రమాలను చేపడుతూ ముందుకు పోతున్న తరుణంలో ఈ ప్రభుతం ఏ కార్యక్రమాలు చేపట్టనట్టుగా మాట్లాడుతూంటే ఆశ్చర్యం వేస్తోంది.

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 80 శాతానికి పైగా ఉన్న ఎస్.సి., ఎస్.టి, బి.సి., మైనర్టీ వర్గాల వారు వలసపాలకుల వంచనకు 60 సంవత్సరాలుగా గురి అయ్యారు. రాష్ట్రం ఏర్పడగానే ఈ వర్గాల యొక్క జీవితాల్లోవెలుగులు నింపడమే తక్షణ కర్తవ్యంగా భావించి మన గౌరవ ముఖ్య మంత్రి గారు ఎస్.సి., ఎస్.టి, బి.సి., మైనర్టీ వర్గాలు అభ్యున్నతి సాధిస్తే మనం తలపెట్టిన బంగారు తెలంగాణ సాధ్యం అవుతుందన్న ఉద్దేశంతో భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు కాని విధంగా ఈ యొక్క సంక్షేమ కార్యక్రమాల కోసం బడ్జెట్‌లో రూ.33వేల కోట్లు కేటాయించి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న పద్ధతులను తెలంగాణ రాష్ట్రంలో చూస్తున్నాము. దళితులను ఎప్పుడూ ఓట్ల కోసమే తప్పా, దళితులు నిజంగా బాగుపడాలని, వాళ్లని ఆర్థికంగా ఆదుకోవాలని ఏనాడు ఎవరూ కూడా ఆలోచించనటువంటి తరుణంలో, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత భూమిలేని నిరుపేద మూడు ఎకరాల భూమి ఇవ్వాలనేది ఒక గొప్ప ఆలోచన, లక్ష్యం. గతంలో ఒక ఎకరం భూమి ఇవ్వాలని ఆలోచన చేశారు. కానీ మూడు ఎకరాలు ఎందుకుండాలంటే ఒక కుటుంబం మంచి స్థితిలో ఉండాలంటే, వ్యవసాయానికి సంబంధించిన ఇతర అవసరాలు సమకూర్చుకోవాలనే ఉద్దేశంతో కనీసం మూడు ఎకరాలు భూమి ఉండాలని ఎన్నికల ముందే మ్యానిఫెస్టోలో పెట్టి దాన్ని తప్పకుండా అమలు చేస్తామనే మంచి ఉద్దేశంతో ఈ ప్రభుత్వం అధికారంలో అనేక మంది పేదలకు దాదాపు 94.45రూపాయల కోట్ల వ్యయంతో 959 మంది కుటుంబాలకు 2,524 ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగింది. గత బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయలు పెట్టి అందుబాటులోకి వచ్చిన భూమిని కొనుగోలు చేసి కార్యక్రమాన్ని నిరంతరంగా, చేపట్టింది. గత ప్రభుత్వాలు కూడా మేము భూ పంపిణీ చేశాయని చెప్పుకుంటున్నారు. కానీ, వారు చేసిన భూ పంపిణీలో ఇప్పటికీ కూడా క్లారిటీ లేదు. ఒక దగ్గర భూమి ఇస్తే వాటికి పట్టా పుస్తకాలు ఉండవు, మరికొన్ని చోట్ల భూమి ఇచ్చినప్పటికి దాని పొజిషన్‌ను చూపించరు. కొన్నింట్లో గుట్టలు, రాళ్లు ఉంటాయి. అది వ్యవసాయానికి పనికి రాదు. కనీసం ఇప్పటికి ఎవరికి భూమి ఇచ్చారో, ఎంత మంది వ్యవసాయం చేసుకుంటున్నారో, ఇచ్చిన భూమితో ఎంత మంది బాగుపడ్డారు అన్న కనీస సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేయనటువంటి దుస్థితిని మనం చూశాము. కనుక దీనిని అధిగమించడం కోసం ప్రభుత్వం చేస్తున్న ఒక చక్కటి కార్యక్రమమే ఈ భూ పంపిణీ కార్యక్రమం. కేవలం భూమి ఇచ్చి చేతులు దులుపుకోవాలని కాకుండా వారికి సంవత్సరానికి సరిపడు మొత్తం పెట్టుబడిని సమకూర్చి పూర్తిగా నూటికి నూరు పాళ్లు సబ్సిడీ ద్వారా భూ పంపిణీ కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపడుతోంది.

మన రాష్ట్రంలో మంచి పారిశ్రామిక విధానాన్ని అమలు చేయాలని పారిశ్రామికంగా ఈ రాష్ట్రాన్ని దేశంలోనే ఒక మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేటటువంటి గొప్ప లక్ష్యంతో మన ముఖ్య మంత్రి గారు ప్రయత్నం చేయడం జరుగుతోంది. దీనిలో భాగంగానే చైనాలోని డాలియన్ నగరంలో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు ముఖ్య మంత్రి గారు వెళ్లి, చైనా దేశంలో ఉన్న అనేక మంది పారిశ్రామికవేత్తలతో సమావేశాలు నిర్వహించి, మన రాష్ట్రంలో ఉన్న వాతావరణ పరిస్థితులు, అవకాశాలను తెలియజేస్తూ, ఇక్కడ పెట్టుబడులను, పరిశ్రమలు పెట్టేవిధంగా వారిని పూర్తిగా కన్విన్స్ చేసి గొప్ప ప్రయత్నం జరిగింది.

4.50 సా. పరిశ్రమలు రావాలని ఒక గొప్ప ప్రయత్నం జరిగింది. గతంలో ఏ ముఖ్యమంత్రి హయాంలో కూడా ఒక రాష్ట్రం కోసం ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నటువంటి పరిస్థితిని మనం చూడలేదు. నేను ఉద్యోగిగా ఉన్నప్పుడు చైనా దేశం చూడాలనే ఆశ ఉండేది. కానీ, గౌరవ ముఖ్యమంత్రితో నేను చైనా పర్యటనకు వెళ్లాను. అందుకు నాకు చాలా గర్వంగా ఉంది. ఈ చైనా టూర్‌లో 16మంది డెలిగేట్స్ ఉంటే అందులో నేను గౌరవ శాసనసభ్యులు గువ్వల బాలరాజు ఉన్నాము. అదే విధంగా దళిత పారిశ్రామిక వేత్తలను

ప్రోత్సహించే విధంగా వారికి 80 నుంచి 90 శాతం సబ్సిడి సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెట్టి కేవలం రెండు వారాలలోనే వాళ్లకు పర్మిషన్‌ను ఇప్పించి ప్రత్యేక శిక్షణ ద్వారా వాళ్లను ముందుకు తీసుకు వెళ్లాలనే ఉద్దేశంతో వాళ్లు పెట్టే పరిశ్రమను బట్టి వాళ్లకు కావలసినటువంటి భూమిని కూడా ముందే కేటాయించి పూర్తిగా పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనే ఒక గొప్ప లక్ష్యంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది. అదే విధంగా గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా తెలంగాణ ప్రభుత్వం దళిత బిడ్డల ఖ్యాతి కోసం విశ్వ విఖ్యాతం చేయాలని భావిస్తూ అందుకే అంబేద్కర్ ప్రవాసవిద్య ఏదైతే ఉందో దానికి ఎడ్యుకేషన్ ఫండ్ ఏర్పాటు చేసి విదేశాలలో చదివే దళితులకు రూ.10లక్షలు అందజేస్తూ, అదే విధంగా మైనారిటీలకు కూడా ఈ సౌకర్యాన్ని కల్పిస్తూ ఈ ప్రభుత్వం దళితుల పట్ల సంక్షేమం పట్ల ఇంత గొప్పగా ముందుకు పోతుంది. వితంతువులు, వృద్ధులు వీరందరూ కూడా ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు పించన్‌ను పెంచారు. ముఖ్యమంత్రిగారు ఎన్నికల సమయంలో వారికి పించన్ పెంచుతామని మాట ఇచ్చారు. దానిని ఇప్పుడు పూర్తిగా నూటికి నూరు శాతం అవలంభిస్తున్నారు. బి.డి. కార్మికులకు సంబంధించి గతంలో నిజామాబాద్, కరీంనగర్, మెదక్ మొదలగు జిల్లాల కార్మికులు బ్రతుకలేక గల్ఫ్ దేశాలకు పోయి ఇబ్బంది పడి అక్కడే చనిపోయిన వారు లక్షల సంఖ్యలో ఉన్న సందర్భంలో కనీసం వాళ్లకు జీవన భృతి ఉండాలని, వాళ్లు కేవలం బీడీలపైననే బ్రతుకలేరని చెప్పి వాళ్లకు రూ.1000లు భృతి ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. గతంలో వచ్చిన ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రులు కానీ, ఈ విధంగా ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. ఈ రోజు చేస్తున్న వారిని అభినందించకపోగా దానిని ఎక్కిరించే పద్ధతులలో మాట్లాడటం మంచి పద్ధతి కాదు. అదే విధంగా రైతుల ఆత్మహత్యలకు సంబంధించి సభ 23తారీఖు ప్రారంభంకాగానే బి.ఏ.సిలో మాట్లాడుకున్న విధంగా ప్రశ్నోత్తరాల సమయంను కూడా పోస్ట్‌పోన్ చేసి, రెండు రోజులు రైతుల ఆత్మహత్యలు గురించి చర్చిద్దాము. అవసరమనుకుంటే మరొక రోజు కూడా పొడగిద్దామని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్న తర్వాత దాదాపు రెండు రోజులు సభలో చర్చ జరిగి వారి అభిప్రాయాలు చెప్పిన తర్వాత దానికి సంబంధించినటువంటి పూర్తి వివరాలతో గౌరవ ముఖ్యమంత్రిగారు రెండు రెండున్నర గంటల పాటు రిప్లైలో సరైన సమాధానం చెప్పారు. ప్రతిపక్షం వారు కోరేది ఒక్కటే రైతులకు సంబంధించినటువంటి రుణమాఫీ ఒక్కటే సారి మాఫీ చేయాలని కోరారు. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో రైతులకు బాసటగా ఉండాలనే ఉద్దేశంతో వాళ్లకు తక్షణంగా మనం సహకరించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు దఫాల వారిగా రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే రూ.8336కోట్ల రుణాన్ని మాఫీ చేయడం జరిగింది. మిగిలినటువంటి రుణాన్ని ఒకేసారి మాఫీ చేయడానికి మార్గాన్ని అన్వేషిస్తున్నాము. ప్రతిపక్షంవారు సభలో మాట్లాడటానికి ఏమీ లేదు. కానీ, ఏదో రాద్ధాంతం చేయాలనే ఉద్దేశంతో ఈ రోజు టిడిపి, కాంగ్రెస్, బిజెపివంటి మిగిలిన పార్టీలన్నీ కూడా ఏకమై సభను జరగనివ్వకూడదనే ఉద్దేశంతో ఈ సభలో గందరగోళం సృష్టించాలనే విధానం మంచిది కాదు. ఎందుకంటే ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకున్నటువంటి ప్రతి నిర్ణయాన్ని కూడా ప్రజలు తప్పకుండా గమనిస్తున్నారు. ఈ రోజు ముఖ్యమంత్రిగారు చర్చలో ఒక మాట చెప్పారు. ఇది సమిష్టి బాధ్యత. ప్రభుత్వంలో ఒకసారి ఒక పార్టీ వాళ్లు ఉంటారు. మరొకసారి ఇంకో పార్టీ వాళ్లు ఉంటారు. ఇప్పుడు జరుగుతున్నటువంటి రైతుల ఆత్మహత్యలు కావచ్చు, కరువులు కావచ్చు, వీటన్నింటిని కూడా సమగ్రంగా మనం ఆలోచించి ఎదుర్కొని వాటిని నివారించడం కోసం ప్రయత్నం చేద్దాము. దానికి మీ అందరూ కూడా సహకరించాలని ముఖ్యమంత్రిగారు పదేపదే విజ్ఞప్తి చేసినా కూడా దానిని ప్రతిపక్షం వారు ఏ మాత్రం పట్టించుకోకుండా ఈ రోజు రాద్ధాంతం చేస్తున్నారు. అసలు సభను జరగనివ్వమని అంటున్నారు. ఎందుకు జరగనివ్వరు? కారణం ఏమిటి? మీరు బయటనే అన్ని మాట్లాడుకొని ఖచ్చితంగా సస్పెండ్ చేయించుకుందమనే ఉద్దేశంతో వచ్చారు. వీళ్లు గతంలో బాగా కార్యక్రమాలు చేసినట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఇది సరైన విధానం కాదు. ఈ విషయాలన్నింటిని ప్రజలు తప్పకుండా గమనిస్తున్నారు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో చెప్పినటువంటి మాటకు కట్టుబడి ప్రతి అంశాన్ని కూడా అమలు చేసుకుంటూ రానున్నటువంటి కాలంలో ఈ రాష్ట్రాన్ని ఒక మోడల్ రాష్ట్రానిగా అన్ని రంగాలలో కూడా గొప్పగా అభివృద్ధి చేస్తూ ముందుకుపోవడం కోసం కంకణబద్ధులై ముఖ్యమంత్రిగారు ఉన్నారనేటువంటి విషయాన్ని కూడా గమనించాలి. అదే విధంగా చివరగా కల్యాణలక్ష్మి స్కీమ్ చాలా గొప్ప స్కీమ్. దాని గురించి ఇప్పటికే మా సోదరుడు గువ్వాల బాలరాజు చెప్పడం జరిగింది. ఈ స్కీమ్ ద్వారా 63వేల మంది కుటుంబాలకు లబ్ది జరగడం చాలా సంతోషం.

5.00 సా. ఈ స్కీమ్ ద్వారా 63 వేల మంది కుటుంబాలకు లబ్ధి జరగడం చాలా సంతోషం. ఒక సందర్భంగా ముఖ్యమంత్రిగారు చెప్పారు కొన్ని కుటుంబాలు రూ.51 వేలలో పెండ్లి

చేసుకునే కుటుంబాలున్నాయన్నారు. నిజంగా వారికి ఈ పథకం ఎంత ఆసరాగా ఉంది. ఒక ఆడపిల్ల పెండ్లి కాకుండా ఇంట్లో ఉంటే గుండె మీద బరువుగా కుంపటిగా భావించి ఎలా పెండ్లి అవుతుందోననే కుటుంబాలను చక్కటి కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలే కాదు. ఎన్నికలలో వాగ్దానం చేయలేని. కార్యక్రమాన్ని అమలు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. ఈ కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమం . దీని ద్వారా చాలమంది సంతోష పడుతున్నారు. ప్రజల నుండి వస్తున్న విజ్ఞప్తి ఏమిటంటే ఈ పథకం మైనారిటీలకు, సిక్కులకు, ఎస్‌సిలకు, ఎస్‌టిలకు అమలు చేస్తున్నాము. బిసి వర్గాలు, కొంత మంది పేదవారికి కూడా అమలు చేస్తే బాగుంటుందని వారికి కూడా ఆసరా అవుతుందని అభిప్రాయం ఉంది. దాని గురించి తప్పకుండా ఆలోచించమని, అమలు చేసే ప్రయత్నం చేయమని గౌరవ ముఖ్యమంత్రి గారిని వేడుకుంటున్నాను. దీనిని తప్పకుండా పరిశీలిస్తారని, ఈ సదవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, before I start my speech on SC, ST, BC and Minorities Welfare, I would like to convey my heartfelt condolences to the family members of the victims of the accident that happened in Nalgonda district today where we have lost so many lives. I pray to the Almighty Allah to give a speedy recovery to all the persons who are injured in that accident.

صاحب! آج یہ SC, ST, BC and Minorities Welfare پر جب ہم بات کرتے ہیں تو ہم کو بے حد مسرت اور خوشی ہوتی ہے، اور میں چیف منسٹر صاحب کو مبارکبادی بھی دیتا ہوں کہ ریاست تلنگانہ کے بجٹ میں 1,105 کروڑ روپے اقلیتوں کے لئے allocate کئے گئے۔ آج ہم کئی ریاستوں کو جاتے ہیں، اور بالخصوص میں مہاراشٹرا، بہار وغیرہ بھی گیا ہوں، اور جا کر وہاں کی پسماندگی کو دیکھا ہوں، اور دیکھ کر حیرت بھی ہوتی ہے ان کی پسماندگی پر تو مجھے مسرت بھی ہوتی ہے کہ ریاست تلنگانہ میں آج 1,000 سے زائد کروڑ روپے allocate کئے گئے ہیں اقلیتوں کی فلاح و بہبود کے لئے، ان کے روزگار کے لئے اور ان کی تعلیم کے لئے، اور ان کی ترقی اور خوشحالی کے لئے۔ یہ اپنے آپ میں ایک بہت بڑی کامیابی ہے جو ہم ہمارے ساتھ، ہماری ریاست کے ساتھ ہندوستان کے کونہ کونہ میں لے جاتے ہیں، پہنچاتے ہیں اور بتاتے ہیں۔ لیکن اس کے ساتھ ہی ساتھ ایک اور چیز کے لئے میں ریاستی حکومت اور بالخصوص چیف منسٹر صاحب کو مبارکباد دوں گا کہ مجلس اتحاد المسلمین کا ایک دیرینہ مطالبہ تھا، ہم چاہتے تھے کہ شادی مبارک اسکیم کا آغاز کیا جائے جس کے ذریعہ وہ غریب، بے بس والدین جو اپنی بچیوں کی شادیوں کے لئے پریشان ہوتے ہیں، در در کی ٹھوکریں کھاتے ہیں، قرضداروں سے قرض لینے پر مجبور ہوتے ہیں، ان کی مدد کے لئے حکومت نے فیصلہ کیا اور شادی مبارک اسکیم کا آغاز کیا، اور اس اسکیم کے آغاز کا نتیجہ یہ ہوا کہ 25,000 سے زائد لڑکیوں نے اس اسکیم سے فائدہ اٹھایا اور اپنی زندگی کے سفر کا آغاز بغیر کسی قرض کے بلکہ ریاستی حکومت کی مدد کے ساتھ شروع کیا۔ اور یہ ایسا پروگرام ہے جو ہندوستان کی کسی بھی ریاست میں نہیں ہے صرف ریاست تلنگانہ میں یہ اسکیم چل رہی ہے۔ اور ہم اقلیتوں کے اور بھی دوسرے مسائل ہیں، 1,000 کروڑ روپے تو دے گئے، لیکن ایک یہ بات بھی ضرور ہے جس پر ہم کو اور ریاستی حکومت کو توجہ دینی ہوگی، اور وہ یہ ہے کہ 1,000 کروڑ کو صرف کرنے کے لئے آج محکمہ اقلیتی بہبود میں عملہ نہیں ہے، اسٹاف نہیں ہے کہ اگر 1,000 کروڑ خرچ کرنے کی حکومت کی نیت ہے، اور وہ چاہتی ہے کہ 1,000 کروڑ روپے خرچ ہوں تو اس کو خرچ کرنے کے لئے اسٹاف دستیاب نہیں ہے۔ اور میں امید کرتا ہوں کہ حکومت اس پر خاص توجہ دے گی اور اسٹاف کو مہیا کروائے گی، اور یہ بات بھی میں ضرور کہوں گا چاہے گوپال سنگھ کمیشن کی رپورٹ ہو، رنگاناتھ مشرا ہو یا سچر کمیٹی ہو یا پھر اب جو کنڈو کمیٹی کی رپورٹ آئی، ہر رپورٹ نے اس بات کو بار بار ثابت کیا اعداد و شمار کے ساتھ کہ سب سے زیادہ، ایس سیز اور ایس ٹیز سے بھی زیادہ کوئی پسماندہ ہے، پچھڑا ہوا ہے، زندگی کے ہر شعبہ میں پیچھے ہے تو وہ مسلمان ہے۔ اور ریاستی حکومت نے بھی اس بات کو تسلیم کیا، لیکن ہم بار بار ایک ہی بات آپ سے کہتے ہیں چیف منسٹر صاحب، اور آج میں پھر اسی بات کو دہراتا ہوں کہ جو جو مراعات، جو جو benefits، جو جو سہولتیں ایس سیز اور ایس ٹیز کو دئے گئے ہیں، چاہے وہ روزگار میں ہوں، چاہے وہ تعلیم میں ہوں یا جس کسی چیز میں ہوں، وہی طرز کی سہولتیں اگر آپ مسلم اقلیتوں اور ساری اقلیتوں کو دیں گے تو میں سمجھوں گا کہ صحیح انصاف ہوگا، مسلمانوں کی پسماندگی کے ساتھ ایک انصاف ہوگا، ان کے پچھڑے پن کے ساتھ ایک انصاف ہوگا۔ میں یہ نہیں کہہ رہا ہوں کہ اقلیتوں کو ایس سیز اور ایس ٹیز سے زیادہ دیجئے، میں یہ کہہ رہا ہوں کہ جہاں تک ممکن ہے دیا جائے۔ جیسا کہ آج اگر ہم دیکھتے ہیں اسکالرشپ کا، تین سال سے اسکالرشپ اجراء ہوئی تھی، لیکن Minorities Finance Corporation کے اسٹاف کی نااہلی اور ناکامی کی وجہ سے آج طلباء اتنے پریشان ہیں کہ کورس ختم ہو گئے، کالجس ان کے

